సాహితీ
గత వారం వాయిదాపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

6-9-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 218, పేజీలు : 10+4 వెల : 6.50


'ఆదిత్య' రెండోదశ కక్ష్యపెంపు విజయవంతం 5లో

370 అధికరణం రద్దు కేసుపై సుప్రీం తీర్పు రిజర్వు



భారీవానలకు జలమయంగా మారిన విజయవాడ ఎంజీరోడ్డు

# జోరు వాన

## పొంగిపొర్లుతున్న వాగులు,వంకలు, పలు జిల్లాల్లో పంటలకు నష్టం

### బంగాళాఖాతంలో ఆవర్తనం అల్పపీడనంగా మారే అవకాశం

**విజయవాడ,సెప్టెంబర్5,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో వర్షాల జోరు కొనసాగుతుంది.రాష్ట్రమంతటా వాన ప్రభావం స్పష్టంగా కన్పిస్తోంది.పలు ప్రాంతాల్లో సోమవారం అర్ధరాత్రి దాటిన నుంచి వర్షాలు ఆగకుండా కురుస్తున్నాయి. వ్యవసాయపరంగా ఈ వానలు ఉపయుక్తమని రైతులు అభిప్రాయదుతున్నారు.అయితే ఈ వానలు ముదిరితే మొలక దశలో ఉన్న పైర్లుకు ఇవి ఇబ్బంది కలిగించే అవకాశం ఉందని రైతులు అంటున్నారు.వానలకు క్రమంగా చెరువులు నిండుతున్నాయి.రిజర్వాయర్లులో నీటి మట్టం పెరుగుతుంది.అయితే విజయవాడతో సహా పలు నగరాలు, పట్టణాల్లో వర్షాలు సామాన్యజీవనానికి ఇబ్బందిగా పరిణమించాయి.బంగాళా ఖాతంలో ఏర్పడిన ఆవర్తనం రానున్న 24గంటల నడుమ అల్పపీడనంగా మారే అవకాశాలున్న నేపథ్యంలో అన్ని ప్రాంతాలపై వర్షాల ప్రభావం ఉంటుందని వాతావరణశాఖ ప్రకటించింది,రాష్ట్రంలో నేడు, బుధ,గురువారాల్లో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికే ఏపీలోని శ్రీకాకుళం, విజయనగరం,అల్లూరి సీతారామ రాజు, ఏలూరు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను, రాష్ట్రంలోని మిగిలిన జిల్లాలో ఎల్లో అలర్ట్‌ను వాతావరణ శాఖ ప్రకటించింది.ఆరెంజ్ అలెర్టును ప్రకటించిన ప్రాంతాల్లో 11నుంచి 20 సెంటీమీటర్లు వరకు వర్షం కురిసే అవకాశం ఉంది. విజయవాడ పరిసర ప్రాంతాల్లో వానలు మోస్తరు నుంచి భారీగా కురుస్తున్నాయి,గత రాత్రి విజయవాడలో కురిసిన కుంభవృష్టికి ప్రధాన రహదారులు నీటితో నిండిపోయాయి. వాహనాల రాక పోకలకు స్వల్ప ఇబ్బందులు ఏర్పడ్డాయి. మంగళవారం విజయవాడలో వరుసగా మధ్య,మధ్యలో తెరపి ఇస్తూ వాన కురుస్తోంది.ఈ వాన ఒక్కసారి భారీగా వర్షంగా మారడంతో జనజీవనం స్తంభిస్తుంది. గుం టూరు, కృష్ణా, పశ్చిమగోదావరి, అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో వానజల్లులు పడ్డాయి. వాతావరణశాఖ తెలిపినట్లుగానే విశాఖ,శ్రీకాకుళం, విజ ≫2

# ఇండియా.. భారత్?


On the occasion of G20 Summit
The President of Bharat
requests the pleasure of the company of
at Dinner
on Saturday, September 09, 2023 at 2000 hrs

## జి-20 విందు ఆహ్వాన పత్రం రగిల్చిన రగడ

## 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అనడంపై విపక్షాల అభ్యంతరం

## దేశం పేరును కేంద్రం మార్చుతున్నదంటూ విమర్శలు

## పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు అందుకేనంటూ కొందరు నేతల ఆరోపణలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** భారత్ అధ్యక్షతన ఈనెల 9,10 తేదీల్లో జరిగే జి20 సదస్సుకోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పంపించిన ఆహ్వాన పత్రికలు వివాదాన్ని రేపాయి. సహజంగానే ఆహ్వానపత్రంలో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా అని పొందుపరుస్తారు. అటువంటిది ఈసారి రాష్ట్రపతి ఆహ్వానపత్రంలో ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అన్న పేరిట విందు ఆహ్వానాలు పంపించడంపై వివాదం రేకెత్తింది. రాజ్యాంగంలో పొందుపరిచిన నిబంధనలను సైతం ఖాతరుచేయడంలేదన్న దుమారం రేగింది. పేరును ఆంగ్లంలో కూడా భారత్ అనే ఉండేటట్లు మార్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందన్న విమర్శలు వెల్లువెత్తాయి. అందుకు ప్రత్యక్ష నిదర్శనం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కార్యాలయం ఇటీవల జి20 సదస్సుకోసం పంపిన విందు ఆహ్వానమేనని విపక్షాలు ఘోషిస్తున్నాయి. సహజంగా ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా అనిఆహ్వానాలు వస్తుంటాయి. అయితే జి20 విందుకోసం ఇచ్చిన ఆహ్వానంలో ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని వచ్చింది. జి20 సదస్సుకు హాజరయ్యే ప్రతినిధులందరికీ ఇచ్చే ఆహ్వానాల్లో ఈ మార్పును గుర్తించిన విపక్షాలు మోడీ ప్రభుత్వం ఇండియా పేరును భారత్‌గా మార్చేందుకు యత్నిస్తోందని, రాజ్యాంగాన్ని ఎవ్వరూ మార్చలేరని ఇండియా పేరును మార్చేందుకు వీలులేదని ధ్వజమెత్తుతున్నారు. 28 ప్రతిపక్షాలు కలిసి ఇండియా బ్లాక్‌గా ఏర్పడిన సంగతి తెలిసిందే.అప్పటినుంచి ఎన్డీయేకు ఇండియా బ్లాక్ అంటేనే వణుకు పుడుతున్నదని కాంగ్రెస్‌నేతలు ఆరోపిస్తున్నారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి సమస్యలనుంచి పక్కదారి పట్టించేందుకు ఇలాంటి ≫2



## రాజ్యాంగంలో రెండు పేర్లున్నాయి!

### సుప్రీం సైతం తిరస్కరించిన గత చరిత్ర

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** భారత్ వేదికగా జరిగే ప్రతిష్టాత్మక జి20 సదస్సుకోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చిన ఆహ్వానాలపై విపక్షాలు ఇపుడు వివాదాన్ని రేపుతున్నాయి. ఇండియాపేరును భారత్‌గా మారుస్తున్నారన్న అంశం తీవ్ర చర్చకు దారి తీసింది. సదస్సులో ≫2

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్ ఇద్దరు మావోయిస్టులు మృతి 2లో

# 'రిజిస్ట్రేషన్ల'లో మార్పులు!



## కొత్తసాఫ్ట్‌వేర్ అమలులోకి

## ఆన్‌లైన్ విధానంపై అవగాహన పెంచాలి

### కొత్త, పాత విధానాలకు అనుగుణంగా డాక్యుమెంట్ సేవలు

**విజయవాడ,సెప్టెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రిజిస్ట్రేషన్ విదానంలో సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా కొన్ని నూతన మార్పులు తీసుకుని వచ్చారు.ఇవి పూర్తిగా ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్పష్టం చేసారు.ప్రయోగాత్మకంగా ఈ విధానం ఫలితాలు సాధిస్తుందనే అభిప్రాయం ప్రజల్లో కలిగిన తరువాత మొత్తం రాష్ట్రవ్యాప్తంగా అమలులోకి తీసుకుని రావాలని అధికారులకు సీఎం జగన్ ఆదేశించారు. ప్రసు_తం పైలెట్ ప్రాజెక్టు తరహాలో ఈ విధానం అమలులో ఉంది.ఈ నెల నుంచి ప్రయోగత్మకంగా అమలులోకి తీసుకుని వచ్చిన ఈ విధానాలపై ప్రజలకు అవగాహన కలిగించాలని సీఎం జగన్ అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌శాఖ ఐటీ రామకృష్ణ, ఇతర ఉన్నతాధికారులు,అధికారులు,సమాచార శాఖ అందించిన సమాచారాన్ని అనుసరించి ఏపీలో రిజిస్ట్రేషన్‌సేవలు ప్రజలకు ఇబ్బంది ఉండాలన్నది సీఎం జగన్ ఆదేశం,ఈ దిశలో రిజిస్ట్రేషన్ శాఖ పూర్తి స్ధాయిలో చర్యలు చేపట్టింది.రిజిస్ట్రేషన్‌శాఖలో కొత్త విధానంలో భాగంగా కొత్త సాఫ్ట్_వేర్(కార్డు ప్రైమ్) వాలాను అందుబాటులోకి తీసుకుని వచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 23 రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ప్రయోగత్మకంగా ఈ కొత్త సాఫ్ట్‌వేర్‌ను అమలులోకి తీసుకొని వచ్చారు.నెల రోజుల పాటు ప్రయోగత్మకంగా నూతన సాఫ్ట్‌వేర్‌ను అమలు చేసిన తరువాతే కొత్త రిజిస్ట్రేషన్ విధానాన్ని అమలులోకి తీసుకొచ్చారు.ఈ విధానంపై ఎటువంటి వక్రీకరణలు లేకుండా ప్రజలకు అవగాహన కలిగించాలని ఏపీ సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ విధానంపై అవగాహన ప్రజల్లో ఉండే కొత్త విధానాలపై నమ్మకం కలుగుతుందన్నారు.ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి కొత్త విధానంలో డాక్యుమెంట్‌రైటరులకు పని ఉండదని,ఇతరత్రా ఇబ్బందులుంటాయనే అంశాలను సీరియస్‌గా తీసుకుని,అవి అపోహాలనే విషయాన్ని వివరించాలని సీఎం జగన్ అధికారులకు సూచించారు.1999లో రిజిస్ట్రేషన్ శాఖను కంప్యూటీకరణ చేసారు.అప్పుడు రూపొందించిన సాఫ్ట్‌వేరే ఇప్పటి వరకు ఉంది. రిజిస్ట్రేషన్లు సంఖ్య తక్కువ ఉండటం వలన అది సరిపోయేది. ఇప్పుడు ఏడాదికి 25లక్షలకుపైగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి.అందువలన కొత్త సాఫ్ట్‌వేర్ అమలులోకి వచ్చింది.ఈ కొత్త సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌లో క్రయ,విక్రయదారులతో పాటుగా ఆస్తి వివరాలను నమోదు చేయగానే ఒక మోడల్ డాక్యుమెంట్ జనరేట్ అవుతుంది.అంతేకాకుండా అదనంగా క్లాజులు జోడించాలనుకుంటే అవకాశం ఉంటుంది.20 క్లాజుల వరకు అప్లికేషన్‌లో జోడించవచ్చు.ఆ క్లాజులన్నింటిని కలుపుకుని సమగ్రంగా ఒక డాక్యుమెంట్ జనరేట్ అవుతుంది. రెవెన్యూ,రిజిస్ట్రేషన్ వెబ్ సైట్లోని సంబంధిత లింక్ డాక్యుమెంట్లు కుడా ఈ అప్లికేషన్‌లో లభిస్తాయి.తద్వారా క్రయ, విక్రయాలకు సంబంధించిన డాక్యుమెంట్లు వెరిఫికేషన్ కూడా ఆటో ≫2

# 11 మంది ఐపిఎస్‌ల బదిలీ

**విజయవాడ,సెప్టెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పలువురు ఐపీఎస్ అదికారులను ప్రభుత్వం బదిలీ చేసింది.మంగళవారం ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ అయ్యాయి. వైఎస్సా ఆర్ కడప జిల్లా ఎస్పీగా సిద్దార్ కౌశల్, అనంతపురం ఎస్పీగా అన్బురాజన్,విశాఖ సీపీగా ఎ.రవిశంకర్ అయ్యన్నార్, విశాఖ శాంతి భద్రతల డీసీపీగా కె.శ్రీనివాసరావులు బాధ్యతలు స్వీకరిస్తారు.స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఐజీగా త్రివిక్రమవర్మ, విజిలెన్స్‌అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ అదనపు డీజీగా కుమార్ విశ్వజిత్, గ్రేహౌండ్స్ ఎస్పీగా వి.విద్యాసాగర్ నాయుడు,అన్నమయ్య జిల్లా ఎస్పీగా బొడ్డేపల్లి కృష్ణారావు,14వ బెటాలియన్ కమాండెంట్‌గా ఆర్.గంగాధరరావు,ఏసీబీ ఎస్పీగా అద్నాన్ నయీం ఆస్మి, తూర్పుగోదావరి జిల్లా ఎస్పీగా పి.జగదీస్‌ను ప్రభుత్వం నియమించింది.ఈ ఉత్తర్వులు తక్షణ అమలులోకి వస్తాయి,ఆయా ఐపీఎస్ అధికారులు బదిలీ ఉత్తర్వులు అందిన వెంటనే తమకు పోస్టింగ్ ఇచ్చిన ప్రదేశాలల్లో తక్షణం రిపోర్టు చేయాల్సివుంది.మొత్తం 11 మంది ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది.

# అన్యాయాన్ని ప్రశ్నిస్తే తప్పుడు కేసులా?



## మందుబాబులను తాకట్టుపెట్టిన జగన్

## 102 ప్రాజెక్టులను పక్కనపెట్టి రైతులను నట్టేట ముంచిన ప్రభుత్వం

### రాయదుర్గంలో చంద్రబాబు

**రాయదుర్గం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపట్టిన బాబు షురిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం మంగళవారం విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి భారీ ప్రజలు తరలివచ్చారు. అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణంలోని శాంతినగర్‌వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి చంద్రబాబునాయుడు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రోడ్‌షో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం వినాయక సర్కిల్ మీదుగా తేరు బజార్ వరకు సాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబునాయుడు ఉద్వేగభరితమైన ఉపన్యాసం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. స్థానిక ఎమ్మెల్యే మొదలుకొని జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ తప్పులను ఎత్తిచూపుతూ తనదైన శైలిలో ఘాటుగా సూటిగా విమర్శలు చేశారు. మందుబాబులను ఈ సైకో జగన్ తాకట్టు పెట్టారన్నారు. అర్ధరాత్రి మహిళలు తిరుగలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది. మహిళలపై జరిగే అత్యాచారాలు, అన్యాయాలను ప్రశ్నించినా వైసీపీ నాయకులు చేస్తున్న అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు, అరచకాలను ప్రశ్నిస్తే తప్పుడు కేసులు జగన్ నమోదు చేయించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ మద్యం, అక్రమ ఇసుక తరలింపు, గంజాయి బ్లేడ్ బాబ్జీలు పెరిగిపోయారన్నారు. రాష్ట్రంలో గుండాగిరి పెరిగిపోయి రాష్ట్రం రావణ కాష్టంగా మారిందన్నారు. నిత్యవసర సరుకులు, గ్యాస్, పెట్రోల్, డీజల్, ఆర్టీసీ చార్జీలు భారీగా పెరిగిపోయాయని వీటినన్నింటినీ టీడీపీ అధికారంలోకి రాగానే నియంత్రిస్తామని అన్నారు. హైదరాబాద్‌కు ధీటుగా అమరావతిని తీర్చిదిద్దుతానని నా హయాంలో 102 సాగునీటి ప్రాజెక్టులు తీసుకొస్తే వైసీపీ అధికారంలోకి రాగానే జగన్మోహన్‌రెడ్డి వాటిని పక్కన పెట్టారన్నారు. ఒక్క అనంతపురం జిల్లాకు 32ప్రాజెక్టులను పక్కకు ≫2

# 'ప్రత్యేక పార్లమెంటు'పై కాంగ్రెస్ వ్యూహం

## సోనియా అధ్యక్షతన పార్లమెంటరీ పార్టీ సమావేశం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** పార్లమెంటు ప్రత్యేకసమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించింది. మంగళవారం సోనియాగాంధీ నివాసానికి ఎంపిలు అందరూ హాజరయ్యారు. పార్టీ పార్లమెంటరీ విభాగం ఛైర్మన్‌గా సోనియా గాంధీ వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఐదు రోజుల పార్లమెంటు ప్రత్యేకసమావేశాల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించాలని సోనియా ఎంపిలకు దిశా నిర్దేశం చేసారు.పార్టీ అనేక కీలక అంశాలను సమావేశంలో చర్చించారని తెలుస్తోంది. అలాగే తాజాగా వెల్లువెత్తిన వివాదం ఇండియా పేరును భారత్‌గా మార్చాలనిచూస్తోందన్న వాదన, వన్ నేషన్, వన్ ఎలక్షన్ వంటి బిల్లులపై అనుసరించాల్సిన విధానంపైనా చర్చలు జరిపారు. వన్ ఎలక్షన్‌కోసం ఇప్పటికే ఎనిమిది మంది నిపుణులతోకూడిన కమిటీని ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే.ఈ బిల్లుపై చర్చతోపాటు మణిపూర్ హింసపైనా తీవ్రస్థాయిలో ప్రతిఘ ≫2

# హైందవ భక్తి వ్యాప్తికి 'గోవిందకోటి'

## కుటుంబసభ్యులకు విఐపి బ్రేక్‌దర్శనం

## 10,01,116సార్లు గోవిందనామాలు రాసినా దర్శనభాగ్యం

## ఎల్‌కెజి నుండి పిజి వరకు విద్యార్థులకు భగవద్గీత సారాంశం కోటి పుస్తకాలు

## వేదపాఠశాలల్లో 47 అధ్యాపక పోస్టులు భర్తీ

## టిటిడి నూతన బోర్డు తొలి సమావేశంలో కీలక నిర్ణయాలు

**తిరుమల,సెప్టెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన ధర్మవ్యాప్తికి యువత, నేటి తరం చిన్నారుల్లో భక్తిభావం పెంపొందించే లక్ష్యంతో రామకోటి తరహాలో 25ఏళ్ళలోపు యువత 'గోవిందకోటి' రాసిన భక్తులకు,వారి కుటుంబ సభ్యులకు విఐపి బ్రేక్ దర్శనం కల్పిస్తామని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి నూతన ఒరవడికి శ్రీకారం



మంగళవారం టిటిడి బోర్డు సమావేశమైన దృశ్యం

చుట్టారు. రాష్ట్రంలో ఎల్‌కెజి నుండి పిజి వరకు చదివే విద్యార్థులకు శ్రీవారి పుస్తకప్రసాదంగా 20పేజీల భగవ ద్గీత పుస్తకాలను పంపిణీ చేయాలని నిర్ణయించారు. 10,01,116సార్లు గోవిందనామాలు రాసిన భక్తులకు స్వామివారి దర్శనం కల్పించేలా పాలకమండలి కీలక నిర్ణయం తీసుకుంది.మంగళవారం ఉదయం టిటిడి 53వ ధర్మకర్తలమండలి తొలిసమావేశం ఛైర్మన్ భూమన కరు ణాకర్‌రెడ్డి అధ్యక్షతన అన్నమయ్యభవనంలో జరిగింది. ఈ సమావేశంలో 28మంది సభ్యులు పలు అంశాలపై చర్చించి ,సనాతన ధర్మాన్ని విస్తృతంగా వ్యాప్తిచేసేందుకు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ వివరాలను మధ్యాహ్నం ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి మీడియాప్రతినిధులకు వెల్లడించారు. సనాతన ధర్మ వ్యాప్తికి చిన్న తనం నుండే భక్తిభావాన్ని పెంచేలా తిరుమలలో కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఇందులో భాగంగా గోవిందకోటి రాసిన 25ఏళ్ళలోపు యువతీయు వకులకు,వారి కుటుంబసభ్యులకు విఐపి బ్రేక్ దర్శనం కల్పిస్తామని తెలిపారు. 10,01,116సార్లు గోవిందనా మాలు రాసిన ఒక భక్తుడికి బ్రేక్ దర్శనం కల్పిస్తామని చెప్పారు. ఈ ఏడాది అధిక మాసం రావడంతో సెప్టెంబర్ 18నుండి 26వరకు, అక్టోబర్ 15నుంచి 223వతేదీ వరకు జరిగేసాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉందని, భక్తులకు ఏ ఇబ్బంది లేకుండా అధికారులతో కలసి అన్ని సౌకర్యాలను కల్పి స్తామని ఛైర్మన్ తెలిపారు. 18వతేదీ సాయంత్రం ధ్వజారోహణం జరుగుతుందని, ఆరోజు సాయంత్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్వామివారికి రాష్ట్రప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పి స్తారన్నారు. అదే రోజు 2024 నూతన సంవత్సరానికి సంబంధించి టిటిడి క్యాలండర్లు, డైరీలను ఆవిష్కరిస్తారన్నారు. తిరుపతిలోని గోవిందరాజస్వామి 2,3 సత్రాలు పురాతనంకావడంతో వాటిస్థానంలో 600కోట్ల రూపా ≫2



మంగళవారం ముంబయిలో గ్లోబల్ ఫిన్‌టెక్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

# జోరు వాన

≫ యనగరం ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో వానలు కారణంగా మున్నేరు, అనుసంధాన వాగులకు క్రమంగా వరద నీరు వచ్చి చేరుతుంది. వాతావరణ కేంద్రం మంగళవారం తెలిపిన వివరాలను అనుసరించి ఈ వానలు మరో మూడు, నాలుగు రోజులు వుంటాయి. ఉత్తరాంధ్ర, ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు, అనంతపురం, ప్రకాశం జిల్లాల్లో కుంభవృష్టిగా వానలు కురుస్తున్నాయి. దీంతో వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. మున్నేరు, పాలేరు, కట్టలేరుతో సహా రాష్ట్రంలో పలు ఉపనదులకు నీరు వచ్చి చేరుతుంది. మంగళవారం పల్నాడు, బాపట్ల, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో భారీ వర్షాలే కురిసాయి. ఇప్పటి అందిన సమాచారాన్ని అనుసరించి ముండ్లమూరు(ప్రకాశం)లో 10 సెం.మీ వర్షపాతం నమోదైంది. ధర్మవరం(శ్రీసత్యసాయి జిల్లా)లో 8సెం. మీటరు, అద్దంకి(బాపట్ల), ఆత్మకూరు(నంద్యాల), డోన్(నంద్యాల)లో 5 సెంమీ చొప్పున వర్షపాతం నమోదైంది. అనంతపురం, కర్నూలు, వైఎస్సార్ కడప, తిరుపతి, విజయనగరం జిల్లాలో మోస్తరు వానలు కురిశాయి. సముద్రం మధ్య తీరం వెంబడి బలమైన గాలులు వీస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో మత్స్యకారులు వేటకు వెళ్ళొద్దని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్దకు వరద నీరు పెరుగుతుంది. ఎగువ ప్రాంతాల్లో వానల ప్రభావంతో నీరు బ్యారేజీ వద్దకు చేరుతుంది. విజయవాడ నగరంలో వాన ప్రభావం తీవ్రంగానే ఉంది. నగరంలోని కాళేశ్వరరావు మార్కెట్, మహాత్మాగాంధీ రోడ్డు, బెంజ్ సర్కిల్, 65వజాతీయ రహదారిపైన పలు చోట్ల వాననీరు వచ్చి చేరడంతో ట్రాఫిక్ ఇబ్బందికరంగా మారుతుంది. మొత్తమ్మీద వాన ప్రభావం రాష్ట్రమంతటా స్పష్టంగా కన్పిస్తోంది.



మంగళవారం న్యూఢిల్లీలో మహర్షిదయానంద్ సరస్వతి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రక్షణమంత్రి రాజ్‌నాథ్, తదితరులు

# 'రిజిస్ట్రేషన్ల'లో మార్పులు!

≫ మెటిక్‌గా జరుగుతుంది, ఇక కేంద్ర ప్రభుత్వ ఐటి చట్టం–2000 ప్రకారం ఏదాది కితం నుండి ఆస్తుల క్రయ, విక్రయాల డాక్యుమెంట్లకు ఎలక్ట్రానిక్ సిగ్నేచర్ అమలు పర్చే అవకాశం ఉంది. దీనివలన ఆమ్మేవారి సంతకాన్ని బయోమెట్రిక్ ఆథంటికేషన్ అమలు పర్చే అవకాశం ఉంది. అందువలన ఆమ్మేవారి సంతకాన్ని తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా రిజిస్ట్రార్ సంతకాన్ని ఎల్రక్టానిక్ సంతకంతో రిజిస్ట్రేషన్ చేస్తారు. కొత్త విధానంలోను ఫిజికల్ డాక్యుమెంట్లు ఇవ్వరనేది నిజం కాదు, డాక్యుమెంటెషన్ ఉంటుంది. విషయంపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. కచ్చితంగా డాక్యుమెంట్లు ఉంటాయనేది ప్రజలకు తెలియాలన్నారు. పాత, కొత్త విధానంల్లోను రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగిస్తామని ప్రజలకు తెలపాలని, పక్కా పత్రాలు ఇస్తామని వివరించాలన్నారు. కొత్త సాఫ్ట్‌వేర్(కార్డు ప్రైమ్) వాలాను అందుబాటులోకి తీసుకుని వచ్చిన తరువాత ఆ దిశలోనే నిర్దేశిత కేంద్రాల్లో రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. ఆరంభంలో కొన్ని చోట్ల కొత్తసాఫ్ట్‌వేర్(కార్డు ప్రైమ్) వాలా మొరాయించి రిజిస్ట్రేషనుల్లో కొంత ఆలస్యం జరిగినా ప్రస్తుతం మంచి ఫలితాలు వస్తున్నాయని అధికారులు తెలిపారు. గ్రామవార్డు సచివాలయాల్లో ఏర్పాటు చేస్తున్న రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఏయే సేవలు అందుబాటులో ఉంటాయన్న దానిపై పోస్టర్ల రూపంలో డిస్‌ప్లే చేయాలని సీఎం జగన్ అన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు అర్థమయ్యేలా పోస్టర్ల రూపంలో ప్రదర్శించాలన్నారు. అప్పుడే ప్రజలు మంచి సేవలు పొందుతారన్నారు. పలు గ్రామ/వార్డు సచివాలయాల్లో ఇప్పటికే రిజిస్ట్రేషన్లు విజయవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యాలయాల్లో అవినీతి లేకుండా చర్యలుండాలన్నారు. ఎక్కడా అవినీతికి ఆస్కారం ఉండకూడదన్నారు. అవినీతి నిరోధకశాఖ ఈ వ్యవస్థలపై దృష్టి పెట్టాలన్నారు. రిజిస్ట్రేషన్ వ్యవస్థను నేరుగా గ్రామ సచివాలయాలకు తీసుకుని వస్తున్నామన్నారు. ఇప్పటికే కొన్ని గ్రామ, సచివాలయాల్లో ఈ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఇప్పుడు రిజిస్ట్రేషన్ చేయించుకునేవారు ఇంటిలో నుంచే రిజిస్ట్రేషన్ చేయించుకునేలా సాంకేతికతను తీసుకుని వస్తున్నామన్నారు. అన్ని సౌలభ్యాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తుండే దానిపై తప్పుడు కథనాలు, వక్రీకరణలు చేస్తున్నారన్నారు. భూవివాదాలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి మండలాల స్థాయిలో మొబైల్ కోర్టులు కూడా నడిచేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూరక్షణ పథకం సమగ్ర సర్వేలో ప్రగతిని గమనించినప్పుడు 13,460 గ్రామాలకుగాను, 12,836 గ్రామాల్లో అంటే 95శాతం గ్రామాల్లో డ్రోన్ ఫ్లైయింగ్ పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ పని అక్టోబరు 15నాటికి పూర్తి చేస్తామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. ఫేజ్–2లో భాగంగా అక్టోబరు15 నాటికి సర్వే పూర్తయిన గ్రామాల్లో రిజిస్ట్రేషన్ సేవలు పూర్తిస్థాయిలో జరగాలన్నారు. 91.93శాతం ఆస్తుల వేరిఫికేషన్ మున్సిపాలిటీల స్థాయిలో పూర్తయినఅంశాన్ని ఇటీవలి సమావేశాల్లో సీఎం కీలకంగా ఆదేశించారు. రిజిస్ట్రేషన్ మార్పులు ప్రజలకు పూర్తి స్థాయిలో ప్రయోజనకరంగా ఉండాలన్నదే సీఎం జగన్ ఆదేశం. రంగంపై ఆదాయవృద్ధి ఉండాలని, అవినీతికి ఆస్కారం ఉండకూడదని, పూర్తిపారదర్శకంగా ఉండాలని సీఎం జగన్ కోరుతున్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

# ఇద్దరు మావోయిస్టులు మృతి

**చర్ల, ప్రభాతవార్త :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లాలో మంగళవారం ఉదయం భద్రతా బలగాలు జరిపిన సంయుక్త ఆపరేషన్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు. పూర్తి వివరాలలోకి వెళ్తగా ఇంటెలిజెన్స్ ఏజెన్సీ సూచనల ఆధారంగా సీఆర్‌పీఎఫ్ 223 బెటాలియన్‌కు చెందిన జవానులు డీఆర్‌జీ, జిల్లా పోలీసు ఫోర్స్‌తో కలిసి చింతగుఫ్ప పోలీసు స్టేషన్ పరిధిలోని తాడ్మెట్ల - దులేడ్ అడవుల్లో ఆపరేషన్ ప్రారంభించగా మంగళవారం ఉదయం జాగరగుండ ఏరియా కమిటీకి అనుబంధంగా ఉన్న 12 మంది మావోయిస్టుల ఉనికి గురించి బలగాలు ఇన్‌పుట్ చేశారని, పోలీసు అధికారుల ప్రకారం, తిరుగుబాటుదారులు ఉదయం 6 గంటలకు తడ్మెట్ల - దులేడ్ అడవుల్లో పార్టీపై మెరుపుదాడి చేశారని పోలీసు ఉన్నతాధికారులు మంగళవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. వెంటనే రంగంలోకి దిగిన జవాన్‌ల ఆత్మరక్షణ కొరకు ఎదురుదాడికి దిగారు. కొద్దిసేపు ఎన్‌కౌంటర్ తరువాత రుగుబాటుదారులు అడువుల్లోకి పారిపోయారని, తదుపరి కూంబింగ్ ఆపరేషన్‌లో భద్రతా సిబ్బంది ఇద్దరు మగ మావోయిస్టుల మృతదేహాలను కనుగొన్నారని పేర్కొన్నారు. వీరిని తాడ్‌మెట్ల వాసి జోగా కుమారుడు మిలీషియా కేడర్ సోధి దేవా, మరొక వ్యక్తి తాడ్‌మెట్ల నివాసి బుండి కుమారుడు రవాదేవాగా గుర్తించడం జరిగిందని, వీరు జాగరగుండ ఏరియా కమిటీకి పనిచేశారని, ఒక్కొక్కరి తలపై రూ.1లక్ష రివార్డును మోసుకెళ్ళారని, ఈ ఏడాది జూన్‌లో జరిగిన శిక్షా దూత్ కవాసి సుక్కా, ప్రస్తుత ఉపసర్పంచ్ తాడ్మెట్ల మడ్వి గంగ హత్యల్లో వీరి ప్రమేయం ఉందని అధికారులు తెలిపారు. అనంతరం సమీపంలోని కొర్సా కోసా హత్య కేసులో కూడా వీరి పేర్లు ఉన్నాయని, పోలీసు ఇన్‌ఫార్మర్ అనుమానంతో కోసాను దారుణంగా ఉరితీశారని పేర్కొన్నారు.

ఘటన స్థలం నుండి 12 బోర్ డబుల్ బ్యారెల్ రైఫిల్‌తో పాటు, స్పాట్ నుండి ఒక పిస్టల్‌ను స్వాధీనం చేసుకున్నారు. భద్రత బలగాలు ఆ ప్రాంతంలో భారీ కూంబింగ్ ఆపరేషన్ ప్రారంభించాయి.

# ఇండియా.. భారత్?

≫ ఎత్తుగడలు వేస్తోందని కాంగ్రెస్‌నాయకులు జైరామ్‌రమేష్ పేర్కొన్నారు. అయితేకేంద్ర మంత్రి ధర్మేంద్రప్రధాన్ జి20 విందు ఆహ్వానాన్ని సోషల్‌మీడియా ఎక్స్‌లో పోస్టుచేస్తూ విదేశాంగశాఖ ఆధ్వర్యంలో పంపించిన ఆహ్వానాన్ని సమర్థించారు. భారత్ అని ఆహ్వానాలు వచ్చిన వార్తలు నిజమేనని రాష్ట్రపతిభవన్ జి20 ఆహ్వానం పంపించిందని, ఈనెల 9వ తేదీ ఇచ్చే విందు కోసం పంపించిన ఆహ్వానంలో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు బదులు ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని ఉందని, ఆమె హోదా భారత్ అధ్యక్షురాలనే కదా అని సమర్థించారు. దీనిపై కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ మాట్లాడుతూ ఇకపై ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అనే మనం గుర్తుంచుకోవాలని ధ్వజమెత్తిపోశారు. వరితను పక్కకుతోస్తోందని, ప్రధానిమోదీ దేశాన్ని విభజించి పాలించే కుట్రలుచేస్తున్నారని ఆరోపించారు. ఈనెల 9,10 తేదీల్లో భారత్ అధ్యక్షతన జి20 సదస్సు జరగనున్న సంగతి తెలిసిందే. ప్రపంచ వ్యాప్తంగా దేశాధినేతలు ఈ సదస్సుకు హాజరవుతున్నారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సైతం వస్తున్నట్లు ఖరారుచేశారు. అధికారపక్షం తరుపున ఇప్పటికే భారత ప్రజాతంత్ర కూటమి (ఎన్డీయే) కొనసాగుతున్న సంగతి తెలిసిందే. దీనికిపోటీగా ఒక్కసారిగా 28 విపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చి ఇండియన్‌నేషనల్‌డెమొక్రాటిక్ ఇంక్లూజివ్ అలయన్స్(ఇండియా)గా ఏర్పడినప్పటినుంచి అధికార బిజెపినుంచి తీవ్ర విమర్శలు వచ్చాయి. దీనిపై సుప్రీంకోర్టులో కూడా పిటిషన్లు దాఖలుచేశారు. అప్పటినుంచి ఇండియాపేరును భారత్‌గా మార్చాలన్న డిమాండ్ కూడా వచ్చింది. ఈనెల 17వ తేదీ నుంచి ఐదురోజులపాటు జరిగే ప్రత్యేక సమావేశాల్లోనే ఈ పేరు మార్పు అంశం కూడా ప్రతిపాదిస్తారన్న అంచనాలున్నాయి. అదే జరిగితే ఇకపై ఇండియాకు బదులుగా భారత్ అన్న పదం వాడుకలోకి వస్తుంది. **ఇండియాకూటమి అంటేనే ఎన్డీయేకు దడ:** పేరుమార్పు అంశం ఇపుడు ఇండియా కూటమికి ప్రధాన అస్త్రంగా లభించింది. బిజెపి ప్రభుత్వానికి ఇండియా కూటమి అంటేనే వణుకుపుడుతోందని, దేశంలో ఉన్న ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి సమస్యలనుంచి పక్కదారి పట్టించేందుకే ఇలాంటి జిమ్మిక్కులు అన్నారు. **ఒకే దేశం రెండుపేర్లెందుకు?:** ప్రపంచంలో ఎన్ని దేశాలకు రెండుపేర్లు ఉన్నాయి. రాజ్యాంగపరంగా పొందు పరిచింది ఒకపేరు మరోపేరు ఇంగ్లీషులో తర్జుమా చేసింది మాత్రమేనని ఎప్పటికైనా రాజ్యాంగంలో ఉన్న పదాన్ని ఉచ్ఛరించేందుకు కష్టంగా ఉంటుందో వారికోసమే ఇండియా అని వచ్చిందని, ఆంగ్లం, లేదా ఇతర ఏ యూరోపియన్‌భాషల్లో మాట్లాడేటపుడు తర్జుమాలు పేర్లు పలకడం ఇప్పటికీ కష్టంగానే ఉంటుందని, గతంలోనూ ఎన్ని అనుకూలంగానే పేర్లు మార్చుకున్నారని, మనం వాటిని గుర్తించ అంగీకరించామని కాంగ్రెస్ విమర్శించింది.

# రాజ్యాంగంలో రెండు పేర్లున్నాయి!

≫ పాల్గొనే అతిథులు, ఇతరప్రముఖులకు ద్రౌపది ముర్ము ఏర్పాటుచేసే ప్రత్యేక విందు ఆహ్వానం కేంద్ర బిందువుగా మారింది. ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు బదులు ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని పేర్కొనడంపై రాజకీయ పార్టీలు, నాయకులు మిశ్రమంగా స్పందిస్తున్నారు. రాజ్యాంగంలో ఏపేరు అధికారికంగా ఉందన్న వాదనలు తెలుతున్నాయి. ఇండియా, ఇది భారత్; రాష్ట్రాల సమాఖ్య అని రాజ్యాంగంలోని ఒకటవ అధికరణం స్పష్టంగా చెపుతోంది. దీనిప్రకారం మనదేశంపేరు ఇండియా లేదా భారత్ రెండింటిలో ఏదైనా పిలుచుకోవచ్చు. అనధికారికంగా ఏపేరు నయినా వాడుకోవచ్చు. రాష్ట్రపతి ఇచ్చిన ఆహ్వాన లేఖలో ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని పేర్కొనడంతో ఇండియా పేరును భారత్‌గా మారుస్తారా అనేప్రశ్నలు వస్తున్నాయి. గతంలో భారత్‌గా పేరుమార్చాలన్న పిటిషన్ల దాఖలయినా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:05/09/23

DAY - SINGAM SERIES Dr No:203
1st Prize Rs.100000/- 865251
2nd Prize Rs.7000/- 22397
3rd Prize Rs.3500/-
04200 37178 38118 42110 49760
51389 75000 82115 93365 97814
4th Prize Rs.200/-
0011 2095 2832 5019 5254 6341 7604
8912 9510 9667
5th Prize Rs.100/-
2033 3402 4080 7041 7820 8153 8741
8803 9046 9359
6th Prize Rs.50/-
0155 1694 3414 5045 6878 8178 9698
0292 1753 3555 5212 6976 8525 9712
0366 1984 3610 5288 7002 8690 9737
0378 2142 3613 5747 7017 8716 9740
0412 2159 3633 5802 7292 8725 9770
0684 2282 3905 5810 7428 8938 9772
0913 2480 3927 6028 7438 9007 9803
0941 2615 4038 6030 7548 9132 9915
1073 2819 4063 6075 7636 9277 9938
1094 2861 4431 6286 7793 9337 9990
1346 2908 4648 6538 7883 9377
1447 3060 4684 6600 8056 9425
1496 3107 4876 6694 8119 9518
1530 3206 4949 6725 8128 9581
1575 3397 4986 6805 8133 9676

DAY - KUIL SERIES Dr No:203
1st Prize Rs.100000/- 393476
2nd Prize Rs.7000/- 51947
3rd Prize Rs.3500/-
00542 04451 20306 20444 28237
33856 34211 49614 50953 78770
4th Prize Rs.200/-
2788 2844 2892 3499 5705 5842 6216
8473 8741 9719
5th Prize Rs.100/-
0343 2451 5141 6316 6601 6939 8757
9679 9854 9856
6th Prize Rs.50/-
0040 2164 3914 4957 6426 7706 8781
0464 2234 3938 5039 6509 7723 8839
0486 2345 3956 5169 6736 7770 8871
0646 2443 4037 5259 6846 7776 9071
0878 2656 4097 5360 6953 7902 9135
0961 2856 4205 5418 7055 7930 9232
1077 2869 4301 5585 7149 8094 9377
1256 2912 4458 5772 7224 8127 9427
1363 2946 4459 5780 7228 8352 9527
1464 3246 4498 5902 7455 8429 9689
1650 3311 4535 5973 7486 8474
1757 3575 4646 6213 7661 8494
1790 3639 4737 6224 7662 8575
2004 3696 4760 6233 7690 8679
2095 3846 4877 6292 7695 8735

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:05/09/23

DAY - ROSA SERIES Dr No:203
1st Prize Rs.100000/- 492790
2nd Prize Rs.7000/- 08336
3rd Prize Rs.3500/-
25959 29386 36534 41213 50979
59433 61752 86215 91190 97678
4th Prize Rs.200/-
0595 3738 4533 4834 7190 7298 7320
7517 7963 9787
5th Prize Rs.100/-
0860 3317 3890 4980 5021 5048 6566
7874 7916 9875
6th Prize Rs.50/-
0108 1670 3091 4777 6470 7492 8922
0138 1811 3155 4809 6481 7524 9198
0344 1879 3169 4842 6517 7618 9255
0354 1888 3217 4859 6573 7684 9294
0531 1897 3272 4863 6585 7786 9334
0629 1949 3273 5163 6647 7947 9438
0683 2209 3320 5716 6767 8042 9549
0696 2383 3425 5913 6806 8097 9652
1143 2405 3460 5933 6815 8246 9814
1262 2447 3572 5958 7051 8287 9932
1287 2634 3586 5976 7116 8304
1365 2798 4098 6276 7139 8324
1459 3017 4163 6281 7140 8507
1552 3037 4317 6298 7429 8772
1569 3090 4637 6300 7458 8840

DAY - DEAR SERIES Dr No:203
1st Prize Rs.100000/- 286538
2nd Prize Rs.7000/- 17911
3rd Prize Rs.3500/-
07315 14696 16227 31074 52338
54422 56850 68313 70713 87710
4th Prize Rs.200/-
0782 0804 1670 2461 2473 2993 3892
6091 6733 7747
5th Prize Rs.100/-
0115 1281 1825 3875 4976 8049 8688
9162 9490 9954
6th Prize Rs.50/-
0048 1455 2535 4345 5335 6459 8876
0171 1531 2563 4421 5414 6795 9179
0282 1539 2734 4452 5541 6982 9282
0530 1730 2749 4621 5612 7057 9348
0588 1849 2836 4677 5648 7076 9427
0633 1986 2890 4715 5763 7180 9524
0741 2069 3474 4722 5862 7504 9534
0780 2109 3612 4833 5955 7508 9659
0809 2116 3729 4873 5973 7848 9726
0844 2127 3765 4921 6044 7883 9876
1026 2333 3780 4969 6105 8064
1178 2354 3831 5020 6109 8104
1232 2395 4035 5034 6110 8682
1378 2427 4224 5215 6131 8699
1412 2431 4248 5250 6183 8769

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:05/09/23

DAY - THANGAM SERIES Dr No:203
1st Prize Rs.100000/- 165900
2nd Prize Rs.7000/- 79460
3rd Prize Rs.3500/-
07486 09312 22999 31368 33713
41536 43066 48826 58342 90161
4th Prize Rs.200/-
2267 3359 4350 4641 4785 5068 5626
7295 9506 9589
5th Prize Rs.100/-
0244 1225 2103 2570 7461 7547 8981
9608 9718 9816
6th Prize Rs.50/-
0002 1140 2300 3273 5358 7820 9002
0181 1198 2467 3457 5499 7940 9021
0219 1297 2638 3526 5691 8050 9028
0295 1312 2727 3583 5764 8179 9380
0341 1352 2741 3695 5831 8272 9562
0359 1579 2798 3704 6011 8300 9572
0412 1592 2805 3871 6100 8308 9645
0456 1804 2827 3993 6140 8643 9699
0528 1831 2914 3994 6390 8687 9761
0546 1853 3013 4068 6776 8739 9785
0644 1914 3045 4190 6811 8770
0671 1961 3064 4407 6934 8835
0711 2119 3094 4416 7007 8895
0735 2145 3103 4979 7038 8897
0774 2235 3258 5143 7371 8962

DAY - VAIRAM SERIES Dr No:62
1st Prize Rs.50000/- 831184
2nd Prize Rs.7000/- 49705
3rd Prize Rs.3500/-
01163 04461 16436 20793 48781
51728 61002 61426 80241 88316
4th Prize Rs.200/-
0428 0880 2001 2127 5461 7914 8565
8656 8824 9513
5th Prize Rs.100/-
0774 2596 2714 3012 3699 3845 4064
6224 6268 7729
6th Prize Rs.50/-
0013 0831 2730 3833 5579 7137 8671
0032 1277 2774 3937 5749 7171 8695
0077 1380 2778 3981 5759 7184 9095
0301 1563 2825 4012 5929 7187 9379
0336 1639 2953 4041 6070 7213 9386
0435 1788 2957 4192 6079 7256 9478
0460 1875 3027 4364 6080 7539 9503
0487 1926 3053 4455 6103 7696 9569
0583 1975 3097 4830 6104 7733 9766
0593 2170 3289 5043 6200 8197 9880
0596 2172 3303 5145 6497 8271
0615 2215 3368 5289 6552 8543
0722 2471 3543 5302 6623 8554
0723 2506 3606 5441 6980 8572
0784 2547 3670 5444 7102 8626

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:05/09/23

DAY - NALLANERAM SERIES Dr No:203
1st Prize Rs.50000/- 479328
2nd Prize Rs.7000/- 56109
3rd Prize Rs.3500/-
01636 05108 06609 09103 09205
12681 18567 19989 85691 90872
4th Prize Rs.200/-
1388 1552 1830 3046 4455 6523 8662
8704 9188 9846
5th Prize Rs.100/-
0454 1125 1403 5435 5804 5960 7463
7514 8641 8718
6th Prize Rs.50/-
0111 1808 3330 4620 6081 7841 9092
0177 1899 3376 4667 6198 7917 9117
0325 1995 3418 4704 6276 7953 9125
0423 2225 3461 5109 6456 8003 9199
0633 2300 3479 5410 6532 8405 9346
0763 2610 3661 5488 6615 8499 9403
0782 2625 3719 5610 6868 8605 9409
0828 2630 3908 5640 6892 8611 9810
1280 2727 3921 5733 7102 8721 9827
1297 2762 3925 5734 7257 8729 9908
1647 2783 4154 5876 7555 8876
1743 2824 4235 5884 7673 8944
1752 3043 4445 5890 7755 8955
1763 3119 4569 5930 7818 8969
1798 3242 4610 5987 7821 8972

DAY - MANI SERIES Dr No:62
1st Prize Rs.50000/- 697514
2nd Prize Rs.7000/- 56129
3rd Prize Rs.3500/-
03134 19626 25510 25868 33172
38256 40308 50078 59332 78677
4th Prize Rs.200/-
1401 2535 3219 3528 3629 4496 5235
7302 8102 8813
5th Prize Rs.100/-
0744 2122 2583 2657 4125 4677 5712
7877 9178 9282
6th Prize Rs.50/-
0135 1254 3111 4138 6115 7799 8942
0175 1405 3188 4248 6119 7822 9172
0218 1506 3264 4283 6313 7910 9398
0292 1558 3278 4382 6396 8249 9632
0338 1622 3295 4572 6466 8312 9775
0430 1671 3304 4684 6516 8325 9787
0592 1803 3347 4688 6594 8341 9857
0612 1874 3407 4761 6969 8368 9866
0652 2046 3502 4889 7015 8511 9868
0863 2408 3620 4982 7094 8564 9892
0867 2463 3633 5287 7225 8742
0978 2532 3728 5469 7481 8746
1145 2542 3750 5488 7568 8770
1207 2546 3810 5828 7650 8773
1224 2789 3850 6045 7657 8798

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:05/09/23

DAY - KUMARAN SERIES Dr No:203
1st Prize Rs.50000/- 756930
2nd Prize Rs.7000/- 38124
3rd Prize Rs.3500/-
05644 21883 24912 40244 44548
56555 60644 76216 81460 90162
4th Prize Rs.200/-
0030 2338 3926 5468 5984 6696 7379
8999 9753 9927
5th Prize Rs.100/-
0539 0848 1829 3557 4030 4888 6548
8904 9486 9496
6th Prize Rs.50/-
0020 1708 3215 5244 6732 8160 9426
0129 1869 3440 5421 6735 8177 9516
0196 1945 3610 5799 6743 8251 9582
0305 2239 3769 5826 6932 8335 9649
0320 2392 3773 5903 6978 8418 9697
0499 2416 4268 5944 7016 8547 9732
0651 2613 4279 6038 7269 8679 9806
0834 2637 4431 6043 7449 8888 9869
0838 2647 4455 6049 7497 8928 9892
0959 2671 4617 6142 7525 8993 9899
1229 2821 4715 6338 7705 9041
1279 2845 4783 6359 7876 9134
1293 2882 4810 6406 7974 9215
1476 2939 4820 6429 7995 9312
1612 3072 4905 6477 8038 9325

DAY - VISHNU SERIES Dr No:203
1st Prize Rs.50000/- 762215
2nd Prize Rs.7000/- 46612
3rd Prize Rs.3500/-
00345 18706 46078 57454 65762
76215 79653 85467 88777 96072
4th Prize Rs.200/-
1735 4166 4315 8013 8347 8490 8588
8827 9760 9874
5th Prize Rs.100/-
0026 0819 1235 2412 2701 4227 7058
7471 8389 9213
6th Prize Rs.50/-
0087 2484 3574 5302 6696 7970 9307
0263 2527 3846 5383 6724 8049 9381
0779 2598 3858 5396 6798 8116 9384
0880 2613 3862 5428 6843 8164 9436
1280 2733 3872 5487 6858 8307 9489
1645 2900 4209 5626 6863 8314 9504
1685 2992 4282 5646 6880 8352 9533
1781 3105 4325 5681 6947 8471 9657
1817 3155 4446 5689 6977 8568 9845
2069 3192 4463 5766 7119 8870 9927
2117 3216 4667 5783 7125 8915
2231 3235 4708 6022 7161 8922
2265 3424 4816 6362 7280 9022
2276 3494 4904 6380 7546 9215
2369 3562 5174 6489 7691 9235

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:05/09/23

SWARNALAXMI SERIES Dr No:203
1st Prize Rs.50000/- 532645
2nd Prize Rs.7000/- 65222
3rd Prize Rs.3500/-
19116 21217 32304 43535 54443
65850 65962 76745 87668 98308
4th Prize Rs.200/-
0168 0843 1455 4231 5007 5053 5203
5555 7710 8444
5th Prize Rs.100/-
2053 2958 3234 4619 7187 7834 7938
8963 9655 9886
6th Prize Rs.50/-
0010 1440 3243 4517 6237 7462 8998
0049 1445 3475 4563 6470 7549 9057
0083 1542 3564 4584 6525 7794 9083
0153 1703 3600 4789 6737 7802 9155
0388 1729 3610 4820 6799 7861 9188
0552 1875 3670 4869 6813 7943 9490
0688 1879 3737 4948 6912 8002 9634
0875 1983 3833 5080 6929 8124 9709
0932 2152 3902 5234 6944 8223 9769
1029 2310 3954 5940 7025 8342 9979
1104 2331 3960 6034 7152 8430
1139 2459 4096 6085 7159 8445
1222 2682 4194 6093 7301 8601
1378 3094 4379 6106 7366 8778
1380 3216 4458 6186 7379 8997

DAY - LION SERIES Dr No:62
1st Prize Rs.50000/- 929127
2nd Prize Rs.7000/- 86915
3rd Prize Rs.3500/-
18465 29576 31363 31742 42507
53450 64528 75331 86104 97304
4th Prize Rs.200/-
0244 0401 0677 0947 0988 1664 3112
4139 8259 9907
5th Prize Rs.100/-
1004 1474 1838 2066 2307 2535 6207
9156 9620 9992
6th Prize Rs.50/-
0133 1530 2686 4552 6058 8009 9020
0324 1656 2819 4577 6171 8129 9175
0352 1800 2837 4603 6229 8261 9179
0390 2143 2904 4690 6235 8276 9182
0416 2166 3016 4782 6496 8324 9347
0623 2219 3155 4912 6591 8363 9362
0816 2227 3255 4928 7020 8503 9631
0974 2299 3393 4933 7082 8532 9669
0980 2312 3550 5152 7562 8794 9904
1000 2549 3755 5421 7631 8873 9945
1062 2575 3773 5497 7741 8909
1399 2598 4254 5594 7757 8913
1443 2618 4306 5838 7836 8936
1445 2625 4405 5922 7916 8962
1464 2661 4546 5958 7982 8994

# హైందవ భక్తి వ్యాప్తికి 'గోవిందకోటి'

≫ యలు వ్యయంతో 20వేలమంది భక్తులకు వసతి కోసం అచ్యుతం, శ్రీపాదం వసతి సముదాయాలను నిర్మిస్తామన్నారు. ముంబైలోని బాంద్రాలో మరో వేంకటేశ్వరస్వామి ఆలయనిర్మాణాన్ని 1.65కోట్ల రూపాయలతో, 5.35కోట్లరూపాయలతో సమాచార కేంద్రాన్ని నిర్మిస్తామన్నారు. టిటిడి పోటులో 413మంది భర్తీకి ప్రభుత్వానికి అనుమతికోసం ప్రతిపాద నలు పంపామన్నారు. టిటిడి ఆధ్వర్యంలోని కీసరగుట్ట, కోటప్ప కొండ, తెలంగాణాలోని వేదపాఠశాలల్లో 47మంది అధ్యాపక పోస్టుల భర్తీకి నిర్ణయం తీసుకు న్నారు. తిరుపతిలో పద్మావతిచిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిలో వైద్యసేవలకు 8మంది డ్యూటీడాక్టర్లు, 15మంది పరిపాలన సిబ్బంది, 7మంది పారా మెడికల్ సిబ్బంది, 241మంది లక్ష్మీశ్రీనివాస మ్యాన్‌పవర్ సొసైటీకింద మొత్తం 300మందిని నియమించుకునేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు.

**ఉదయనిధిస్టాలిన్ వ్యాఖ్యలు ఖండన:** సనాతనధర్మంపై తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. టిటిడి ఛైర్మన్‌గా, ఒనేతగా ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఉదయనిధి చేసిన వ్యాఖ్యలు సమాజంలో అలజడి సృష్టించడానికి తప్ప దేనికీ పనికిరావన్నారు. సనాతన ధర్మం మతంకాదని, అది ఒక జీవనయానమని ఆయన చెప్పారు. ఈ విషయం తెలియక సనాతన ధర్మానికి కులా లను ఆపాదించి విమర్శలు చేయడం వల్ల సమాజంలో అలజడి రేగే ప్రమాదం ఉందని, ఇది విమర్శకులకు కూడా మంచిదికాదని కరుణాకర్‌రెడ్డి హెచ్చరించారు. ఈ తొలి సమా వేశంలో టిటిడి బోర్డు సభ్యులు శిద్దా వీరవెంకట సుదీర్‌కుమార్, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, వై.సీతారామిరెడ్డి, బాలసుబ్రమణియన్ పళనిస్వామి, సిద్దవటం యానాదయ్య, ఆర్.వెంకటసుబ్బారెడ్డి, దేవాదాయశాఖ ప్రత్యేక కార్యదర్శి, ఎక్స్ అఫిషియో సభ్యుడు కరికాలవలవన్, దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అన్యాయాన్ని ప్రశ్నిస్తే తప్పుడు కేసులా?

≫ పెట్టి రైతాంగం నడ్డివిరిచారని విమర్శించారు. అధికారంలోకి రాగానే మహిళలకు 3 సిలెండర్లతోపాటు అదనంగా మరో సిలెండర్‌ను ఉచితంగా ఇస్తామన్నారు. రైతులకు పంట ఖర్చులకు కింద 20వేల రూపాయలు, కౌలు రైతులకు కూడా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. 90శాతం రాయితీతో మై క్రో ఇరిగేషన్ కింద డ్రిప్ పరికరాలు అందిస్తామని, అనంతపురం జిల్లాలో ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తామని, అవసరమైతే గోదావరి నీరు కూడా ఈ ప్రాంతానికి తెప్పించి పంట పొలాలను సస్యశామలం చేస్తామన్నారు. బీసీలకు సబ్ ప్లాన్ అమలు చేస్తామన్నారు. తల్లికి వందనం పథకం కింద ఆంక్షలు లేకుండా విద్యార్థులందరికీ ఒక్కొక్కరికి 15వేల రూపాయలు అందిస్తానని, 3వేల రూపాయలు నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీటి సౌకర్యం కల్పిస్తామన్న చంద్రబాబు బీటీపీ ప్రాజెక్టుకు 972 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తే ఆ పనులను పట్టించుకోకుండా రాయదుర్గంకు విచ్చేసిన సీయం జగన్ 6 వారాల్లో బీటీపీ పనులు పూర్తి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చి ఇప్పటివరకు పూర్తి చేయలేదని ఎద్దేవా చేశారు. రాయదుర్గం నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఆనాడు సత్యసాయిబాబా తాగునీటి పథకం అందిస్తే ఎల్ అండ్ టీ కంపెనీకు అప్పగించి స్కీమ్ సవ్యంగా నడిచేలా చూసామని నేడు ఆ పథకాన్ని కూడా నడిపించలేకపోయారని విమర్శించారు. అవసరమైతే రాయదుర్గాన్ని వర్క్‌స్టేషన్ కింద పెట్టి అభివృద్ధి పరుస్తామన్నారు. జమిలి అంటున్నారని ముందస్తుగా ఎన్నికలు వస్తే సైకో పీడ రాష్ట్రానికి తొలగిపోతుందన్నారు. ఈ జిల్లాలో బీసీలు ఎక్కువగా ఉన్నారని బీసీ, ఎస్సీ, ఎస్టీలకు అండగా నిలిచి సంపదను సృష్టించే విధంగా 4 ప్రత్యేక పాలసీలు తెస్తామన్నారు. ప్రభుత్వం ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ 4 పాలసీలు తీసుకువస్తామన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో తెలుగుదేశం పార్టీకు గతంలో అఖండ మెజార్టీ ఇచ్చారని రాయదుర్గంకు వచ్చిన జనంను చూస్తుంటే తెలుగుదేశం పార్టీకు అఖండ మెజార్టీ రావడం ఖాయమని ఆయన విశ్వాసంవ్యక్తం చేశారు. ఈ నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటానని తనను, తెలుగుదేశం పార్టీను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం తెలుగుతమ్ముళ్ళు నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# 'ప్రత్యేక పార్లమెంటు'పై కాంగ్రెస్ వ్యూహం

≫ టించాలని నిర్ణయించారు. అలాగే ఈ సమావేశాల్లోనే మహిళా రిజర్వేషన్ బిల్లుపైనా చర్చకు పట్టుబట్టాలని సమావేశంలో నాయకులు ప్రతిపాదించారు. అయితే సీనియర్ నాయకులు మాత్రం సమావేశంలో లేవనెత్తిన అంశాలపై ఎలాంటి వ్యాఖ్యలుచేయలేదు సరికదా పెదవి విప్పలేదని తెలిసింది. ఈనెల 18 నుంచి 22వరకూ కేంద్రం ఐదురోజులపాటు ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇండియా పేరును మార్చడంపై సీనియర్లుమౌనంగా ఉన్నట్లు సమాచారం. రాజ్యాంగంలో ఇండియా, భారత్ రెండింటిని పొందుపరిచినందున విమర్శలు లేవనెత్తితే పార్టీకి భంగపాటు ఎదురవుతుందని కూడా కొందరుసూచించినట్లు తెలుస్తోంది. ఈనేపథ్యంలోనే ఐదురోజుల సమావేశాల్లో అనుసరించాల్సి న వ్యూహంపై సోనియా అధ్యక్షతన పార్టీ సమావేశంలో సుదీర్ఘచర్చలు జరిపారు. ఆ తర్వాత ఇండియా కూటమి నాయకులు కూడా మల్లిఖార్జున్ ఖర్గే అధ్యక్షతన సమావేశం అయ్యారు. జి20 ప్రతినిధులకు బుక్‌లెట్‌రూపంలో అందించిన పుస్తకంలో కూడా భారత్ అన్న పదం ఉంది. భారత్ ప్రజాస్వామ్యానికి తల్లి వంటిది అన్న సూక్తిని కూడా పొందుపరిచారు. భారత్ అనేది దేశానికి అధికారిక పేరు అని రాజ్యాంగంలోనే ఉందని, 1946నుంచి 48 వరకూ జరిగిన చర్చల్లోకూడా భారత్ పేరును ఖరారుచేసిన అంశాన్ని కొందరుసీనియర్లుప్రస్తావించారు. అయితే అనేకమంది బిజెపినేతలు, మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్, అమితాబ్‌బచ్చన్ వంటి వారుకూడా భారత్ పదాన్ని సోషల్‌మీడియాలో మద్దతిస్తూ ప్రస్తావించారు. ఈవివాదానికి మూలం ఈ వారంలో ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్‌మోహన్‌భగవత్ చేసిన ప్రసంగం కీలకంగా మారింది. ఇకపై ఇండియాను భారత్‌గా పిలుచుకోవాలనిఆయన పిలుపునిచ్చారు. ఇంగ్లీషు మాట్లాడేవారికోసం ఇండియా పదంవచ్చిందని, దేశం పేరు మాత్రం భారత్‌గానే ఉంటుందని, ప్రపంచంలో ఎక్కడకు వెళ్లినా భారత్ అనే చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఇపుడు తాజాగా రాష్ట్రపతి ముర్ము ఇచ్చిన విందు ఆహ్వానాలు ఈ రాజకీయ దుమారానికి మళ్లీ తెరలేపాయి.

## వారం - వర్జ్యం

**6-9-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, నిజ శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె పుబ్బ

సప్తమి రా.07-34; కృత్తిక మ.02-17

వర్జ్యం లేదు

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** క్రయ-విక్రయాలు సామాన్యం. సామాన్య ధన లాభం పొందుతారు.

**వృషభం:** వృద్ధులను దర్శిస్తారు. శుభ కార్యాలకు అనుకూలం.

**మిథునం:** స్త్రీలకు సమస్యలు. వృథా ఖర్చులు ఉంటాయి. ఓర్పు అవసరం.

**కర్కాటకం:** శుభ కార్యాలకు అనుకూలం. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**సింహం:** జాయింటు వ్యవహారాలు పరిష్కారం. కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి.

**కన్య:** కుటుంబ సమస్యలు అధికం. వ్యాపారులకు యథాతథంగా ఉంటుంది.

**తుల:** అధిక ధనం ఖర్చు చేస్తారు. శారీరక శ్రమ అధికం. మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** అకారణంగా ఆందోళన చెందుతారు. సంయమనం పాటించండి.

**ధనస్సు:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**మకరం:** వాహన యోగం. కుటుంబ సభ్యుల మధ్య ఐకమత్యం ఏర్పడుతుంది.

**కుంభం:** గృహ సౌఖ్యం. క్రయ-విక్రయాలు లాభసాటిగా సాగుతాయి.

**మీనం:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. ఆకస్మిక ధన ప్రాప్తి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 35మంది డిప్యూటీ కలెక్టర్లు బదలీ

## సింహాచలం ఇఒగా ఎన్.శ్రీనివాసమూర్తి , శ్రీశైల దేవస్థానం ఇఒగా డి.పెద్దిరాజు

**విజయవాడ,సెప్టెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రాష్ట్ర ప్రభుత్వం 35 మంది డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేసింది.ఆ మేరకు ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్ జవహర్‌రెడ్డి మంగళవారం బదిలీ ఉత్తర్వులు జారీ చేసారు.ఈ బదిలీ ఉత్తర్వులు తక్షణం అమలులోకి వస్తాయి, విజయనగరం జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు శ్రీకాకుళం డిఆర్‌వోగా బదిలీ అయ్యారు. అక్కడ డిఆర్‌వోగా ఉన్న ఎం.రాజేశ్వరిని సాధారణ పాలనా వ్యవహారాల విభాగంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు.విశాఖ ఏపీఐఐసీ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న ఎస్‌డి అనితను విజయనగరం డీఆర్వోగాను, ఎన్టీఆర్ జిల్లా డీఆర్వో మోహన్‌కుమార్‌ను విశాఖపట్టణం డీఆర్వోగాను నియమించారు. అక్కడ పనిచేస్తున్న ఎస్.శ్రీనివాస మూర్తిని బదిలీ చేసారు. కృష్ణా జిల్లా డీఆర్వో ఎం,వెంకటేశ్వర్లును ఏలూరు డీఆర్వోగా బదిలీ చేసారు. అక్కడి డీఆరోగా ఉన్న ఎవిఎస్ఎన్ మూర్తి బదిలీ అయ్యారు. కృష్ణాజిల్లా ఎఫ్ఎస్‌వో జింకా ఉదయ భాస్కర్ పశ్చిమగోదావరి డీఆర్వోగా బదిలీ చేసారు. అక్కడి డీఆర్వో కె.కృష్ణవేణి బదిలీ అయ్యారు,ఏపీ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ సభ్యకార్యదర్శి ఎం,శ్రీనివాస్‌ను ఎన్టీఆర్ జిల్లా డీఆర్వోగా బదిలీ చేసారు. అనకాపల్లిలో డిఆర్‌ఓగా ఉన్న పి వెంకటరమణను కృష్ణాజిల్లా డిఆర్‌ఓగా బదిలీ చేశారు. బాపట్ల జిల్లా డీఆర్వోగా ఉన్న కె.లక్ష్మి శివ జ్యోతి నెల్లూరు జిల్లా డిఆర్వోగా నియమితులయ్యారు. అక్కడి డీఆర్వో సి.వెంకటనారాయణమ్మ బదిలీ అయ్యారు. చిత్తూరు డీఆర్వో ఎన్.రాజశేఖర్ అనంతపురం డీఆర్వోగా నియమితులయ్యారు. అక్కడి డీఆర్వో బి.గాయత్రిదేవి బదిలీ అయ్యారు. ఏలూరు ఆర్డీవో పెంచల కిశోర్ తిరుపతిలో ఖాళీగా ఉన్న డీఆర్వో పోస్టులో నియమితులయ్యారు. నెల్లూరు జిల్లా రామాయపట్నం డీడీఎల్, ఎల్‌ఏగా పనిచేస్తున్న టి.పద్మావతిని చిత్తూరు డీఆర్వోగా బదిలీ చేశారు. పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న డిప్యూటీ కలెక్టర్ బి,దయానిధిని అనకాపల్లి జిల్లా డీఆర్వోగా నియమించారు. అనంతపురం హెచ్‌పీసీఎల్ డిప్యూటీ కలెక్టర్ కె,మధుసూదనరావు కర్నూలు జిల్లా డీఆర్వోగా నియమితులయ్యారు. అక్కడి డీఆర్వో ఎస్వీ నాగేశ్వరరావు బదిలీ అయ్యారు. బాపట్ల డీఆర్వోగా ఎవీఎస్ఎన్ మూర్తి నియమితులయ్యారు. డిప్యూటీ కలెక్టరుగా ఉన్న ఎన్.శ్రీనివాసమూర్తిని రెవెన్యూ సర్వీసులు(ఎండోమెంట్స్)నుంచి బాధ్యతల నుంచి తప్పించి సింహాచలం వరహా లక్ష్మి నరసింహస్వామి కార్యనిర్వహణాధికారి(ఈవో)గా నియమించారు. పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న విజయలక్ష్మి సంగాను ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్‌గా తాడేపల్లి స్వమిత్వ కమీషనర్ కార్యాలయంలో నియమించారు. పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న డిప్యూటీ కలెక్టర్ చిన్నఓబులేసును నెల్లూరు జిల్లా తెలుగుగంగ ప్రాజెక్ట్ స్పెషల్ కలెక్టర్‌గా నియమించారు. డిప్యూటీ కలెక్టర్ రోహిణిని స్త్రీ సంక్షేమశాఖ కర్నూల్ జాయింట్ డైరెక్టర్‌గా నియమించారు. నెల్లూరు జిల్లా ప్రకృతి విపత్తుల నిర్వహణ విభాగం డీపీఎంగా డిప్యూటీ కలెక్టర్ దేవందర్‌రెడ్డిని నియమించారు.పార్వతీపురం మన్యం జిల్లా సర్వే, ల్యాండ్ రికార్డుల అధికారిగా బి.పద్మావతిని నియమించారు. స్త్రీ సంక్షేమశాఖ గుంటూరు జాయింట్ డైరెక్టర్‌గా వి.శైలజను నియమించారు. జీఎ(వీఅండ్ఈ) ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్‌గా పి.సునీతారాణి నియమితులయ్యారు,ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథార్టీ వీ.సీ అండ్ ఎండీగా డిప్యూటీ కలెక్టర్ జివి సుబ్బారెడ్డి నియమితులయ్యారు.డిప్యూటీ కలెక్టర్ కెయూన్సీ లక్ష్మి పశ్చిమగోదావరి జిల్లా గృహ నిర్మాణశాఖ మేనేజరుగా నియమితులయ్యారు. ఒంగోలు నుంచి ప్రత్యేక కలెక్టర్ పీఎగా ఉన్న పి.చెన్నయ్య తాడేపల్లిగూడెం ఆర్డీవోగా నియమితులయ్యారు. శ్రీశైలం భ్రమరంబా మల్లిఖార్జునస్వామి వారి దేవస్దానం ఈవో ఎస్.లావణ్యను గుంతకల్ ఆర్డీఓగా నియమించారు. అక్కడిఅధికారి జె,రవీంద్రను బదిలీ చేసారు .బదిలీపై డిప్యూటీ కలెక్టర్ జె,రవీంద్రను అనంతపురం సివిల్‌సప్లయిస్ డీఎంగా నియమించారు. ముఖ్యమంత్రి కార్యదర్శి కార్యాలయ ఓఎస్‌డి ఖాజావలీ నరసాపురం ఎస్‌కెను ఏలూరు ఆర్డీవోగా బదిలీ చేసారు. కడప టీఆర్అండ బి.విభాగం డిప్యూటీ కలెక్టర్ డి.పెద్దిరాజును శ్రీశైలభ్రమరాంబ మల్లిఖార్జునస్వామివారి దేవస్దానం ఈవో నియమితులయ్యారు. విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ ఎస్టేట్ మేనేజర్‌గా టి.చంద్రశేఖరనాయుడు నియమతుల య్యారు. బదిలీ చేసిన డిప్యూటీ కలెక్టర్లు ఎస్వీ నాగేశ్వరరావు,కె.కృష్ణవేణి, సి.వెంకట నారాయ ణమ్మ, బి.గాయత్రి దేవి సాధారణ కార్యనిర్వాహణ కార్యాలయంలో రిపోర్టు చేయాల్సి ఉంటుంది.

## చంద్రబాబు అవినీతిపై వామపక్షాల మౌనమెందుకు: మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్



**విజయవాడ,సెప్టెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు స్పష్టమైన ఆధారాలతో అక్రమ ఆదాయాన్ని ఐటీ నోటీసులు జారీ చేస్తే వామపక్షాలు,ముఖ్యంగా సీపీఐ ఎందుకు స్పందించడంలేదని మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ ప్రశ్నించారు. నారాయణ,రామకృష్ణలు ఎందుకు మౌనంగా ఉన్నారన్నారు.సీపీఐ పార్టీపై కన్నా చంద్రబాబుపై మోజు ఎక్కువ చూపే ఈ నేతలు ఎందుకు మాట్లాడరన్నారు. వైకాపా పార్టీ రాష్ట్రకార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అనిల్ మాట్లాడుతూ అమరావతి పేరుతో చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారన్నారు. రూ.118కోట్లు ముడుపులు ఎందుకు లెక్కల్లో చూపలేదన్నారు.తన పీఏ ద్వారా చంద్రబాబు ముడుపు తీసుకున్నారు.ఐటీశాఖ ఇచ్చిన నోటీసులపై చంద్రబాబు ఎందుకు మాట్లాడటం లేదన్నారు.తాను సత్యహరిశ్చంద్రుడనని చెప్పే బాబు ఇప్పుడు ఏం చెబుతారన్నారు.తరచు సీఎం జగన్ పచ్చి అసత్యాలతో ట్వీట్లు చేసే చంద్రబాబు దత్తపుత్రుడు ఎందుకు సైలెంట్ అయ్యారు.వామపక్షాలు ఏం చేస్తున్నాయి. సీపీఐ నాయకులు ఎందుకు మాట్లాడటం లేదన్నారు.తప్పులు చేసిన చంద్రబాబుకు అనుకూలంగా మాట్లాడే వీళ్లు ఇప్పుడు ఎక్కడ దాక్కున్నారు. చంద్రబాబు అక్రమ ఆదాయ వ్యవహారాన్ని సమర్థిస్తున్నారా? అని ప్రశ్నించారు.అమరావతి కుంభకోణం, అవినీతి, అక్రమాలను బీజేపీ నేత దగ్గుబాటి పురందేశ్వరి సమర్థిస్తున్నారా ? అందుకే ఆయనను కాపాడే ప్రయత్నం చేస్తున్నారా? అని ప్రశ్నించారు.వద్దు పొమ్మంటున్నా, బిజెపి నాయకులను కలవడానికి చంద్రబాబు కారణం అమరావతి రాజధాని అవినీతి నుంచి తప్పించుకోవడానికేనా? ఐటీ నోటీసులకు చంద్రబాబు భయపడుతున్నారా! అని ప్రశ్నించారు. చంద్రబాబుకు,లోకేష్‌కు దుబాయ్‌లోను భారీగా ముడుపులు అందాయన్నారు.చంద్రబాబుకు వచ్చే ఎన్నికల్లో గట్టి గుణపాఠం చెబుతారన్నారు.

## ఎయిరిండియా విమానానికి బాంబు బెదిరింపు




**గన్నవరం(కృష్ణా), సెప్టెంబర్5, ప్రభాతవార్త :** ఎయిరిండియా విమానంలో బాంబు ఉందంటూ అగంతకుడు చేసిన ఫోన్‌కాల్ ప్రశాంతంగా ఉండే గన్నవరం విమానాశ్రయంలో ఒక్కసారిగా తీవ్ర కలకలం సృష్టించింది. సోమవారం రాత్రి 9.30 గంటల సమయంలో గన్నవరం నుండి న్యూఢిల్లీ వెళ్ళాల్సిన ఎయిరిండియా విమానం బయలుదేరేందుకు సిద్ధం కాగా గుర్తుతెలియని అగంతకుడు విమానాశ్రయానికి ఫోన్ చేసి న్యూఢిల్లీ వెళ్ళేందుకు సిద్ధంగా ఉన్న ఎయిరిండియా విమానంలో బాంబు ఉందని చెప్పాడు. వెంటనే అప్రమత్తమైన విమానాశ్రయ సిబ్బంది విమానాన్ని నిలిపివేసి పోలీసులకు బాంబ్ స్క్వాడ్‌కు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన రంగంలోకి దిగిన బాంబ్‌స్క్వాడ్ విమానంలోని ప్రయాణికులను లాంజ్ రూంకు తరలించి విమానంలోని అణువణువునా క్షుణ్ణంగా తనిఖీ చేసారు. విమానంలో అనుమానాస్పద, పేలే స్వభావం ఉన్న వస్తువులు ఏవి కనపడక పోవటంతో ఫేక్‌కాల్‌గా నిర్ధారించారు. విమానంలో బాంబు లేకపోవటంతో అటు ప్రయాణికులు, ఇటు విమానాశ్రయ సిబ్బంది పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం రాత్రి 12.05 గంటలకు 146 మంది ప్రయాణికులతో ఈవిమానం న్యూఢిల్లీ బయలుదేరి వెళ్ళింది. బాంబు ఉందని ఫోన్‌చేసిన వ్యక్తిని తణుకు చెదిన ముప్పాళ్ళ రంగరామన్‌గా గుర్తించిన పోలీసులు అతనిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఇతగాడు గతంలోనూ కొందరు విఐపిలకు ఫోన్‌లు చేసి డబ్బులు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అప్పట్లో అతని మానసిక పరిస్థితి సరిగా లేకపోవటంతో పోలీసులు మందలించి వదలివేసినట్లు సమాచారం.

# ప్రతి నిర్ణయం ధర్మరక్షణ కోసమే

## టిటిడి ప్రతిష్టను మరింత ఇనుమడింపజేద్దాం

### బోర్డు సభ్యులతో ఛైర్మన్ భూమన

**తిరుమల,సెప్టెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని క్షణకాలం దర్శించుకుంటేనే జీవితకాలం ఆనందం సొంతమవుతుందని, అలాంటిది బోర్డు సభ్యులుగా అవకాశం రావడం మహద్భాగ్యమని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని టిటిడి ప్రతిష్టను మరింత ఇనుమడింపజేయాలని అన్నారు. తిరుమల అన్నమయ్య భవనంలో 53వ నూతన టిటిడి ధర్మకర్తలమండలిలో సభ్యులతో తొలిసమావేశానికి ముందు ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 17సంవత్సరాల క్రిందట టిటిడి బోర్డు ఛైర్మన్‌గా సేవలందించానని, అప్పట్లో చేసిన మంచి పనులకు గుర్తింపుగా మరోసారి అవకాశం వచ్చిందని భావిస్తున్నానని చెప్పారు. హైందవ ధర్మవ్యాప్తికి, సనాతన సంప్రదాయాలను కాపాడటానికి, సంస్కృతిని పరిరక్షించడానికి టిటిడి ఎంతగానో కృషి చేస్తోందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందించేందుకు, హైందవ ధర్మానికి నాయకత్వం వహించేలా టిటిడి పనిచేస్తోందన్నారు. ప్రతి నిర్ణయం ధర్మరక్షణ కోసమే తీసుకోవాలని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అప్పగించిన బాధ్యతలను చక్కగా నిర్వహించాలని కోరారు. చివరగా టిటిడికి సంబంధించిన గంట సమయం ఉన్న డాక్యుమెంటరీని బోర్డు సభ్యులకు ప్రదర్శించారు. ఈ సమావేశంలో రాష్ట్ర దేవాదాయశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి కరికాలవలవన్, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.



## ఉక్రెయిన్ నుంచి వచ్చిన విద్యార్థులపట్ల నిర్లక్ష్యం తగదు

### సిఎం జగన్‌కు లోకేష్ లేఖ

**అమరావతి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉక్రెయిన్ నుంచి వచ్చిన తెలుగు విద్యార్థులపట్ల ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరి తగదంటూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళవారం లేఖను పంపారు. ఉక్రెయిన్‌లోని తెలుగు వైద్య విద్యార్థులు అక్కడి యుద్ధ పరిస్థితులు కారణంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.యుద్ధం ఇంకా కొనసాగుతున్నందున తమ విద్యను కొనసాగించేందుకు చాలా మంది విద్యార్థులు భారత్ నుంచి ఉక్రెయిన్‌కు తిరిగి వెళ్లలేకపోతున్నారని తెలిపారు. ఫలితంగా ఈ విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని అన్నారు. ఉక్రెయిన్‌కు తిరిగి వెళ్లలేక, మనదేశంలో తమ చదువులు కొనసాగించలేక విద్యార్థుల విలువైన కాలం వృధా అవుతోందని లేఖలో పేర్కొన్నారు. ఉక్రెయిన్ నుంచి తిరిగి వచ్చిన వైద్య విద్యార్థులకు వారి వైద్య విద్యను కొనసాగించటానికి ప్రభుత్వం బాధ్యత తీసుకోవవాలని, వారికి తగు అవకాశాలు కల్పించటం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. ఉక్రెయిన్ నుంచి వచ్చిన విద్యార్థులకు సంబంధిత విద్యా సంస్థల నుంచి సర్టిఫికెట్లను తిరిగి ఇప్పించే చర్యలు తీసుకోవాలని లోకేష్ లేఖలో కోరారు.

## ఎస్ఐ పోస్టుల మెయిన్ పరీక్షలకు రెండు నెలల సమయం ఇవ్వాలి

### డిజిపికి నారా లోకేష్ లేఖ




**అమరావతి, సెప్టెంబర్ 5,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఎస్ఐ పోస్టుల భర్తీకి సంబంధించిన మెయిన్ పరీక్షలకు కనీసం రెండు నెలల సమయం ఇవ్వాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ డిజిపిని కోరారు. ఈమేరకు ఆయన లేఖ పంపించారు. యేటా 6,500 ఉద్యోగాల కల్పన హామీని విస్మరించిన వైకాపా ప్రభుత్వం గత 4ఏళ్లుగా నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించటం బాధాకరం అన్నారు. ఎన్నికల ఏడాది కాబట్టి అకస్మాత్తుగా నిద్ర మేల్కొని ఎస్ఐ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ప్రిలిమినరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు మార్చినెలలో నిర్వహించాల్సిన ఫిజికల్ టెస్టులను అసంబద్ధంగా ఆగస్టు చివరివారంలో ఫిజికల్ టెస్టులు నిర్వహించారన్నారు. సెప్టెంబర్ 24న దేహదారుఢ్య పరీక్షలు ముగుస్తుండగా, మెయిన్ పరీక్షలు అక్టోబర్ 14,15 తేదీల్లో నిర్వహించనున్నట్టు ప్రభుత్వం ప్రకటించిందన్నారు. మెయిన్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఇంత తక్కువ వ్యవధి ఉండటం వలన నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. గత టిడిపి ప్రభుత్వం కూడ మెయిన్స్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు రెండు నెలల సమయం ఇచ్చిందన్నారు. ఈసారి కూడా మెయిన్స్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు కనీసం రెండు నెలల గడువు ఇవ్వాలని డిమాండ్‌చేస్తున్నామని లోకేష్ డిజిపికి రాసినలేఖలో పేర్కొన్నారు. ఎన్నికల ప్రయోజనాలకోసం రాష్ట్రయువత జీవితాలతో ప్రభుత్వం ఆడుకోవటం సరికాదన్నారు.

## తమిళనాడు స్థానిక సలహామండలి ఛైర్మన్‌గా శేఖర్‌రెడ్డి



**తిరుమల,సెప్టెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తమిళనాడు, పాండిచ్చేరిలోని ఆలయాల స్థానిక సలహామండలి ఛైర్మన్‌గా ఏజె శేఖర్ రెడ్డి మరోసారి నియమితులయ్యారు. తిరుమలలో మంగళవారం ఉదయం టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి నియామక ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా శేఖర్‌రెడ్డిని టిటిడి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి అభినందించారు.

## అన్నప్రసాదానికి రూ.20లక్షలు విరాళం

**తిరుమల,సెప్టెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి అన్నప్రసాదం ట్రస్టుకు బెంగుళూరుకు చెందిన దాత 20లక్షలు రూపాయలు చెక్కులను విరాళంగా అందించారు.మంగళవారం మధ్యాహ్నం అన్నమయ్యభవనంలో దాతలు శంకర నారాయణరెడ్డి, రవీంద్రారెడ్డి 20లక్షలు రూపాయలు ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డికి అందించారు.



## 'జవాన్'విజయవంతానికి శ్రీవారి ఆశీస్సులు

### బాలీవుడ్‌నటుడు షారూఖ్‌ఖాన్

**తిరుమల,సెప్టెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:**తాను నటించిన చిత్రం జవాన్ గురువారం విడుదల కానున్న సందర్భంగా మంగళవారం తిరుమలకు వచ్చి, దేవదేవుడు వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నట్లు బాలీవుడ్ నటుడు షారూక్‌ఖాన్ తెలిపారు. చిత్రం అన్నివర్గాల ప్రేక్షకులకు నచ్చేలా ఉంటుం దన్నారు. కుమార్తె సుహానాఖాన్, భార్య గౌరీఖాన్, నయనతారతో కలిసి మంగళ వారం వేకువజామున స్వామివారి సుప్రభాతసేవలో పాల్గొన్నారు. టిటిడి అధికారులు స్వాగతంపలికి దర్శనంచేయించారు.తొలుతఆలయంలో ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం సుప్రభాతసేవలో శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన షారూక్‌ఖాన్‌నుచూసేందుకు అభిమానులు, భక్తులు ఎగబడ్డారు. భద్రత నడుమ ఆయన ఆలయంవద్దనుండి వాహనంలో విశ్రాంతిగృహానికి వెళ్ళిపోయారు.

## చెంగల్వరాయునికి షోడశాభిషేకాలు:భక్తులతో కిటకిటలాడిన ఆలయం

### ఓ వైపు వర్షం మరో వైపు భక్తుల సందడి

### కేంద్ర మంత్రి పూజలు: రాష్ట్ర మాజీ మంత్రి దర్శనం



రాహుకేతుపూజలు చేయించుకుంటున్న కేంద్రమంత్రి బిఎల్‌వర్మ

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది.ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది.స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు.మంగళవారం స్కంద షష్టి,కృత్తిక కావటంతో సుబ్రమణ్యం స్వామి ఆలయాలు కిట కిటలాడాయి.ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తీశ్వరాలయంలో కేంద్ర సహకార శాఖ మంత్రి బిఎల్‌వర్మ కుటుంబసభ్యులతో హాజరై ప్రత్యేక రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు.అలాగే రాష్ట్ర మాజీ మంత్రి గుడివాడ శాసనసభ్యుడు కొడాలి నాని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.వారికి ఇఒ కె వి సాగర్‌బాబు,ధర్మకర్తల మండలి సభ్యుడు బుల్లెట్ శ్యాం ఏర్పాట్లు పర్యవేక్షించగా ఏర్పాట్లును టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్ పర్యవేక్షించారు.

**నాలుగు చెరుగులా ఆధ్యాత్మికత:** పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది.మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి.ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం,శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి,ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు,తేనే,విభూది,గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు.చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలు తీర్చి దిద్దుతున్నారు.

**షణ్ముఖ స్వామి ఆలయానికి పోటెత్తున్న భక్తులు:** శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు.ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు.కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.

# పండితులకు పచ్చడి మెతుకులేనా?

### టీచర్లచే మద్యం అమ్మించిన నీచచరిత్ర ప్రభుత్వానిదే

### ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజం



**అమరావతి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** తల్లిదండ్రుల తర్వాత అంతటి స్థానం గురువులకు దక్కిందంటే ఎంతటి గౌరవమో అర్థమవుతుందని, కానీ రాష్ట్రం లో విద్యను బోధించే ఉపాధ్యాయులంటే జగన్‌రెడ్డికి లెక్కేలేదని ఎపి టిడిపి అధ్య క్షుడు అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు.. దా దాపు 30వేలమంది ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వకుండా గురుపూజోత్సవం రోజున పచ్చడి మెతుకులు తినాలని జగన్‌రెడ్డి శాసిస్తున్నారని అన్నారు. రికార్డుస్థాయిలో టీచర్ల పోస్టులు బదిలీ చేశామని గొప్పలు చెప్పుకునే నాయకులు నేడు జీతాలపై మాట్లాడే దమ్ముందా? అని ప్రశ్నించారు. సిపిఎస్ ఉద్యమం చేశారని, బైండోవర్ కేసులు, బాండ్లువంటివి పెట్టారన్నారు. సెప్టెంబర్ 1,2022న చేయాల్సిన ఉద్యమాన్ని జగన్‌రెడ్డి అణగ తొక్కారన్నారు. ప్రతిఏటా డిఎస్సీ నిర్వహిస్తామని ఒక్క డిఎస్సీ పెట్టలేదన్నారు. దాదాపు 50వేల ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలు భర్తీ చేయలేదన్నారు. ఉపాధ్యాయ పోస్టులు పెంచమని, రూ.1,882 కోట్లు ప్రపంచ బ్యాంకు నుంచి అప్పుతెచ్చుకున్నారని, బైజూస్, సిబిఎస్ఈ, టోఫెల్ అంటూ ముందస్తు ప్రణాళికలులేకుండా పాఠశాలవిద్యను ప్రయోగశాలగా మార్చేశారన్నారు. ఉపాధ్యాయులచే లిక్కర్ అమ్మించిన నీచచరిత్ర సిఎం జగన్‌రెడ్డికే దక్కిందన్నారు.

# విశ్వంలో నిస్వార్ధమైనది ఉపాధ్యాయ వృత్తి

### శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** ఈ ప్రపంచంలో ఎక్కడైనా నిస్వార్ధంగా సేవలందించే వ్యవస్థ విద్యావ్యవస్థ అని శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగాపలువురు ఉపాధ్యాయులను సత్కరించారు. రిటైర్డ్ ఉపాధ్యాయురాలు ఆయన మాతృమూర్తి స్వర్గీయ అంజూరు సరోజ నమ్మ పేరిట రిటైర్డ్ ఉపాధ్యాయులను సత్కరించటం తన ధర్మంగా భావించి కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. గురుపూజోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు సంబంధించి మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ బిడ్డలను సైతం పట్టించుకోరని కాని బడిలో పిల్లలకు జ్ఞానం విజ్ఞానం అందించుటకు రేయింబవళ్ళు కృషిచేస్తూ బంగారు భవిష్యత్తు కల్పించే రీతిలో బాటలు వేస్తారని వివరించారు. నేటి ప్రపంచ విజ్ఞానం సాధించిన ప్రతి ఒక్క మేధావి కూడా ఒక టీచర్ వద్ద విద్యను అభ్యసించిన వారే అన్నారు. విద్యకు గురువు ఆద్యుడన్నారు. మనం ఏ స్థాయికి ఎదిగినా గురువును మర్చిపోలేమని, సదా ఎల్లవేళల్లా గురువులకు రుణపడిఉండాలని సూచించారు. రిటైర్డ్ ఉపాధ్యాయుడ స్వర్ణమూర్తి మాట్లాడుతూ సత్కారం చేయటం అనందదాయకమన్నారు. తన తల్లి గురువు కావటమే కాకుండా అంజూరు తారక శ్రీనివాసులు కూడా ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ గురువుగా బాధ్యతలు నిర్వహించారన్నారు. ఆయన విద్యాసంస్థలకు అందించిన ఎసేవలే ఆయనను 'ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని' సేవలందిస్తూ ప్రశంసలందుకుంటున్నారని వివరించారు.ఈ క్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు బి.వెంకయ్య,పి.స్వర్ణమూర్తి, జి.సుధాకర్,పసల రమణయ్య, ఇ. వెంకట్రా మనాయుడు, జ్ఞానప్ప, గోపాల స్వామి, నందసుభద్రమ్మ తదితరులు ప్రసంగించారు.వారిని అంజూరు శ్రీనివాసులు దుశ్శాలువలతో సత్కరించి శ్రీకాళహస్తీశ్వరుని చిత్రపటాలను అందించారు. **పెన్షనర్ల సంఘం తరపున సత్కారం:** శ్రీకాళహస్తిలోని రిటైర్డ్ ఉద్యోగులు,పెన్షనర్ల భవనంలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా మాజీ మంత్రి గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాడు గోపాలకృష్ణారెడ్డి రిటైర్డ్ ఉద్యోగుల సంఘానికి స్థలం కేటాయించారని నేడు భవనం నిర్మాణం చేసుకొని ఇక్కడ కార్యక్రమాలు నిర్వహించుకోవటం అభినందనీయం అన్నారు.87 సంవత్సరాల వయస్సు కల్గిన సి.మునికృష్ణయ్య, చిట్టెమ్ కృష్ణయ్య,ఎం రంగారెడ్డిలను సత్కరించారు.ఈ కార్యక్రమాలకు ఎన్‌జిఓ సంఘాధ్యక్షుడు చెంచురత్నం యాదవ్ అధ్యక్షత వహించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘాధ్యక్షులు గురవయ్య, ఉపాధ్యక్షులు పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి బూడివాకం వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న అంజూరు తారక శ్రీనివాసులు

## టిటిడి ఛైర్మన్‌ను సన్మానించిన సభ్యుడు శిద్దా వీరవెంకట సుధీర్‌కుమార్



**తిరుమల,సెప్టెంబర్ 5ప్రభాతవార్తప్రతి నిధి:** తిరుమల అన్నమయ్యభవనంలో మంగళవారం ఉదయం టిటిడి ధర్మకర్తల మండలి తొలిసమావేశం జరిగింది. ఈ సమావేశంలో హాజరుకావడానికి వచ్చిన బోర్డు సభ్యుడు శిద్దా వీరవెంకటసుదీర్ కుమార్‌ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డిని ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛంఅందించి శేషవస్త్రంతో సత్కరించారు. భక్తుల సౌకర్యాల కల్పన, సనాతన హిందూ ధర్మవ్యాప్తికి మీతో కలసి పనిచేస్తామని ఛైర్మన్‌కు శిద్దా వీరవెంకట సుధీర్‌కుమార్ తెలిపారు.

## టిటిడి బోర్డు సభ్యుడిగా శరత్‌చంద్రారెడ్డి ప్రమాణం



**తిరుమల,సెప్టెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** వేంకటేశ్వర స్వామి సేవకుడిగా సేవచేసే భాగ్యం కలగడం తన అదృష్టంగా భావిస్తున్నానని టిటిడి బోర్డు సభ్యుడు శరత్ చంద్రారెడ్డి తెలిపారు. టిటిడి ధర్మకర్తలమండలి సభ్యుడిగా నియమితులైన ఆయన మంగళవారం ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

## చెరువులో మునిగి తండ్రి కుమార్తె మృతి: పోతునాయుడుపేటలో విషాద ఛాయలు

**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా), సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** పొలానికి సాగునీరు పెడుతుండగా ప్రమాదవశాత్తు చెరువులో పడి తండ్రి కూతురు మృతి చెందిన ఘటన శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలంలో చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి గ్రామస్తులు, పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలం హనుమంతనాయుడుపేట పంచాయతీ పరిధిలోని పోతునాయుడుపేట గ్రామానికి చెందిన మెత్తిన కామేష్ (66) తన కుమార్తె అయిన గిన్ని రాజేశ్వరి (46)లు వరి పొలానికి సాగునీరు పెట్టేందుకు మంగళవారం మధ్యాహ్నం వెళ్లారు. చెరువులో దిగి పొలానికి పైపు (బద్దు) అందించే ప్రయత్నంలో నీటిలో మునిగిపోయారని తెలిపారు. మొదట కుమార్తె మునిగిపోగా కాపాడేందుకు వెళ్లిన తండ్రికూడా తమర తోపులకు తగిలి ఆయన కూడా మునిగిపోయాడు.అయితే ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో నీటిలో మునిగి మరణించారని చెప్పారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉండగా రాజేశ్వరిమూడేళ్ల క్రితం భర్త చనిపోగా ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే నౌపడ ఎస్సై కిషోర్‌వర్మ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.

అనంతరం గ్రామపెద్దలు సమక్షంలో శవపం చనామా జరిపి పోస్టుమార్టం కోసం టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. ప్రమాదవశాత్తు జరిగిన ఈ సంఘటనలో ఒకే కుటుంబంలో తండ్రి కూతురు మృతి చెందడంతో గ్రామం విషాదఛాయలు అలముకున్నాయి.

**STARS MULTIPURPOSE CO-OPERATIVE SOCIETY LIMITED**
Regd. Office : 3rd Floor, Door No. 5-9-15, Opposite A.P. Secretariat, Saifabad, Hyderabad, Andhra Pradesh-500063
Contact No. : 040-23295940, Email : stars.mpcsl@starsmcsl.in, Regd. No. MSCS/CR/940/2014

**NOTICE**

The 10th Annual General Meeting of the members of Stars Multipurpose Co-operative Society Limited is scheduled to be held on 28th day of September, 2023 on Thursday at 11:00 a.m. at its registered office at 3rd Floor, Door No. 5-9-15, Opposite A.P. Secretariat, Saifabad, Hyderabad, Andhra Pradesh-500063.

BUSINESS ITEMS ON AGENDA :
1. To confirm the minutes of last General Body Meeting.
2. To consider and adopt the audited financial statement of accounts for the Financial Year 2022-23.
3. To consider and approve the Auditors' Report and Annual Report for the Financial Year 2022-23.
4. To consider the creation of specific reserve and other funds.
5. To consider the disposal of net profit.
6. To approve the annual budget for the Financial Year 2024-25.
7. To approve the annual action plan for the Financial Year 2024-25.
8. To consider and approve the appointment/ re-appointment of Statutory Auditors for the Financial Year 2023-24.
9. To consider the list of employees who are relatives of members of the Board or of the Managing Director.
10. To brief the members about the launch of "CRCS- Sahara Refund" portal, in compliance with the Order of Hon'ble Supreme Court dated 29.03.2023.
11. To apprise the members about the election of Board of Directors due for next term.
12. Any other item, if any, with the permission of Chairman.

By order of the Board
For Stars Multipurpose Co-operative Society Limited
Sd/-
Managing Director

Place : Hyderabad
Date : 28th August, 2023

Note :
1. In case the required quorum is not present within half an hour of the scheduled time, the meeting shall be adjourned to transact the aforesaid agenda items at 11:30 a.m. on the same day i.e. 28/09/2023 and that no quorum shall be necessary in the adjourned meeting.

వార్త

దయగల హృదయం, దీవించే చేయి
అవే మనకు దైవభిక్ష.
-ఛార్లెస్ చర్చిల్

# ఈ పశుప్రవృత్తికి పగ్గాలేవి?

చదువు సంధ్యలు పెరిగే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పురావాలి. సభ్యతా సంస్కారం మరింతపెరగాలి. సాంకేతికంగా అభివృద్ధి చెంది ఆధునిక పరిజ్ఞానం, విజ్ఞానం ఆర్జించేకొద్దీ మంచేదో చెడేదో గ్రహించే విచక్షణాజ్ఞానం పెరగాలి. కానీ దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోననిపిస్తున్నది. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యలు,అత్యాచారాలు సభ్య సమాజం తలవంచుకునేలా చేస్తున్నాయి.తెలుగురాష్ట్రాల్లో జరుగుతున్న ఈ సంఘటనలు ఒక్కసారి ఉలిక్కిపరుస్తున్నాయి. ఏమిటిది? ఈ దారుణాలను నిరోధించలేరా? ఇవి నిరాటంకంగా జరగాల్సిందేనా? ఇంకెంతమంది బలి కావాలి? తదితర ప్రశ్నలకు జవాబులు లేకుండాపోతున్నాయి. మనుషుల ప్రాణాలకు విలువ లేకుండాపోతున్నది. మానవత్వం కనుమరుగై రాక్షసత్వంతో ప్రవర్తిస్తూ గడ్డి పరకను పొలం నుంచి పీకివేసినట్లు అత్యంతకిరాతకంగా మట్టుపెడుతున్నారు. చివరకు చిన్నచిన్న కారణాలు కూడా హత్యలకు దారితీస్తున్నాయి. మరొకపక్క కన్నుకుకన్ను, కాలుకు కాలు అనే అటవీక న్యాయాన్ని కూడా అమలు చేసేందుకు ఏమాత్రం వెనుకాడడం లేదు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా ఈనేరాలు పెరిగిపోతున్నాయి. కేవలం పెళ్లికి నిరాకరించిందని ఒక ఉన్మాది యువతిపై దారుణంగా దాడిచేసి విచక్షణారహితంగా కత్తితో పొడిచాడు. అడ్డువచ్చిన ఆమె సోదరుడిని కూడా పొడవడంతో ఆయన చనిపోయాడు. తీవ్రగాయాలతో చికిత్స పొందుతున్న ఆయువతి ప్రాణాలు కాపాడేందుకు డాక్టర్లు శాయశక్తుల ప్రయత్నం చేస్తున్నారు. దారుణమైన ఈదాడి కారణంగా గర్భాశయ ప్రాంతానికి సమీపంలో వెన్నుముకకు తీవ్రమైన గాయమైందని ఆమెమంచానికే పరిమితమయ్యే ముప్పు పొంచి ఉందని డాక్టర్లు చెబుతున్నారు. ఇక గచ్చిబౌలిలో నానక్‌రామ్ గూడాలో గతవారంలో కుళ్లినస్థితిలో బయటపడిన ఒక మహిళ మృతదేహానికి సంబంధించిన మిస్టరీని పోలీసులు చేధించారు. రోజువారి కష్టంపై జీవనం సాగిస్తున్న ఒక మహిళపై దారుణంగా అత్యాచారం చేసి ఆ తర్వాత బండరాయితో కొట్టి హతమార్చారు.నిందితులను ఎట్టకేలకు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇక కేరళలో కొట్టాయమ్ జిల్లాలో ఆదివారం రాత్రి ఒక కసాయి తండ్రి అత్యంత దారుణానికి తలపడ్డాడు. తన ముగ్గురు కుమార్తెలను గొంతుకోసి అనంతరం ఆయన కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ ముగ్గురు మైనర్లే. అయితే ఆ కిరాతకుడు గొంతుకోస్తున్నప్పుడు ఆ బాలికలు చేసిన ఆర్తనాదాలకు అప్రమత్తమైన స్థానికులు ఇంట్లోకి ప్రవేశించి రక్తపు మడుగుల్లో కొట్టుమిట్టాడుతున్న ఆ ముగ్గురు చిన్నారులను కొట్టాయం మెడికల్ కాలేజీ ఆస్పత్రికి తరలించారు. మృత్యువుతో పోరాడుతున్న ఆ ముగ్గురిని కాపాడేందుకు వైద్యవర్గాలు శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నాయి.గతంలో హైదరాబాద్ నగరశివారు కూకట్‌పల్లిలో భార్యను,కన్నబిడ్డను,అత్తను రాక్షసుడిగా మారిన భర్త అత్యంత కిరాతకంగా మట్టుపెట్టాడు.ఒకరి తర్వాత ఒకరిని నిర్దాక్షిణ్యంగా హతమార్చాడు. మొన్న ఈ మధ్య సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు అయిన ఇద్దరుభార్యాభర్తలు విదేశాల నుంచి హైదరాబాద్‌కు వచ్చి స్థిరపడ్డారు. భర్త ఉద్యోగం పోవడంతో ఆర్థిక సమస్యలతో కుటుంబ కలహాలు మొదలు కావడంతో భార్య మూడేళ్ల కూతురిని తీసుకొని పుట్టింటికి వెళ్లింది. స్కూలులో ఉన్న కుమార్తెను బయటకు తీసుకువచ్చి కారులోనే గొంతుకోసి హతమార్చాడు ఆ కసాయి తండ్రి.ఆ శవాన్ని కన్పించకుండా చేసేందుకు కారులో తీసుకువెళ్తున్న తొందరలో రోడ్డు డీవైడర్‌కు ఢీకొట్టి పోలీసులకు శవంతోసహా దొరికిపోయాడు. అంతకుముందు గచ్చిబౌలి ప్రాంతంలో ఒకమహిళను ముక్కలుముక్కలుగా నరికి సంచిలో మూటకట్టిపడేశారు. ఇలాంటి సందర్భాల్లో చనిపోయిందెవరో తెలుసుకోవడం కూడా పోలీసులకు సవాలుగా మారుతున్నది. ఇక దేవరకొండకు చెందిన ఒక గిరిజన యువతిని బండరాళ్లతో కొట్టిచంపిన సంఘటన కలకలం రేపింది. తెలంగాణ రాష్ట్రంలోనే 2022లో దాదాపు ఏడువందల అరవైకిపైగా హత్యలు జరిగాయి.ఈ యేడాది కూడా అంతకుమించేటట్లు కన్పిస్తున్నాయి.నేరప్రవృత్తి పెరుగుతున్న మాట వాస్తవమే కావొచ్చు. క్షణికావేశాలకు మద్యం,మాదకద్రవ్యాలు తోడవుతున్న మాట కాదనలేని నిజం. మాదకద్రవ్యాలను నియంత్రించడంలో పాలకులువిఫలమవుతున్నారు.మద్యం విషయంలో పాలకులే పెంచిపోషిస్తున్నారు. మద్యం ఆదాయమే మహాప్రసాదంగా భావించి ఆదాయాన్ని పెంచుకునేందుకు పాలకులే తాగండి, తాగించండి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు తోడ్పడండి అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇక ఆ విషయాలు అలా వదిలిపెడితే చట్టాల్లో ఉన్న లోపాలు కూడా నేరస్తులకు చట్టంపట్ల భయం,భక్తి సన్నగిల్లేలా చేస్తున్నాయి. దీనికితోడు దర్యాప్తుల్లో పోలీసులు అంతగా సఫలం కాలేకపోతున్నారు.గతంలో కంటే శిక్షలశాతం పెరిగినా ఇప్పటికీ అధికశాతం కేసులు వీగిపోతున్నాయి. ఇందుకు కారణం దర్యాప్తులు, విచారణల్లో జరుగుతున్న జాప్యం కారణంకాగా,అవినీతి, ఆశ్రితపక్షపాతం, రాజకీయ జోక్యం ఇంకో కారణంగా చెప్పొచ్చు. ఏదిఏమైనా రక్తాన్నిపంచి పెంచిన బిడ్డలు ఇలా అర్థరహిత ఉన్మాదానికి బలైతే ఆ తల్లిదండ్రుల గర్భశోకాన్ని ఎవరు ఏమిచ్చితీర్చగలరు?ఇలా ఎన్ని కుటుంబాలు మనోవేదనకు గురవుతున్నాయో చెప్పలేం. ఏదిఏమైనా ఈ నేరాలను నియంత్రించడంలో త్రికరణశుద్ధిగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. పాలకులు ఉక్కుపాదం మోపితే తప్ప ఈ దారుణాలు ఆగే పరిస్థితులు కన్పించడం లేదు.

బలహీనమైన మనస్సు ఎప్పుడూ మాట్లాడాలని ఉబలాటపడితే, దృఢమైన మనస్సు మాత్రం మౌనాన్ని కోరుకుంటుంది.



జెనో

ప్రతి ఒక్కరూ తనకు నచ్చిన దారిలో స్వర్గానికి చేరాలి కనుక అన్ని మతాలను సహన భావంతో చూడాల్సిందే.



ఫ్రెడరిక్ ది గ్రేట్

## ప్రజావాక్కు



### విద్యార్థులను అర్థం చేసుకోండి

ఈరోజుల్లో విద్యార్థుల ఆత్మహత్యలు విపరీతంగా పెరుగుతున్నాయి. వీటికి కారణం వారి తల్లిదండ్రులే. వారు చదవలేని కోర్సులను వారిపై బలవంతంగా రుద్ది, హాస్టల్‌లో, కాలేజీల్లో చేర్పిస్తున్నారు. తాంబూలాలు ఇచ్చాం తన్నుకు చావండి అనే చందంగా ఉంది నేటి పరిస్థితి. మేముఇంజినీర్లు, డాక్టర్లు అవ్వలేకపోయాం. నీవైనా చేసి చూపించు. మన కుటుంబం పేరు నిలుపు అనిచెప్పి వారిపిల్లలను బలవంతంగా చేర్పించుతున్నారు. వాళ్లు అవి చదవలేక, తీవ్రమైన ఒత్తిడి తట్టుకోలేక, పారిపోవడమో, ఆత్మహత్య చేసుకోవడమో చేస్తున్నారు. తల్లిదండ్రులు కాలేజీ యాజమాన్యాలపై ఆరోపణలు చేయడం సరి కాదు. లెక్కలు, ఫిజిక్స్, కెమిస్ట్రీ మొదలగు సబ్జెక్టులు చదవడానికి ఐక్యూ లెవల్స్ చాలా ఉండాలి. ఆ లెవల్స్ ఉన్నవారే వాటిని అభ్యసించగలరు.

-వి.కనకమ్మ, విశాఖపట్నం

### విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి

ప్రభుత్వం అధికారంచేపట్టిన తర్వాత ఈనాలుగేళ్లలో ఎనిమిది సార్లు కరెంట్ ఛార్జీలు పెంచి కార్మికులు, సామాన్య ప్రజల నడ్డి విరగ్గొడుతున్నారు.చిన్న పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు కరెంటు సరఫరా లేని మూలంగా పనులు లేక రోడ్డున పడుతున్నారు.బోర్లు పనిచేయక చేతికివచ్చిన పంటలు ఎండిపోయి కర్షకుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది.ఎన్నికల ముందు పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి ఛార్జీలు పెంచబోమని, ఇరవై నాలుగు గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తామని, అల్పాదాయ వర్గాలకు రెండువందల యూనిట్ల వరకు ఉచితంగా ఇస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పి ఏరుదాటక బోడి మల్లయ్యగా మారడంతోపాటు వేలకోట్ల భారం ప్రజలపై వేయడం దారుణం. పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలి.

-ఎం.ధర్మరాజు, ధవళేశ్వరం

### తెలగ కులాన్ని బిసిగా గుర్తించాలి

దశాబ్దాలుగా అన్ని రంగాల్లో వెనుకబడి కుంగిపోతున్న తెలగ కులాన్ని బిసిగాగుర్తించాలి.గోదావరి, కృష్ణ,గుంటూరు జిల్లాల్లో కాపు కులంతో తెలగకులాన్ని జతచేయడం వల్లనే ఉత్తరాంధ్రలోఉన్న తెలగ కులాన్ని బిసిగా గుర్తించడం లేదు. ఎందుకంటే కాపులు ఆర్థికంగా బలమైన వారు కాని తెలగ కులస్తులు కేవలం వ్యవసాయాన్ని నమ్మి ఆర్థికంగా ఎదగలేకపోయారు. రిజర్వేషన్లు లేకపోవడంవల్ల ఉద్యోగాలు సంపాదించలేకపోయారు. రాజకీయాల్లో రాణించలేకపోయారు. అందుకే వారి జీవితాల్లో ప్రగతి సూర్యోదయాన్ని చూడలేకపోతుంది.

-గన్ని అశోక్‌కుమార్, విశాఖపట్నం

### నిరాశలో నిరుద్యోగులు

ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా విడుదల చేసిన ఆ జాబ్ క్యాలెండర్ చూసిన నిరుద్యోగులు నిర్ఘాంతపోయారు. ఉద్యోగాలు వేలల్లో ఉంటాయనుకున్నారు. కనీసం పదుల సంఖ్యలో కూడా ఆ జాబ్ ఉద్యోగాలు లేవు. అది ఒక జాబ్‌లెస్ క్యాలెండర్‌గా మిగిలిపోయింది. నేటికీ ఆజాబ్ క్యాలెండర్‌లో ఉన్న ఉద్యోగాలు విడుదల చేయలేదు. కానీప్రభుత్వం మాత్రం ఆరు లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్లు అసెంబ్లీలో ప్రకటించుకుంది. ఈ ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, పోలీసు బోర్డు, డిఎస్సిల ద్వారా ఇంతవరకు ఒక పోస్టు కూడా భర్తీచేయలేదు. మరి ఆరు లక్షల ఉద్యోగాలు ఎక్కడి నుంచి వచ్చాయో నిరుద్యోగులకు ఇప్పటివరకు అర్థంకాలేదు.

-పి. శ్రీరాములనాయుడు, కర్నూల్

### సినిమావేరు, రాజకీయం వేరు!

ఒకప్పటి రోజుల్లో జనాలు సినిమా హీరోల పట్ల వీరాభిమానం చూపేవారు.వాళ్లని దేవుళ్లలా భావించేవారు. ముఖ్యంగా మాస్ హీరోల పట్ల పౌరాణిక పాత్రలు చేసేవారి పట్ల మరీ ఎక్కువగా అభిమానం చూపుతుంటే వారు రాజకీయాల్లోకి వచ్చిన హీరోకి అడుగడుగునా నీరాజనాలు అర్పిస్తూ బ్రహ్మరథం పట్టేవారు. దానికి తగ్గట్టుగానే ఎన్నికల సమయంలో తమ సినిమాలను విడుదల చేయిస్తూ ప్రజల అభిమానాన్ని క్యాష్ చేసుకునేవారు. అయితే అభిమానుల ఆలోచనా సరళిలోఇప్పుడు చాలా మార్పు వచ్చింది.వారు రాజకీయాలను సినిమాలను వేర్వేరుగా చూస్తున్నారు. అందువల్లనే నేటితరం హీరోలు రాజకీయాల్లో రాణించలేకపోతున్నారు. తమకున్న గోల్‌ని సాధించలేకపోతున్నారు.

-రాశి, హైదరాబాద్

### ఎక్కువగా మాట్లాడాలి!

ఎక్కువమాట్లాడే వయోధికులను పిచ్చివారిగా ఎగతాళి చేస్తున్నారు. కానీ వైద్యులు దీనిని ఒక వరంగా భావిస్తున్నారు. జ్ఞాపకశక్తి కోల్పోకుండా నిరోధించడానికి ప్రస్తుతం మార్గం లేనందున పదవీ విరమన పొందినవారు సీనియర్ సిటిజన్లు ఎక్కువగా మాట్లాడాలని వైద్యులు చెప్తున్నారు. ఎక్కువ మాట్లాడటం ఒక్కటే మార్గం. సీనియర సిటిజన్లు ఎక్కువగా మాట్లాడటం వల్ల మూడు ప్రయోజనాలున్నాయి. మాట్లాడుతూ ఉండడం వల్ల మెదడు చురుకుగా ఉంటుంది. ఎక్కువగా మాట్లాడటం వల్ల ఒత్తిడి తొలగిపోతుంది.అంతేకాకుండా ముఖం,గొంతు చురుకైన కండరాలువ్యాయామం,ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుతుంది. అలాగే కళ్లు, చెవులు దెబ్బతినే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

- దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రభుత్వాలు లెక్క తప్పుతున్నాయా?

కేంద్ర ప్రభుత్వం కంట్రోల్ చేయగలిగితే ఆర్థిక క్రమశిక్షణ ఏర్పడుతుంది. కేంద్రమే ఉదార వైఖరితో రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు అప్పులు తీసుకున్న పక్షంలో ఎవరు నియంత్రించగలరు? పిండి కొద్దీ రొట్టె సూత్రం ఎవరూపాటించని పరిస్థితి. వ్యక్తులు అప్పుల పాలైతే కోలుకోలేరు.కానీ ప్రభుత్వాలు ప్రజల దగ్గర పన్నులు వసూలుచేసి, అభివృద్ధిలేని సంక్షేమ పథకాలు ఓట్లకోసం తలపెడితే ప్రభుత్వాలు ఆ భారాన్ని పన్నులు చెల్లించిన వ్యక్తుల మీదనే వేయకతప్పదు. ఇవ్వాల పదవిలో ఉన్న పార్టీ రేపు ప్రభు త్వంలో లేనప్పుడు ఏవిధంగా ఆ బరువును తొలగించాలి. ప్రభుత్వాలు ఏర్పడేవి ప్రజలకోసం! ప్రజలను తాకట్టుపెట్టే ప్రభుత్వాలను ఎవరు నియంత్రించాలి? ఫెడరల్‌వ్యవస్థలో రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు ఈ సామాజిక బాధ్యతను సీరియస్‌గా తీసుకుంటేనే పరిష్కారం లభ్యమవుతుంది.



రావులపాటి సీతారాంరావు

కాలమాన పరిస్థితుల వల్ల మనదేశం ఫెడరల్ వ్యవస్థను ఆమోదించింది. రాజ్యాంగపరంగా రాష్ట్రాల ప్రభుత్వాలు కేంద్రప్రభుత్వం, స్వాతంత్ర్యం తర్వాత ప్రజాస్వామ్యాన్ని అనుసరించే క్రమంలో ఏర్పడ్డాయి. ఆర్టికల్ 246 ప్రకారం రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూల్‌లో మూడు లిస్టులు ఏర్పాటు జరిగింది. యూనియన్, స్టేట్,కంకరెంట్ లిస్టులు. అందరికి తెలిసిన విషయమే ఇది. ఈ విభజనవల్ల రాష్ట్రాలకూ, కేంద్రానికీ సమాన రీతిలో అధికారాలు సంక్రమింప చేయాలని రాజ్యాంగ నిర్మాతలు భావించారు. ఈ విభజన తర్వాత ఇక్కడా,అక్కడా పొర పొచ్చాలు ఏర్పడ్డాయి. 73 సంవత్సరాలు గడిచిపోయాయి. మొదట్లో జవహర్‌లాల్‌నెహ్రూ నాయకత్వంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక విధానాలను ప్లానింగ్ కమిషన్ ద్వారా మిక్స్‌డ్ ఎకానమీని ప్రోత్సహిస్తూ ప్రభుత్వ సంస్థలనూ, ప్రైవేట్ సంస్థలనూ సమయోచితంగా ఆర్థికరంగంలో ప్రజాశ్రేయస్సు కోసం ఉపయోగించుకున్నాయి. ఈ మధ్యకాలంలో అనేక కారణాల వల్ల పరిస్థితులు మారటంతో ఆర్థిక విధానాలు కూడా మార్పు చెందాయి. 73,74 రాజ్యాంగ సవరణ వల్ల ప్లానింగ్ కమిషన్ స్థానంలో నీతి ఆయోగ్‌ను ఏర్పరిచారు. అంతేకాదు ఎఫ్‌ఆర్‌బిఎమ్( ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ అండ్ బడ్జెట్ మేనేజ్‌మెంట్)వల్ల అన్ని రాష్ట్రాలను ఒక తాటిపైకి తెచ్చే విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. జిఎస్టీ లాంటి వాటి వల్ల టాక్స్ విధానాలలో మార్పు రావడంతో కేంద్రం ఈ ఫెడరల్ విధానంలో బలపడిన సూచనలు కూడా కనపడుతున్నాయి. టాక్స్ మినహాయింపులు, టాక్స్ బెనిఫిట్స్ వల్ల ధనికులకే మరింత లాభం జరిగిన భావన క్రమేపీ ఈ దేశంలో బలపడుతున్నది. భారతదేశాన్ని ఇదివరకటి మాదిరి ఒక్క పార్టీయే పాలించడం లేదు. బహుళ పార్టీలు ఉద్భవించడంతో రాజకీయాల పరిధులూ,పరిస్థితులూ, దేశంలోని సామాజిక స్థితిగతులు, సాంకేతికంగా అభివృద్ధి చెందడం, సామాన్యుల్లో అవగాహన అన్ని విషయాల్లో పెరగడం, ప్రభుత్వాల చర్చలను నిశితంగా పరిశీలించే స్థితిని ఏర్పరిచాయి. అధికారాల విభజన లిస్టుల వరకే పరిమితమయ్యాయా అన్న సందేహం ప్రజలలో కలుగుతున్నది. గ్రామ స్థాయి, మండలస్థాయి, జిల్లా పరిషత్ స్థాయిల్లో ప్రజల్లోని నాయకుల అధికారాలు కనుమరుగయ్యాయి. గ్రామ సర్పంచ్ గ్రామానికి కావల్సిన అభివృద్ధి కార్యక్రమాలు ఇదివరకు చేయకపోతే నిలదీసేవారు. తదుపరి ఎన్నికలలో ఓడించేవారు. అధికారాల విభజన గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయివరకు కొట్టొచ్చినట్లు కనపడేది! ఇప్పుడేదీ ఆ పరిస్థితి! అన్ని అధికారాలూ ముఖ్యమంత్రి చేతిలోనూ, కేంద్రంలో ప్రధానమంత్రి చేతిలోనూ కేంద్రీకరించబడి ఉండటం మనం చూసే పరిస్థితి ఏర్పడింది. చట్టాల ప్రకారం అన్ని వ్యవస్థలు ఉంటాయి. గ్రామ పంచాయతీ ఎమ్‌పిటిసి, జెడ్‌పిటిసి అన్నీ ఉన్నాయి.చేసేవారు క్షేత్రస్థాయిలో జవాబుదారీతనంతో ఉండరు!ఈఅనూహ్య పరిస్థితులలో రాష్ట్రాలు ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలున్నాయి. అరకొర పనులు అధికారులూ, ముఖ్యమంత్రి 'ఊ' అంటేనే జరుగుతాయి.ఎన్నుకోబడ్డ ఎమ్మెల్యేలు పట్టించుకోరు. ఏదైనా ముఖ్యమంత్రులు చేయాల్సిందే. ఎమ్మెల్యేలు



స్వయంగా వ్యవహరించలేని పరిస్థితి. రాజ్యాంగం రచిస్తున్నప్పుడు నిర్మాతలు కొన్ని ముఖ్యమైన విషయాలు ఎవరుఏమిచేయాలి? ఎవరు టాక్స్ లు వేయాలి అన్నవి ప్రభుత్వాలకే వదిలేసినట్లుంది. ఏ స్థాయిలో ఎవరి 'రోల్' ఏమిటి అన్నది కిందిస్థాయిలో, మధ్య స్థాయిలో, ఉన్నతస్థాయిలో నిర్వహించాల్సిన ఈస్థితి ఆర్థిక విషయాలు విభజించకపోవడంతో ఏర్పడింది. నిజానికి 73,74 రాజ్యాంగ సవరణలు చేసేటప్పుడయినా ఆ విభజనావకాశాన్ని వినియోగిం చుకోలేదు. 11,12 షెడ్యూల్డు ప్రవేశపెట్టినా పంచాయతీరాజ్,మున్సిపల్ సంస్థలకు సంబంధించిన విషయాలు కూడా స్టేట్ లిస్టు, కంకరెంట్ లిస్టులలోంచి తీసుకొని మరింత గజిబిజిని ఏర్పరిచారు. ఇప్పటికైనా ఆర్థికంగా పనులపరంగా బాధ్యతలను స్పష్టీకరించాల్సిన అవశ్యకత ఉంది. కేంద్ర,రాష్ట్రాల బడ్జెట్‌ల ప్రక్రియను పారదర్శకంగా వ్యవస్థీకరణ చేయలేదేమో అన్న సందేహం ఈ మధ్యకాలంలో చాలారాష్ట్రాల్లో,కేంద్రంలో జరుగుతున్న విచ్చలవిడి అప్పుల వ్యవహారం గమనిస్తే తెలుస్తుంది. డబ్బు, ఖర్చు, పొందిన లాభం, ఆర్థిక సంవత్సరం లెక్కలలో తప్పక పొందుపర్చాల్సిన అవసరం ప్రభుత్వాలు గమనించకపోవడం విచారకరం. రాబోయే ఫైనాన్స్ కమిషన్ ఈ విషయంలో స్పష్టమైన మార్గదర్శకసూత్రాలు ఇవ్వాలి. 3.2మిలియన్ల ఎన్నుకోబడ్డ ప్రతినిధులు, 2.5 లక్షల గ్రామస్థాయి, పట్టణ స్థాయి లోకల్ గవర్నమెంటులు ఉన్న మనదేశంలో క్షేత్రస్థాయి ప్రజాస్వామ్యం నెలకొల్పలేకపోవడం ఎవరికీ మింగుడు పడని విషయం.ఆ స్థాయిలోనే పౌరుడికి ఇవ్వాల్సిన సౌకర్యాలు, సేవలు, ఇవ్వలేని పరిస్థితి ఈ విషయం కూడా ఫైనాన్స్ కమిషన్ నిశితంగా పరిశీలించి, సవరణ చర్యలను సూచించాలి. బడ్జెట్ ప్రొవిజన్ లేని అప్పులు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చేస్తున్నాయి. బడ్జెటేతర అప్పులంటే బడ్జెట్‌లో చూపించనివైనా తప్పక చెల్లించాల్సినవే! వీటిని ఎవరూ పట్టించుకోరు.రిపోర్టు చేయరు! నిజానికి ఆదాయం, ఖర్చు వివరాలు ఏదో ఒక బడ్జెట్ హెడ్‌లో చూపించి తీరాలి. అది అన్ని దేశాల వారు ఆచరించే విధానం. కార్పొరేషన్లు, పబ్లిక్‌సెక్టార్ అండర్ టేకింగ్స్, మార్కెట్ లోంచి అప్పుగా తీసుకుంటారు. కానీ వాటిని తిరిగి ఇచ్చే బాధ్యత ప్రభుత్వాల మీదనే పడుతుంది. ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చిన అప్పులను కూడా చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అవుతుంది. కేంద్ర ప్రభుత్వం కంట్రోల్ చేయగలిగితే ఆర్థిక క్రమశిక్షణ ఏర్పడుతుంది. కేంద్రమే ఉదార వైఖరితో రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు అప్పులు తీసుకున్న పక్షంలో ఎవరు నియంత్రించగలరు? పిండి కొద్దీ రొట్టె సూత్రం ఎవరూ పాటించని పరిస్థితి. వ్యక్తులు అప్పుల పాలైతే కోలుకోలేరు. కానీ ప్రభుత్వాలు ప్రజల దగ్గర పన్నులు వసూలు చేసి, అభివృద్ధి లేని సంక్షేమ పథకాలు ఓట్ల కోసం తలపెడితే ప్రభుత్వాలు ఆ భారాన్ని పన్నులు చెల్లించిన వ్యక్తుల మీదనే వేయకతప్పదు. ఇవ్వాల పదవిలో ఉన్న పార్టీ రేపు ప్రభుత్వంలో లేనప్పుడు ఏవిధంగా ఆ బరువును తొలగించాలి. ప్రభుత్వాలు ఏర్పడేవి ప్రజలకోసం! ప్రజలను తాకట్టుపెట్టే ప్రభుత్వాలను ఎవరు నియంత్రించాలి? ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఈ సామాజిక బాధ్యతను సీరియస్‌గా తీసుకుంటేనే పరిష్కారం లభ్యమవుతుంది. మన ప్రభుత్వాలు ఏదో ప్రజలకు చేయాలనే తపనతోనే కార్యక్రమాలు జరుగుతుండొచ్చు. ఇప్పటి వరకు మనదేశం కొంతలో కొంత అభివృద్ధి పథంలో నడుస్తున్నదంటే దానికి కారణం ఇంకా అన్ని విలువలతో కూడుకున్న నాయకులు ఉండబట్టే. అయితే ఈ మధ్యకాలంలో సంపద అనుకున్న స్థాయిలో పెరగకపోవడంతో అభివృద్ధి కుంటుపడుతున్నదా అన్న సంశయం కలుగుతున్నది.మోడీజీ లాంటి నిజాయితీతో వ్యవహరించే ప్రధాన మంత్రి మన దేశానికి ఉన్నప్పుడు ఈ క్లిష్టమైన పరిస్థితినుంచి విముక్తి లభిస్తుందన్న చిన్నఆశ ఇంకా మిణుకు మిణుకుమంటూనే ఉంది.సంక్షేమంతోపాటు అభివృద్ధిసాధన కూడా ముఖ్యమే. సంక్షేమం వ్యక్తులకు లాభాలను సమకూర్చవచ్చు. అభివృద్ధి సమాజానికి శాశ్వత వనరులను ప్రసాదిస్తుంది. శాశ్వత ప్రయోజనాన్ని తాత్కాలిక లాభంకోసం దేశప్రజలు వదులుకోకూడదు. ●

# 'జమిలి' లోగుట్టు షరామామూలే!

వరిగొండ నవీన్ కుమార్

ఎప్పటికప్పుడు ఇదిగో జమిలి అదిగో జంట ఎన్నికలంటూ ఊరించడం కేంద్ర ప్రభుత్వానికి కొత్తేమీ కాదు. తరచు ఇది చర్చనీయాంశంగానే ఉంటోంది తప్ప ఎప్పుడూ ఒక అడుగు ముందుకు కదలలేదు. నిజానికి జమిలి ప్రస్తావన ఇప్పటిది కాదు. మొన్నటి లోక్‌సభ ఎన్నికలనంతరం సాక్షాత్తూ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నోటి నుండి జాలువారిన ప్రతిపాదనే. అంతకుముందు 2015లో కూడా ఒకసారి నలుగురి నోళ్లల్లోనూ నానిన ప్రతిపాదనే ఇది. దీని వెనుకనున్న ప్రాతిపదిక 'ఒకే దేశం- ఒకే ఎన్నిక' సిద్ధాంత ప్రాతిపదికే దీని నేపథ్యం.కాగా ఇంతవరకు మేధావులు, వివిధ రాజకీయ పక్షాల వారే జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాల గురించి మాట్లాడేవారు. ఎన్డీయేలో భాగస్వాములుగా ఉన్న వివిధ పార్టీలు కూడా ఈ ప్రస్తావనాంశంవైపు మొగ్గు చూపలేదు. జమిలిని దాదాపుగా అన్ని మిత్రపక్షాలు వ్యతిరేకించాయి.రాజ్యాంగ చట్ట సవరణలెన్ని చేసినా 'జమిలి' సాధ్యం కానేకాదని వారి వాదన. దాని గురించి నిర్ణయం తీసుకోవాలంటే కొన్ని చట్టాలు మార్చాల్సి ఉంటుందని చెబుతూనే దాని సాధ్యాసాధ్యాల గురించి విస్తృతంగా అభిప్రాయాలు వెలిబుచ్చేవారు. మిత్రపక్షాల మధ్యనే చాలా వైరుధ్య అభిప్రాయాలు వెల్లడయ్యేవి. అలా కాలగమనంలో ఎలాంటి నిర్ణయంతీసుకోకుండానే కాలక్షేపం జరిగేది. ఈలోగా మరో అంశంపైకి దృష్టి పెడితే కనపడితే అన్నిపక్షాల వారూ వేరే అంశంలోకి వెళ్లిపోయారు. అలా నాలుగేళ్లు గడిచిపోయింది. ఇప్పుడు మళ్లీ తాజాగా 'జమిలి' ప్రస్తావనఅయితే అప్పటికీ ఇప్పటికీ తేడా ఏమిటంటే ఈసారి ఏడు విధివిధానాలతో మాజీ రాష్ట్రపతి రామనాథ్‌కోవింద్ నేతృత్వంలో సాధ్యాసాధ్యాల పరిశీలనకు ఒక కమిటీని వేయడం. కమిటీ కూర్పులో ఉన్న ఎనిమిది సభ్యుల్లో ఒకరైన లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతిపక్ష నేత సభ్యుడు అధీర్ రంజన్ చౌదరి మాత్రం ఈ కమిటీలో ఉండేం




దుకు ఇష్టపడలేదు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు ఆ కమిటీలో చోటు కల్పించకపోవడమే ఆయన నిర్ణయానికి కారణం. తరచు ఎన్నికలు నిర్వహించాల్సి వచ్చినప్పుడల్లా ఆయా రాష్ట్రాల్లో, ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు ఆటంకం ఏర్పడుతున్నరీత్యా అలాంటి పరిస్థితులను అధిగమించేందుకు జమిలి ఎన్నికల విధానం మంచిదని ప్రధాని ఎప్పటి నుంచో చెబుతూనే ఉన్నారు. లోక్‌సభ, శాసనసభలకు 1951-52 నుంచి 1967 వరకు ఇక కాలంలో ఎన్నికలు జరిగాయి. న్యాయశాఖ పార్లమెంటరీ స్థాయి సంఘం 2015 డిసెంబరులో ఇచ్చిన నివేదికలో రెండు విడతలుగా జమిలి ఎన్నికలు నిర్వహించవచ్చుననే నిర్ణయానికి వచ్చి ఆ మేరకు సిఫార్సులు చేశారు. మళ్లీ ఇన్నాళ్లకు ఆ నివేదిక స్వరూపం బయటపడి ఏక కాలంలో ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించడానికి తగిన కార్యాచరణ ఎలా ఉండాలనేది ప్రధానంగా చర్చించడమే ఈ కమిటీ ప్రధాన కర్తవ్యంగా భావిస్తున్నారు. ఒకేసారి జమిలి ఎన్నికలంటే కేంద్ర బలగాలు, ఎక్కువ సంఖ్యలో ఈవిఎంలు అవసరం. వాటికోసం అధిక వ్యయం తప్పదు. ఇలాంటి అంశాలే కాకుండా, రాజీనామాలు, ఉప ఎన్నికలు, హంగ్ సభలు, పార్టీ ఫిరాయింపుల వంటి అంశాలపై ఎలాంటి చట్టసవరణలు చేయాలి. రాజ్యాంగ సవరణల విషయంలో రాష్ట్రాలపాత్ర ఇవన్నీ చిక్కుముడులుగానే తారసపడతాయి. అంటే నల్లేరు మీద నడక కాదన్న మాటేగా! తాజా కమిటీ జమిలి ఎన్నికల అసాధ్యాన్ని ఏ మేరకు సుసాధ్యం చేయగలదో కొన్ని రోజులు వేచిచూద్దాం! ఒకపక్క కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ముందస్తుకు మొగ్గు చూపుతోందన్న వార్తలు, మరోపక్క ఎన్నికల సాగతీతకు దోహదపడే జమిలి సాధ్యాసాధ్యాల సిఫార్సుల కమిటీ కూర్పు ఒకదానికొకటి పొంతన కుదరని విన్యాసాలుగానే ద్యోతకమవుతోంది. మరోసారి ఇలాంటి ప్రస్తావనలు వచ్చినప్పుడు కానీ ప్రభుత్వ ఆలోచనలు బయటకు రావు.షరామామూలుగా సాగిపోయే ఇలాంటి అంశాల విషయంలో కామాలే కానీ ఫుల్‌స్టాప్‌లుండవని అర్థమై, అదొక రాజ్యాంగ ప్రహసనమని తేలడానికి ఎంతో కాలం పట్టదు. ఇక్కడ విచిత్రమేమిటంటే భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేనిది మాజీ రాష్ట్రపతి ఆధ్వర్యంలో జమిలి సాధ్యాసాధ్యాలు నిర్ణయాక కమిటీ వేయడమే! ●

# అమెరికాపై చైనా ఆర్థిక విధానాల ప్రభావం!

బి. లలితానంద ప్రసాద్

సంవత్సరాల తరబడిగా అమెరికా ఆర్థిక విధానాలన్నీ చైనాని ఎదుర్కోవడంలో నిమగ్నమయ్యాయి. కేంద్రీకృతమయ్యాయని 2016లోనే అక్కడి ముగ్గురు ఆర్థిక శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ విషయాన్ని ద్వైపాక్షిక చైనా వాణిజ్య కారణంగా ఏ విధంగా అక్కడి పరిశ్రమలు చైనాకి తరలివెళ్లింది. పారిశ్రామికీకరణ తిరోగమనం పయనించింది.కీలక ఉత్పత్తులతోపాటు తయారీ రంగ ఉద్యోగ అవకాశాలు మరలిపోయాయో గమనించారు. దీనినే వారు 'చైనా షాక్'గా అభివర్ణించారు. పరిస్థితులు అప్పటి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వాణిజ్య విధానాలు, ప్రస్తుత అధ్యక్షుని నూతన పారిశ్రామిక విధానాలు అగ్నికి ఆజ్యం పోసినట్లు నిరూపిస్తున్నాయి. వారిరువురు చైనా తమ దేశానికి ప్రపంచంలోనే తీవ్ర సవాలు విసురుతున్నట్లు భావిస్తున్నారు.మొత్తంమీద కొంతలో కొంత ఈ చైనా షాక్‌ను, సవాళ్లను అధిగమించనున్నట్లు అంతకంతకు స్పష్టమవుతుంది. కానీ వారిని మరింతగా కల్లోల పరుస్తుంది 'ట్రంప్ షాక్' నుండి ఎలా బయటపడాలో తెలియక అక్కడఅంతా ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. దీనికి సంబంధించిన విశ్లేషణలు స్థానిక పత్రిల్లో ఇటీవల వచ్చాయి. అవి వాస్తవికంగా భవిష్యత్తు నిర్దేశంగా కనిపిస్తున్నాయి. అక్కడ అమెరికాలో చైనా షాక్‌కు సంబంధించిన చర్చలు ఎప్పటి నుంచో జరుగుతున్నాయి. ఇది ఆశించినంత శక్తివంతమైనదా? అనే సందేహాలు ఉన్నాయి. దీన్నే మరో విధంగా ప్రపంచీకరణ షాక్‌గా వాస్తవానికి భావించాల్సి వస్తుంది. పశ్చిమ దేశాల్లోని తయారీ రంగపు ఉద్యోగ అవకాశాలు వర్ధమాన దేశాలకు తరలిపోవలసిన దానికి బదులుగా చైనాకి తరలిపోయాయి అనేది వాస్తవం.ఏమైనా 15 సంవత్సరాల క్రితమే చైనాషాక్‌కు ముగింపు ఉండాల్సిందని భావించారు. కానీ దాని రాజకీయ ప్రభావం శక్తివంతమైనది. ప్రస్తుత పరిస్థితి ఒకప్పటి కన్నా పూర్తిగా భిన్నమైనదిగా వారు గ్రహిస్తున్నారు. చైనా ఆర్థిక పరిస్థితి ఒకప్పటిలాగా లేదు. వృద్ధిరేటు గడచిన (జూన్) త్రైమాసికంలో 0.8 శాతం. ఇది ప్రభుత్వ వార్షిక అంచనాలకన్నా అతి తక్కువ. ధరలు, మాంద్యం, దగ్గరలో ఉన్నట్లు. అంటే ఎవరు ఏమీ కొనడం లేదని, కొత్త గృహాల అతిపెద్ద 100 కంపెనీల అమ్మకాలు గత నెలలో (జులై) 33 శాతం పడిపోయాయి. గత సంవత్సరంతో పోల్చినప్పుడు నిరుద్యోగ యువత ఇరవై శాతం. పర్యాటక రంగం తలకిందులయింది. ఈ సంవత్సరం మొదటి మూడు నెలల్లో కేవలం 52వేలు మాత్రమే అంతర్జాతీయ పర్యాటకులు పర్యటించారు ట్రావెల్ ఏజెంట్స్ ద్వారా. ఇది 2019లో మొదటి మూడు నెలల్లో 3.7 మిలియన్లు అంటే 37 లక్షల మంది విదేశీయులు పర్యటించారు. అప్పటి గణాంకాలతో పోలిస్తే ఇది అత్యంత తక్కువ. పీటర్సన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎకనామిక్స్ అధ్యక్షులు ఎస్ పోషణ్ ఈ మందగమనానికి కరోనా గాని లేక ఉక్రెయిన్ యుద్ధం కారణాలు కాదు అంటున్నారు. బదులుగా జిన్‌పింగ్ ఆర్థిక వ్యూహాలు, వాటి ప్రాధాన్యతలో స్వేచ్ఛమార్కెట్, అభివృద్ధి కన్నా రాజకీయాలు, పార్టీపర అంశాలు అధికంగా ఉండటానికి



చెల్లిస్తున్న మూల్యం ఇది. పోషణ్ ప్రకారం చైనీయులు 2015 లోనే అధిక రాజకీయ జోక్యం గమనించారు. దానితో పొదుపు పెంచారు. వినిమయం తగ్గించారు. అప్పటి నుండి వారి జిడిపిలో బ్యాంకు డిపాజిట్లు అత్యధికంగా 50 శాతం కలిగి ఉన్నాయి. వారి భయం అభద్రతలను ఎదుర్కొనేందుకు అని కొనసాగిస్తూ గృహస్తులు, చిన్నవ్యాపారస్తులు నగదు పొదుపులను ఎంచుకున్నారు. దీర్ఘకాల పెట్టుబడుల కన్నా ఫలితంగా వృద్ధి క్రమంగా దిగజారింది. పోషణ్ చైనా మందగమనాన్ని ఇదే స్థితిలో ఉన్న వెనిజుల, టర్కీ, రష్యా, హంగేరిలలో భాగంగానే చూస్తున్నారు. అయితే ప్రభుత్వం ఆత్రంగా వృద్ధి కొరకు మార్కెట్ మిత్రత్వ విధానాలవైపు దృష్టి సారిస్తుంది. కానీ అక్కడ నాయకత్వస్థానం సుస్థిరం అవడంతో రాజకీయ జులుం ప్రబలడం కారణంగా ఆర్థిక అజమాయిషీతో కంపెనీలు బీటలు వారి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. త్వరలోనే అది ఆర్థికంపై రాజకీయం పైచేయితో వృద్ధి మందగించింది. ఒకసారి నిరంకుశ పాలన, సామాన్య గృహస్తులు విశ్వాసం కోల్పోతే అది తిరిగి పొందగలగడం దుర్లభం అంటూ వ్యాఖ్యానించారు. ఒకసారి పెద్దఎత్తున ఆర్థికంలో జోక్యం ఆరంభమైతే తిరిగి ఎప్పుడైనా అదే జరగవచ్చు అనేది స్పష్టం. అమెరికా చైనా గురించిన ఆందోళనలలో తరచూ గుర్తుకు వచ్చేది. గతంలో జపాన్ 1980లో, 1990లో తొలి సంవత్సరాల్లో ఆధిక్యత అనంతరం వారి సుదీర్ఘ తిరోగమనం. చైనా భవిష్యత్తు జపాన్‌లా ఉండదు. చైనా మరింత అధ్వానం అన్నారు. దీనిని నిర్ధారిస్తూ చైనా ఆర్థికం అప్పటి జపాన్‌లాగా అస్థిరం, గారికీ కొరత, రియల్ ఎస్టేట్ సమస్యలు, శ్రమశక్తి తగ్గి వయోవృద్ధులు పెరిగే డెమోగ్రాఫిక్ సమస్యలు వగైరాలు అనేకం. పైగా చైనాలోని నిరంకుశ కేంద్రీకృత పాలన వృద్ధి కొరత వలన సంభవించే పరిణామాలతో రగిలేటి సామాజిక ఉద్రిక్తతలకు తట్టుకోలేదు. అయితే రెండు చోట్ల ఒకే సామాజిక సమస్య అయిన జనాభాలో శ్రామికశక్తి తగ్గిపోవడం వలన ఆర్థిక అధికవృద్ధి నిలుపుకోగలగటం కొనసాగించడం కీలకం. ఈ సందర్భంగా అమెరికా క్రమంగా వృద్ధి దిశలో ఉండటం ఆశ్చర్యకరం. ఇది అంచనాలను మించి ఉంది. ద్రవ్యోల్బణం ఆశించిన దాని మించి తగ్గుతూ ఉంది. ఉద్యోగ అవకాశాలు మెరుగుఅవుతూ ఉన్నాయి. అయితే రుణసేకరణలో అమెరికా రేటింగ్ ట్రిబుల్ ఏ కోల్పోయింది. ఇది అతిపెద్ద రేటింగ్ ఏజెన్సీలు ఇచ్చేవి. అమెరికా సమస్య ఆర్థిక మౌలికఅంశాలకు మాత్రమే సంబంధించినది కాదు. అవి ఎలాగూ బలంగానే ఉన్నాయి. వారికి అసలు సమస్య రెండో షాక్. అందులోనే ఆదేశం కొట్టుమిట్టాడుతోంది. అది ట్రంప్ షాక్. అక్కడ దేశమంతా చూసింది. ప్రజాస్వామ్యం పేరుతోనే తనకు అందుబాటులో ఉన్న, వచ్చిన ప్రతి వ్యవస్థలని ఎంతగా దుర్వినియోగం చేసింది. తనకు అడ్డం వచ్చిన ఎంతటి ప్రజాస్వామ్య వ్యవస్థనైనా తుత్తునియలు చేయడంలో ఆయన సిద్ధహస్తుడుగా నిరూపించుకున్నారు. తన రిపబ్లిక్ పార్టీని కబ్జా చేసేశాడు. అన్ని కీలక పదవులలో తన వారిని నియమించుకున్నాడు.ఎంతటి అవినీతిపరుడైనా, నైతికతకు ఎంత తిలోదకాలు ఇచ్చినా తిరిగి మరల ఆయనే ఆ పార్టీ తరపున ఎంపికైతే అది గతఎన్నికల అప్పటికన్నా మించిన మరో సంక్షోభానికి దారి తీయవచ్చు. ఇంతవరకు అమెరికా చైనా షాకింగ్ ఎదుర్కొని నిలవగలిగింది. ఇక ఈ ట్రంప్ షాక్‌కు ఎలాంటి పరిష్కారాలు ఇప్పటివరకు కనిపించడం లేదని అక్కడ వారంతా ప్రస్తుతం ఎంతగానో బెంబేలెత్తుతున్నారు. ●

# జి-20 సదస్సుకు హాజరవుతున్న దేశాధినేతలు వీరే!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** భారత్ అధ్యక్షతన జరిగే జి20 సదస్సుకు అత్యధికదేశాల ప్రతినిధులు,అధినేతలు తమ రాకను ధృవీకరిస్తే మరికొందరు ఈసారి జి20 భారత్ సదస్సుకు డుమ్మాకొడుతున్నారు. ఆర్థికంగా సుసంపన్నంగా ఉన్న 20 దేశాల కూటమి సదస్సు రెండురోజులపాటు డిజిటల్ పరివర్తనం, వాతావరణ మార్పులు, ఆర్థిక సమృద్ధి, ఇతర కీలక గ్లోబల్ అంశాలపై చర్చించేందుకు అవకాశం ఉంది. అలాగే సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపైనా, ఆహారభద్రత వివిధ అంశాలు కీలక అజెండాగా ఈ సదస్సు జరుగుతోంది. హాజరవుతున్న వివిధ దేశాల అధ్యక్షులను చూస్తే అగ్రరాజ్యం అధినేత జోబైడెన్ అధికారికంగా ధృవీకరించారు. ప్రధానిమోడీతో ఆయన ద్వైపాక్షిక భేటీ జరుపుతారు. జి20 సదస్సులో శని ఆదివారాల్లో పాల్గొంటారు. రష్యా ఉక్రెయిన్ యుద్ధంప్రపంచ వ్యాప్తంగా ఏర్పడుతున్న ప్రభావాలపైనా చర్చలు జరుగుతాయి. అంతర్జాతీయ అభివృద్ధి బ్యాంకులపై ఈ యుద్ధం ప్రభావం ఉంటుందన్న అంశం చర్చకు రానున్నది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ జి20 సదస్సుకు రావడంలేదన్న సంగతి తెలిసిందే. ఆయనకుబదులుగా చైనా ప్రతినిధిగా చైనా ప్రీమియర్ లీక్వియాంగ్ హాజరవుతున్నారు. జి20 నేతల సదస్సుకు చైనా అద్యక్షుడు హాజరుకాకపోవడం మొదటిసారి. జి20 సదస్సు మొట్టమొదటిసారిగా 2008లో జరిగింది. కొవిడ్ కాలంలో రెండు పర్యాయాలు కూడా జిన్‌పింగ్ వర్చువల్‌గా హాజరయ్యారు. బ్రిటన్‌ప్రధాని రిషిసునక్ ప్రధాని హోదాలో సదస్సుకు వస్తున్నారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని అల్బనీస్ భారత్ పర్యటన ఖరారయింది. మూడుదేశాల పర్యటనకు వెళతారు. ఇండోనేసియా, ఫిలిప్పీన్స్‌దేశాల్లో పర్యటిస్తారు. కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రుడావు ముందు ఇండోనేసియాలోజరిగే ఆసియాన్ సదస్సుకు, ఢిల్లీలో జి20 సదసుసలో పాల్గొంటారు. జర్మనీ ఛాన్సలర్ ఓలాఫ్ షోల్జ్ కూడా తన రాకను ధృవీకరించారు. అలాగే జపాన్‌ప్రధాని ఫుమియో కిషిడా, దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యియోల్ కూడా హాజరవుతున్నట్లు తెలిపారు. ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ 9,10 భారత్‌లోనే ఉంటారు. జి20 సదస్సులో పాల్గొనడంతోపాటు మోడీతో ద్వైపాక్షిక చర్చలుజరుపుతారు. ఇక సౌదీ అరేబియా యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్ తన రాకనను ధృవీకరించాల్సి ఉంది. దక్షిణాఫ్రికాఅధ్యక్షుడు సిరిల్ రాంఫోసా జి20 భారత్ అధ్యక్షతకు పూర్తి మద్దతు ప్రకటించారు. బంగ్లాదేశ్‌ప్రధానమంత్రి షేక్ హసీనా ఈ సదస్సులో పాల్గొంటున్నారు. పరిశీలకుల హోదాలో ఆమె వస్తారు. ఇక టర్కీ అధ్యక్షుడు తయ్యిప్ ఎర్డొగాన్, అర్జెంటీనా అధ్యక్షుడు ఆల్బర్టో ఫెర్నాండెజ్, నైజీరియా అధ్యక్షుడు బోలాటినుబు వస్తున్నారు. జి20సదస్సులో పాల్గొనడంతోపాటు తమ దేశాలకు విదేశీ పెట్టుబడులు ప్రోత్సహించేందుకు కూడా వారు చర్చలు జరుపుతారు. ఇక రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ ఈ సదస్సుకు హాజరు కావడంలేదు. అంతర్జాతీయ క్రిమినల్‌కోర్టు పుతిన్ ఉక్రెయిన్‌లో యుద్ధనేరాలకు పాల్పడుతున్నారని అరెస్టు వారంట్ ఝారీచేసిన సంగతి తెలిసిందే. భారత్ పర్యటనలో అరెస్టు సమస్య ఉన్నందున ఆయనకు బదులుగా విదేశాంగమంత్రి సెర్గేయి లావ్రోవ్ జి20 సదస్సుకు హాజరవుతున్నారు. అలాగే యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాండర్‌లేయేన్, యూరోపియన్ మండలి అధ్యక్షుడు ఛార్లెస్ మైఖెల్‌లు కూడా తమ రాకను ధృవీకరించాల్సి ఉంది. మెక్సికో అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యుయేల్ లోపెజ్ ఒబ్రేడార్‌కూడా ఈసారి జి20 సదస్సుకు హాజరుకావడంలేదు. అలాగే ఇటలీ ప్రధాని జియోర్జియా మెలోని, ఇండోనేసియా అధ్యక్షుడు జోకో విడోడోలు కూడా సదస్సుకు హాజరవుతారన్న ధృవీకరణ భారత్‌కు అందలేదు.



**Ref.D/236/2021, dt. 04-09-2023**

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం

ఫారమ్ నెం. VII

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావసం, పునఃస్థాపనలో న్యాయరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్ర ప్రదేశ్ నియమావళి 2014లో రూల్ -25, సబ్ రూల్ (1) ననుసరించి)

**రూఢి ప్రకటన**

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్ట పరచిన కట్టడములు మరియు చెట్లు ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురయ్యే నిమిత్తం **అల్లూరి సీతారామరాజు జిల్లా, వి.ఆర్.పురం మండలం, ప్రత్తిపాక** గ్రామంనకు సంబంధించిన కట్టడములు మరియు చెట్లు అవసరమైనవని స్పెషల్ కలెక్టరు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టంలోని 15వ విభాగంనను సరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టరు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజాప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూ సేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్లను సమకూర్చినారు. ఈ క్రింది రూఢి ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

**రూఢి ప్రకటన**

స్పెషల్ కలెక్టరు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా కట్టడములు మరియు చెట్లు ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురయ్యే నిమిత్తం అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

**షెడ్యూల్**

గ్రామం : **ప్రత్తిపాక** మండలం : **వి.ఆర్.పురం** జిల్లా : **అల్లూరి సీతారామరాజు**

| వ.సం. | సర్వే నం. | భూ వివరములు | ఖాతా.నం. | షెడ్ నం | పట్టాదారుని యొక్క పేరు | ఇంటి స్వాభవం | సరిహద్దులు తూ | ప | ఉ | ద | చెట్లు వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 80-3 | ప్ర. భూమి | 1-540 | 1 | పెట్టి వెంకట రమణ తండ్రి రామయ్య | తాటియాకుల ఇల్లు | రోడ్డు | పెట్టి గంగమ్మ | పెట్టి రామయ్య | స్కూలు | -- |
| 2 | 80-3 | ప్ర. భూమి | 1-73 | 2 | పెట్టి రంగమ్మ భర్త సుబ్బయ్య | తాటియాకుల ఇల్లు | పెట్టి వెంకట రమణ | ఖాళీస్థలం | పెట్టి రామయ్య | స్కూలు | -- |
| 3 | 80-3 | ప్ర. భూమి | 1-49/1 | 3 | పెట్టి రామయ్య తండ్రి సుబ్బయ్య | సిమెంట్ రేకుల ఇటుకల ఇల్లు, సిమెంట్ రేకుల బాత్‌రూమ్ | రోడ్డు | సాయం దూలమ్మ | పైడా తమ్మయ్య | స్కూలు | చింత-1, దబ్బ-1 సీతాఫలం-1 |
| 4 | 80-3 | ప్ర. భూమి | 1-13 | 4 | పైడా తమ్మయ్య తండ్రి రాజయ్య | పెంకుటిల్లు సిమెంట్ రేకుల బాత్‌రూమ్ పశువుల పాక ధాన్యం షెడ్ సిమెంట్ రేకుల షెడ్ | రోడ్డు | కుంజా రాజయ్య | కుంజా రాజయ్య | పెట్టి వెంకయ్య | సీతాఫలం-1 |
| 5 | 80-3 | ప్ర. భూమి | 1-18 | 5 | కుంజా రాజయ్య తండ్రి తమ్మయ్య | తాటియాకుల ఇల్లు సిమెంట్ రేకుల బాత్‌రూమ్ | రోడ్డు | సాడి తమ్మయ్య | రవ్వ కన్నయ్య | పైడా తమ్మయ్య | సీతాఫలం-1, పనస-1 |
| 6 | 80-3 | ప్ర. భూమి | 1-545 | 6 | రవ్వ కన్నయ్య తండ్రి బుచ్చయ్య | తాటియాకుల ఇల్లు తాటియాకుల వంట పాక సిమెంట్ రేకుల బాత్‌రూమ్ | రోడ్డు | రవ్వ కృష్ణ | పెట్టి నర్సమ్మ | కుంజా రాజయ్య | -- |
| 7 | 80-3 | ప్ర. భూమి | 1-546 | 7 | రవ్వ కృష్ణ తండ్రి కన్నయ్య | తాటియాకుల ఇల్లు సిమెంట్ రేకుల బాత్‌రూమ్ | రవ్వ కృష్ణయ్య | రవ్వ వెంకటేశ్వర్లు | పెట్టి లచ్చయ్య | సాడి లచ్చయ్య | తాటి-2 |
| 8 | 80-3 | ప్ర. భూమి | 1-547 | 8 | రవ్వ లచ్చయ్య తండ్రి కన్నయ్య | సిమెంట్ రేకుల ఇటుకుల ఇల్లు సిమెంట్ రేకుల వంటషెడ్ సిమెంట్ రేకుల బాత్‌రూమ్ మేకల పాక | రవ్వ కృష్ణయ్య | ఖాళీస్థలం | పెట్టి వెంకటేశ్వర్లు | సాడి లచ్చయ్య | సీతాఫలం-1 |
| 17 | 76/4 | పోరంబోకు (గామకంఠం) | 7-151 | 17 | ఉర్మా రాజమ్మ భర్త బుచ్చయ్య | తాటాకుల ఇల్లు | అంగన్‌వాడి | ఉర్మా ఆదెమ్మ | ఖాళీస్థలం | దారి | సిమెంటు రేకుల వంటపాక పశువుల పాక |
| 18 | 76/4 | పోరంబోకు (గామకంఠం) | 7-44 | 18 | ఉర్మా ఆదెమ్మ భర్త రత్తయ్య | పెంకుటిల్లు | | | | దారి | వంటపాక సిమెంటు రేకుల బాత్‌రూమ్ , చింత 1, సీతాఫలం2, జామ 1, నిమ్మకాయ2, మామిడి 2,అరటి 7 |
| 19 | 76/4 | పోరంబోకు (గామకంఠం) | 7-43 | 19 | ఉర్మా సాయమ్మ భర్త వెంకయ్య | సిమెంటు రేకుల ఇల్లు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | దారి | స్కూల్ బిల్డింగ్ | చింత 1 |
| 20 | 76/4 | పోరంబోకు (గామకంఠం) | | 20 | యమ్‌పిపి స్కూల్ పాత బిల్డింగ్ | ఆర్‌సిసి బిల్డింగ్ | | | | | |
| 21 | 76/4 | పోరంబోకు (గామకంఠం) | 7-45 | 21 | బొగ్గా లక్ష్మయ్య తండ్రి పొట్టి | రేకుల ఇల్లు | దారి | ఖాళీస్థలం | కారం రత్తయ్య | ఖాళీస్థలం | మామిడి-1 |
| 22 | 76/4 | పోరంబోకు (గామకంఠం) | 7-50 | 22 | కారం చిన రత్తయ్య తండ్రి బజారు | సిమెంటు రేకుల ఇల్లు | దారి | కారం సత్యం | రోడ్డు | బొగ్గ లక్ష్మయ్య | సిమెంటు రేకుల బాత్‌రూమ్ తాటాకుల ఇల్లు ,అరటి 1 , జామ 1 , సీతాఫలం 1 ,నిమ్మ 1 |
| 23 | 76/4 | పోరంబోకు (గామకంఠం) | 7-60 | 23 | కారం సత్యం తండ్రి ముత్తయ్య | తాటాకుల ఇల్లు | కారం చిన రత్తయ్య | ఖాళీస్థలం | రోడ్డు | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంటపాక ధాన్యం పాక ,చింత 4 , మామిడి 6 , జామ 3 , నిమ్మ 3 , కొబ్బరి 3 |
| 24 | 76/4 | పోరంబోకు (గామకంఠం) | 7-68 | 24 | పొన్నాడ రాంబాబు తండ్రి గోవిందాచారి | సిమెంటు రేకుల ఇల్లు | దారి | దారి | దారి | ఖాళీస్థలం | వంట పాక సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల పాక ,జామ 2 , నిమ్మ 1 |
| 25 | 76/4 | పోరంబోకు (గామకంఠం) | 7-69 | 25 | పరిటాల లక్ష్మీప్రసన్న భర్త కార్తిక్ | తాటాకుల ఇల్లు | కారం కిరణ్ | దారి | ఖాళీస్థలం | జంగాల విజయ్ | .. |
| 26 | 76/4 | పోరంబోకు (గామకంఠం) | | 26 | తాళ్ల సౌజన్య తండ్రి సత్యనారాయణ | సిమెంటు రేకుల ఇల్లు | ఖాళీస్థలం | మిడియం వీరయ్య | ఖాళీస్థలం | దారి | .. |
| 27 | 76/4 | పోరంబోకు (గామకంఠం) | 7-70 | 27 | ఉర్మా పాపయ్య తండ్రి లచ్చయ్య | తాటాకుల ఇల్లు (గోడలు లేవు) | దారి | ఖాళీస్థలం | ఆసు ముత్తమ్మ | ఖాళీస్థలం | వంట పాక సిమెంటు రేకుల బాత్‌రూమ్ , సీతాఫలం1 , జామ 1 , నిమ్మ 1 , అరటి 5 |
| 28 | 76/4 | పోరంబోకు (గామకంఠం) | 1-31 | 28 | ఆసు ముత్తమ్మ తండ్రి లచ్చయ్య | తాటాకుల ఇల్లు | దారి | కారం రాధ | ఉర్మా లక్ష్మీనారాయణ | ఉర్మా పాపయ్య | వంట పాక సిమెంటు రేకుల బాత్‌రూమ్ |
| 29 | 76/4 | పోరంబోకు (గామకంఠం) | 7-64 | 29 | ఉర్మా లక్ష్మీ నారాయణ తండ్రి బుచ్చయ్య | పెంకుటిల్లు | ఖాళీస్థలం | కారం వెంకటేష్ | ఖాళీస్థలం | ఆసు ముత్తమ్మ | వంట పాక సిమెంటు రేకుల బాత్‌రూమ్ మేకల పాక, కొబ్బరి 1 , మామిడి 3 , సీతాఫలం 2 |
| 30 | 76/4 | పోరంబోకు (గామకంఠం) | 7-63 | 30 | ఉర్మా బుచ్చయ్య తండ్రి నారాయణ | తాటాకుల ఇల్లు | ఖాళీస్థలం | ఉర్మా లక్ష్మీనారాయణ | ఖాళీస్థలం | దారి | వంటపాక |
| 31 | 76/1 | గవర్నమెంటు మెరక | 7-66 | 31 | ఉర్మా ముత్తయ్య తండ్రి సీతయ్య | సిమెంటు రేకుల ఇల్లు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | బొడిబోయిన సురేష్‌రావు | వంటషెడ్ (సిమెంటు రేకులు) బాత్‌రూమ్ (సిమెంటు రేకులు) మేకల పాక , జామ 2 ,మామిడి 1 ,సీతాఫలం 3 ,బాదం 1 |
| 32 | 76/1 | గవర్నమెంటు మెరక | 7-67 | 32 | బొడిబోయిన సురేష్‌రావు తండ్రి చంద్రయ్య | సిమెంటు రేకుల ఇల్లు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఉర్మా ముత్తయ్య | దారి | సిమెంటు రేకుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ , నిమ్మ 1, జామ 2 , అరటి 3 ,మామిడి 2 ,సపోటా 1 |
| 33 | 76/1 | గవర్నమెంటు మెరక | 7-57 | 33 | కారం కిరణ్ తండ్రి సత్యం | తాటాకుల ఇల్లు | కారం నాగేంద్రబాబు | మిడియం భద్రయ్య | దారి | రోడ్డు | సిమెంటు రేకుల బాత్‌రూమ్ , అరటి 6 ,జామ 1, నిమ్మ 3 |
| 34 | 76/4 | పోరంబోకు (గామకంఠం) | 7-61 | 34 | జంగాల విజయ్ తండ్రి రాములు | సిమెంటు రేకుల ఇల్లు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | మిడియం భద్రయ్య | రోడ్డు | సిమెంటు రేకుల బాత్‌రూమ్ , సీతాఫలం 1 |
| 35 | 76/4 | పోరంబోకు (గామకంఠం) | 7-59 | 35 | కారం తమ్మయ్య తండ్రి వీరయ్య | తాటాకుల ఇల్లు | కారం రామకృష్ణ | ఖాళీస్థలం | కారం నాగేంద్రబాబు | రోడ్డు | వంట పాక సిమెంటు రేకుల బాత్‌రూమ్ , చింత 2, సీతాఫలం 1 |
| 36 | 76/1 | గవర్నమెంటు మెరక | 7-58 | 36 | కారం రామకృష్ణ తండ్రి తమ్మయ్య | పెంకుటిల్లు | కారం చంద్రయ్య | కారం తమ్మయ్య | కారం నాగేంద్రబాబు | రోడ్డు | సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంటపాక పశువుల పాక , జామ2 ,మామిడి 2 , చింత 1 , సీతాఫలం 2 |
| 37 | 76/1 | గవర్నమెంటు మెరక | 7-56 | 37 | కారం నాగేంద్రబాబు తండ్రి సత్యం | తాటాకుల ఇల్లు | కారం చంద్రయ్య | కారం కిరణ్ | ఖాళీస్థలం | కారం తమ్మయ్య | సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంటపాక , జామ 1 , అరటి 4 ,సీతాఫలం 1 |
| 38 | 76/1 | గవర్నమెంటు మెరక | 7-54 | 38 | సొంది శాంతమ్మ భర్త భసవయ్య | పెంకుటిల్లు | ఉర్మా సీతారామయ్య | ఉర్మా బుల్లెమ్మ | ఖాళీస్థలం | కారం చంద్రయ్య | సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల షెడ్ ప్రహరిగోడ,మేకల పాక , మామిడి 1 , నిమ్మ 1 , జామ 1 ,కొబ్బరి 1 |
| 39 | 76/1 | గవర్నమెంటు మెరక | 7-55 | 39 | ఉర్మా బుల్లెమ్మ భర్త సీతయ్య | తాటాకుల ఇల్లు | సొంది శాంతమ్మ | కారం నాగేంద్రబాబు | ఖాళీస్థలం | కారం చంద్రయ్య | మామిడి 2 , అరటి 3 |
| 40 | 76/1 | గవర్నమెంటు మెరక | 7-54 | 40 | కారం చంద్రయ్య తండ్రి పెదముత్తయ్య | తాటాకుల ఇల్లు | ఉర్మా బుచ్చయ్య | కారం రామకృష్ణ | సొంది శాంతమ్మ | రోడ్డు | సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంట పాక |
| 41 | 76/1 | గవర్నమెంటు మెరక | 7-53 | 41 | కారం రమేష్ తండ్రి చంద్రయ్య | తాటాకుల ఇల్లు | | | | | సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంట పాక ,మామిడి 3 , నిమ్మ 1 , జామ 1 ,సీతాఫలం 2 |
| 42 | 76/1 | గవర్నమెంటు మెరక | 7-52 | 42 | ఉర్మా సీతారామయ్య తండ్రి నారాయణ | పెంకుటిల్లు | ఖాళీస్థలం | సొంది శాంతమ్మ | ఖాళీస్థలం | రోడ్డు | వంట పాక సిమెంటు రేకుల బాత్‌రూమ్ పశువుల పాక ,అరటి 7 , నిమ్మ 1, మామిడి 1 |
| 43 | 76/1 | గవర్నమెంటు మెరక | 1-29/1 | 43 | ఉర్మా బుచ్చయ్య తండ్రి సీతయ్య | సిమెంటు రేకుల ఇల్లు | ఖాళీస్థలం | కారం చంద్రయ్య | ఉర్మా సీతారామయ్య | రోడ్డు | సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల షెడ్ మేకల పాక సీతాఫలం 4 జామ 1 , అరటి 4 |
| 44 | 72/2 | గవర్నమెంటు మెరక | 7-38 | 44 | కారం సొంతమ్మ భర్త మల్లయ్య | పెంకుటిల్లు | ఖాళీస్థలం | కారం లక్ష్మి | ఆది వెంకటేశ్వర్లు | రోడ్డు | సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంట పాక |
| 45 | 72/2 | గవర్నమెంటు మెరక | 7-106 | 45 | ఆది వెంకటేశ్వర్లు తండ్రి బుచ్చయ్య | పెంకుటిల్లు | ఉర్మా వెంకమ్మ | ఖాళీస్థలం | గుడి | కారం శాంతమ్మ | సిమెంటు రేకుల బాత్‌రూమ్ ,సీతాఫలం 1 |
| 46 | 72/2 | గవర్నమెంటు మెరక | 7-37 | 46 | కారం లక్ష్మి భర్త సుబ్రహ్మణ్యం | పెంకుటిల్లు | కారం శాంతమ్మ | దారి | ఖాళీస్థలం | దారి | సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంట పాక |
| 47 | 72/2 | గవర్నమెంటు మెరక | 7-40 | 47 | ఆది సత్యనారాయణ తండ్రి బుచ్చయ్య | సిమెంటు రేకుల ఇల్లు | రోడ్డు | ఖాళీస్థలం | ఆది సంజీవరావు | ఉర్మా నారాయణ | సిమెంటు రేకుల బాత్‌రూమ్ |
| 48 | 72/2 | గవర్నమెంటు మెరక | 7-41 | 48 | అల్లా సంజీవరావు తండ్రి రామానుజయ | పెంకుటిల్లు | రోడ్డు | ఖాళీస్థలం | ఆది విజయ్‌భాస్కర్ | ఆది సత్యనారాయణ | సిమెంటు రేకుల బాత్‌రూమ్,జామ 3 , సీతాఫలం 3 |
| 49 | 72/2 | గవర్నమెంటు మెరక | 7-42 | 49 | ఆది విజయ్‌భాస్కరరావు తండ్రి బుచ్చయ్య | సిమెంటు రేకుల ఇల్లు | రోడ్డు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఆది సంజీవరావు | సిమెంటు రేకుల బాత్‌రూమ్ ,వేప 1 |
| 50 | 72/10 | పోరంబోకు (గామకంఠం) | 7-39 | 50 | ఉర్మా బజారు తండ్రి పెంటయ్య | తాటాకుల ఇల్లు | ఖాళీస్థలం | రోడ్డు | దారి | కారం లక్ష్మి | సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంటపాక పశువుల పాక మేకల పాక |
| 51 | 72/10 | పోరంబోకు (గామకంఠం) | 7-35 | 51 | కారం లక్ష్మి భర్త వెంకటయ్య | తాటాకుల ఇల్లు | ఖాళీస్థలం | రోడ్డు | ఉర్మా బజారు | ఖాళీస్థలం | . |
| 52 | 72/10 | పోరంబోకు (గామకంఠం) | 7-32 | 52 | ఉర్మా ధర్మరాజు తండ్రి రాజయ్య | సిమెంటు రేకుల ఇల్లు | ఖాళీస్థలం | రోడ్డు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్ , వంటపాక , మేకల పాక పశువుల పాక |
| 53 | 72/10 | పోరంబోకు (గామకంఠం) | 7-31 | 53 | ఉర్మా నాగమ్మ భర్త లేటు చినరాజయ్య | సిమెంటు రేకుల ఇల్లు | రోడ్డు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | రోడ్డు | సిమెంటు రేకుల బాత్‌రూమ్ , వంటపాక, సిమెంటు రేకుల షెడ్ |
| 54 | 72/10 | పోరంబోకు (గామకంఠం) | 7-33 | 54 | ఉర్మా కన్నమ్మ భర్త లేటు వీరాస్వామి | సిమెంటు రేకుల ఇల్లు | రోడ్డు | ఖాళీస్థలం | దారి | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల వంట షెడ్ |
| 55 | 72/10 | పోరంబోకు (గామకంఠం) | 7-34 | 55 | ఉర్మా ఎర్రముత్తయ్య తండ్రి పెంటయ్య | ఆర్‌సిసి బిల్డింగ్ | రోడ్డు | ఖాళీస్థలం | ఉర్మా నాగరాజు | దారి | సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల వంట షెడ్ సిమెంటు రేకుల షెడ్ పశువుల పాక ఆర్‌సిసి బాత్‌రూమ్ |

# నా అభిమానులంతా దేవర ఫ్యామిలీ:విజయ్ దేవరకొండ

టాలీవుడ్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ మూవీ ఖుషి . విజయ్ దేవరకొండ, సమంత జంటగా నటించారు. అందరినీ ఆకట్టుకుంది.. మూడు రోజుల్లో రూ70. 23 కోట్లు రాబట్టింది.. ఈసందర్భంగా విశాఖలో బ్లాక్‌బస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హీరో విజయ్ దేవరకొండ, నిర్మాత నవీన్ యెర్నేని, దర్శకుడు శివ నిర్వాణ, యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. నిర్మా త నవీన్ మాట్లాడుతూ మా సంస్థకు ఖుషి లాంటి మెమొరబుల్ మూవీ ఇచ్చిన విజయ్ ,సమంత, శివ అందరికీ థాంక్స్ అన్నారు. మణి రత్నం రోజా లాంటి ఫీల్ ఇచ్చే సినిమా అన్నారు.. ఇలాంటి క్లీన్ ఫ్యామిలీ



ఎంటర్‌టైనర్‌ను నిర్మించినందుకు గర్వంగా ఉందన్నారు.. సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వాహాబ్ మాట్లాడుతూ, ఆడియెన్స్‌కు ధన్యవాదాలు అన్నారు. దర్శక్కుడు శివ నిర్వాణ మాట్లాడుతూ, ఒ క్లీన్ మూవీ అన్నారు. హీరో విజయ్ దేవరకొండ మాట్లా డుతూ, ఈచిత్రంపై చూపిస్తున్న ప్రేమకు ధన్యవాదాలు అన్నారు . ప్రేక్షకులే సినిమా విజయానికి కారణం అన్నారు. ఇప్పటినుంచి నేను నా ఫ్యామిలీతోపాటు మీకోసం కూడ పనిచేస్తా అన్నారు

(7వ పేజీ తరువాయి)

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 56 | 72/10 | పోరంబోకు (గామకంఠం) | 7-36 | 56 | ఉర్మా నాంచారమ్మ భర్త కన్నారావు | పెంకుటిల్లు | రోడ్డు | ఖాళీస్థలం | ఉర్మా సత్యనారాయణ | ఉర్మా ఎర్ర ముత్యాలు | సిమెంటు రేకుల వంట షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల షెడ్ వెనుక వైపు పాత ఇల్లు కేవలం గోడలు మాత్రమే |
| 57 | 72/2 | గవర్నమెంటు మెరక | | 57 | కుంజా కన్నమ్మ భర్త లేటు సూరయ్య | తాటాకుల ఇల్లు | ఖాళీస్థలం | ఉర్మా రామచంద్రయ్య | ఖాళీస్థలం | దారి | వంట పాక |
| 58 | 72/2 | గవర్నమెంటు మెరక | 7-22 | 58 | ఉర్మా రామచంద్రయ్య | సిమెంటు రేకుల ఇల్లు | కుంజా కన్నమ్మ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | దారి | సిమెంటు రేకుల బాత్‌రూమ్ ధాన్యం పాక కోళ్ల పాక |
| 59 | 72/3 | గవర్నమెంటు మెరక | | 59 | ఆరోగ్య ఉపకేంద్రం | ఆర్‌సిసి బిల్డింగ్ | | | | | .. |
| 60 | 72/12 | గవర్నమెంటు మెరక | 7-19 | 60 | ఉర్మా ఆదెమ్మ భర్త లేటు జోగయ్య | తాటాకుల ఇల్లు | దారి | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఉర్మా శోభన్‌బాబు | వంటపాక సిమెంటు రేకుల బాత్‌రూమ్ మేకల పాక |
| 61 | 72/12 | గవర్నమెంటు మెరక | | 61 | ఉర్మా కనకమ్మ భర్త లేటు సత్యనారాయణ | సిమెంటు రేకుల ఇల్లు | ఖాళీస్థలం 0 | దారి | ఖాళీస్థలం 0 | దారి | సిమెంటు రేకుల వంటపాక బాత్‌రూమ్ |
| 62 | 72/13 | గవర్నమెంటు మెరక | 7-28 | 62 | ఉర్మా దేశయ్య తండ్రి జోగయ్య | తాటాకుల ఇల్లు | ఖాళీస్థలం | పూసం సత్యనారాయణ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్ కోళ్ల పాక |
| 63 | 72/13 | గవర్నమెంటు మెరక | | 63 | పూసం సత్యనారాయణ తండ్రి రాఘవయ్య | సిమెంటు రేకుల ఇల్లు | ఉర్మా దేశయ్య | ఉర్మా సుబ్బారావు | దారి | ఉర్మా ముత్యాలు | సిమెంటు రేకుల బాత్‌రూమ్ |
| 64 | 72/13 | గవర్నమెంటు మెరక | 7-25 | 64 | ఉర్మా సుబ్బారావు తండ్రి లచ్చయ్య | తాటాకుల ఇల్లు | పూసం సత్యనారాయణ | దారి | దారి | రోడ్డు | వంటపాక సిమెంటు రేకుల బాత్‌రూమ్ మేకల పాక |
| 65 | 72/14 | గవర్నమెంటు మెరక | 7-27 | 65 | ఉర్మా ముత్తయ్య తండ్రి లచ్చయ్య | సిమెంటు రేకుల ఇల్లు | ఖాళీస్థలం | ఉర్మా సుబ్బారావు | ఉర్మా దేశయ్య | రోడ్డు | తాటాకుల ఇల్లు బాత్‌రూమ్ |
| 66 | 72/13 | గవర్నమెంటు మెరక | 7-18 | 66 | ఉర్మా శోభన్‌బాబు తండ్రి జోగయ్య | తాటాకుల ఇల్లు | దారి | ఖాళీస్థలం | ఉర్మా ఆదెమ్మ | ఉర్మా రామకృష్ణ | సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంట పాక |
| 67 | 72/14 | గవర్నమెంటు మెరక | 7-23 | 67 | ఉర్మా రామకృష్ణ తండ్రి రాజయ్య | సిమెంటు రేకుల ఇల్లు | దారి | ఖాళీస్థలం | ఉర్మా శోభన్‌బాబు | రోడ్డు | సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంటపాక మేకల పాక పశువుల పాక |
| 68 | 72/19 | గవర్నమెంటు మెరక | | 68 | ఉర్మా నాగయ్య తండ్రి వీరాస్వామి | సిమెంటు రేకుల ఇల్లు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | రోడ్డు | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంటపాక కొత్త ఇల్లు కన్‌స్ట్రక్షన్ పైకప్పు లేనిది |
| 69 | 72/19 | హెచ్. ఓ. భూమి | 7-24 | 69 | ఉర్మా వెంకటేశ్వర్లు తండ్రి బజారు | సిమెంటు రేకుల ఇల్లు | ఖాళీస్థలం | ఉర్మా నాగయ్య | రోడ్డు | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్ ధాన్యం పాక వడ్రంగి పాక |
| 70 | 71/6 | హెచ్. ఓ. భూమి | 7-6 | 70 | ఉర్మా వెంకటనారాయణ తండ్రి సీతయ్య | సిమెంటు రేకుల ఇల్లు | ఉర్మా వెంకటేశ్వర్లు | రోడ్డు | రోడ్డు | ఉర్మా భద్రయ్య | సిమెంటు రేకుల బాత్‌రూమ్ |
| 71 | 71/6 | హెచ్. ఓ. భూమి | 7-7 | 71 | ఉర్మా నాగమ్మ భర్త సీతయ్య | సిమెంటు రేకుల ఇల్లు | ఉర్మా వెంకటేశ్వర్లు | రోడ్డు | రోడ్డు | ఉర్మా భద్రయ్య | .. |
| 72 | 72/15 | హెచ్. ఓ. భూమి | 7-4 | 72 | ఉర్మా భద్రయ్య తండ్రి పొద్దయ్య | తాటాకుల ఇల్లు | ఖాళీస్థలం | రోడ్డు | ఉర్మా వెంకటనారాయణ | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల వంటషెడ్ సిమెంటు రేకుల మేకల షెడ్ |
| 73 | 72/18 | గవర్నమెంటు మెరక | 7-3 | 73 | సోలా రామారావు తండ్రి రాములు | తాటాకుల ఇల్లు | ఖాళీస్థలం | రోడ్డు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్ ధాన్యం పాక పశువుల పాక |
| 74 | 71/5 | హెచ్. ఓ. భూమి | 7-5 | 74 | అల్లి హిరన్‌కుమార్ తండ్రి ఎ. కె. గాంధీ | సిమెంటు రేకుల ఇల్లు | రోడ్డు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల షెడ్స్-2 సిమెంటు రేకుల కిరాణాషాపు బోరువెల్ , సీతాఫలం 18 ,రామాఫలం 1 ,జామ 3, మామిడి 3 , కొబ్బరి 3 , వేప 1 |
| 75 | 71/5 | హెచ్. ఓ. భూమి | 7-8 | 75 | అల్లి మాధవరావు తండ్రి అర్జునరావు | పెంకుటిల్లు | రోడ్డు | ఖాళీస్థలం | ఉర్మా పుల్లయ్య | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్ బోరువెల్ |
| 76 | 71/5 | హెచ్. ఓ. భూమి | 7-9 | 76 | అల్లి దమయంతి భర్త కృష్ణరాజు | తాటాకుల ఇల్లు | రోడ్డు | ఖాళీస్థలం | ఉర్మా పుల్లయ్య | ఖాళీస్థలం | .. |
| 77 | 71/5 | హెచ్. ఓ. భూమి | | 77 | ఉర్మా పుల్లయ్య తండ్రి సీతయ్య | సిమెంటు రేకుల ఇల్లు | రోడ్డు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | అల్లి మాధవరావు | సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంటపాక మేకల పాకలు-2 బోరువెల్ |
| 78 | 71/5 | హెచ్. ఓ. భూమి | 7-47 | 78 | కారం ముత్తమ్మ తండ్రి పెదముత్తయ్య | తాటాకుల ఇల్లు | ఖాళీస్థలం 0 | ఖాళీస్థలం 0 | ఖాళీస్థలం 0 | ఖాళీస్థలం 0 | సిమెంటు రేకుల బాత్‌రూమ్ |
| 79 | 71/6 | హెచ్. ఓ. భూమి | 7-155 | 79 | మన్నె రామకృష్ణ తండ్రి బాలయ్య | పెంకుటిల్లు | ఖాళీస్థలం | రోడ్డు | అల్లి భాస్కరరావు | రోడ్డు | సిమెంటు రేకుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ |
| 80 | 71/6 | హెచ్. ఓ. భూమి | 7-11 | 80 | అల్లి సూర్య భాస్కరరావు తండ్రి రంగారావు | సిమెంటు రేకుల ఇల్లు | అల్లి రఘుబాబు | రోడ్డు | అల్లి రమేష్ | మన్నె రామకృష్ణ | సిమెంటు రేకుల బాత్‌రూమ్ ప్రహరీగోడ రెండు వైపుల |
| 81 | 71/6 | హెచ్. ఓ. భూమి | 7-12 | 81 | అల్లి రఘుబాబు తండ్రి సూర్య భాస్కరరావు | సిమెంటు రేకుల ఇల్లు | ఖాళీస్థలం | అల్లి సూర్యభాస్కర్ | అల్లి రమేష్ | మన్నె రామకృష్ణ | .. |
| 82 | 71/6 | హెచ్. ఓ. భూమి | 7-13 | 82 | అల్లి రమేష్ తండ్రి రంగారావు | పెంకుటిల్లు | ఖాళీస్థలం | రోడ్డు | ఉర్మా ముత్తయ్య | అల్లి సూర్య భాస్కరరావు | సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల షెడ్-1 ప్రహరీగోడ రెండు వైపుల , సీతాఫలం 1 , నిమ్మ 1 |
| 84 | 71/6 | హెచ్. ఓ. భూమి | | 83 | ఉర్మా జయమ్మ భర్త ముత్తయ్య | సిమెంటు రేకుల ఇల్లు | ఖాళీస్థలం | రోడ్డు | కట్టా ప్రకాష్‌రావు | అల్లి రమేష్ | .. |
| 83 | 71/6 | హెచ్. ఓ. భూమి | 7-14 | 84 | ఉర్మా ముత్తయ్య తండ్రి సీతయ్య | పెంకుటిల్లు | ఖాళీస్థలం | రోడ్డు | కట్టా ప్రకాష్‌రావు | అల్లి రమేష్ | సిమెంటు రేకుల బాత్‌రూమ్ మేకల పాక |
| 85 | 71/6 | హెచ్. ఓ. భూమి | 7-15 | 85, 86 | కట్టా ప్రకాష్‌రావు తండ్రి బజారు | తాటాకుల ఇల్లు | ఖాళీస్థలం | రోడ్డు | స్కూల్ బిల్డింగ్ | ఉర్మా ముత్తయ్య | సిమెంటు రేకుల ఇల్లు వంటపాక కోళ్ల పాక సిమెంటు రేకుల బాత్‌రూమ్ |
| 86 | 71/6 | హెచ్. ఓ. భూమి | | 87 | యమ్ పియుపి స్కూల్ | ఆర్‌సిసి బిల్డింగ్ | | | | | .. |
| 87 | 75/1 | గవర్నమెంటు మెరక | 7-104 | 88 | పూసం సరోజిని భర్త లేటు చంద్రయ్య | తాటాకుల ఇల్లు | పూసం రాముడు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | రోడ్డు | సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంటపాక ,సీతాఫలం 11 , నిమ్మ 1 ,జామ 2 |
| 88 | 75/1 | గవర్నమెంటు మెరక | 7-107 | 89 | పూసం రాముడు తండ్రి లచ్చయ్య | పెంకుటిల్లు | ఖాళీస్థలం | పూసం సరోజిని | ఖాళీస్థలం | రోడ్డు | సిమెంటు రేకుల బాత్‌రూమ్ ,వంటపాక , చింత 8 , సీతాఫలం 5 |
| 89 | 75/2 | గవర్నమెంటు మెరక | 7-105 | 90 | పూసం భద్రమ్మ భర్త లేటు రాఘవయ్య | తాటాకుల ఇల్లు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | రోడ్డు | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంటపాక పశువుల పాక |
| 90 | 75/2 | గవర్నమెంటు మెరక | | 91 | మానెం రాములమ్మ భర్త శ్రీనివాసరావు | తాటాకుల ఇల్లు | ఖాళీస్థలం | పూసం భద్రమ్మ | రోడ్డు | ఖాళీస్థలం | .. |
| 91 | 77/8 | గవర్నమెంటు మెరక | 7-102 | 92 | చిప్పుడి చంద్రయ్య తండ్రి ముత్తయ్య | తాటాకుల ఇల్లు | రోడ్డు | ఖాళీస్థలం | పూసం వెంకటయ్య | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంటపాక పశువుల పాక , దానిమ్మ 1 ,నిమ్మ 2, జామ 2 |
| 92 | 77/7 | గవర్నమెంటు మెరక | 7-101 | 93 | పూసం వెంకటయ్య తండ్రి బుచ్చయ్య | సిమెంటు రేకుల ఇల్లు | రోడ్డు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | చిప్పుడి చంద్రయ్య | సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంటపాక మేకల పాక , రేకుల పందిరి , నిమ్మ 3 , చింత 1 , జామ 2, సీతాఫలం 4 |
| 93 | 119 పార్ట్ | గవర్నమెంటు మెరక | 7-103 | 94 | పూసం రాఘవమ్మ భర్త లేటు జోగయ్య | సిమెంటు రేకుల ఇల్లు | ఖాళీస్థలం | రోడ్డు | పూసం వెంకటయ్య | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంటపాక , అరటి 7 , జామ 5 , సీతాఫలం 6 |
| 94 | 119 పార్ట్ | గవర్నమెంటు మెరక | 7-100 | 95 | పూసం సుబ్బమ్మ భర్త వెంకటయ్య | తాటాకుల ఇల్లు | ఖాళీస్థలం | రోడ్డు | జల్లి ప్రసాద్ | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్ , నిమ్మ 2 , మామిడి 2 , జామ 2 ,వేప 1 |
| 95 | 119 పార్ట్ | గవర్నమెంటు మెరక | 7-99 | 96 | జల్లి ప్రసాద్ తండ్రి సుబ్బయ్య | సిమెంటు రేకుల ఇల్లు | ఖాళీస్థలం | రోడ్డు | ఖాళీస్థలం | పూసం సుబ్బమ్మ | సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంటపాక పశువుల పాక కోళ్ల పాక |
| 96 | 118 పార్ట్ | గవర్నమెంటు మెరక | 7-109 | 97 | ఆది శ్రీను తండ్రి సుబ్బయ్య | తాటాకుల ఇల్లు | సోడి దుర్గమ్మ | దారి | ఖాళీస్థలం | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్ , చింత 2 , రేగు 1 , జామ 3 , సీతాఫలం 3 |
| 97 | 119 పార్ట్ | గవర్నమెంటు మెరక | 7-108 | 98 | బొగ్గా నారాయణ తండ్రి ముత్తయ్య | సిమెంటు రేకుల ఇల్లు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | రోడ్డు | సిమెంటు రేకుల బాత్‌రూమ్ పశువుల పాక వంట పాక , సీతాఫలం 8 , జామ 2 |
| 98 | 119 పార్ట్ | గవర్నమెంటు మెరక | 7-111 | 99 | బొగ్గా కన్నారావు తండ్రి సీతయ్య | తాటాకుల ఇల్లు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | దారి | రోడ్డు | సిమెంటు రేకుల బాత్‌రూమ్ , సీతాఫలం 10 , మామిడి 2 , జామ 2 |
| 99 | 118 పార్ట్ | గవర్నమెంటు మెరక | 7-110 | 100 | సోడి దుర్గమ్మ భర్త సీతయ్య | తాటాకుల ఇల్లు | సోడి దుర్గమ్మ | ఆది శ్రీను | ఖాళీస్థలం | దారి | సిమెంటు రేకుల బాత్‌రూమ్ , మామిడి 1 , చింత 3 , సీతాఫలం 5 |
| 100 | 118 పార్ట్ | గవర్నమెంటు మెరక | 7-123 | 101 | సోడి మురళి తండ్రి సీతయ్య | సిమెంటు రేకుల ఇల్లు | కారం కన్నయ్య | సోడి దుర్గమ్మ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల వంటషెడ్ |
| 101 | 118 పార్ట్ | గవర్నమెంటు మెరక | | 102 | సున్నం లచ్చమ్మ భర్త లేటు దుర్గయ్య | సిమెంటు రేకుల ఇల్లు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | కారం కన్నయ్య | రోడ్డు | వంట పాక సిమెంటు రేకుల బాత్‌రూమ్ , సీతాఫలం 3 , మామిడి 1 , బత్తాయి 1 కొబ్బరి 1 |
| 102 | 118 పార్ట్ | గవర్నమెంటు మెరక | | 103 | కారం కన్నయ్య తండ్రి లచ్చయ్య | తాటాకుల ఇల్లు (గోడలు లేవు) | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | సున్నం లచ్చమ్మ | సిమెంటు రేకుల బాత్‌రూమ్ మేకల పాక పశువుల పాక , సీతాఫలం 3 మామిడి 1 ,నిమ్మ 1 |
| 103 | 118 పార్ట్ | గవర్నమెంటు మెరక | 7-20 | 104 | కారం రాంబాబు తండ్రి లక్ష్మయ్య | తాటాకుల ఇల్లు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | రోడ్డు | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్ ధాన్యం పాక పశువుల పాక |
| 104 | 118 పార్ట్ | గవర్నమెంటు మెరక | 7-113 | 105 | మోసం చిలకమ్మ భర్త రామిశెట్టి | తాటాకుల ఇల్లు | కారం రాంబాబు | ఖాళీస్థలం 0 | రోడ్డు | ఖాళీస్థలం 0 | చింత 1 |
| 105 | 118 పార్ట్ | గవర్నమెంటు మెరక | 7-114 | 106 | ఉర్మా వల్లమ్మ భర్త ముత్తయ్య | సిమెంటు రేకుల ఇల్లు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | రోడ్డు | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్ తాటాకుల ఇల్లు తాటాకుల కోళ్ల పాక , చింత 2 , జామ 3 , సీతాఫలం 7 , అరటి 11 |
| 106 | 118 పార్ట్ | గవర్నమెంటు మెరక | 7-116 | 107 | ఉర్మా కన్నయ్య తండ్రి పొద్దయ్య | సిమెంటు రేకుల ఇల్లు | ఉర్మా పొద్దయ్య | ఖాళీస్థలం | ఖాళీస్థలం | రోడ్డు | సిమెంటు రేకుల బాత్‌రూమ్ కోళ్ల పాక వంటపాక మేకల పాక సిమెంటు రేకుల షెడ్ బోరువెల్ , అరటి 15 , జామ 4 , సీతాఫలం 5 , |
| 107 | 118 పార్ట్ | గవర్నమెంటు మెరక | 7-118 | 108 | పూసం సూరమ్మ భర్త రాఘవయ్య | సిమెంటు రేకుల ఇల్లు | రోడ్డు | ఉర్మా సీతమ్మ | ఖాళీస్థలం | రోడ్డు | సిమెంటు రేకుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంటపాక , చింత 1 , జామ 3 , నేరేడు 1 , సీతాఫలం 2 |
| 108 | 118 పార్ట్ | గవర్నమెంటు మెరక | 7-119 | 109 | ఉర్మా పొద్దయ్య తండ్రి ముత్తయ్య | తాటాకుల ఇల్లు | పూసం సూరమ్మ | ఉర్మా కన్నయ్య | ఖాళీస్థలం | రోడ్డు | సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంటపాక మేకల పాక |
| 109 | 118 పార్ట్ | గవర్నమెంటు మెరక | 7-117 | 110 | ఉర్మా చిన ముత్తయ్య తండ్రి పొద్దయ్య | పెంకుటిల్లు | రోడ్డు | ఉర్మా పొద్దయ్య | ఖాళీస్థలం | రోడ్డు | అరటి 5 |
| 110 | 117 పార్ట్ | గవర్నమెంటు మెరక | 7-121 | 111 | ఉర్మా సీతమ్మ భర్త పొద్దయ్య | తాటాకుల ఇల్లు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | సవలం వెంకటమ్మ | దారి | సిమెంటు రేకుల బాత్‌రూమ్ ధాన్యం పాక , మామిడి 1 |
| 111 | 117 పార్ట్ | గవర్నమెంటు మెరక | 7-120 | 112 | సవలం వెంకటమ్మ భర్త సంతోష్ | సిమెంటు రేకుల ఇల్లు | ఖాళీస్థలం | రోడ్డు | ఖాళీస్థలం | ఉర్మా సీతమ్మ | సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంటపాక మేకల పాక |
| 112 | 68/12 | గవర్నమెంటు మెరక | 6-119 | 113 | సరియం కుమారి భర్త బ్రహ్మరాజు | సిమెంటు రేకుల ఇల్లు | రోడ్డు | ఖాళీస్థలం | ధర్మల బాబు | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్ |
| 113 | 68/12 | గవర్నమెంటు మెరక | 6-63/A | 114 | ధర్మల బాబు తండ్రి దేశయ్య | తాటాకుల ఇల్లు (గోడలు లేవు) | రోడ్డు | ఖాళీస్థలం 0 | ఖాళీస్థలం 0 | సరియం కుమారి | జామ 1 |
| 114 | 79 పార్ట్ | గవర్నమెంటు మెరక | | 115 | ఆర్‌సిసి బిల్డింగ్ బస్‌స్టాండ్ | ఆర్‌సిసి బిల్డింగ్ | | | | | .. |
| 115 | 79 పార్ట్ | గవర్నమెంటు మెరక | 7-76 | 116 | ఆది సుధాకర్ తండ్రి సుబ్బయ్య | సిమెంటు రేకుల ఇల్లు | రోడ్డు | ఖాళీస్థలం | సున్నం రాజమ్మ | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్ , సీతాఫలం 1 , జామ 2 , నేరేడు 1 |
| 116 | 79 పార్ట్ | గవర్నమెంటు మెరక | 7-80 | 117 | సున్నం రాజమ్మ భర్త గంగరాజు | సిమెంటు రేకుల ఇల్లు | రోడ్డు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఆది సుధాకర్ | సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంటపాక మేకల పాక , మామిడి 3 , సీతాఫలం 2 , చింత 1 ,నిమ్మ 1 , జామ 1 , దానిమ్మ 1 |

# మిస్‌శెట్టి, మిస్టర్ పోలిశెట్టికి మెగాస్టార్ అభినందన..

నవీన్ పోలిశెట్టి, స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి కాంబినేషన్‌లో రూపొందిన రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మిస్‌శెట్టి మిస్టర్ పోలిశెట్టి.. మూవీకి మెగాస్టార్ చిరంజీవి ప్రశంసలు దక్కాయి. ఈసినిమాను ఆద్యంతం తనను ఆకట్టుకుందని, ఈ హిలేరియస్ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకులు కూడ ఎంజాయ్



చేస్తారనని అన్నారు. నవీన్ పోలిశెట్టి అనుష్క నటనను అప్రిషియేట్ చేశారు. ఈసినిమా చూసిన అనంతరం మెగాస్టార్ క్లీన్ చిరంజీవి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చేశారంటూ హీరో నవీన్, యూవీ క్రియేషన్స్ విక్కీ, దర్శకుడు మహేష్‌బాబును అభినందించారు. మెగాస్టార్ స్పందన ఇలా ఉంది.. ఈసినిమా చూశాను.మొదటి నుంచి చివరి దాకా ఎంతో ఆకట్టు కున్న హిలేరియస్ ఎంటర్‌టైనర్ అన్నారు. నేటి యువత ఆలోచనా విధానాన్ని రిఫ్లెక్ట్ చేస్తూతీసుకున్న సరికొత్త కథాంశం అన్నారు. ఫుల్ లెంగ్త్ ఎంటర్‌టైనర్ అనటంతోపాటు ఎమోషన్స్‌కూడ అద్భుతంగా మిక్స్ చేసి రక్తికట్టించేలా రూపుదిద్దిన దర్శకుడు ను అభినందించాల్సిందే అన్నారు. ఈచిత్రానికి తొలి ప్రేక్షకుడిని నేనే అన్నారు. ఎంతగానో ఎంజాయ్‌చేశానని తెలిపారు.. వందశాత ఆడియెన్స్‌ను నవ్వులబాట పట్టిస్తారనటంలో సందే హం లేదన్నారు. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై మహేష్‌బాబు దర్శకత్వం లో వంశీ, ప్రమోద్ నిర్మించిన ఈచిత్రం ఈనెల 7న తెలుగు, తమిళ, కన్నడ,మలయాళ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది.

# ఇండస్ట్రీలో 15గోల్డెన్ ఇయర్స్ కంప్లీట్

ఎలాంటి సినిమా నేపథ్యం లేకుండా ఇండస్ట్రీలోకి వచ్చి స్వయం కృషితో స్టార్ హీరోగా ఎదిగారు నాని. అసిస్టెంట్ డైరెక్టర్ స్థాయి నుంచి నాచురల్ స్టార్‌గా ఎదిగి ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుని ఎందరికో స్ఫూర్తిగా నిలిచారు. నేటితో ఇండస్ట్రీలో సక్సెస్‌ఫుల్‌గా 15ఏళ్ల పూర్తిచేసు




కున్నారు నాని. హీరోగా పరిచయమైన అష్టాచమ్మా సినిమా 15ఏళ్లు పూర్తిచేసుకుది. తన అద్భుతమైన నటనతో తొలిసినిమాతో ప్రేక్షకుల మనసులో ముద్రవేసుకున్నారు నాని. ఇంద్రగంటి మోహనకృష్ణ దర్శకత్వం వహించిన ఈసినిమా ఘనవిజయం సాధించింది. 15 ఏళ్ల సినిమా ప్రయాణంలో వైవిధ్యమైన పాత్రలతో అద్భుతమైన విజయాలతో ప్రేక్షకుల ను విశేషంగా అలరిస్తు న్నారు ఆయన. దసరా తో పాన్‌ఇండియా బ్లాక్ బస్ట ర్ అందుకున్న నాని ప్రస్తుతం మరో పాన్‌ఇండియా ఎంటర్‌టైనర్ హాయ్‌నాన్న చేస్తున్నారు. డిసెంబర్ 21న ఈచిత్రం విడుదల అవుతుంది.

# రెగ్యులర్ షూటింగ్‌లో 'ఉపేంద్రగాడి అడ్డా'

కంచర్ల ఉపేంద్ర హీరోగా సావిత్రి కృష్ణ హీరోయిన్‌గా అర్యన్ సుభాన్ ఎస్‌కె దర్శకత్వంలో ఎస్‌ఎస్‌ఎల్‌ఎస్ క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచ్యుతరావు నిర్మిస్తునన చిత్రం ఉపేంద్ర గాడి అడ్డా. ఈచిత్రం ప్రారంభోత్సవం ఇటీవల జరిగింది. ఈచిత్రం రెగ్యులర్ షూటింగ్ మొదలైంది. హైదరాబాద్‌లోని వివిధ లొకేషన్లలో చిత్రీకరణ జరుపుతున్నారు. ఈ విషయాన్ని నిర్మాత తెలిపారు. ప్రస్తుతం హీరో,



హీరోయిన్‌పై సన్నివేశాల చిత్రీకరణ జరుగుతోంది. షూటింగ్ మొత్తం పూర్తయ్యే వరకు సింగిల్ షెడ్యూల్ జరుపుతామన్నారు. ఇందులో నాలుగు పాటలు ఉన్నాయని తెలిపారు. వాటి రీరికార్డింగ్ జరుగుతోందని తెలిపారు. దర్శకుడు ఆర్యన్ మాట్లాడుతూ, చక్కటి ఫ్యామిలీ , కమర్షియ ల్ అంశాలతో కూడుకున్న చిత్రమన్నారు. ఇపుడున్న ట్రెండ్‌కు తగ్గట్టుగా యూత్‌ఫుల్ మెసేజ్ సినిమా అన్నారు. హీరో పాత్ర పక్కా మాస్ అయితే హీరోయిన్ పాత్ర బాగా డబ్బున్న అమ్మాయిగా ఉంటుందన్నారు. హీరో కంచర్ల ఉపేంద్ర హీరోయిన్ సావిత్రి మాట్లాడుతూ, నటించటానికి ఎంతో అవకాశం ఉన్న పాత్రలను పోషిస్తున్నామని అన్నారు. కెరీర్‌ను మలుపు తిప్పే చిత్రం అవుతుందని తెలిపారు.

# మిస్‌శెట్టి మిస్టర్ పోలిశెట్టి రెసిపీ ఛాలెంజ్

మిస్‌శెట్టి మిస్టర్ పోలిశెట్టి ప్రమోషన్‌లో భాగంగా ఒక యూనిక్ కాన్సెప్ట్‌తో ముందు కొచ్చింది హీరోయిన్ అనుష్కశెట్టి. ఈ సినిమా లో చెఫ్ అన్విత రవళి శెట్టి క్యారెక్టంలో నటించిన అనుష్క మిస్‌శెట్టి మిస్టర్ పోలిశెట్టి రెసిపీ ఛాలెంజ్ ప్రారంభించింది. ఈసంద ర్భంగా తనకు ఇష్టమైన వంటలు మంగళూరు చికెన్ కర్రీ, మంగళూరు స్పెషల్ నీర్ దోస రెసిపీలను ఎలా తయారు చేయాలో తన సోషల్‌మీడియాలో పోస్ట్‌చేసింది. రెసిపీ



చాలెంజ్‌ను మొదటగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌కు విసిరింది. అనుష్క విసిరిన మిస్‌శెట్టి మిస్టర్ పోలిశెట్టి రెసిపీ ఛాలెంజ్ తీసుకున్న ప్రభాస్ సోషల్‌మీడియా ద్వారా తనకు ప్రాన్స్ పలావ్ ఇష్టమని చెబుతూ, ఎలా తయారు చేయాలో వివరించారు. కాగా ఈ చాలెంజ్‌ను రామ్ చరణ్‌కు ఫార్వార్డ్ చేశారు ప్రభాస్.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో 76.3 శాతం ప్రసవాలు

## సరికొత్త రికార్డు నెలకొల్పిన గవర్నమెంట్ హాస్పిటళ్లు

### వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆగస్టు నెలలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 76.30 శాతం డెలివరీలు జరగడం గొప్ప విషయమని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఇది చరిత్రలో సరికొత్త రికార్డని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ మార్గనిర్దేశనంలో వైద్య, ఆరోగ్య శాఖ చేస్తున్న కృషి వల్ల 2014లో 30 శాతంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి డెలివరీలు రెట్టింపుకంటే ఎక్కువగా జరుగుతున్నట్టు చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో పెరిగిన విశ్వాసానికి ఇది నిదర్శనమన్నారు. ఈ ఘటన సాధించడంలో కృషి చేసిన వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. అత్యధికంగా నారాయణపేట్ 89 శాతం మెదక్ 86 శాతం, భద్రాద్రికొత్తగూడం 84 శాతం, వికారాబాద్ 83 శాతం, గద్వాల్ 85శాతం డెలివరీలు చేసి మంచి పనితీరును కనబర్చాయని మంత్రి అభినందించారు. అతి తక్కువగా మంచిర్యాల 63 శాతం, నిర్మల్ 66 శాతం, మేడ్చల్, కరీంనగర్ 67 శాతం డెలివరీలు అయ్యాయని.. వాటిని సవరించుకోవాలని మంత్రి హరీష్ రావు సూచించారు. ఆశాలు, ఏఎన్ఎంలు, మెడికల్ ఆఫీసర్లతో మంత్రి హరీష్ రావు మంగళవారం నెలవార సమీక్ష టెలీకాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. హెల్త్ సెక్రటరీ రిజ్వీ, హెల్త్ డైరక్టర్ శ్రీనివాసరావు, జిల్లాల డీఎంహెచ్‌వోలు పాల్గొన్నారు. వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని మంత్రి హరీష్ రావు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఆరోగ్య శాఖలోని అన్ని స్థాయిల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. అత్యవసర సేవలకు ఎక్కడా అంతరాయం కలగకుండా చూసుకోవాలన్నారు. గర్భిణుల ఆరోగ్యాలపై దృష్టి సారించాలని, కేసీఆర్ కిట్ డేటా ఆధారంగా డెలివరీ డేట్ తెలుసుకొని ముందస్తుగా ఆసుపత్రులకు తరలించాలన్నారు. 102, 108 వాహన సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. పాముకాటు, కుక్కకాటు ముందులను అన్ని పీహెచ్‌సీల్లో అందుబాటులో ఉంచామని, ఎక్కడా లేవని మాట రావొద్దని మంత్రి అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధులు పెరిగే అవకాశం ఉంటుంది కాబట్టి జిల్లా వైద్యాధికారులు పంచాయతీ, మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నివారణ చర్యలు తీసుకోవాలని మంత్రి హరీష్ రావు ఆదేశించారు. జిల్లాస్థాయిలో పరిస్థితులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మలేరియా, డెంగీ కేసులు నమోదైతే తక్షణ వైద్య సేవలు అందేలా చూడాలని వైద్యాధికారులను మంత్రి ఆదేశించారు. అవసరమైన చోట ఓపీ సేవలను పెంచాలని ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేసి సేవలందించాలని మంత్రి హరీష్ రావు అధికారులను ఆదేశించారు.

## రూ10 కోట్లు అవసరం లేదు, పది రూపాయల దువ్వెన చాలు

### తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్



**చెన్నై, సెప్టెంబరు 5:** సనాతన ధర్మంపై తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలపై దుమారం చెలరేగుతోంది. ఈ నేపథ్యంలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఓ స్వామీజీ ఉదయనిధిపై బెదిరింపు వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసిన ఉదయనిధి తలపై రూ.10 కోట్ల రివార్డు ప్రకటించారు. ఆ పని ఎవరూ చేయడానికి ముందుకు రాకపోతే తానే చేస్తానంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ బెదిరింపులపై ఉదయనిధి స్పందిస్తూ నా ప్రాణాలకు ముప్పు ఉంది. నా తల కోసం రూ.10 కోట్లు అవసరం లేదు. నా తల దువ్వుకోవడానికి పది రూపాలయ దువ్వెన సరి పోతుంది. నా కోసం అంత మొత్తం వెచ్చించాల్సిన అవసరం లేదు. ఇలాంటి బెదిరింపులు మాకు కొత్తేమి కాదు. ఎవరి బెదిరింపులకు భయపడను. తమిళనాడు ప్రజల కోసం తన జీవితాన్ని పణంగా పెట్టిన వ్యక్తి మనవడిని నేను అంటూ స్వామీజీ వ్యాఖ్యలను తిప్పికొట్టారు. ఇదిలా ఉండగా సనాతన ధర్మానానికి వ్యతిరేకంగా మాట్లాడటాన్ని ఆపేది లేదని ఉదయనిధి స్పష్టం చేశారు.

(8వ పేజీ తరువాయి)

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 117 | 79 పార్ట్ | గవర్నమెంటు మెరక | 1-67/A | 118 | ఆషు సీతారామయ్య తండ్రి లవ్వయ్య | తాటాకుల ఇల్లు | రోడ్డు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్ మేకల పాక ధాన్యం పాక |
| 118 | 79 పార్ట్ | గవర్నమెంటు మెరక | 7-78 | 119 | కారం చిరంజీవి తండ్రి సత్యం | సిమెంటు రేకుల ఇల్లు | ఉర్మా లక్ష్మీనారాయణ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | కారం రాధ | సిమెంటు రేకుల బాత్‌రూమ్, మామిడి 1, జామ 2, నిమ్మ 2, సీతాఫలం 2 |
| 119 | | | 7-77 | 120 | కారం రాధ భర్త చిరంజీవి | తాటాకుల ఇల్లు | ఆషు ముత్యాలు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్, నిమ్మ 1 |
| 120 | 68/12 | గవర్నమెంటు మెరక | 7-75 | 121 | ఆకోజు రంగాచారి తండ్రి భీమలింగాచారి | సిమెంటు రేకుల ఇల్లు | కారం రాధ | రోడ్డు | ఖాళీస్థలం | మిడియం వీరయ్య | సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల వడ్రంగి షెడ్ సిమెంటు రేకుల షెడ్ సిమెంటు రేకుల టైలర్ షాప్, రేకుల పందిరి, కొబ్బరి 1, సీతాఫలం 1, బత్తాయి 1, జామ 1, నిమ్మ 1 |
| 121 | 68/12 | గవర్నమెంటు మెరక | 7-72 | 122 | ఆకోజు సావిత్రి భర్త భీమలింగాచారి నీలం రాజా | తాటాకుల ఇల్లు | మిడియం వీరయ్య | మిడియం ప్రభావతి | ఆకోజు రంగాచారి | దారి | సిమెంటు రేకుల బాత్‌రూమ్ తాటాకుల ఇల్లు |
| 122 | 68/12 | గవర్నమెంటు మెరక | | 123 | మిడియం ప్రభావతి భర్త వీరయ్య | సిమెంటు రేకుల ఇల్లు | ఆకోజు సావిత్రి | రోడ్డు | ఆకోజు రంగాచారి | దారి | సిమెంటు రేకుల వంట షెడ్ సిమెంటు రేకుల షెడ్, సీతాఫలం 1, జామ 1 |
| 123 | 68/12 | గవర్నమెంటు మెరక | 7-73 | 124 | కందికొండ సుశీల భర్త త్రిమూర్తి | తాటాకుల ఇల్లు | ఖాళీస్థలం 0 | రోడ్డు | దారి | ఖాళీస్థలం 0 | సీతాఫలం 1 |
| 124 | 68/12 | గవర్నమెంటు మెరక | 7-74 | 125 | బూడిద దుర్గ భర్త కృష్ణ | తాటాకుల ఇల్లు | ఖాళీస్థలం 0 | రోడ్డు | దారి | ఖాళీస్థలం 0 | సిమెంటు రేకుల బాత్‌రూమ్ |
| 125 | 68/12 | గవర్నమెంటు మెరక | 7-71 | 126 | మిడియం వీరయ్య తండ్రి మల్లయ్య | తాటాకుల ఇల్లు | ఖాళీ స్థలం | ఆకోజు సావిత్రి | ఆకోజు రంగాచారి | దారి | సిమెంటు రేకుల బాత్‌రూమ్, సీతాఫలం 6, వేప 1, జామ 2 |
| 126 | 77/2 | పోరంబోకు (గ్రామకంఠం) | 7-89 | 127 | ఉర్మా కన్నమ్మ భర్త చంద్రయ్య | సిమెంటు రేకుల ఇల్లు | దారి | ఖాళీస్థలం | ఉర్మా భద్రమ్మ | రోడ్డు | సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల షెడ్ |
| 127 | 77/2 | పోరంబోకు (గ్రామకంఠం) | 7-90 | | ఉర్మా చంద్రయ్య తండ్రి దూలయ్య | | దారి | ఖాళీస్థలం | ఉర్మా భద్రమ్మ | రోడ్డు | |
| 128 | 77/2 | పోరంబోకు (గ్రామకంఠం) | 7-83 | 128 | కట్టం అశ్విని తండ్రి అప్పారావు | తాటాకుల ఇల్లు | బాత్‌రూమ్ | ఖాళీస్థలం | ఉర్మా భద్రమ్మ | ఉర్మా చంద్రయ్య | .. |
| 129 | 77/2 | పోరంబోకు (గ్రామకంఠం) | 7-86 | 129 | ఉర్మా భద్రమ్మ తండ్రి బాబు రావు | సిమెంటు రేకుల ఇల్లు | దారి | ఖాళీస్థలం | ఉర్మా కన్నయ్య | ఉర్మా చంద్రయ్య | సిమెంటు రేకుల బాత్‌రూమ్ ధాన్యం పాక, మామిడి 2, చింత 1, సీతాఫలం 1 |
| 130 | 78 పార్ట్ | గవర్నమెంటు మెరక | 7-85 | 130 | సున్నం సీతయ్య తండ్రి కన్నయ్య | తాటాకుల ఇల్లు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఉర్మా భద్రమ్మ | సిమెంటు రేకుల బాత్‌రూమ్ ధాన్యం పాక పశువుల పాక, మామిడి 3 |
| 131 | 78 పార్ట్ | గవర్నమెంటు మెరక | 7-84 | 131 | సున్నం సుబ్బమ్మ భర్త భద్రయ్య | పెంకుటిల్లు (గోడలు లేవు) | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్ మేకల పాక పశువుల పాక, సీతాఫలం 1, జామ 7, మామిడి 2 |
| 132 | 77/2 | పోరంబోకు (గ్రామకంఠం) | 7-93 | 132 | సున్నం నాగేశ్వరరావు తండ్రి రామిశెట్టి | సిమెంటు రేకుల ఇల్లు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | సోడి చంద్రమోహన్ | సిమెంటు రేకుల వంటపాక బాత్‌రూమ్ |
| 133 | 77/2 | పోరంబోకు (గ్రామకంఠం) | 7-94 | 133 | సున్నం రామిశెట్టి తండ్రి పొట్టి | తాటాకుల ఇల్లు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | సోడి చంద్రమోహన్ | సీతాఫలం 2, నిమ్మ 1, జామ 1, మామిడి 2, చింత 1, అరటి 10 |
| 134 | 77/2 | పోరంబోకు (గ్రామకంఠం) | 1-36 | 134 | సోడి చంద్రమోహన్ తండ్రి సీతయ్య | తాటాకుల ఇల్లు | కట్టం చంద్రయ్య | ఖాళీస్థలం | సున్నం రామిశెట్టి | దారి | సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంటపాక కోళ్ల పాక, సీతాఫలం 3, జామ 1, చింత 1, అరటి 8 |
| 135 | 77/2 | పోరంబోకు (గ్రామకంఠం) | 7-95 | 135 | కట్టం చంద్రయ్య తండ్రి బజారు | తాటాకుల ఇల్లు | సున్నం రత్తయ్య | సోడి చంద్రమోహన్ | ఖాళీస్థలం | దారి | సిమెంటు రేకుల బాత్‌రూమ్ |
| 136 | 77/2 | పోరంబోకు (గ్రామకంఠం) | 7-96 | 136 | సున్నం రత్తయ్య తండ్రి రామయ్య | సిమెంటు రేకుల ఇల్లు | కారం లక్ష్మణరావు | కట్టం చంద్రయ్య | ఖాళీస్థలం | దారి | సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంటపాక మేకల పాక కోళ్ల పాక సీతాఫలం 4, జామ 1, నిమ్మ 1, అరటి 6, మామిడి 4 |
| 137 | 77/2 | పోరంబోకు (గ్రామకంఠం) | 7-97 | 137 | కారం లక్ష్మణరావు తండ్రి రత్తయ్య | తాటాకుల ఇల్లు | ఖాళీస్థలం | సున్నం రత్తయ్య | ఖాళీస్థలం | దారి | వంటపాక కోళ్ల పాక సిమెంటు రేకుల బాత్‌రూమ్ పశువుల పాక, సీతాఫలం 7, మామిడి 2, జామ 2, అరటి 10, నిమ్మ 1, మునగ 1, దానిమ్మ1 |
| 138 | 77/2 | పోరంబోకు (గ్రామకంఠం) | 7-98 | 138 | ఉర్మా సత్యనారాయణ తండ్రి సీతయ్య | తాటాకుల ఇల్లు | రోడ్డు | ఖాళీస్థలం | దారి | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంటపాక బోర్‌వెల్, జామ 1, మామిడి 2, రేగు 1, సీతాఫలం 3, అరటి 10, నిమ్మ 1 |
| 139 | 77/2 | పోరంబోకు (గ్రామకంఠం) | 7-82 | 139 | ఉర్మా రమణయ్య తండ్రి సీతయ్య | తాటాకుల ఇల్లు | దారి | ఖాళీస్థలం | దారి | ఖాళీస్థలం | వంటపాక మేకల పాక పశువుల పాక కోళ్ల పాక సిమెంటు రేకుల బాత్‌రూమ్, మామిడి 1, నిమ్మ 1 |
| 140 | 77/2 | పోరంబోకు (గ్రామకంఠం) | | 140 | మిడియం రవికిరణ్ కుమార్ | సిమెంటు రేకుల ఇల్లు | ఖాళీస్థలం 0 | ఖాళీస్థలం 0 | దారి | ఖాళీస్థలం 0 | .. |
| 141 | 77/2 | పోరంబోకు (గ్రామకంఠం) | 7-92 | 141 | కట్టం ధర్మరాజు తండ్రి చంద్రయ్య | తాటాకుల ఇల్లు | ఖాళీస్థలం | మిడియం వెంకటరామయ్య | దారి | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంటపాక పశువుల పాక, సీతాఫలం 2, మామిడి 1, అరటి 7, నిమ్మ 1, నేరేడు 1 |
| 142 | 77/2 | పోరంబోకు (గ్రామకంఠం) | 7-91 | 142 | మిడియం వెంకటరామయ్య తండ్రి ముత్తయ్య | పెంకుటిల్లు | కట్టం ధర్మరాజు | మిడియం సీతమ్మ | దారి | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల వంట షెడ్ ధాన్యం పాక, సీతాఫలం 1, మామిడి 2, చింత 2 |
| 143 | 77/2 | పోరంబోకు (గ్రామకంఠం) | 7-87 | 143 | మిడియం సీతమ్మ తండ్రి ముత్తయ్య | సిమెంటు రేకుల ఇల్లు | మిడియం వెంకటరామయ్య | పర్రె | దారి | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంటపాక, సీతాఫలం 2 |
| 144 | 77/2 | పోరంబోకు (గ్రామకంఠం) | | 144 | ఉర్మా సుబ్బమ్మ భర్త చంద్రయ్య | సిమెంటు రేకుల పర్ద్ (పర్ష హిట్ర) | మిడియం సీతమ్మ | దారి | దారి | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్ తాటాకుల ఇల్లు ప్రహరీగోడ ఇరువైపుల |
| 145 | 77/2 | పోరంబోకు (గ్రామకంఠం) | 7-83 | 145 | ఉర్మా రాముడు తండ్రి సీతయ్య | సిమెంటు రేకుల ఇల్లు | పర్రె | ఖాళీస్థలం | దారి | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంటపాక మేకల పాక, సీతాఫలం 3 నిమ్మ 2, జామ 1 |
| 146 | 115 | గవర్నమెంటు మెరక | 7-124 | 146 | బుగ్గా రాముడు తండ్రి సీతయ్య | తాటాకుల ఇల్లు | దారి | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్ మేకల పాక, సీతాఫలం 2 |
| 147 | 115 | గవర్నమెంటు మెరక | 7-126 | 147 | సున్నం చిన్నక్క భర్త దుర్గయ్య | తాటాకుల ఇల్లు | దారి | సున్నం సురేష్ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్ ధాన్యం పాక, చింత 1, అరటి 5, జామ 1 |
| 148 | 115 | గవర్నమెంటు మెరక | | 148 | సున్నం సురేష్ తండ్రి బుచ్చయ్య | తాటాకుల ఇల్లు | సున్నం చిన్నక్క | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | కోళ్ల పాక |
| 149 | 115 | గవర్నమెంటు మెరక | 7-125 | 149 | జల్లి విజయ్‌కుమార్ తండ్రి చంద్రయ్య | తాటాకుల ఇల్లు | దారి | ఖాళీస్థలం 0 | ఖాళీస్థలం 0 | ఖాళీస్థలం 0 | సిమెంటు రేకుల బాత్‌రూమ్ |
| 150 | 116 పార్ట్ | గవర్నమెంటు మెరక | 7-129 | 150 | సోయం రామారావు తండ్రి బైరాగి | తాటాకుల ఇల్లు | ఖాళీస్థలం | రోడ్డు | జల్లి సీతయ్య | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంటపాక, సీతాఫలం 6, నిమ్మ 3, జామ 2, అరటి 22 |
| 151 | 116 పార్ట్ | గవర్నమెంటు మెరక | 7-128 | 151 | జల్లి సీతయ్య తండ్రి కన్నయ్య | తాటాకుల ఇల్లు | ఖాళీస్థలం | రోడ్డు | బొగ్గా ముత్తయ్య | సోయం రామారావు | బాత్‌రూమ్ సీతాఫలం 3, జామ 2 |
| 152 | 116 పార్ట్ | గవర్నమెంటు మెరక | 7-127 | 152 | బొగ్గా ముత్తయ్య తండ్రి రామయ్య | తాటాకుల ఇల్లు | ఖాళీస్థలం | రోడ్డు | ఖాళీస్థలం | జల్లి సీతయ్య | సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంటపాక, సీతాఫలం 4, అరటి 20, మామిడి 1, జామ 2 |
| 153 | 116 పార్ట్ | గవర్నమెంటు మెరక | 7-131 | 153 | సున్నం మురళి తండ్రి చంద్రయ్య సున్నం సీతమ్మ (గార్డియన్) భర్త లక్ష్మయ్య | తాటాకుల ఇల్లు (గోడలు లేవు) | ఖాళీస్థలం | రోడ్డు | ఖాళీస్థలం | బొగ్గా ముత్తయ్య | సీతాఫలం 2, నారింజ 1, రేగు 2 |
| 154 | 116 పార్ట్ | గవర్నమెంటు మెరక | 7-130 | 154 | సున్నం చంద్రయ్య తండ్రి మల్లయ్య | తాటాకుల ఇల్లు | ఖాళీస్థలం | రోడ్డు | దారి | సున్నం మురళి | సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంటపాక పశువుల పాక, నిమ్మ 1, జామ 2, మామిడి 1, అరటి 5 |
| 155 | 111 పార్ట్ | గవర్నమెంటు మెరక | 7-133 | 155 | బుగ్గా సీతయ్య తండ్రి రామయ్య | తాటాకుల ఇల్లు | ఖాళీస్థలం 0 | రోడ్డు | ఖాళీస్థలం 0 | ఖాళీస్థలం 0 | బాత్‌రూమ్, చింత 2, అరటి 18, మామిడి 1 |
| 156 | 112 పార్ట్ | గవర్నమెంటు మెరక | 7-132 | 156 | కారం బాబూరావు తండ్రి మల్లయ్య | తాటాకుల ఇల్లు | రోడ్డు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | | సిమెంటు రేకుల బాత్‌రూమ్ ధాన్యం పాక కోళ్ల పాక మేకల పాక, చింత 2, మామిడి 1 |
| 157 | 105 పార్ట్ | హెచ్. ఓ. భూమి | 7-140 | 157 | కారం ముత్తయ్య తండ్రి సీతయ్య | తాటాకుల ఇల్లు | రోడ్డు | ఖాళీస్థలం | ధర్ముల జానకమ్మ | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంటపాక మేకల పాక కోళ్ల పాక పశువుల పాక, సీతాఫలం 4, తాటి 1, అరటి 18, జామ 3, మామిడి 1, |
| 158 | 105 పార్ట్ | హెచ్. ఓ. భూమి | | 158 | ధర్ముల లెనిన్‌కుమార్ తండ్రి లక్ష్మయ్య | తాటాకుల ఇల్లు | రోడ్డు | ఖాళీస్థలం | ధర్ముల రాజా | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్, చింత 1, అరటి 14, సీతాఫలం 3 |
| 159 | 105 పార్ట్ | హెచ్. ఓ. భూమి | | 159 | ధర్ముల రాజా తండ్రి లక్ష్మయ్య | తాటాకుల ఇల్లు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ధర్ముల లెనిన్ కుమార్ | వంటపాక, జామ 1, మునగ 1, సీతాఫలం 1 |
| 160 | 105 పార్ట్ | హెచ్. ఓ. భూమి | 7-141 | 160 | సున్నం కన్నయ్య తండ్రి పెదలక్ష్మయ్య | తాటాకుల ఇల్లు (గోడలు లేవు) | రోడ్డు | దారి | ఖాళీస్థలం | ధర్ముల జానకమ్మ | సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంటపాక, అరటి 15, నేరేడు 1, జామ 1 |
| 161 | 105 పార్ట్ | హెచ్. ఓ. భూమి | 7-139 | 161 | ధర్ముల జానకమ్మ భర్త లక్ష్మయ్య | తాటాకుల ఇల్లు | రోడ్డు | దారి | ఖాళీస్థలం | కారం ముత్తయ్య | సీతాఫలం 3, అరటి 14, జామ 2, నిమ్మ 1 |
| 162 | 105 పార్ట్ | హెచ్. ఓ. భూమి | 7-135 | 162 | కారం సీతయ్య తండ్రి బుచ్చయ్య | తాటాకుల ఇల్లు | రోడ్డు | ఖాళీస్థలం | సున్నం ముత్తయ్య | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్ |
| 163 | 105 పార్ట్ | హెచ్. ఓ. భూమి | 7-136 | 163 | సున్నం ముత్తయ్య తండ్రి బజారు | తాటాకుల ఇల్లు | రోడ్డు | ఖాళీస్థలం | సున్నం ముత్తయ్య | కారం సీతయ్య | సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంటపాక కోళ్ల పాక మేకల పాక, మామిడి 1, జామ 1 |
| 164 | 104 పార్ట్ | గవర్నమెంటు మెరక | 7-138 | 164 | కారం సుబ్బారావు తండ్రి సీతయ్య | తాటాకుల ఇల్లు | దారి | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్ మేకల పాక, చింత 2, జామ 1, సీతాఫలం 6 |
| 165 | 105 పార్ట్ | హెచ్. ఓ. భూమి | 7-134 | 165 | కారం జానకిరావు | తాటాకుల ఇల్లు | రోడ్డు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంటపాక మేకల పాక కోళ్ల పాక, నిమ్మ 1, సీతాఫలం 9 |
| 166 | | హెచ్. ఓ. భూమి | | 166 | బొగ్గా లక్ష్మణ్ తండ్రి సీతయ్య | తాటాకుల ఇల్లు | ఖాళీస్థలం 0 | ఖాళీస్థలం 0 | ఖాళీస్థలం 0 | ఖాళీస్థలం 0 | సిమెంటు రేకుల బాత్‌రూమ్ |
| 167 | | హెచ్. ఓ. భూమి | 6-115 | 167 | పులి రవి తండ్రి లేటు మల్లయ్య | తాటాకుల ఇల్లు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | సిమెంటు రేకుల బాత్‌రూమ్ కోళ్ల పాక |
| 168 | 77/2 | హెచ్. ఓ. భూమి | 7-30 | 168 | పూసం అచ్చమ్మ భర్త రాఘవయ్య | రేకుల ఇల్లు | ఖాళీస్థలం 0 | ఖాళీస్థలం 0 | ఖాళీస్థలం 0 | ఖాళీస్థలం 0 | రేకుల ఇల్లు |
| 169 | 77/2 | హెచ్. ఓ. భూమి | 1-37/1 | 169 | కారం సురేష్ తండ్రి చంద్రయ్య | రేకుల ఇల్లు | ఖాళీస్థలం | ఉర్మా భద్రమ్మ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | రేకుల ఇల్లు |

సం/- ఎస్.సరళా వందనం
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ)
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

## అఫ్గాన్‌పై 2వికెట్ల తేడాతో శ్రీలంక విజయం

### 289 పరుగులకు ఆలౌట్



**లాహోర్, సెప్టెంబరు 5 :** ఆసియాకప్ టోర్నీలోభాగంగాఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో శ్రీలంక 292 పరుగులుచేసి భారీ లక్ష్యం నమోదుచేసింది. లక్ష్యఛేదనలో బ్యాటింగ్ చేపట్టిన ఆఫ్ఘనిస్తాన్ 289 పరుగులుచేసి 37.4 ఓవర్లకే ఆలౌట్ అయింది. దీనితో రెండు వికెట్ల తేడాతో శ్రీలంక విజయం సాధిం చింది. భారీ లక్ష్యం సాధిం చడంతోఒపాటు శ్రీ లంక బ్యాటర్లు చిచ్చరపిడుగుల్లా చెలరేగారు. కీపర్‌కమ్ బ్యాటర్ కుశాల్ మెండిస్ 84 బంతుల్లోఆరుఫోర్లు, మూడు సిక్స్‌లతో 92 పరుగులు చేసాడు. ఓపెనర్ పాతుమ్ నిస్సంక 41 పరుగులుచేసి కీలక ఇన్నింగ్స్ ఆడారు. దాంతోముందుగా బ్యాటింగ్‌చేసిన శ్రీలంక నిర్ణీత 50 ఓవర్లలో ఎనిమిది వికెట్లనష్టానికి 291 పరుగులుచేసింది. వీరిద్దరికి తోడుగా చరిత్ అసలంక 36పరుగులు, దినత్ వెల్లేగే 33 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఆఫ్ఘనిస్తాన్ బౌలర్లలో గుల్బాదిన్ నబీ 60 పరుగులిచ్చి నాలుగు వికెట్లుతీసాడు. రషీద్‌ఖాన్ రెండు వికెట్లు, ముజీబుర్‌రెహ్మాన్ ఒక వికెట్‌తీసాడు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంకకు ఓపెనర్లు శుభారంభం ఇచ్చారు. తొలివికెట్‌కు 63 పరుగులుజోడించారు. క్రీజులోకి వచ్చిన సమరవిక్రమ మూడు పరుగులుచేసి విఫలం అయినా చరిత్ అసలంక 36 పరుగులతోరాణించాడు. కెప్టెన్ దసున్‌షనక విఫలమైనా దునిత్ వెల్లలేగే 33 పరుగులుచేసి నాటౌట్ గా నిలిచాడు. తదనంతరం బ్యాటింగ్ చేపట్టిన ఆఫ్ఘనిస్తాన్ 289 పరుగులకే ఆలౌట్ అయింది. దీనితో రెండు వికెట్లు తేడాతో శ్రీలంక విజయం సాధించింది.

## జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పిడుగుపాటుకు గురై ముగ్గురు మృతి

### మరికొంతమందికి స్వల్పగాయాలు



చిలువేరు సరిత (ఫైల్)



నేర్పాటి మమత (ఫైల్)

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి:** పిడుగుపాటుకు గురై ముగ్గురు వ్యక్తులు మృతి చెందిన సంఘటన మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటా రం మండలంలోని దామెరకుంట గ్రామంలో పొలంలో కలుపు తీస్తుండగా గూడురు రాజేశ్వర్‌రావు అనే రైతు పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మరణించాడు. ఈ సంఘటనలో అక్కడే ఉన్న మరో ముగ్గురు కూలీలు స్వల్ప అస్వస్థకు గురయ్యారు. అదేవిధంగా జిల్లాలోని చిట్యాల మండలం కైలాపూర్ గ్రామ శివారులోని శాంతినగర్‌లో పిడుగుపాటుకు గురై ఇద్దరు మహిళా కూలీలు మృతి చెందారు. చిట్యాల మండలకేంద్రంలోని రాంనగర్ కాలీనకి చెందిన చిలువేరు సరిత(40), నేర్పాటి మమత(30) అనే ఇద్దరు కూలీలు అక్కడికక్కడే పిడుగుపాటుకు గురై విగత జీవులయ్యారు. గ్రామానికి చెందిన ఓరైతు మిరప నారు నాటేందుకు కూలీ పనులకు తీసుకెళ్లగా అక్కడే పనులు చేస్తుండడంతో ఘటన చోటు చేసుకున్నట్లు తెలిపారు. ఈసంఘటనలో పర్లపల్లి భద్రమ్మ, ఆరేపల్లి కొమురమ్మ, మైదం ఉమ, శివలు తీవ్రంగా గాయపడగా 108వాహనంలో చిట్యాల మండలకేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. మెరుగైన వైద్యం కోసం వైద్యుల సూచనల మేరకు వరంగల్ ఎంజిఎంకు తరలించారు. జిల్లాలో రెండు చోట్ల ఒకే రోజున ముగ్గురు పిడుగుపాటుకు గురై మరణించడంతో విషాధ ఛాయలు అలుముకున్నాయి. దీంతో వారి కుటుంబాల్లో రోదనలు మిన్నంటాయి.

## పోలీసు శిక్షణా సంస్థల ప్రిన్సిపాళ్లతో డిజిపి వర్క్‌షాప్

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** పోలీసు అధికారులు విధి నిర్వహణలో ఉత్పాదకత సాధించడానికి విజ్ఞానం, వృత్తి నైపుణ్యతను పూర్తిస్థాయిలో వాడాలని డి జిపి అంజనీ కుమార్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గల 29 పోలీసు శిక్షణా సంస్థల ప్రిన్సిపాళ్లు, వైస్ ప్రిన్సిపాళ్లతో పాటు శిక్షణలో వున్న అభ్యర్థులతో డిజిపి మంగళవారం నాడు ఓ వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఆన్‌లైన్‌లో జరిగిన ఈ వర్క్‌షాప్‌లో అంజనీ కుమార్ అనేక అంశాలపై పిటిసి ప్రిన్సిపాళ్లతో పాటు వైస్ ప్రిన్సిపాళ్లకు, శిక్షణలో వున్న అభ్యర్థులకు దిశా నిర్దేశం చేశారు. శిక్షణలో వున్న వారు నిరంతరం ఉత్సాహంగా వుండాలని, కొత్త విషయాలను నేర్చుకునేందుకు ఆసక్తి చూపాలని ఆ యన తెలిపారు. అభ్యర్థులు వ్యక్తిగత అంశాలపై దృష్టి పెట్టకుండా టీం స్పిరిట్‌తో పనిచేయాలని ఆయన సూచించారు. పోలీసు శాఖలో క్రమశిక్షణ చాలా ముఖ్యమైనదని, ఈ విషయంలో ఎలాంటి తేడా రాకుండా చూడాలని ఆయన ప్రిన్సిపాళ్లను ఆదేశించారు. శిక్షణలో వున్న వారికి నిపుణులైన అధ్యాపకుల చేత తర్ఫీదును ఇప్పించాలని డిజిపి కోరారు. పోలీసు శిక్షణా విభాగం ఐజి డాక్టర్ తరుణ్ జోషి మాట్లాడుతూ పోలీసుల విధి నిర్వహణ అంతా పారదర్శకంగా వుండాలని సూచించారు. ఇతర రా ష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో పోలీసు శాఖ కు వనరలు అధికంగా వున్నాయని, వీటిని అందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



సిఏఆర్, సిఎస్‌డబ్ల్యు విభాగాలను సందర్శించిన సందర్భంగా అశ్వికదళ పోలీసులకు సూచన లు చేస్తున్న కొత్వాల్ ఆనంద్.

## సిఏఆర్, సిఎస్‌డబ్ల్యు విభాగాలను సందర్శించిన కొత్వాల్

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** నగర పోలీసు విభాగంలోని సాయుధ బలగం (సిఏఆర్), సిటీ సెక్యూరిటీ వింగ్ (సిఎస్‌డబ్ల్యు)లను కొత్వాల్ ఆనంద్ మంగళవారం సందర్శించారు. శాంతి భద్రతల పరిరక్షణలో, ప్రముఖులకు రక్షణ కల్పించడంలో ఈ రెండు విభాగాలు ఎంతో కీలకంగా వ్యవహరిస్తున్నాయని కమిషనర్ ఆనం ద్ ఈ సందర్భంగా అన్నారు. త్వరలో జరగనున్న గణేష్ వేడుకలు, మిలాద్ వున్నబి, దసరా, దీపావళి పండగలతో పాటు అసెంబ్లీ ఎన్నికల వేళ సిఏఆర్, సిఎస్‌డబ్ల్యు విభాగాలు పూర్తిస్థాయి సన్నద్ధతో వుండాలని ఆయన అన్నారు. సాయుధ బలగంలో కీలకంగా వున్న అశ్విక దళ పోలీసుల సన్నాహతను కమిషనర్ స్వయం గా పరిశీలించారు. ఎన్నికల సమయంలో గణేష్ ఉత్సవాల వేళ అశ్విక పటాలం అవశ్యకత ఎంతగానో వుంటుం దని ఆయన తెలిపారు. దీంతో పాటు సిటీ సెక్యూరిటీ వింగ్‌లో భాగంగా వున్న జాగిలాల విభాగాన్ని కూడా ఆనంద్ సందర్శించారు. ఈ సందర్భంగా జాగిలాల పనితీరును ఆయన పరిశీలించారు. ఒక జాగిలం కమిషనర్ ఆనంద్‌కు పుష్పాలతో కూడిన బొకే ఇచ్చి స్వాగతం పలికింది. ఎన్నికల వేళ, గణేష్ వేడుకల సమయంలో జాగిలాల సేవలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆనంద్ తెలిపారు. సిఏఆర్, సిఎస్‌డబ్ల్యు విభాగాలు ఎల్లవేళల అప్రమత్తంగా వుండాలని ఆయన కోరారు. అనంతరం జరిగిన మరో కార్యక్రమంలో సిఎస్‌డబ్ల్యు విభాగంలో కొత్తగా ఏర్పాటు చేసిన క్యాంటీన్‌ను ఆనంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సాయుధ బలగం జాయింట్ సిపి శ్రీనివాసులు, సిఎస్‌డబ్ల్యు డిసిపి అలెక్స్ తదితరులు పాల్గొన్నారు.

## 11 నుంచి ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుష్ 5.0 రెండవ రౌండ్ కార్యక్రమం



పీఎం పాలెం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు, ప్రోగ్రాం అధికారులు ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుష్ 5.0 రెండవ రౌండ్ సందర్భంగా జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ మీటింగ్ జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో నిర్వహించబడినది. ఈ కార్యక్ర మం ఈ నెల 11 నుండి 16 వరకు రాష్ట్రంలో అన్ని ఆరోగ్య కేంద్రాలలో జరుగును. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారు మాట్లాడుతూ ఈ రెండవ రౌండ్ మిషన్ ఇంద్రధనుష్ 5.0కి లెఫ్ట్ ఔట్స్, డ్రాప్ ఔట్స్ అయిన గర్భిణులు– 2020, 0–5సం. 2862 పిల్లలను గుర్తించి, వారికి వ్యాధి నిరోధక టీకాలను అందించటం జరుగుతుందని ఈ కార్యక్రమం మూడు రౌండ్స్‌లో జరుగుతుందని, మొదటి రౌండ్ ఆగష్టు, రెండవ రౌండ్ సెప్టెంబర్, మూడవ రౌండ్ అక్టోబర్ 2023 నెలలో జరుగుతాయని తెలియచేశారు. కనుక ప్రజలందరు దీనిని గమనించి తమ పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు షెడ్యూల్ ప్రకారం వేయించవలసిందిగా కోరుచున్నామన్నారు. ఈ సమావేశంలో డా.పి.జగదీశ్వర రావు, డా.ఎస్.జీవన రాణి, డా.పి.అశోక్ కుమార్, సీతా మహాలక్ష్మి, మణి రామ్, డా.టి.రమేష్ కిషోర్ జిల్లా విద్యా శాఖ అధికారి, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## అడ్డతీగల మండల వ్యాప్తంగా ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

అడ్డతీగల, సెప్టెంబరు 5, ప్రభాతవార్త



అడ్డతీగల మండల కేంద్రంలో గల ఎంపిపి పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బి.దొరబాబు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు దంగేటి సత్తిబాబు పాల్గొని డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడిగా భారతదేశ రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని కీర్తిని తీసుకొచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దంగేటి సత్తిబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ రాష్ట్రపతిగా ఎదిగి ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారన్నారు. అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయురాలు తాటికొండ వెంకటలక్ష్మి చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఆమెను శాలువతో సత్కరించి ఆమె సేవలను కొనియాడారు. ఉపాధ్యాయులు వేణం వెంకట రత్నం, కె.చిన్నారావు, సిఆర్ పి.రవికుమార్, బి.వెంకటరమణ, సిహెచ్ సూర్యనారాయణ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలల యందు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక సెయింట్ మేరీస్ పాఠశాల యందు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలను పాఠశాల ప్రిన్సిపాల్ మినిమోల్ ఆధ్వర్యంలో నిర్వహించి, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## అంగన్వాడి కేంద్రంలో గురుపూజ దినోత్సవం



మోతుగూడెం, సెప్టెంబరు 5, ప్రభాతవార్త

గురుపూజ దినోత్సవం సందర్భంగా మోతుగూడెం అంగన్ వాడి కేంద్రంలో డా.సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలను ఆవిష్కరించారు. గ్రామ సర్పంచ్ అకెటి సీతా ఈ కార్యక్రమంలో అంగన్వాడి కేంద్రంలో గర్భిణులకు బాలింతలకు పౌష్టికాహారం కిట్లను పిల్లలకు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ మల్లూరు రమాదేవి ఆశ వర్కర్లు అంగన్వాడి కేంద్రాలు సూపర్ వైజర్లు పెద్దమ్మలు ఆయాలు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు మంచెనశెట్టి కృష్ణ సూరిశెట్టి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునిగా మీనా కబ్బారావు

మోతుగూడెం, సెప్టెంబరు5, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం మోతుగూడెం స్కూల్ కాంప్లెక్స్ సెక్రెటరీ మీనా కబ్బారావుకి సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డును జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చేతులమీదుగా అందుకున్నారు. గతంలో ఈయన మూడు సార్లు అందుకోగా నాలువసారి మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం పాడేరు అందుకోవటంతో తోటి ఉపాధ్యాయులు సన్నిహితులు ప్రజాప్రతినిధులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## ఉత్తమ గురువులకు సత్కారం...



నక్కపల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అనకాపల్లిలో జరిగిన కార్యక్రమంలో మండలానికి చెందిన నలుగురు ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు రావడం పట్ల డీఈఓ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రవి సుభాష్, అనకాపల్లి ఎంపీ డా.బి.సత్యవతిల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. అవార్డులు అందుకున్న వారిలో నక్కపల్లి బాలుర హైస్కూల్‌కు చెందిన బి.వసు సిహెచ్. భవాని, సిహెచ్ ఎల్ పురం పాఠశాలకు చెందిన చుక్కల సత్యనారాయణ, ఉప్మాక శివారు మన బాల వాణి పాలెంకు చెందిన సిహెచ్.అప్పలరాజులతో ఉన్నారు. వీరిని ఉపాధ్యాయ సంఘాలు ఘనంగా సత్కరించాయి.

## జీకేవీధిలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం .. గురువులే భావితరం నిర్మాతలు

గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



మాతృ దేవోభవ, పితృ దేవోభవ, ఆచార్య దేవోభవ పాఠశాలలేని పల్లెటూరైనా ఉండొచ్చేమోగాని, ఉపాధ్యాయుడు లేని ఊరు మాత్రం ఉండకూడదు. కొవ్వొత్తిలా తనని తాను కరిగించుకుని నవ సమాజాన్ని నిర్మించే వాడే గురువు సెప్టెంబరు 5న గురువుల దినోత్సవం సందర్భంగా గ్రామంలో ఎన్నడూ లేని విధంగా ఉపాధ్యాయులపై గౌరవంతో గూడెం కాలనీ గ్రామంలో జిపిఎస్ పాఠశాల లో ఉపాధ్యాయులుగా ఉద్యోగం చేస్తున్న సేవ రాజారావు, ముక్కలి కామేశ్వర రావు, కొర్ర మల్లేశ్వర రావు, నాడెలి రవి, జోరంగి సురేష్‌లను గ్రామ యువత ఘనంగా ఉత్సవంలాగా సన్మానించి కేక్ కట్ చేశారు. భావితరాల భవితకు ఉపాధ్యాయులే నిర్మాతలని ఎంత ఎదిగిన ఉపాధ్యాయుల చెంత ఒదిగే గుణం కలిగి ఉండాలని కొనియాడారు అన్నారు.

## పెదవలస ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం



గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

మండలంలో పెదవలస ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు. ఈ సందర్భంగా పెదవలస సర్పంచ్ వంతీక్కప్ప మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే పునాదని గురువులకు కొనియాడారు. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ గురుదేవేవం, చదువేవేదం అనే నినాదాన్ని ప్రతి విద్యార్థి పాటించాలన్నారు. రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన ఓ సాధారణ ఉపాధ్యాయుడునా డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీటీసీ సప్పగెడ్డ ఆనంద్, లోతా దేవుడు, శ్రీరాములు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భావితరాలకు మంచి భవిష్యత్తు నిచ్చేవారు ఉపాధ్యాయులు..

7వ పేజీ తరువాయి

రాగిపిండి నిల్వ నమోదు చేయలేదని... పాఠశాలల్లో కోడిగుడ్ల నిల్వ సరిగా లేదని.. షోకాజ్ నోటీసులిస్తూ ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఉపాధ్యాయుల బదిలీల రికార్డు సమయంలో పూర్తి చేశామని ప్రకటించిన ప్రభుత్వం... బదిలీ అయిన 30 వేల మంది బదిలీ టీచర్లకు 3 నెలలుగా జీతాలు వేసే సంగతి మాత్రం మరిచిపోయారని ఉపాధ్యాయులు పైన రకరకాల ప్రయోగాలు చేసి... పోస్టుల్లో గజిబిజి సృష్టించి, నెలలు గడుస్తున్నా లోపాలు సరిదిద్దకుండా.. మొత్తం మీద1.70 లక్షల మంది టీచర్ల జీతాలకు ఎసరు పెట్టారని ఉపాధ్యాయుల చెప్పించడం తప్పు అన్ని పనులూ ఉపాధ్యాయులతోనే వైకాపా ప్రభుత్వం చేపిస్తుందని గతంలో గౌరవ హైకోర్టుకే వ్యాఖ్యానించిందంటే ప్రస్తుత పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని కరోనా సమయంలో మద్యం దుకాణాల వద్ద కొనుగోలుదారులను వరుసలో నిలబెట్టే బాధ్యత కూడా టీచర్లకే అప్పగించిన ఘనత.. సీఎస్ అధికారని ఉపాధ్యాయులపై లాఠీ చార్జ్ చేయించిన ఘనత దేశ చరిత్రలో మీకే దక్కుతుంది జగన్మోహన్ రెడ్డి అని ఆయన అన్నారు.

## డోలిమోతతో ఆసుపత్రికి తరలించిన ఫలించని ఫలితం

గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

మండలంలో వంచుల పంచాయితీ పరిధిలోగల వంచుల చెరపల్లి గ్రామంలో సరస్వతి (25) అనే బాలింత తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో డోలి మోత సహాయంతో గ్రామస్తులు అతికష్టం మీద అంబులెన్స్ వరకు చేర్చి ఆసుపత్రికి తరలించారు. చింతపల్లిలో ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమించడంతో విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో ఆమె మృతి చెందింది. దీంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. మృతురాలు సరస్వతి తన బిడ్డ మూడు వారాల క్రితం మృతి చెందడంతో తీవ్ర మనోవేదనకు గురైన ఆమె అస్వస్థతకు గురై ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందడం తమకు తీవ్రంగా కలిచి వేస్తుందని కుటుంబ సభ్యులు లబోదిబోమంటున్నారు. సోషల్ మీడియా ద్వారా విషయం తెలుసుకున్న అరకు పార్లమెంట్ జనసేనపార్టీ ఇన్చార్జ్ వంపూరి గంగులయ్య తమ పార్టీ నేతలతో కలిసి మృతురాలి స్వగ్రామానికి చేరుకొని కుటుంబాన్ని ఓదార్చారు. మరణానికి సంబంధించిన వాస్తవ విషయాలు పరిశీలించి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఈ విషయంపై స్పందిస్తూ ఏదైన సమస్య వలన నష్టాలు జరిగితే ప్రభుత్వ పాలన యంత్రాంగం దిద్దుబాటు చర్యలు తీసుకుంటుంది తప్పా ముందస్తు చర్యలు తీసుకోవడంలో సమస్యల తీవ్రత గుర్తించడంలో మాత్రం నిర్లక్ష్యం చేస్తుందనడానికి ఈ సరస్వతి అనే బాలింత ఉదంతమే ఒక ఉదాహరణగా చెప్పవచ్చున్నారు. ప్రతి విషయంపై ప్రభుత్వాన్ని నిందించకూడదు కానీ ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని గుర్తించలేనప్పుడు గిరిజనులుగా మనమెలా చైతన్యవంతులు కాగలమో ప్రజలు గుర్తించాలన్నారు. ఇక్కడ మాత శిశు సంరక్షణ శాఖ వైఫల్యంతో పాటు ప్రభుత్వ వైఫల్యం ఉందని ధ్వజమెత్తారు. ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి కారణంగా గిరిజన ప్రజలు ఇంకా ఎన్ని సంఘటనలు చవిచూడాలని ప్రశ్నించారు. పరిస్థితి గిరిజన ప్రజలు అనుభవించాల్సిందేనా? అన్నారు. నిజానికి సరస్వతి ఒక బాలింత ఆమె ఒక శిశువుకి జన్మనిచ్చి ఆ శిశువుని 3 వారాల క్రితమే కోల్పోయి చివరికి తనప్రాణం కూడా కోల్పోయింది. ఇటువంటి మరణాలు నానాటికి జిల్లాలో పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం ఎటువంటి చర్యలకు నిర్ణయం తీసుకోలేదు. మారుమూల గ్రామాల ప్రజల్లో ఆరోగ్య చైతన్యం లోపం, మెరుగైన రవాణా సదుపాయం లేకపోవడం అనేక కారణాలు కాబట్టి ఇది ప్రభుత్వ నిర్లక్ష్యమేననుకోవాలి. ఆరోగ్యశాఖ, మాతశిశుసంరక్షణ శాఖ, ఇతర అనుబంధ అధికార యంత్రాంగం కూడా నిర్లక్ష్యాధోరణి వీడి ముందస్తుచర్యలు తీసుకుంటే మంచిదన్నారు. నిజానికి గ్రామ క్షేత్రస్థాయిలో ఆశవర్కర్, ఏఎన్ఎంలు వుంటారు. గ్రామంలో బాలింతలు బాగోగులు చూసుకుంటారు. పౌష్టికాహారం నుంచి ఐరన్,కాల్షియం సమపాళ్లలో ఉంచుతూ వారి సంరక్షణ బాధ్యతలు నిర్వర్తిస్తుంటారు గర్భిణీ 9వ నెలలో స్కానింగ్ చేసి శిశువు ఎదుగుదల రక్తం శాతం తల్లి ఆరోగ్యం అంతా ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షిస్తారు కానీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిపుణులు, సిబ్బంది అంతంత మాత్రమే కావడంతో ఇటువంటి ఉదంతాలకు ప్రధాన కారణమని చెప్పవచ్చు. అసలు గ్రామస్థాయిలో సగటు బాలింతల హెల్త్ ప్రొఫైల్‌పై ప్రజల్లో అవగాహన లేకపోవడం, చైతన్యం కలిగించే దిశగా ప్రభుత్వం ఆలోచన చేయకపోవడం చూస్తుంటే ఆదివాసీ ప్రజారోగ్య విషయంపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని అర్థం చేసుకోవచ్చు.ప్రసూతి అనంతరం మాత, శిశువు అన్ని రకాలుగా క్షేమమే అనుకుంటేనే డెలివరీ డిశ్చార్జి ఇవ్వాలి. ఇవేమి సక్రమంగా ఇక్కడ జరిగినట్టులేదని స్పష్టంగా తెలుస్తోందన్నారు. గిరిజన ప్రజలు కూడా ఒక వాస్తవిక కోణంతో ఆలోచన చెయ్యాలని రోడ్డు సౌకర్యం లేకపోవడం, ప్రజారోగ్యం విషయంపై అవగాహన లేకపోవడం, ఇంకోవైపు ప్రభుత్వ నిర్లక్ష్యం,అధికార యంత్రాంగం నిర్లక్ష్యం ఇలా అయితే ఇంకెలా మాత శిశువు మరణాలు అరికడతారో మరి ప్రభుత్వానికే తెలియాలని నిప్పులు చెరిగారు. స్థానిక జర్రెల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఎంతవరకు ఆరోగ్య నిపుణులు ఉన్నారో అధికార యంత్రాంగం ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలని అస్తవ్యస్తమైన లోపాలు అనేకం ఉన్నాయి కాబట్టి ఇప్పటికైనా గిరిజన ప్రజలు చైతన్యవంతులు కావాలన్నారు ఆమె మృతికి సంతాపం తెలుపుతూ వారి కుటుంబాన్ని మనోధైర్యంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు పట్టణ అధ్యక్షులు మజ్జి నగేష్ కుమార్,లీగల్ అడ్వైజర్ కిల్లో రాజన్,జి మాడుగుల మండల అధ్యక్షులు మాసడి బీమన్న, చింతపల్లి నాయకులు వంతల రాజారావు, మండల అధ్యక్షులు వంతల బుజ్జి బాబు, స్వామి, కిముడు కృష్ణ మూర్తి, జీకేవీధి మండల అధ్యక్షులు కొయ్యం బాలరాజు, మార్కు, సిద్దు, కోటి మధు, ఈశ్వర్, రఘువంశి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రింతాడలో నా భూమి నా దేశం కార్యక్రమం

### మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి : స్థానిక సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి



గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

మండలంలో రింతాడ పాఠశాల ఆవరణలో నా భూమి – నా దేశం కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పలు రకాల మొక్కలను రింతాడ బాలికల పాఠశాలలో మంగళవారం స్థానిక సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అనంతరం పలు రకాల మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని మొక్కలు నాటే బాధ్యతను అందరూ తీసుకోవాలని మొక్కలు పెంచడం వల్ల స్వచ్ఛమైన వాయువుని పీల్చుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలకు దూరంగా ఉంటామని అందుకే మొక్కలను అందరూ నాటి వాటిని పరిరక్షించే బాధ్యత తీసుకోవాలని సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మడపల సోమేష్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు సునీత, వార్డెన్ సిహెచ్ సన్యాసి రావు, కె సరోజినీ, పి పపాయమ్మ, నాగమణి, విజయ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పంచాయితీ వీఆర్పి రత్నకుమారి, త్రిమూర్తులు, వైసీపీ నేత వెంకట రావు తదతరులు పాల్గొన్నారు.

## విశాఖ పోలీస్ కమిషనర్‌గా రవిశంకర్ అయ్యనార్

7వ పేజీ తరువాయి

విశాఖపట్నం లా అండ్ ఆర్డర్ డీసీపీ–1గా నియమించారు. ఆ బాధ్యతల్లో ఉన్న విద్యాసాగర్ నాయుడును గ్రే హౌండ్స్ ఎస్పీగా నియమించారు. ఇప్పటి వరకు విశాఖ సీపీగా త్రివిక్రమ్ వర్మను తప్పించడం మాత్రం చర్చనీయాంశమవుతోంది. ఆయనను గత ఏప్రిల్ లోనే విశాఖ సీపీగా నియమించారు. ఆరు నెలల వ్యవధిలోనే ఆయనను బదిలీ చేయడం చర్చనీయాంశం అవుతోంది.విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ఇంట్లో జరిగిన కిడ్నాప్ వ్యవహారమే బదిలీకి ప్రధాన కారణమని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ అంశం విషయంలో ప్రభుత్వ పెద్దల్ని త్రివిక్రమ వర్మ సంతృప్తి పరచలేకపోయారనీ, అప్పుడే అసంతృప్తి వ్యక్తం చేశారని ప్రచారం జరిగింది. అయితే ప్రభుత్వం మాత్రం ఇలాంటి అభిప్రా యాలు వినిపించకుండా వ్యూహాత్మకంగా వ్యవహరించినట్లు తాజాగా జరిగిన ఐపీఎస్‌ల బదిలీలను బట్టి చెప్పొచ్చు

### పోలీస్ కమిషనరేట్ అప్ గ్రేడ్...

విశాఖ పోలీస్ కమిషనరేట్‌ను అప్ గ్రేడ్ చేసినట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం త్రివిక్రమ వర్మ ఐజీ క్యాడర్‌లో ఉన్నారు. విశాఖ పోలీస్ కమిషనర్‌గా ఐజీ స్థాయి అధికారులు ఉంటారు. కానీ ఈ సారి మాత్రం ఏడీజీ హోదాలో ఉన్న రవిశంకర్ అయ్యన్నార్‌ను నియమించారు. అంటే.. పోలీస్ కమిషనరేట్‌ను అప్ గ్రేడ్ చేసినట్లుగా భావిస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. అదే సమయంలో విశాఖలో వివిధ రకాల నేరాలు పెరుగుతున్న సమయంలో కమిషనరేట్‌ను అప్ గ్రేడ్ చేయాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. అందుకే తొలిసారి అడిషనల్ డీజీ స్థాయి అధికారిని విశాఖ కమిషనర్ గా ప్రభుత్వం నియమించిందని పోలీస్ వర్గాలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. దీంతో మరోసారి జాయింట్ పోలీసు కమిషనర్ పోస్ట్ అందుబాటులోకి రానుంది. గతంలో కొద్ది రోజులు రాజీవ్ కుమార్ మీనా కూడా అడిషనల్ డీజీ హోదాలో పనిచేసారు. ఇదిలా ఉండగా అడిషనల్ డీజీ క్యాడర్ ఉన్న ఐపీఎస్‌ను విశాఖ కమిషనర్‌గా నియమించడంతో సీఎం జగన్ విశాఖకు రావడానికి గ్రీన్ సిగ్నల్ పడినట్లేనని అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

## ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించిన హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా

అరకులోయ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



అరకులోయ సిఏహెచ్‌లో మంగళవారం గురుపూజ దినోత్సవం పురస్కరించుకొని మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన గురుపూజ దినోత్సవం కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులు పి సీత, షెమో రమణ, అద్దులను హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జిల్లా చైర్మన్ మొస్య విజయకుమార్, సెక్రటరీ శెట్టి దిలీప్, జాయింట్ సెక్రెటరీ మొర్డోన్ రమేష్ కుమార్, ఎంప్లాయ్ వింగ్ కొర్ర బీముడు, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు కిలో దాస్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుపూజ దినోత్సవంలో ఉపాధ్యాయులను సత్కరించడం, తమకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నామన్నారు. గురువులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఉన్నతమైనదని వారు పేర్కొన్నారు. విద్యార్థులను వారి తల్లిదండ్రుల తర్వాత ఉత్తమ పౌరులుగా ఉపాధ్యాయులు మాత్రమే తీర్చిదిద్ద గలరున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాములవాకలో ఘనంగా గురుపూజోత్సవ దినోత్సవం



కోటవురట్ల, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా కోట ఊరట్ల మండలం పాములవాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి కెవి ఎల్ నారాయణ పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు పాత్ర కీలకమైనదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కెవిఎల్ నారాయణ అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించడం, ఉపాధ్యా యులకు ఆటల పోటీలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఉపాధ్యాయులను అబ్బుర పరిచారు. విద్యా కమిటీ చైర్మన్,గ్రామ నాయకులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## కోటవురట్ల మండలంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

కోటవురట్ల, సెప్టెంబర్ 5ప్రభాతవార్త

మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా కోటవురట్ల మండలం రాజుపేట ఎంపీయుపి పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులు అందరూ ఉపాధ్యాయుల వేషధారణ వేసి పాఠాలు బోధించారు. విద్యార్థులకు డా.సర్వేపల్లి రాధాకృష్ణ గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో ఆటపాటలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.ఖలీశా ఉపాధ్యాయులు నాని మని మోహన్, ఉపాధ్యాయుల సిబ్బంది పాల్గొన్నారు.

## డబ్లింగ్ లైన్‌ను పరిశీలన చేసిన సేఫ్టీ కమిషనర్ ఎ.ఎం.చౌదరి



అరకులోయ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

కొత్తవలస – కిరండోల్ (కేకే ) లైన్లో నూతనంగా నిర్మిస్తున్న రెండవ రైల్వే ట్రాక్ పనులను మంగళవారం ఈస్ట్ కోస్ట్ రైల్వేకు చెందిన రైల్వే సేఫ్టీ కమిషనర్ ఎ.ఎం.చౌదరి తనిఖీలు నిర్వహించారు. కొత్తవలస నుండి చతిష్ ఘడ్ లోని బైలార్ డిల్లా ఐరన్ ఓర్స్ వరకూ 60 సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసిన సింగల్ లైన్‌ను, డబ్లింగ్ చేసే పనికై 2012లో ఈస్ట్ కోస్ట్ రైల్వేకు ప్రతిపాదనలు తయారు చేయగా, 2015లో ఆమోదం పొంది, 2018 నుండి దశలవారీగా పనులు జరుగుతున్నాయి. 445 కిలోమీటర్లు పొడవు కలిగిన ఈ రెండవ లైన్ పనులు ఇంచుమించుగా 60 శాతం పూర్తి అయ్యాయి. ఒరిస్సా రాష్ట్రంలోని కోరాపుట్ నుండి పాడువా వరకు నిర్మించిన నూతన ట్రాక్ ఇదివరకే తనిఖీలు నిర్వహించి రైల్వే సేఫ్టీ శాఖ ఆమోదం తెలియజేసింది. అలాగే నేడు ఆంధ్ర ప్రదేశ్ లోని గోరాపూర్ నుండి సిమిలిగూడ వరకు 22 కిలోమీటర్ల, కొత్త రైల్వే ట్రాక్ ను కమిషనర్ పరిశీలించారు. అదేవిధంగా మధ్యలో అరకు రైల్వే స్టేషన్ లోనూ, గోరాపురం రైల్వే స్టేషన్ లోనూ నిర్మించిన ఫ్లైఓవర్ బ్రిడ్జలను కూడా ఆయన పరిశీలించారు. ఇదిలా ఉండగా అరకు – బొడ్డవర మధ్యలో 58 టన్నెల్స్ ఉన్న ప్రాంతంలో డబ్లింగ్ పనులు పూర్తి చేసినట్లయితే మొత్తం కేకే లైన్ రెండవ ట్రాక్ పూర్తయినట్లే. సేఫ్టీ కమిషనర్ చౌదరితో పాటు డిప్యూటీ సిఆర్ఓ సుబుద్ధి, చీఫ్ ఇంజినీర్ కె ధనుంజయ రావు, ప్రాజెక్ట్ హెడ్‌సిఏఓ శ్రీనివాస్, డిఆర్ఎం సౌరబ్ ప్రసాద్, ఏడిఆర్ఎం ఎస్టి గుప్తా పాల్గొన్నారు.

## బోగస్ సర్టిఫికేట్స్‌లను అరికట్టాలి : ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ఇంఛార్జి సుజాత సాల్మన్

అరకులోయ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ఏజెన్సీ ప్రాంతంలో బోగస్ సర్టిఫికెట్లను అరికట్టాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ఇంచార్జి సుజాత సాల్మన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ అల్లూరి జిల్లా అరకు లోయ మండలం కేంద్రంలోలో పిట్టల రాంబాబు అనే గిరిజనేతరుడికి అరకులోయ మండలం పెదలబుడు సచివాలయం 1, అరకువేలి మండలం రెవెన్యూ అధికారులు నకిలీ ఎస్టి ( భగత) సర్టిఫికేట్ మంజూరు చేసారన్నారు. ఇలాంటి నకిలీ ఎస్టి సర్టిఫికెట్ అరకువేలి టౌన్‌లో చాలా మంది పొంది ఉన్నట్లు తెలుస్తోందని చెప్పారు. దొంగ సర్టిఫికెట్ మంజూరు చేసిన అధికారులపై తగు చర్య తీసుకోవాలని, కలెక్టర్ వెంటనే స్పందింది నకిలీ సర్టిఫికెట్లు పొందిన గిరిజనేతర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, బోగస్ సర్టిఫికెట్స్ మంజూరు చేసిన అధికారులపై చర్య తీసుకోవాలని కోరారు.

## గవర్నర్ పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన ఐటిడిఎ పిఓ అభిషేక్

అరకులోయ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



ఈనెల 10వ తేదీన అరకులోయను సందర్శించనున్న రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ పర్యటన ఏర్పాట్లను ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్ పరిశీలించారు. మంగళవారం అరకులోయ మండలంలో పర్యటించి గవర్నర్ పర్యటించమన్న సందర్శనా స్థలాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన అరకు వెళ్లి చేరుకొని పద్మాపురం గార్డెన్ ట్రీ క్యాస్టిల్‌ను సందర్శిస్తారన్నారు. అక్కడనుండి మ్యూజియమును సందర్శిస్తారని చెప్పారు అనంతరం సుంకరమెట్ట కాఫీ ప్లాంటేషన్ తిలకిస్తారని, ఆ తరువాత పెదలబుడు గిరి గ్రామదర్శిని ని సందర్శిస్తారనీ చెప్పారు. అధికారులు సమన్వయంతో పనిచేసి గవర్నర్ పర్యటనను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో నగేష్, గిరిజన సంక్షేమ శాఖ ఈ ఈ వేణుగోపాల్, డిఈ సుబ్బారావు, డిఆర్డిఏ పిడి వి. మురళి, మ్యూజియం క్యూరేటర్ ఎస్. మురళి, పద్మాపురం గార్డెన్ మేనేజర్ బొంజుబాబు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాలనకు దేశమంతటా ప్రశంసలు

### గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



పాడేరు,సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

జగనన్న పాలనకు దేశమంతటా ప్రశంసలు లభిస్తున్నాయని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. పాడేరు మండలం చింతలవీధి గ్రామ సచివాలయం పరిధిలోని మంగళవారం పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 272 గడపలను భాగ్యలక్ష్మి సందర్శించి ప్రజా సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. అంతే కాకుండా ఈ నాలుగున్నరేళ్ల కాలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలకు సంబంధించిన ఆర్థిక సాయం గణంకాలతో సహా వివరించారు. స్థానికులు తెలియజేసిన సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం భాగ్యలక్ష్మి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 73 ఏళ్లు ఒకలా ఉంటే ఈ నాలుగేళ్లు మరో రకమని ఆమె అన్నారు. 73 ఏళ్ల పాటు చూడని అభివృద్ధిని ఈ నాలుగేళ్లలోని ఆంధ్రప్రదేశ్‌లో చూడగలుగుతున్నామన్నారు. ఇదివరకు పేదలు ఎవరూ పొందని సంక్షేమ ఫలాలను ఈ నాలుగున్నరేళ్లలోనే పొందారని తెలిపారు. పేదల ఆర్థిక సామర్థ్యాలను జగనన్న పెంచే విధంగా సంక్షేమ పథకాలు అమలు చేశారని చెప్పారు. బడుగు బలహీన వర్గాల ఆర్థిక సామర్థ్యాలు పెరిగాయని వారి కొనుగోలు శక్తి కూడా భారీగా పెరిగిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వంతల సీతమ్మ, వైస్ సర్పంచ్ తామర సురేష్, ఎంపీటీసీ గిడ్డి విజయలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్లన్న దొర, వ్యవసాయ సలహా మండల చైర్మన్ సరస్వతి, మండల అధ్యక్షులు సీదరి రాంబాబు, ఏఎంసీ చైర్మన్ కూతంగి సూరిబాబు, జిల్లా పంచాయతీ విభాగం అధ్యక్షులు గబ్బాడి చిట్టిబాబు, వైస్ ఎంపీపీ కుంతూరు కనకాలమ్మ, సర్పంచులు వంతల రాంబాబు, గొల్లోరి నీలకంఠం, ఎంపీటీసీలు కుంతూరు నరసింహమూర్తి, లకే రామకృష్ణ పాత్రుడు, చల్లా చిట్టెమ్మ, దూసూరి సన్యాసిరావు, సచివాలయం కన్వీనర్లు మినుముల కన్నాపాత్రుడు, గబ్బాడ రాజారావు, వంతల నరేష్, కోడా సుశీల, మండల ఉపాధ్యక్షులు పసుపుల సత్యనారాయణ, సీనియర్ నాయకులు కుంతూరు రాజబాబు, బోనంగి రమణ, సోమెల బోడిరాజు, కొండాజీ, నాని, కొండమ్మ, అల్లాడ నగేష్, మోదబాబురావు, పిట్ట నవీన్ అధికారులు, సచివాలయ సిబ్బంది కన్వీనర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై నిరసన

నర్సీపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆగస్టు 30 నుండి సెప్టెంబర్ 4 వరకు సిపిఎం పార్టీ నిరసన కార్యక్రమాల్లో బాగంగా మంగళవారం నర్సీపట్నం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిజెపి ప్రభుత్వ నిత్యావసరాలను పంపిణీని నిర్వీర్యం చేసి నిత్యావసరాల ధరలపై ప్రభుత్వ నియంత్రణను రద్దు చేసి ప్రైవేటుకు వదిలేపిందన్నారు. దీంతో రోజు రోజుకూ ధరలు పెరుగుదలకు అడ్డూ అదుపు లేకుండా పోయిందన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే రద్దు చేయాలని, నిత్యావసర వస్తువులు అధిక ధరలు అరికట్టాలి, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేయరాదన్నారు. గ్రామీణ ఉపాధి నిధులు పెంచాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. సోమనాధుని కమిటీ సిఫార్సులు అమలు చేయాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు పాపిరెడ్డి నారాయణమూర్తి మాట్లాడుతూ నర్సీపట్నం మండలంలో వివిధ రకాల ప్రభుత్వ భూములను సాగుచేస్తున్న రైతులకు సాగు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమలో సిపిఎం నాయకులు ఈరెల్లి చిరంజీవి. కె.రామకృష్ణ, విజయ, నానాజీ, రాము, సాంబ పాల్గొన్నారు.

## టీచర్స్ డే సంద్భంగా ఏజెన్సీ సీనియర్ ప్రధానోపాధ్యాయులకు ఘన సన్మానం



పాడేరు,సెప్టెంబర్5,ప్రభాతవార్త

పాడేరు తలసింగి పాఠశాల ఆవరణలో ఏపీ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర, అల్లూరి జిల్లా శాఖ, ప్రధానోపాధ్యా సంఘం ఆధ్వర్యంలో ఐటీడీఏ పరిధిలో పనిచేస్తున్న సీనియర్ ప్రధానోపాధ్యాయులు రీమలి జాన్, పి.బుల్లయ్య, జి.పండు నాయుడు, జి లక్ష్మణుడు, పి గణేష్, వి కేశవరావు, కె.వి.రమణ, బి గణపతి రాజులకు టీచర్స్ డే సందర్భంగా 2024 సంవత్సరం జూన్ నెలలోపు పదవి విరమణ చేయనున్న అలాగే ఏజెన్సీ ప్రాంతంలో విద్యాభివృద్ధికి 1985 –1986 సంవత్సరంలో ఉపాధ్యాయులుగా చేరి ఎంతో మంది గిరిజన విద్యార్థులను తయారు చేశారని ఈ సందర్భంగా వ్యక్తులను మంగళవారం సన్మానించారు. రాష్ట్ర శాఖ అధ్యక్షులు రేగం సూర్యనారాయణ, రాష్ట్ర శాఖ ప్రతినిధులు పలాసి కృష్ణారావు, వి.అర్జున్, జీవివి ప్రసాద్, ఎస్ నాగభూషం నాయుడు, ఏ ఎస్ ఆర్ జిల్లా శాఖ అధ్యక్షులు కంబిడి నీలకంఠం, ప్రధాన కార్యదర్శి ఎం.శోభన్ బాబు, గౌరవ అధ్యక్షులు కుర్తాడి రామారావు, ప్రధానోపాధ్యాయులు సంఘం ప్రతినిధులు ఎస్.పూర్ణచంద్రరావు, టీ.నాగేశ్వర రావు, ఆర్.ధర్మన్న, ఉపాధ్యాయులు సిహెచ్ చిట్టిపడల్, కె భీమరాజు, బి.రాంబాబు, పి. జయకృష్ణ, పూజారి ఉపేంద్ర, మోరి మోహన్ బాబు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌కి కృతజ్ఞతలు

నర్సీపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



సెప్టెంబర్ 2న జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా నివసిస్తున్న రెల్లి కాలనీల సందర్శన కార్యక్రమం చేపట్టడం హర్షణీయమని రెల్లి తెగ హక్కుల పోరాట సమితి, రెల్లి యువసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు కోన నారాయణరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 76 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశ రాజకీయాలలో ఏ రాజకీయ నాయకుడు కూడా ఇటువంటి మహోన్నత కార్యక్రమాన్ని చేపట్టలేదన్నారు. పవన్ కళ్యాణ్ చేపట్టిన ఈ రెల్లి కాలనీల సందర్శన సమసమాజ స్థాపనకు నాంది అని, అట్టడుగున ఉండిపోయిన, అభివృద్ధిలోకి రాని రెల్లి జాతి లాంటి కులాలకు సమాజంలో గౌరవంతో పాటు సామాజిక, ఆర్థిక, రాజకీయ సమతుల్యతకు మార్గం ఏర్పడుతుందన్నారు. ఈ సందర్భంగా జనసేన అధినేత పవన్ కళ్యాణికి రెల్లి జాతి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాన్నారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నాగేశ్వరరావు, రామకృష్ణ రెల్లి కుల పెద్దలు పాల్గొన్నారు.

## హవాలా ఆపరేటర్లుకు గాడ్ ఫాదర్ చంద్రబాబు : ఎంపీ విజయసాయిరెడ్డి

7వ పేజీ తరువాయి..

తీసుకొచ్చానని అన్నీ తానే కనిపెట్టానని గొప్పలు చెప్పుకోవడం మినహా పేదలు కడుపునిండా తిని నిశ్చింతగా ఉండేలా చంద్రబాబు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. నయా పెత్తందారీ వర్గాన్ని సృష్టించి తన వాళ్లను ఉద్ధరించుకోవడం కాదని తాను ప్రవేశ పెట్టిన ఒక్క పథకం పునాధి వేసి పూర్తి చేసిన ఒక్క ప్రాజెక్టు పేరైనా చంద్రబాబు ధైర్యంగా చెప్పగలరా అని ప్రశ్నించారు. చంద్రబాబు మానసిక స్థితి దారుణంగా దిగజారిందిని క్యూ ఆర్ కోడ్ సృష్టికర్త కూడా తానేనని చెప్పుకుంటున్నాడని అన్నారు. 1994లో డెన్సోవేవ్ అనే టోయోటో విడిభాగాల సంస్థ కోసం ఇంజనీర్ మానహిరో హర క్యూ ఆర్ (క్విక్ రెస్పాన్స్) కోడ్‌ను కనిపెడితే దాన్ని కూడా చంద్రబాబు తన ఖాతాల్లో వేసుకున్నాడని అన్నారు. చంద్రబాబు కనుక్కోనిది ఏదైనా మిగిలి ఉంటే చెప్పాలని డిమాండ్ చేశారు.

## సాంకేతిక కారణాలతోనే...

7వ పేజీ తరువాయి..

బూడి ముత్యాలనాయుడు కార్యక్రమానికి హాజరయ్యారు. మం త్రి బొత్స మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా యూనివర్సిటీ ల్లో నియామకాలు లేవు. దీనిపై గత ప్రభుత్వాలు ఆలోచన చేయలేదు. ప్రస్తుతం నియామకాలపై సీఎం జగన్ దృష్టిపెట్టారు. 3,200పోస్టులు భర్తీ చేయాలని సీఎం ఆదేశించారు. నెల రోజుల్లో అన్ని వర్సిటీలో నియామకాలు ప్రక్రియ చేపడతాం ప్రభుత్వ పాఠశాల ముందు నోసీట్ బోర్డులు పెట్టే పరిస్థితి వచ్చింది. ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. ఏపీలో తీసుకొచ్చిన విద్యాసంస్కరణలను పరిశీలించాలని నీతి ఆయోగ్ కూడా చెబుతోంది ప్రధాని మోదీ స్వయంగా రాష్ట్ర ప్రభుత్వ పుస్తకాలను ప్రశంసించారు అని బొత్స వెల్లడించారు.

## ఘనంగా రాష్ట్ర స్థాయి గురుపూజోత్సవం

విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ఏ వ్యవస్థలోనున ఎవరికి లేని గౌరవం కేవలం ఉపాధ్యాయులకు మాత్రమే ఉందనీ రోడ్డు మీద నడిచే సైకిల్ నుంచి ంఅతరిక్షయానం చేసేలా మలిచే గొప్ప దిషలులు అన్ని వ్యవస్థలలో ఉన్న వారిని తయారు చేసే శక్తి సామర్థ్యాలు ఉపాథ్యాయులనీ కట్టమంచి రామలింగారెడ్డి కాన్వేకేషన్ హాల్ వేదికగా ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి గురుపూజోత్సవ వేడుకలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. అనంతరం ముఖ్యఅతిధిగా విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో గణనీయమైన మార్పులు వచ్చాయాని దేశంలో ఎక్కడ లేని విధంగా విద్య వ్యవస్థ అభివృద్ధికి పెద్ద పీట వేశారని ఆయన అన్నారు. ఈసందర్భంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి అందించిన సందేశాన్ని ప్రభుత్వ కార్యదర్శి వినిపించారు. విద్య శాఖకు సంబంధించిన పలు అంశాలను సభ ముఖంగా వెల్లడించారు. ఈ కార్యక్రమం అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు బహుమతుల ప్రధానం చేసి అభినందించారు. ఈకార్యక్రమంలో మంత్రి గుడివాడ అమర్నాధ్, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, జిల్లా చైర్‌పర్సన్, అనకాపల్లి జిల్లా ఎంపీ సత్యవతి, ఉన్నతాధికారులు ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గురువును మించిన దేవుడు లేరు...

విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మధ్యాహ్నం పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సిపి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి షీలా నగర్ దగ్గర కిమ్స్ ఐకాన్ హాస్పిటల్ ఆనుకొని డైరీ స్కూల్ ఆడిటోరియం లో అత్యుత్తమ ఉపాధ్యాయులకు సన్మానంతో పాటు విద్యార్థులకు బహుమతి ప్రధానం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గరువును మించిన దేవుడు లేరని ఆయన అభిప్రాయపడ్డారు. ఏ స్థాయికి వెళ్ళినప్పటికి ఉపాధ్యాయులను మరవకూడదని ఆయన అన్నారు. నేటి యువతే రేపటి దేశ భవిష్యత్తు అని కొనియాడారు. అనంతరం అత్యుత్తమ ఉపాధ్యాయులను 120మందిని పదో తరగతి సంబంధించి 500మార్కులు దాటిన విదా ్యర్థులకు ఇంటర్మీడియట్ కు సంబంధించి 900మార్కులు దాటిన విద్యార్థులకు ఇంటర్మీడియట్ కు సంబందించి 600మంది విద్యార్థులకు నగదు బహుమతి మెమొంటోలతో సత్కరించారు. ఈసందర్భంగా సర్వపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ముందుగా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, వైఎస్ఆర్సిపీ పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు రెహామాన్, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు నియోజకవర్గానికి చెందిన వివిధ వార్డుల కార్పొరేటర్లు, అధ్యక్షులు, ఇన్చార్జిలు, విదా ్యర్థులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీ అవతరించిన 34ఏళ్లకు...

7వ పేజీ తరువాయి..

వచ్చిన 1991 మధ్యంతర ఎన్నికల్లో ఈ బలం 120సీట్లకు పెరగడం విశేషం తర్వాత ప్రధాని పీవీ నరసింహారావు ఐదేళ్ళ పాలన తర్వాత జరిగిన 1996 లోకసభ ఎన్నికల్లో బీజేపీ బలం ఒక్కసారిగా 161స్థానాలకు పెరిగింది. ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన మెజారిటీ (272) రాకపోయినా బీజేపీ సీనియర్ నేత ఏబీ వాజపేయి నేతృత్వంలో కేంద్రంలో తొలిసారి సర్కారు ఏర్పాటయింది. ఆ తర్వాత 1998, 1999 లోకసభ ఎన్నికల్లో వరుసగా 182 సీట్లు నిలబెట్టుకోవడం విశేషం అయితే 2004 , 2009 పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ బలం వరుసగా 138, 116సీట్లకు తగ్గిపోయింది. 2014ఎన్నికల్లో బీజేపీ బలం వరుసగా 138 , 116సీట్లు కు తగ్గిపోయింది 2014 ఎన్నికల్లో బీజేపీ బలం ఒక్కసారిగా 116 నుంచి 282 సీట్లకు ఎగబాకింది సొంతంగా మెజారిటీ సాధించిన పార్టీగా ప్రభుత్వ ఏర్పాటు కు అవసరమైన సాధారణ మెజారిటీ (272కు పైగా సీట్లు) ప్రాప్తించిన 34సంవత్సరాలకు బీజేపీకి వచ్చింది ఇక్కడ ఆసక్తికర విషయం ఏమంటే 1998, 99 వరుస ఎన్నికల్లో రెండుసార్లు 182స్థానాలు క్రమంగా చేసుకున్న బీజేపీ బలం ఐదు పెరిగి 282కు చేరడానికి అప్పటి నుంచి 15ఏళ్లు పట్టింది. 2019లో జరిగిన కిందట లోకసభ ఎన్నికల్లో తన బలాన్ని 303 కు పెంచుకోవడం ద్వారా బీజేపీ కొత్త మెలురాయి దాటింది.

### కాంగ్రెస్ 1984 నాటి 415సీట్ల నుంచి 44సీట్లకు!

పైన బీజేపీ స్థాపించాక జరిగిన మొదటి ఎన్నికల నుంచి 2019 పార్లమెంటు ఎన్నికల్లో ఆ పార్టీ బలం300సీట్లు ను ఎలా దాటింది పరిశీలించాం అలాగే నెహ్రూ గాంధీ కుటుంబంలో మూడో తరానికి చెందిన ప్రధాని రాజీవ్ గాంధీ అధికారం చేపట్టిన రెండు నెలలలోపే జరిగిన 1984పార్లమెంటు ఎన్నికల నుంచి 17వ లోకసభ ఎన్నికల వరకూ కాంగ్రెస్ గెలుచుకున్న సీట్లను విశ్లేషిద్దాం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల చరిత్రలో మొదటిసారి దీనికి 400కు పైగా స్థానాలు (415) దక్కిన ఎన్నికలు (1984) ఇవి. అలాగే మరో ముఖ్య విషయం ఈ ఎన్నికల తర్వాత జరిగిన ఏ ఎలక్షన్ లోనూ కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ స్థానాలు (272) దక్కలేదు హస్తం గుర్తుతో పోటీచేసే ఈ పార్టీకి 1984 తర్వాత జరిగిన 9పార్లమెంటు ఎన్నికల్లో 200 వరకూ స్థానాలు కైవసం కావడం కేవలం మూడు సందర్భాల్లోనే జరిగింది రాజీవ్ ఐదేళ్ల పాలన తర్వాత జరిగిన 1989నవంబర్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయింది. కాని దాదాపు 200సీట్లకు దగ్గరగా వచ్చి (197సీట్లు) అతిపెద్ద పార్టీగా అవతరించింది. రాజీవ్ గాంధీ బ్రతికి ఉండగా (రెండు దశల్లో) ఒక దశ పోలింగ్ జరిగిన 1991 మధ్యంతర ఎన్నికల్లో ఈ పార్టీ 244సీట్లు గెలుచుకుని ఫలితాలకేంద్రంలో పీవీ నరసింహారావు నాయకత్వంలో మైనారిటీ ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగింది. మూడేళ్లకు ఫిరాయింపుల ద్వారా మెజారిటీ కూడగట్టుకుగలిగింది పీవీ ప్రధానిగా ఉండగా జరిగిన 1096ఎన్నికల్లో కాంగ్రెస్ బలం 90కి పైగా సీట్లు తగ్గి 140స్థానాలకు దిగజారింది తర్వాత సీతారాం కేసరి నాయకత్వంలో 1998 ఎన్నికల్లో పోటీచేసిన కాంగ్రెస్ బలం 141సీట్లతో పెద్ద మార్పు లేకుండా నిలబడింది. తొలిసారి సోనియా గాంధీ నేతృత్వంలో బరిలోకి దిగిన హస్తం పార్టీ 1999 ఎన్నికల్లో 114సీట్లు దక్కించుకుంది. ఆ తర్వాత వరుసగా 2004, 2009 లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అతిపెద్ద పార్టీగా అవతరించడమేగాక రెండుసార్లు కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వాలకు (యూపీఏ) నాయకత్వం వహించింది. ఇక్కడ ఆసక్తికర అంశం ఏమంటే మొదటిసారి ఐదేళ్ల కేంద్రంలో సంకీర్ణ సర్కారును విజయవంతంగా నడిపిన కాంగ్రెస్ బలం (145) 2009 ఎన్నికల్లో 208కు పెరగడం అంటే 1984 ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ సీట్లు దక్కకపోయినా 1991, 2009 లో 200సీట్లు గెలుచుకుంది. అదిగాక కిందటి రెండుఎన్నికల్లో కాంగ్రెస్ వరుసగా 44, 52లోకసభ సీట్లు మాత్రమే దక్కించుకోవడం కూడా ఒక రికార్డే ...

## ధరలు తగ్గించాలంటూ తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన

### సిపిఎం సమరభేరి



రాజవొమ్మంగి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త

సిపియం సమరభేరిలో భాగంగా నిత్యావసర వస్తువులు ధరలు తగ్గించాలంటూ 4తేదీన రాజవొమ్మంగి మండలకేంద్రంలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు లోతా రామారావు ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు. ర్యాలీ తహశీల్దారు కార్యాలయానికి చేరుకుని తహశీల్దారు వై.వి.సుబ్రహ్మణ్యాచారికు రామారావు వినతిపత్రం ఇచ్చారు. ఈసందర్భంగా రామారావు మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు, పెంచిన నిత్యావసర వస్తువులను తగ్గించాలని, పోలవరం నిర్వాశితులకు పరిహారాన్ని ఇవ్వాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి ధరలను పెంచుతున్నాయని అన్నారు. 1/70 చట్టాన్ని రద్దు చేయాలని కేంద్రం చూస్తోందని రామారావు ఆరోపించారు. అటవీ హక్కుల చట్టాన్ని సవరించి గిరిజనులకు అన్యాయం చేసారని రామారావు అన్నారు. ఈకార్యక్రమంలో కోండ్ల సూరిబాబు, కుంజం జగన్నాధం, మేలిన రమేష్, పోతూరి రాంబాబు, పాండవుల సత్యనారాయణ, జనుమూరి శ్రీను, మణుగుల రాజు, పోతూరి సత్యనారాయణ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## జెడ్డంగిలో ఆగని పిచ్చికుక్క దాడులు

### మూగజీవాలకు గాయాలు

రాజవొమ్మంగి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామంలో పిచ్చికుక్క దాడిలో గాయపడిన వారి సంఖ్య ఎనిమిదికి చేరింది. జెడ్డంగి ఎస్సీకాలనీకి చెందిన వేమిరెడ్డి అప్పన్న మేక, బండి నాగేశ్వరరావుకు చెందిన ఆవును పిచ్చికుక్క దాడిచేసి గాయపరిచింది. వెటర్నరీ లైవ్‌స్టాక్ అసిస్టెంట్ అనుసూరి లక్ష్మణరావు పర్యవేక్షణ సచివాలయ వెటర్నరీ సహాయకులు రమణ, చిన్న వ్యాక్సిన్ చేసి వైద్యసేవలను అందించారు.

## టీచర్‌గా మారిన మేయరమ్మ

విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఆరిలోవలోని మండల పరిషత్ ప్రాథమిక ఆదర్శ పాఠశాలను మంగళవారం నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి సందర్శించారు ఈసందర్భంగా నగర మేయర్ విద్యార్థులను చూడగానే నాటీ టీచర్ గా పనిచేసిన అనుభవాలను గుర్తు తెచ్చుకోని పిల్లలకు పాఠాలు చెప్పాలనే కుతూహలంతో టీచర్ గా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. నేటి డాలలే రేపటి పౌరులని మంచి సత్ప్రవర్తనతో విదా ్యభోధనలు నేర్చుకోవాలని, ఎల్లప్పుడు తల్లిదండ్రులు గురువులు పట్ల వినాయవిధేయతలతో ఉండాలన్నారు. టీచర్స్ డే సందర్భంగా డాక్టర సర్వేపల్లి రాధాకృష్ణ చేసిన దేశ సేవను విద్యార్థులకు మేయర్ వివరించారు.

## పెళ్లికి నో అన్న ప్రేయసి.....

ములగాడ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

తనతో పెళ్ళికి నిరాకరించిందనే కారణంతో ఓ ప్రియుడు ప్రేయసిపై దాడికి తెగపడ్డారు ఏకంగా బ్లేడుతో దాడి చేసి ఆమె కంఠం కోశాడు. దీంతో ఆమెకు తీవ్ర రక్తస్రావం కావడంతో ఆసుపత్రి తరలించారు మాల్కాపురం పోలిస్టేషన్ పరిధి నెహ్రూ నగర్ లో సోమవారం రాత్రి 10గంటల ప్రాంతంలో జరిగిన ఈ సంఘటన చోటు చేసుకుంది. మల్కాపురం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం నెహ్రూ నగర్ ప్రాంతానికి చెందిన లలిత శ్రీ (26) తానేటి రామారావు (26) ఇద్దరూ గత కొద్ది కాలంగా ప్రేమించుకుంటున్నారు. అయితే ఇటీవల వీరిద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో ఆమె రామారావు ను పెళ్లి చేసుకునేందుకు నిరాకరించింది. ఈ విషయమై పది రోజుల క్రితం ఇరు పక్షాల పెద్దలు కూర్చుని మాట్లాడుకున్న ఫలితం దక్కలేదు పెళ్లికి లలిత శ్రీససేమిరా అనడంతో రామారావు మనస్థాపానికి గురై ఆమెను ఎలాగైనా పైకి పంపించాలని నిశ్చయించుకున్నాడు దీంతో సోమవారం రాత్రి భోజనం చేసిన తర్వాత లలిత మేడపైన వాకింగ్ చేస్తుండగా రామారావు ఆమె వద్దకు వెళ్లి వెళ్లి చేసుకోమని ప్రాధేయపడిన ఆమె ససేమరి అనడంతో మనస్థాపానికి గురయ్యాడు పెళ్లికి ఒప్పుకోకపోతే తాను బ్లేడ్‌తో కోసుకొని చనిపోతానని బెదిరించిన అప్పటికి అమ్మాయి స్పందించకపోవడంతో ఇరువురి మధ్య ఘర్షణ జరిగిందని దీంతో రామారావు లలిత శ్రీకంఠంపై బ్లేడ్‌తో కోశాడు. ఆమెకు తీవ్ర రక్తస్రావమై కొట్టుమిట్టాడుతుండగా స్థానికులు కుటుంబీకులు ఆమెను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు కంఠంపై 12 కుట్లు పడ్డాయని ప్రాణానికి ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. నిందితుడు రామారావును పోలీసులు అదపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దరా ్యప్తు చేస్తున్నట్లు పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని మల్కాపురం ఎస్ ఐ దేవుడమ్మ తెలిపారు.

## జాబ్ క్యాలెండర ఎక్కడా సీఎం జగన్మోహన్‌రెడ్డి ...

విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

జాబ్ క్యాలెండర్ ఎక్కడా అని సీఎం జగన్మోహన్‌రెడ్డి ని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు ప్రశ్నించారు. ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలంటూ మంగళవారం ఎంవీబీ కాలనీ సమతాకళాశాల నుంచి ఏ ఎస్ రాజు కళాశాల వరకు నిరుద్యోగులు భారీ ర్యాలీ లో వేపాడ చిరంజీవిరావు పాల్గొని మాట్లాడుతూ జీవో నెంబర్ 98రద్దు చేయాలని గ్రూప్ టూ ఉద్యోగాలు వెయ్యికి పెంచాలని డిమాండ్ చేశారు. ఆనాడు పాదయాత్రలో జాబ్ క్యాలెంటర్ అంటూ గొప్పగా ప్రకటనలు చేశారు. హామీలు కూడా ఇచ్చారు. ఇప్పుడు అదే హామీలు ఏమయ్యాయి అంటూ మండిపడ్డారు. నిరుద్యోగులను నట్టేట ముంచి మోసం చేసిన వ్యక్తి సీఎం అని అన్నారు గ్రూప్ వన్ గ్రూప్ టు పోస్టులు వెంటనే విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు నిరుద్యోగులకు న్యాయం చేస్తానని చెప్పి మోసం చేసిన వ్యక్తి జగన్ అని రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా మోసగాడికగా నిలిచిపోతారని అన్నారు. చంద్రబాబు హయాంలో ప్రతి ఏట ఉద్యోగాలు కల్పన నిరుద్యోగ భృతి కూడా ఇచ్చేవారు అని అన్నారు. రాబోయేది చంద్రబాబు ప్రభుత్వమే అని అన్నారు. ఈకార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ సిద్దు కో కన్వీనర్ పవన్ కుమార్ యాదవ్ భారీగా నిరుద్యోగ యువత అంతా పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడే రేపటి తరానికి దిక్సూచి

విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం మదురవాడ జోన్ చంద్రంపాలెం హైస్కూల్‌లో మంగళవారం గురుపూజోత్సవం పురస్కరించుకుని మాజీ మంత్రి భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆద్వర్యంలో భీమిలి నియోజకవర్గం పలు చోట్ల ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. చంద్రంపాలెం విద్యార్థినులు సాంస్కృతిక నృత్యాలు తో అలరించారు ఈకార్యక్రమంలో భాగంగా చదవుల తల్లి సర్వస్వతి దేవి విగ్రహానికి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి సుమాంజలి ఘటించి జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవం ఈరోజు న జరుపుకోవడానికి బలమైన ప్రాముఖ్యత ఉందని 1962వ సంవత్సరంలో డాక్టర సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశానికి రెండవ రాష్ట్రపతిగా విధులు నిర్వహించడం ఆయన ఓ ఉపధ్యాయుడు కావడం వలన ఈరోజు జరుపుకుంటారని గురువు లేనిదే విద్యలేదు. విద్య లేనిదే జ్ఞానం లేదు జ్ఞానం లేకపోతే ఈ లోకం మనుగడే ఉండదు రేపటి సమాజాన్ని ఒక క్రమ పద్ధతిలో ఉంచగలిగిన శక్తి ఒక ఉపాధ్యాయుడు కే ఉంటుందని నేటి విద్యార్థిని రేపటి తరానికి ఒక ప్రతినిధి గా తయారు చేసే గొప్ప దిక్సూచి ఉపాధ్యాయుడు ప్రతీ విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థానం కి వెళ్లినా విద్య నేర్పిన గురువునున మరిచిపోకూడదని అన్నారు. నేను కూడా ఓ విద్యార్థి దశ నుంచి గురువుగా ఎదిగిన వాడినే అని ఈరోజు గురుపూజోత్సవం సందర్భంగా గరువులను సన్మానించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం ఆవంతి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, మధురవాడ జీవీఎంసి నాయకులు, సచివాలయం కన్వీనర్ లు గృహ సారధులు కార్యకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లంకవానిపాలెం అంగన్వాడీ కేంద్రంను ...

7వ పేజీ తరువాయి..

అందించాలని కార్యకర్తకు, ఆయాకు సూచించారు. ప్రతి ఒక్క బాలింతకు 3కేజీల బియ్యం, 2కేజీ పప్పు, నూనె 500గ్రామలు, గుడ్లు 13 పాలు 2.5లీటర్లు రాగిపిండి 2కేజీలు, అటుకులు 1కేజీ, ఖర్జూరం 250గ్రాములు, బెల్లం 250గ్రాములు అందిస్తున్నారో లేదా అనేది అడిగి తెలుసుకున్నారు పోషకాహారం అందించడం ఒక మహోత్తర కార్యక్రమం అని, ప్రతి పిల్లవాడు పూర్వ బాల్యదశలో శారీరకంగా మానసికంగా ఎదగడానికి మన అంగన్వాడీ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో కోరువాడ ఎంపిటీసీ అచ్చిబాబు, పాల్గొని ప్రతి ఒక్క లబ్ధిదారులకు తగిన విధంగా పోషకాహారం అందించాలని తెలిపారు. పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్య నేర్పడంలో అంగన్వాడీ కేంద్రాలు ముందున్నాయని కొనియాడారు. గ్రామంలో బాలింతలు, గర్భిణీలకు టిహెచ్ఆర్ అందించారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త పైడితల్లిమ్మ, ఆయా , వార్డు మెంబర్లు కోరుపోలు చిన్నమ్మలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల విద్యార్థులకు గుడ్‌టచ్..బ్యాడ్‌టచ్‌పై అవగాహన



రాజవొమ్మంగి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శిరీష అద్యక్షతన విద్యార్థులకు గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్‌పై రాజవొమ్మంగి యస్‌హెచ్‌ఓ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఇటీవల సిఐగా పదోన్నతి పొంది తిరిగి రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్‌కు యస్.హెచ్.ఓగా వచ్చిన సందర్భంగా టి.గోపి నరేంద్రప్రసాద్‌ను శాలువా కప్పి ప్రిన్సిపాల్, అద్యాపకులు సత్కరించారు.

### అమీనాబాద్‌లో

అమీనాబాద్ పంచాయతీ అమీనాబాద్ గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాలలో ప్రదానోపాద్యాయులు కొప్పు విక్టోరియా ప్రమీలారాణి అద్యక్షతన జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు విద్యార్థినులకు గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్‌పై అవగాహన కల్పించారు. వర్షాలు ఎక్కువగా కురుస్తున్న రీత్యా ఆరోగ్య జాగ్రత్తలను పాటించాలని విద్యార్థినులకు సూచించారు. జెడ్డంగి..వణకరాయి గ్రామాల మధ్య పొంగి ప్రవహిస్తున్న పాలకాల్వ వాగుని ఎస్ఐ పరిశీలించారు. వాగు ఉధృక్తి తగ్గే వరకూ ప్రత్యేక నిఘాని ఏర్పాటు చేయాలని హెడ్‌కానిస్టేబుల్ కిషోర్‌ను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ టి.రఘునాధరావు, హెడ్‌కానిస్టేబుల్ విళ్ళా కిషోర్, కానిస్టేబుల్‌లు ప్రసాద్‌రెడ్డి, లింగేశ్వరి పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల జాగ్రత్తలపై ఇంటింటా ఆశలు అవగాహన కల్పించండి

రాజవొమ్మంగి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం లాగరాయి పిహెచ్‌సిలో మంగళవారం ఆశవర్కర్లు సమావేశం జరిగింది. వర్షాలు తీవ్రంగా కురుస్తున్న నేపద్యంలో ప్రతీ ఇంటా ఆశవర్కర్లు సందర్శించాలని, సీజనల్ వ్యాదులకు గురికాకుండా పాటించాల్సిన జాగ్రత్తలుపై ఆశవర్కర్లు అవగాహన కల్పించాలని లాగరాయి పిహెచ్‌సి డా.రవీంద్ర ఆశవర్కర్లుకి సూచించారు. దోమతెరలు ప్రతీ ఒక్కరూ వినియోగించడం, ఫ్రై డే..డ్రైడే కార్యక్రమం చేయాలని తెలిపారు. ప్రతీ ఇంటి పరిసరాల్లో మురుకునీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. జ్వరపీడితులు వెంటనే పిహెచ్‌సి వైద్యసేవలకు తరలించాలన్నారు. ప్రసవానికి ముందు పిహెచ్‌సికి గర్భవతులు చేరుకునేలా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో డా.రవీంద్ర, సిహెచ్‌ఓ దైవకృపాచార్యులు, హెచ్‌వి.చిన్నయ్యమ్మ, యం.యల్.హెచ్.పి బాగ్యలక్ష్మి, ఎఎన్ఎమ్‌లు డి.కృష్ణవేణి, కె.వెంకటలక్ష్మి, కె.వరహాలు, డి.మంగరాజు, పి.లక్ష్మమ్మ, 27 మంది ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## పాడేరు ఐటిడిఏ పార్కులో విరిగిపడిపోయిన గిరిజన మహిళ బొమ్మ

### పడిఉన్న బొమ్మను చూసి షాక్ గురౌతున్న సందర్శకులు

పాడేరు,సెప్టెంబర్5,ప్రభాతవార్త



పాడేరు ఐటిడిఎ కార్యాలయంలో ఉన్న పార్కులో అందరినీ ఆకర్షించేలా ఉండేందుకు ఐటిడిఎ అధికారులు గిరిజన మహిళ సంప్రదాయ చీరకట్టుతో ఒక బొమ్మను ఏర్పాటు చేసారు.ఈ గిరిజన మహిళ బొమ్మ పార్కుకు వచ్చిన వారిని ఎంతగానో ఆకర్షిస్తూ ఉండటంతో ఈ బొమ్మతో సెల్ఫీ ఫోటోలు కూడా తీసుకుంటూ ఉండేవారు.అయితే ఇటీవల కాలంలో గిరిజన మహిళ బొమ్మ కాళ్లు వద్ద ద్వంసం అయి కింద పడిపోయింది,పడిపోయిన బొమ్మను పార్కు కు ఆనుకొని ఉన్న ప్రదేశంలో సిబ్బంది పడేసారు.అయితే ఎవరైనా పార్కును తిలకించేందుకు వచ్చి అటుగా చూస్తే ఒక్క సారిగా షాక్ గురికాకతప్పదు.ఎవరో గిరిజన మహిళ చనిపోయి పడి ఉన్నట్టుగా కనిపిస్తుంది.ఐటిడిఎ అధికారులు స్పందించి పార్కులో పడిపోయి ఉన్న గిరిజన మహిళ బొమ్మను తీసేసి పార్కుకు వచ్చిన వారికి అహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని పలువురు కోరుతున్నారు.ఐటిడిఎ పార్కు ఎంతగానో పచ్చదనంతో ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తూ అందరినీ ఆకట్టుకుంటుంది.

## అరకులోయలో ఘనంగా గరుపూజ దినోత్సవం

### ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



అరకులోయ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

అరకులోయ సిఏహెచ్ స్కూలు బాలుర పాఠశాలలో మంగళవారం మండల విద్యాశాఖాదికారి వంతల త్రినాధ్ ఆద్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గరుపూజ దినోత్సవము ఘనంగా జరిగింది. దినిలో బాగంగా పాఠశాలలో గురుపూజ దినోత్సవము కోసం వక్తలు మాట్లాడారు. ముందుగా గురువులందరికీ గురుపూజ దినోత్సవము శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ 20 వ శతాబ్దపు గొప్ప తత్వవేత్తగా చరిత్రలో నిలిచారన్నారు. ఆయన జీవితం ను ప్రతి ఉపాధ్యాయుడు ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఉన్నతమైనదన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో వారి కృషి ఏనలేనిదని అన్నారు. నవ సమాజ నిర్మాణానికి గురువులే వారదులని చెప్పారు. అలాంటి గురువులును ప్రతి ఒక్కరూ గౌరవించుకోవాలన్నారు. అనంతరం ఎంఈఓ త్రినాధ్ ను ఉపాధ్యాయులు, నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. అలాగే ఉత్తమ ఉపాధ్యాయులు పి సీత, షెమో, రమణ, అద్దు లను నిర్వాహకులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి, సత్కరించారు. అలాగే గరుపూజ దినోత్సవము సందర్భంగా శిమిలిగుడ (ఆర్ఎస్) ఉపాధ్యాయుడు బాబ్జి చేసిన మ్యాజిక్ షో అందరిని ఆకట్టుకుంది. అంతకు ముందు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిఏహెచ్ స్కూలు హెచ్ఎం దయానిధి, ఉపాధ్యాయులు చిట్టిబాబు, ఈశ్వరావు, మహాదేవ్, సూర్య ప్రకాష్, దుర్జో, మండి నాగేశ్వరావు, తిరుపతి, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జిల్లా చైర్మన్ మొస్య విజయ్ కుమార్, సెక్రటరీ శెట్టి దిలప్, జాయింట్ సెక్రటరీ మొర్ధోన్ రమేష్ కుమార్, ఎంప్లాయ్ వింగ్ కొర్ర బీముడు, జిల్లా ఎక్జిక్యూటివ్ సభ్యులు కిల్లో దాస్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ సర్టిఫికేట్ పొందిన గిరిజనేతరుడు రాంబాబుపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

అరకులోయ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



అరకులోయ మండలం పెదలబుడు మేజర్ పంచాయతీ పరిది లోని కొండవీధి లో నివాసముంటున్న కాపు బీసి (డి) కులస్థుడైన పిట్టల రాంబాబు, ఇటీవల అరకులోయ తహసీల్దారు కార్యాలయం నుండి ఎస్టీ, భగత కుల ధృవీకరణ పత్రం పొంది ఉన్నారని, తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి నకిలీ సర్టిఫికేట్ పొందిన గిరిజనేతరుడిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని గిరిజన సంఘం నాయకులు పొద్దు బాలదేవ్, టి హరి, కె జగన్నాధం, కె సహదేవ్‌లు డిమాండ్ చేసారు. ఈ మేరకు మంగళవారం స్థానిక గిరిజన సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ గిరిజనేతరుడైన రాంబాబు ఎస్టీ సర్టిఫికేట్ పొందినట్లు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసీ షెడ్యూల్ ప్రాంతంలో వ్యాపారం నిమిత్తం నివాసం ఏర్పాటు చేసుకున్న కొంత మంది గిరిజనేతరులు ఆదివాసీ హక్కులును , చట్టాలను దిక్కరిస్తున్నారని చెప్పారు. నేరుగా నేడు నకిలీ ఎస్టీ కుల ధృవీకరణ పత్రాలు దొడ్డి దారిన పొందుతున్నారని, ఇది అత్యంత దుర్మార్గమని వారు పేర్కొన్నారు. పిట్టల రాంబాబు అనే గిరిజనేతర వ్యక్తికి ఎస్టీ కుల ధృవీకరణ పత్రం ఎలా మంజూరు చేసారని, దీనికి రెవెన్యూ శాఖ, సచివాలయ సిబ్బంది సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. పెదలబుడు పంచాయతీ లో అరకులోయ పట్టణంలో గిరిజనేతరులు రెవెన్యూ అదికారులకు ముడుపులు చెల్లించి నకిలీ కుల ధృవీకరణ పత్రాలు పొందుతున్నారని ఆయన చెప్పారు. పిట్టల రాంబాబు కాపు కులానికి చెందిన గిరజనేతరుడని, పిట్టల ఇంటి పేరుతో ఆదివాసీ భగత తెగలో అరకులోయ మండలంలోని 14 పంచాయతీ ల పరిదిలో ఎవరూ లేరని ఆయన తెలిపారు. నకిలీ ఎస్టీ కులధృవీకరణ పత్రం పొందిన రాంబాబు పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, అలాగే సర్టిఫికేట్ మంజూరు చేసిన అదికారులపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేసారు.

## మంత్రి బొత్స సత్యన్నారాయణను మర్యాదపూర్వకంగా కలిసిన శెట్టి అప్పాలు

అరకులోయ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ను మంగళవారం అరకులోయ నియోజకవర్గం సీనియర్ నేత శెట్టి అప్పాలు మర్యాదపూర్వకంగా కలుసు కున్నారు. ఈ మేరకు శెట్టి అప్పాలు విలేకరులతో మాట్లాడుతూ అమెరికా వెళ్ళి వచ్చిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ ను విశాఖ లో మర్యాదపూర్వకంగా కలుసుకుని పార్టీ బలోపేతం గురించి మాట్లాడినట్లు తెలిపారు. కాగా మంత్రిని కలిసిన వారిలో పెదలబుడు మాజీ ఉప సర్పంచ్ కిల్లో సత్యానందం, వైఎస్సార్సీపి సీనియర్ నాయకులు గెమ్మెలి బాబురావు, మంజి అప్పన్న ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు అరకు క్రీడా పాఠశాల విద్యార్థులు




అరకులోయ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ఒంగోలు పట్టణం లో ఈనెల 7 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు జరిగే అండర్ 13 రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు అరకులోయ క్రీడా పాఠశాల విద్యార్ధులు ఎంపికయ్యారు. ఈ మేరకు మంగళవారం స్కూలు ప్రిన్సిపాల్ పియస్ఎన్ మూర్తి వివరాలను తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి అండర్ 13 బ్యాడ్మింటన్ పోటీలు ఒంగోలు పట్టణంలో ఈనెల 7 నుండి 10 వ తేదీ వరకు జరుగుతాయని, ఈ పోటీలకు ఏపిటిడబ్ల్యూఆర్ స్పోర్ట్స్ స్కూలు విద్యార్థులు కె ఆదిత్య, వరుణ్, కె సూర్య ఎస్ ఎస్ తేజ, మహిదర్ దాస్, బి శశిధర్ రెడ్డి లు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కోచ్ కె రాజు బాబు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరికీ ఆధార్ అప్‌డేట్ చేయించండి

### ఆధార్ కో-ఆర్డినేటర్ డేవిడ్

రాజవొమ్మంగి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలంలో ప్రతీ ఒక్కరూ ఆధార్ అప్‌డేట్ విషయంపై పంచాయతీ కార్యదర్శులు అవగాహన కల్పించి చేయించాలని ఆధార్ డివిజన్ కోఆర్డినేటర్ డేవిడ్ సూచించారు. 4తేదీన రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయంలో యంపిడిఓ యల్.యాద గిరేశ్వరరావు ఆద్వర్యంలో పంచాయతీ కార్యదర్శులుతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డేవిడ్ మాట్లాడుతూ ఆధార్ లేనివారుని మండల కేంద్రంలో ఉన్న ఆధార్ సెంటర్‌లో కొత్తగా చేయించాలన్నారు. ప్రభుత్వ పధకాలను అవసరమైన అన్ని పత్రములు సచివాలయం ద్వారా ఇవ్వాలని నవరత్నాల ప్రోగ్రామ్ ఇంప్రూమెంటేషన్ అధికారి డా.మనవ్ అన్నారు. ఇంకా ప్రభుత్వ పధకాలు అందని వారి వివరాల ను సమగ్రంగా నివేదిక పంచాయతీ ఇవ్వాలని సూచించారు. సెప్టెంబరు 10 తేదీ నుండి 45 రోజులు పాటు ప్రత్యేక ఆధార్ క్యాంపులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, డియల్‌డిఓ కోటేశ్వరరావు, డా.మనవ్, డేవిడ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సీతంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



మాధవధార, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజ నీరింగ్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడు కలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సెంచూరియన్ యూనివర్సిటీ, ఛాన్సలర్, ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్.రాజు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారతీయ సమాజంలో ఉపాధ్యాయులకు ప్రముఖ స్థానం ఉందని, తల్లి, తండ్రి తరువాత స్థానం గురువుకి ఇచ్చారు. గురువు లేని విద్య రాణించదని నొక్కి వక్కాణించారు. విద్యార్థులు నిజాయితీ, జాతీయతా భావాన్ని, సమయపాలనను అలవర్చుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ్ రావు మాట్లాడుతూ డా.సర్వేపల్లి రాధాకృష్ణ జీవితం ఎంతో మంది ఉపాధ్యాయులకు ఆదర్శమని, వారిని ఉపాధ్యాయులంతా అనుసరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విశాఖ వాసి జ్యోతికి బ్యూటిఫుల్ స్మైల్ ఆఫ్ ఇండియా అవార్డు

### బెస్ట్ టాలెంట్ ఆఫ్ ఇండియా అవార్డు-2023



మాధవధార, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

విశాఖ నగరానికి చెందిన జ్యోతి కొత్తపల్లికి నెట్‌వర్క్ రెయిన్‌బో మీడియా ద్వారా బ్యూటిఫుల్ స్మైల్ ఆఫ్ ఇండియా అవార్డు, బెస్ట్ టాలెంట్ ఆఫ్ ఇండియా అవార్డు 2023లను కైవసం చేసుకున్నారు. ఈ మేరకు ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. ఆగస్టు 3న ఢిల్లీ, రాడిసన్ హోటల్‌లో నెట్‌వర్క్ రెయిన్‌బో మీడియా ఎఆర్ఎం, గ్లోబల్ ఇంటర్నేషనల్ ఎంటర్‌ప్రైజ్ ప్రొడక్షన్ నిర్వహించిన అవార్డు ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో యునిక్ పర్సనాలిటీ ఇండియా నేషనల్ అవార్డ్- 2023 ఆర్ట్ అండ్ కల్చర్ అవార్డు - 2023, జిఐఈపి ద్వారా గ్లోబల్ మిసెస్ ఆంధ్రప్రదేశ్ ఇండియా ఇంటర్నేషనల్-2023 అవార్డులను అందుకున్నట్లు జ్యోతి తెలియజేశారు. మురళినగర్ ఎన్జీవోస్ కాలనీ పిఆర్ గార్డెన్స్ అంజనాద్రి అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న తాను కంప్యూటర్ అప్లికేషన్స్‌లో మాస్టర్స్ కలిగి ప్రస్తుతం అతిపెద్ద యూఎస్ ఆధారిత ఎంఎన్‌సి కోసం పని చేస్తున్నట్లు తెలిపారు. అనేక సవాళ్లను అధిగమించి స్ఫూర్తిదాయకమైన వ్యక్తిత్వం కలిగి జీవితంలో మక్కువ ఉన్నవాటిని పొందాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలియజేశారు. రంగులు వేయడం, సంగీతం వినడం, మోడలింగ్, పెయింటింగ్ పట్ల ఆసక్తి, వివిధ వస్తువులను అలంకరించడం, తోటలో గడపడం, పిల్లలతో సంభాషించడం, వారి కలలను సాధించడానికి అన్ని అంశాలలో వారికి మద్దతు ఇవ్వడం వంటివి హాబీ అని, హిందీ, ఇంగ్లీషు, తెలుగు భాషల్లో అనర్గళంగా మాట్లాడే తాను లోపల, బయట కూడా అందంగా మార్చుకుంటూ నిరుపేదలకు ఆహారం, విద్యా అవసరాలు తీర్చడం వంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. తన జీవితంలో ఎదుర్కొన్న సవాళ్లు తనసాధనాలే ఈరోజు శక్తిమంతమైన మహిళగా మారాయని నమ్ముతున్నట్లు జ్యోతి పేర్కొన్నారు.

## ఘనంగా గురుపూజ దినోత్సవం

యలమంచిలి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో స్టేషన్ రోడ్డు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంగళవారం గురుపూజ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ పాల్గొన్నారు. ముందుగా డా.సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా గురుపూజ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఓ వెంకట లక్ష్మమ్మ మాట్లాడుతూ గురువుల ద్వారానే విద్యార్థులు మెలకువలు నేర్చుకుంటారని గురువులు ఎంత బాధ్యతతో విద్యార్థుల పట్ల విద్యను బోధిస్తారో ఆ పిల్లలు భవిష్యత్తులో ఉన్న శిఖరాలకు చేరుకుంటారని అన్నారు. అనంతరం ఎంఈఓ మీనాక్షి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భవాని విశ్వేశ్వరరావు నాగేశ్వరరావు డీఈవో వెంకట లక్ష్మమ్మను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పిడి మూర్తి ఉపాధ్యాయులు ఫ్లోరెన్స్ సింగ్ పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



యలమంచిలి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

యలమంచిలి మండలం పేట బయ్యవరం ఎంపీపీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు యు.వరలక్ష్మి అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత చరిత్ర గురించి ఉపాధ్యాయులు బొడ్డేడ సత్యనారాయణ విద్యార్థులకు వివరించారు. ఆదర్శ ఉపాధ్యాయులు లక్షణాల గురించి పిల్ల రవీంద్ర వివరించారు. విద్యార్థులందరూ కలిసి ఉపాధ్యాయుల వేషధారణలో పాఠాలు బోధించారు. ప్రధానోపాధ్యాయురాలిని విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ప్రమాదంలో వ్యక్తి మృతి...



యలమంచిలి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలోని యాదాద్రి కాలనీ సమీపంలో స్కూల్ ప్రాంతంలో మట్టి తరలిస్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి ట్రాక్టర్ క్రింద పడటంతో డ్రైవర్ పైనుంచి వెళ్లడంతో ట్రాక్టర్ డ్రైవర్ సంఘటనా స్థలంలోనే మృతి చెందినట్టు టౌన్ఎస్సై పాపినాయుడు తెలియజేశారు. మృతుడు కాసింకోటకు చెందిన వీరు నాయుడు (42) పట్టణంలోని ఫైర్ ఆఫీస్ కాలనీ చెందిన వ్యక్తిగా గుర్తించామని వారి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలియజేశారు.

## కేజే పురంలో నాభూమి నాదేశం

మాడుగుల, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



మాడుగుల మండలం కస్పా జగన్నాధపురం గ్రామంలో మంగళవారం బిజెపి ఆధ్వర్యంలో నా భూమి, నా దేశం పవిత్ర మట్టి సేకరణ గడపగడప కార్యక్రమం నిర్వహించారు. ఢిల్లీలో అమరవీరుల స్మృతి వనం నిమిత్తం మట్టి సేకరణ చేపడుతున్నట్లు చెప్పారు. బీజేపీ మండల అధ్యక్షులు ఉండురు రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుట్టా రాంబాబు, మండల సంతోషి సుబ్బలక్ష్మి, నా మట్టి నా దేశం జిల్లా ఇన్‌చార్జ్ భర్త్కిరన్ అప్పలకొండ కుమార్, మాడుగుల అసెంబ్లీ కన్వీనర్ మేడపురెడ్డి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుల జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ పెటకోట జగదీష్, జిల్లా కార్యదర్శి ధర్మిశెట్టి నారాయణ రావు, దీడిదాడ మండల అధ్యక్షులు పడవాడ మురళి, సీనియర్ నాయకులు పాచిల అప్పారావు, భీశెట్టి అచ్చినాయుడు, పుట్టా కామేశ్వరరావు పాలకుర్తి పవన్, పాలకుర్తి రాంజీ పాల్గొన్నారు.

## ఘనంగా టీచర్స్ డే

మాడుగుల, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కేసీ గుప్తా జయంతి సందర్భంగా జరుగుతున్న వాసవి వారోత్సవాల్లో భాగంగా టీచర్స్ డే పురస్కరించుకొని చోడవరం శ్రీ వాసవి దేవాలయంలో వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం క్లబ్ సభ్యులలో ఉపాధ్యాయులుగా తమ సేవలను అందిస్తున్న ఉపాధ్యాయ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సమాజ హితానికి వారు అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐపీసీ పివి రమణమూర్తి హాజరై అభినందించారు. యూత్ డైరెక్టర్ కేశవరపు బాలాజీ బృందం సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు.

## ఆర్థిక సిబ్బందితో డిఏఓ సమీక్ష



మాడుగుల, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

మాడుగుల రైతు భరోసా కేంద్రంలో మంగళవారం ఆర్‌బికే సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహనరావు ముఖ్య అతిథిగా పాల్గొని పకు సూచనలు చేశారు. ముఖ్యంగా రైతులు తమ వేసుకున్న పంటలను నమోదు చేయించాలని తద్వారా మార్కెట్ సౌకర్యం పొందవచ్చు అని సూచించారు. అలాగే బ్యాంకు రుణ సౌకర్యం కోసం పంట నష్టం సంబంధించినప్పుడు ప్రభుత్వం సహాయం కోసం ప్రతి రైతు ఈ పంట నమోదు చేసే విధంగా సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు. ఇప్పటికే ఇంకా కొంతమంది రైతులు పిఎం కిసాన్ సహాయం వందలేకపోతున్నారని అటువంటివారు తమ భూములను ఆధార్ నమోదు చేయించుకుంటే కేంద్ర సహకారం అందుతుందని వివరించారు. కౌలుదారు పత్రాలు కలిగిన రైతులకు రుణాలు అందించేందుకు తగు చొరవ చూపాలనీ ఆర్బికె సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం.వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

## వైస్ ఎంపీపీగా బొలిశెట్టి గోవిందరావు ఏకగ్రీవంగా ఎంపిక



ఎస్.రాయవరం,సెప్టెంబర్5, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండల వైస్ ఎంపిపిగా ఎంపిటిసి సభ్యుడు బొలిశెట్టి గోవిందరావు ఏకగ్రీవంగా ఎంపిక యినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. సోమవారం ఉదయం మండలపరిషత్ సమావేశ మందిరంనందు వైస్ ఎంపిపి ఎన్నికకు జరిగిన ప్రత్యేక సమావేశంలో సభ్యులంతా ఏకగ్రీవంగా గోవిందరావు అభ్యర్థిత్వాన్ని బలపరచడంతో ఎంపిక లాంఛనంగా జరిగిపోయింది. మండలంలో ఇటీవల ఎంపీపీ పదవి ఖాళీ కావడంతో వైస్ ఎంపీపీగా ఉన్న కోన లోవలక్ష్మి ఎంపీపీగా బాధ్యతలు చేపట్టారు. దీంతో వైస్ ఎంపిపి పదవి గత కొన్నిరోజులుగా ఖాళీగా ఉంది. ఖాళీ అయిన స్థానం భర్తీ కోసం ఎన్నికల కమీషన్ నోటిఫికేషన్ జారీ చేయడంతో సోమవారం పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు ఆధ్వర్యంలో నాయకుల అంగీకారంతో ఏకగ్రీవంగా బొలిశెట్టి గోవిందరావును ఎన్నుకున్నారు. గోవిందరావు వైస్ ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించడంతో పార్టీ నాయకులు కార్యకర్తలు ఆనందోత్సాహాలతో గోవిందరావుకి అభినందనలు తెలిపారు.

## చంద్రబాబును తక్షణమే అరెస్ట్ చేయాలి : వీసం



నక్కపల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 118 కోట్లు కుంభకోణానికి సంబంధించి ఈడి నోటీసులు అందుకున్న సందర్భంలో అరెస్ట్ చేసి విచారణ చేయాలనీ రాష్ట్ర పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాలు అభివృద్ధి సంస్థ డైరెక్టర్ వీసం రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం నక్కపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ 118 కోట్లు చంద్రబాబుకు అక్రమంగా ముట్టయి కాబట్టే ఆదాయ పన్ను శాఖ ఈడీలు నోటీసులు జారీ చేసిందని ఆ నేపథ్యంలో అరెస్ట్ చేయాలని లేకపోతే కేసుల నుంచి తప్పించు కునేందుకు బిజెపిలో బాబు చేరిన ఆశ్చర్య పోనాక్కర్లేదన్నారు. కేసుల్లో నోటీసులు అందినప్పుడల్లా ఎవరో ఒకరుని బిజెపిలో పంపుతున్నారన్నారు. ఈ సారి ఆయన బిజెపిలో చేరి కేసులు నుంచి బయట పడే ప్రయత్నం చేస్తారన్నారు. బాబు విషయంలో ఈడి ప్రలోభాలకి తలొగ్గా కుండా నిష్పాక్షపాతంగా వ్యవహరించాలన్నారు.

## డేటా ప్రొటెక్షన్ బిల్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు



ఎస్.రాయవరం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

మండలంలోని తిమ్మాపురం-అడ్‌రోడ్డులో ఆదర్శ పాఠశాల వద్ద సోమవారం డిజిటల్ డేటా ప్రొటెక్షన్ బిల్-2023 అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమం యూ.ఎఫ్.ఆర్.టి.ఐ జిల్లా కన్వీనర్ బి.వి.వి.సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో ఎన్. సి.పి.ఆర్.ఐ జాతీయ ప్రచార కమిటీ సభ్యులు చక్రధర్ బుద్ధ మాట్లాడుతూ ఈ డేటా ప్రొటెక్షన్ బిల్ కారణంగా సమాచార హక్కు చట్టం-2005కు ఎటువంటి పరిమితులు విధిస్తుందో తెలుసుకునేందుకు ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సమాచార హక్కు చట్టంను నిర్వీర్యం చేసేందుకు గాను ఈ చట్టం రూపొందించారని తెలిపారు. రాజ్యాంగ బద్ధంగా జరగాల్సిన చట్టాలను పార్లమెంట్‌లో ఎం.పిలకు కూడా చివరి నిమిషం వరకూ చెప్పకపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం మన దేశంలోనే కాక ఇతర దేశాల్లో కూడా డేటాను అమ్ముకోవడమే పెద్ద బిజినెస్‌గా మారిందన్నారు. డేటాను ఇతరులకు ఇవ్వడం ద్వారా ఆదాయ మార్గాలు యువత ఎదుర్కొంటుదని పేర్కొన్నారు. ఈ విషయాలు ఎన్.సి.పి.ఆర్.ఐ సర్వే లో వెల్లడయ్యిందని తెలిపారు. మన దేశంలో మన వద్ద ఉన్న డేటాను ఇతర దేశాల్లో ఉన్న కేంబ్రిడ్జి అనాలాటిక్ సంస్థ మన చేస్తున్న ప్రతీ పనిని పరిశీలించి ఆ డేటాను రాజకీయాలకు, ప్రముఖ వ్యాపార కంపెనీలకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. డేటా ప్రొటెక్షన్ బిల్ ఇటువంటి డేటా చోరీలు జరగకుండా చూసేందుకు ఉపయోగపడుతుందన్నారు. అంతే కాని ప్రభుత్వాలు ఆర్.టి.ఐ చట్టం ను నిర్వీర్యం చేసే దిశగా అడుగులు వేస్తే మా కమిటీల ద్వారా పోరాటం చేస్తామని హెచ్చరించారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఆర్.టి.ఐ బలోపేతానికి కార్యకర్తలు అందరూ కృషి చేయాలని సూచించారు. రాజనా బుజ్జిబాబు మాట్లాడుతూ మనం కట్టే పన్నులతో నడుస్తున్న ప్రభుత్వాలను ప్రశ్నించే హక్కును 2005లో సమాచార హక్కు చట్టం కల్పించిందని తెలిపారు. ఆ చట్టాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని అన్నారు. అనకాపల్లి జిల్లా ముఖ్య సలహాదారు దండు గణపతి రాజు మాట్లాడుతూ కార్యకర్తలకు పలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.రాయవరం, నక్కపల్లి, కోట ఉరట్ల, పాయకరావుపేట, యలమంచిలి మండలాల యూ.ఎఫ్.ఆర్.టి.ఐ కన్వీనర్లు, కో కన్వీనర్లు, ఆర్.టి.ఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్న దొడ్డుగల్లు ఉప సర్పంచ్ నాయుడు నానాజీకి అభినందన వెలువ

నక్కపల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



మండలంలోని చిన్నదొడ్డగల్లు ఉపసర్పంచ్ ఎన్నికల్లో ఎన్నికల్లో ఘన విజయం సాధించడం పట్ల గ్రామంలో నానాజీని పెద్ద ఎత్తున అభినందించారు. ఈ మేరకు నాయుడు నానాజీని వైఎస్సార్ పార్టీ రాష్ట్ర నాయకులు వీసం రామకృష్ణతోపాటు పార్టీ సీనియర్ నాయకులు పొడగట్ల పాపారావు, వెలగా ఈశ్వరరావు, తోట సత్తిబాబు, సర్పంచ్ గాలింక చంద్రరావులతోపాటు పంచాయితీ కార్యదర్శి పివి రాజశేఖర్, ఏవో దెందుకూరి సీతారామరాజులు అభినందించారు.

## భవిష్యత్‌ను తీర్చిదిద్దే ప్రదాతలు గురువులు : మండల విద్యాశాఖాధికారి కె.నరేష్



నక్కపల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని, భవిష్యత్‌ను తీర్చిదిద్దే గురువులు ఉపాధ్యాయులేనని స్థానిక మండల విద్యాశాఖాధికారి కె.నరేష్ అన్నారు. మంగళవారం సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. మండలంలోని అన్ని పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులు గురువులకు పాదాభివందనాలు చేసి ఆశీర్వాదాలు పొందారు. ఈ మేరకు ఉపాధ్యా యులను స్థానిక ప్రజాప్రతినిధులు పాఠశాల కమిటీ చైర్మన్లు సత్కరించారు. అనంతరం నరేష్ మాట్లా డుతూ తల్లి, తండ్రి స్థానం తర్వాత గురువులేనని ఆయన కొనియాడారు. గురువును పరబ్రహ్మగా భావించి బ్రహ్మ విష్ణు మహేశ్వరులతో పోల్చి వారి గొప్పతనాన్ని కొనియాడారు. మనలో చిన్ననాటి నుండి మంచి వ్యక్తిత్వం, నడవడిక, ప్రవర్తనను తీర్చిదిద్ది మనలో మార్పు తీసుకుని వచ్చేవాడు గురువని అన్నారు. సమాజం ఉన్నతంగా ఎదగాలంటే గురువు పాత్ర కీలకమన్నారు. గురువనేవాడు సమాజంలో జ్ఞానవ్యాప్తికి మాధ్యమంలా, ఉత్ప్రేరకంగా పనిచేయాలని అన్నారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు, విశ్రాంతి ఉపాధ్యాయుడు శ్రీపాద సత్యదేవ శర్మ మాట్లాడుతూ విద్య నేర్చుకోవాలంటే గురువు అవసరం అని ఆ గురువే మనిషిలో సంస్కారాన్ని పెంచి ఆదర్శవంతమైన ఒక వ్యక్తిగా, శక్తిగా తీర్చి దిద్దుతాడ న్నారు. సాధారణ ఉపాధ్యాయ వృత్తి నుండి దేశంలో అసాధారణమైన అత్యున్నత పదవినలంకరించిన డా.సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ లోకానికే ఆదర్శనీయుడని కొనియాడారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర అజరామరంగా నిలుస్తుందని ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగిన మనల్ని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుతూ సమాజాభివృద్ధికి దోహదం చేస్తున్న గురువులను ఎల్లవేళలా నమస్కరించాలన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుందర్రావు వేమగిరి నూకరాజు కేజీబీవీ ప్రిన్సిపాల్ షేక్ సలీం గ్రేషియా, సి.హెచ్. సత్యనారాయణలు మాట్లాడుతూ శిష్యుల హితాన్ని ఎల్లప్పుడూ కాంక్షించేవారే గురువని, గురువుల పర్యవేక్షణలో నేర్చుకున్న జ్ఞానం మనలను ఉన్నతులుగా తీర్చిదిద్దు తుందన్నారు ప్రత్యక్షంగా నేర్చుకోకపోయినా పరోక్షంగా నేర్చుకుని తన పరోక్ష గురుభక్తిని చాటుకున్న ఏకలవ్యుడు గురించి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎ.వి.ఎల్. ఎన్.కుమారి, ఎస్.ఫల్గుణరావు, కె.చిన్నారావు, కొండా రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు

పీఎం పాలెం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి. జగదీశ్వర రావు ఆశా డే సందర్భంగా కణితి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అశాలతో సెన్సిటైజేషణ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సమా వేశంలో ఎంసిహెచ్ సేవలు, ఇ-ఆశా లాగిన్ స్టేటస్ గురించి పలు విషయాలు తెలియజేశారు. ఈ ఆశా సమా వేశంలో టిఫ్ఫా స్కాన్ గురించి ఎన్‌సిడి సిడి సర్వే గురించి, తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్ గురించి, హైరిస్క్ ప్రేగ్నన్సి గుర్తించి డాక్టర్ కన్సల్టేషన్ తీసుకుని తగిన మందులు వాడాలని, సమతుల్య ఆహారం తీసుకోవాలని తెలియచేశారు. అన్ని ఆరోగ్య యాప్స్, ఇ-ఆశా ప్రోగ్రాంలు అన్నింటిని కంటి, వెలుగు స్క్రీనింగ్ క్యాంప్స్, వ్యాధినిరోధక టీకాలు, ల్యాబ్ పరికరాలు, మందులు గురించి ప్రత్యేక సూచనలు చేశారు. ఈహెచ్ఆర్ ఓపి రిజిస్టర్‌ను పరిశీలించారు. గర్భిణీ (ఎఎన్‌సి)లను గుర్తించి టి.టి. అందేటట్లు చూడాలని, బర్త్ ప్లానింగ్ గురించి, ఎఎన్ఎంలు ఎన్‌సిడి సిడి సర్వే శతశాతం అయ్యేలా చూడాలని ఆదేశించారు. గర్భిణుల ఆభా ఐడిస్ మాపింగ్ త్వరితగతిన పూర్తి చేయాలని తెలియచేశారు. క్షేత్ర స్థాయి సిబ్బంది సందర్శనకి వెళ్ళినప్పుడు మూవ్మెంట్ రిజిస్టర్‌లో వివరాలు నమోదు చేసి వెళ్ళవలెనని ఆదేశించారు. ఎఫ్ఆర్ఎస్ హాజరు రోజుకు మూడు పూటలు వేయాలన్ లేని పక్షంలో శాలరీ ఇబ్బంది పడవలసి వస్తుందని కనుక ఎఫ్ఆర్ఎస్ యందు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, నాగభూషణం ఎంపిహెచ్ఈఓ పాల్గొన్నారు.

## సిబ్బంది కొరతతో రేవుపోలవరం సచివాలయానికి తాళాలు

ఎస్.రాయవరం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



సిబ్బంది కొరతతో గడచిన వారంరోజులుగా రేవుపోలవరం సచివాలయం తెరవకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఎస్.రాయవరం మండలంలో మత్స్యకార గ్రామాలైన రేవుపోలవరం, కొత్తరేవుపోలవరం గ్రామాల సచివాలయం నిర్మాణ దశలో ఉంది. గ్రామ రైతు భరోసా కేంద్రంలో సచివాలయం కొనసాగుతుంది. వారం రోజులుగా సచివాలయానికి తాళాలు వేసి ఉండడంతో గ్రామస్తులు అసౌకర్యానికి గురౌతున్నారు. వైఎస్సార్ భరోసా కోసం సచివాలయానికి వస్తున్న మహిళలు, తాళాలు వేసి ఉండడంతో వెనుతిరుగుతున్నారు. ఈరోజే ఆఖరి తేదీ కావడంతో రెండు గ్రామాలకు చెందిన లబ్ధిదారులు, ప్రజలు లబోదిబోమంటున్నారు. ఇద్దరు సర్పంచ్‌లు, ఒక వైస్ఎం.పి.పి ఉన్నా సిబ్బంది కొరతపై పట్టించు కోవడం లేదని గ్రామస్తులు ధ్వజమెత్తుతున్నారు. నాలుగు సంవత్సరాలుగా సచివాలయ సిబ్బంది కొరత తో ప్రజలు నానా అవస్థలు పడుతున్నా, అధికారులు కన్నెత్తి చూడడం లేదని, జిల్లా కలెక్టర్ స్పందించి తక్ష ణమే సచివాలయ సిబ్బందిని నియమించాలని కొత్తరేవుపోలవరం, రేవుపోలవరం గ్రామస్తులు కోరుతున్నారు.

## సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాలకు కీటక జనిత వ్యాధులపై అవగాహన



ఎస్.రాయవరం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో జరిగిన మంగళవారం ఉదయం వైద్యాధికారి ఎస్ఎస్‌వి శక్తి ప్రియ కీటక జనిత వ్యాధుల పట్ల ఆశాలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క ఆశా కార్యకర్త ఈ ఆశా యాప్‌లో ప్రతి రోజూ లాగిన్ అయ్యి అందులో ఎలిజిబుల్ కపుల్స్ డేటా, ఐ.ఎఫ్.ఎ, విటమిన్.ఎ లబ్ధి పొందే పిల్లలు డేటా, వి.హెచ్.ఎస్.ఎన్.సి, వి.హెచ్.ఎన్.సి సమావేశంలో డేటా, గర్భిణులు డేటా, చిన్నారుల వ్యాధి నిరోధక టీకాలు పొందిన లబ్ధిదారుల వివరాలు నమోదు చేయాలని, కీటక జనిత వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.ఎన్, ఆశా నోడల్ పర్సన్ ఎం.రత్న సఖి పర్యవేక్షణలో హెల్త్ విజిటర్ వై.సూర్యకుమారి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, గ్రామ సచివాలయం హెల్త్ సెక్రటరీలు, మలేరియా ఇన్‌చార్జ్ నోడల్ పర్సన్ పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్ పాల్గొన్నారు.

## నక్కపల్లి బాలురు హైస్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

నక్కపల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



ఉపాధ్యాయు దినోత్సవ వేడుకలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నక్కపల్లిలో మంగళవారం ఘనంగా జరిగాయి. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులు అర్పించి, విద్యార్థులు ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులతో సహా ఉపాధ్యాయులు అందరినీ చిరుజ్ఞాపిక తో సత్కరించారు. ప్రధానోపాధ్యాయులు రాణీలలిత, ఉపాధ్యాయులు టి.వి.రమణ, సుందరరావు, సత్యవతి, శ్రీదేవి, శ్రీనివాసరావు, లక్ష్మి, బిందు, సుధారాణి, చౌదరి, ఝాన్సీ, పరీద, అర్జమ్మ, రామచంద్రరావు, కిరణ్మయి, నోబుల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు



నక్కపల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

అనకాపల్లి భాష్యం స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. అనకాపల్లి పూడిమడక రోడ్డులో ఉన్న భాష్యం స్కూల్లో స్కూల్ ప్రిన్సిపల్ టేకు రమణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డా.సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి స్కూల్ ప్రిన్సిపాల్ రమణ అధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్కూల్లో ఉన్న ఉపాధ్యాయులందరినీ ప్రిన్సిపల్ రమణ, వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్‌లు ఘనంగా సత్కరించి ఉపాధ్యా యులకు మేమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాష్యం స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్, హెచ్.ఏం ప్రదీప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆగివున్న లారీని ఢీకొట్టిన ప్రైవేట్ బస్సు.. ఒకరు మృతి..15 మందికి తీవ్రగాయాలు

నక్కపల్లి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త



మండలంలోని ఉప్మాక శివారు మనబాలవానిపాలెం జాతీయ రహదారి పైన సోమవారం అర్ధరాత్రి సుమారు ఒంటి గంటల ప్రాంతంలో ఒక ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా, 15 మంది గాయపడ్డారు. దీనికి సంబంధించి స్థానిక పోలీసులు తెలిపిన వివరాలివి. విజయవాడ గొల్లపల్లి ప్రాంతానికి చెందిన బైసాన రమేష్ (35), అతని భార్య కుమారి, కుమారులు మోక్షిత్, రోహిత్లు కలిసి అనకాపల్లి అత్తవారింటిలో జరిగిన పెళ్లికి ఈ నెల 2న వచ్చారు. వీరంతా సోమవారం అర్ధరాత్రి 12గం.కు అనకాపల్లిలో విజయవాడ వెళ్లేందుకు ఒక ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఎక్కారు. ఈ బస్సు నక్కపల్లి దాటి మనబాలవానిపాలెం హైవే జంక్షన్ వద్దకు వచ్చేసరికి ఆగివున్న లారీని ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. దీంతో రమేశ్ అక్క డికక్కడే మృతి చెందగా అతని భార్యకుమారుడు సహా 15 మందికి గాయపడ్డారు. సంఘటన విషయం తెలిసిన వెంటనే హైవే పోలీసులతోపాటు సిఐ అప్పన్న, ఎస్ఐ శిరీష ఇతర సిబ్బంది చేరుకొని గాయపడిన వారిని బస్సు వెనక డోర్ నుంచి బయటకుదించారు. లారీ బస్సును క్రేన్ సాయంతో లాగి మృతి చెందిన రమేష్‌ను బయటకు తీశారు. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. గాయపడిన బైసాన కుమారి (29) మోక్షిత్, చంద్ర(12),అల్లు సావిత్రమ్మ(65), గొల్ల శిరీష (20), ముప్పల వర్షిత (20), గొర్ల అప్పల నాయుడు (62), పి.కోటీశ్వరమ్మ(30),గొర్ల బలరాం (65), ఎ.గణేశ్ కుమార్ (25), ఎస్.వెంకట వర ప్రసాద్ (28), చిలకంటి నరేంద్ర(44), ఎం.దేవుడమ్మ (50), ఎ.ధరణి (19)ను 50 పడకల ఆసుపత్రికి తరలించారు. వీరిలో తీవ్రంగా గాయపడిన కొందరిని నక్కపల్లి 50 పడకల ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అందించి అనంతరం అనకాపల్లి, కేజీహెచ్ ఆస్పత్రులకు తరలించారు. ప్రమాదం జరిగిన వెంటనే ఏఎస్పీ అదిరాజ్ సింగ్ ఇక్కడకు వచ్చి సహాయక చర్యలు చూశారు. ప్రమాదంపై సీఐ అప్పన్న, ఎస్ఐ శిరీషను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాద సమయంలో 40మంది ఉన్నారు. ప్రయాణికులు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ అప్పన్న ఆధ్వర్యంలో ఎస్సై శిరీష తెలిపారు.



## రాజకీయ పక్షాలతో ఆర్వో సమీక్ష

నక్కపల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వారంలో మంగళవారం నిర్వహించే రాజకీయ పక్షాల సమావేశం తహశీల్దార్ అంబేద్కర్ ఆధ్వర్యంలో నక్కపల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం ఆర్ఓ రామలక్ష్మి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి వైఎస్ఆర్ పార్టీ నుంచి సీరం నరసింహామూర్తి లోడగల చంద్రబాబు గొర్ల బాబురావు ఉన్నారు.

## అడ్డతీగలలో ఘనంగా మదర్ థెరిస్సా వర్ధంతి

అడ్డతీగల, సెప్టెంబరు 5, ప్రభాతవార్త



పేదవారి పట్ల ప్రేమ, జాలి, కరుణ చూపించి గొప్ప మానవతా మూర్తిగా పేరొందిన మదర్ థెరిస్సా వర్ధంతిని అడ్డతీగల కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న మదర్ థెరిస్సా విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువకులు, పెద్దలు, నాయకులు మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించి ఆమె సేవలను కొనియాడారు. మానవత్వానికి నిలువెత్తు రూపం అని ఆమె చూపించిన సేవాగుణం ప్రతి ఒక్కరిలో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడ్డతీగల మండల జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో 100 మందికి పులిహోర ప్యాకెట్లను పంచారు. ఈ కార్యక్రమంలో గుల్లల సురేష్, ఆకుల శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దంగేటి సత్తిబాబు, జనసేన నాయకులు కుప్పాల జయరాం, పొడుగు సాయి, ప్రసాద్, బాబి, అప్పాజీ తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ అంగన్వాడీ ఘనంగా పౌష్టికాహార మాసోత్సవాలు

పాడేరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



పాడేరు పట్టణం గుడివాడ అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలు అంగరంగ వైభవంగా సోమవారం నిర్వహించారు. పాడేరు సిడిపీఓ ఝాన్సీరాణి అధ్వ ర్యంలో జరగగా ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ ఆర్‌జేడి చిన్మెదేవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్య లక్ష్మి, సూపర్‌వైజర్ ఊర్మిళ, అంగన్వాడీ కార్యకర్త కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు.

# కలెక్టర్ స్పందిస్తేనే కార్యదర్శి నుంచి కష్టాలు తీరతాయి.. లేదంటే రాజీనామా చేయడం తప్ప వేరే గత్యంతరం లేదు



**అరట్లకోట సర్పంచ్ అప్పలనర్స ఆవేదన**

**-సచివాలయం ఎదుట నినాదాలతో నిరసన**

పాయకరావుపేటరూరల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

అరట్లకోట సచివాలయం కార్యదర్శి ఇష్టానుసారంగా విధినిర్వహణపట్ల వ్యవహరిస్తూ ప్రజల సమస్యలు సుతరామూ పట్టించుకోవడంలేదని దీంతో సమస్యదారుల వెతలు కడువర్ణణాతీతంగా నెలకొన్నాయంటూ గ్రామసర్పంచ్ అప్పలనర్స ఆవేదన వ్యక్తంచేసారు. ఎంపీడీఓకు కార్యదర్శి పనితీరుపట్ల ఎన్నిసార్లు మొత్తుకున్నా స్పందన లేదని ఎమ్మెల్యే వల్లే సాధ్యమవుతుందని ఎంపీడీఓ అంటున్నట్లు తెలిపారు. జిల్లాకలెక్టర్ ఈవిషయంపై స్పందిస్తేనే గ్రామప్రజల సమస్యలకు విముక్తి కలుగుతుందని లేనిపక్షంలో తాను రాజీనామా చేయడం తప్ప వేరేగత్యంతరం లేదంటూ తెలియచేస్తూ మంగళవారం సర్పంచ్ అప్పలనర్స గ్రామస్థుల సమక్షంలో గ్రామసచివాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసంధర్భంగా అప్పలనర్స మాట్లాడుతూ ప్రజల సమస్యలను గాలికొదిలేస్తూ ఇష్టానుసారంగా కార్యదర్శి పనితీరు ఉన్నట్లు ఆరోపించారు. విద్యావంతురాలునైన ఎస్సీ మహిళా సర్పంచ్‌గా తనమాట కూడా ఖాతరుచేయడంలేదని అన్నారు. ఈవిషయం పలుమార్లు ఎండీఓ దృష్టికి తీసుకువెళితే తానేం చేయలేనని ఎమ్మెల్యేకు చెప్పమని చెప్పడం జరిగిందన్నారు. వార్డులలో సైతం వారి సమస్యలు తీర్చని పరిస్థితులు ఉండటంతో వార్డుసభ్యులు కూడా మీరెందుకు పనిచెయ్యడంలేదంటూ తనను నిలదీస్తున్నట్లు చెప్పారు. చెక్‌బుక్‌కూడా అతనివద్దే ఉంచేసుకున్నట్లు తెలిపారు. కార్యదర్శి సచివాలయంనకు రావడంలేదంటూ అనేకమార్లు సెల్‌ఫోన్‌లో కార్యదర్శి కార్యాలయంలో ఖాళీగా ఉన్న కుర్చీ ఫోటోలు తీసి ఇవోపిఆర్‌డికి పంపించినా ఉలుకూ పలుకూ లేదన్నారు. కార్యదర్శి ప్రజల సమస్యలు పట్టించుకోకపోతే పంచాయితీ వ్యవస్థ పనితీరు కుంటుపడుతుందన్న సంగతి ఇక్కడ అధికారులలో కించిత్‌కూడా లేకపోవడం చాలాభాధాకరమైన విషయంగా సర్పంచ్ తెలిపారు. కార్యదర్శి పనితీరుపట్ల చర్యలు తీసుకునే విధంగా జిల్లాకలెక్టర్ స్పందించి అరట్లకోటగ్రామప్రజలకు సచివాలయవ్యవస్థ ద్వారా ప్రజలకు సేవలు అందించేవిధంగా తోడ్పడాలంటూ గ్రామసర్పంచ్ అప్పలనర్స ఈసంధర్భంగా విజ్ఞప్తి చేస్తున్నారు. ఈకార్యక్రమంలో వైస్‌ప్రెసిడెంటు తూము వెంకటరమణ, వార్డుసభ్యులు అనిశెట్టిశివలక్ష్మి, గర్లంకరామారావు, సగుర్తిఅమరావతి, మారెళ్ళలక్ష్మి, వేములవెంకట్రావు, శ్రీలక్ష్మి వీరితోపాటుగా వేములవెంకటేశ్వరరావు, వేములగంగాధర్, కుందూరుకుమార్ తదితరులు ఉన్నారు.



**మండలంలో చినదొడ్డిగల్లు ఉపసర్పంచ్ ఎన్నికలలో కీలకంగా వ్యవహరించిన సీనియర్ వైకాపా కార్యకర్త వార్డు సభ్యుడు తూము అప్పారావును పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణతో పాటుగా మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగాఈశ్వరరావు**

**-నక్కపల్లి, ప్రభాతవార్త**

# వృద్ధమహిళకు సహాయం అందించిన హరికృష్ణ మాష్టారు

పాయకరావుపేటరూరల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



విద్యార్థులకు విద్యాబోధన చేయడంతో పాటుగా తనకు వచ్చే జీతంతో పేదలకు సహాయం అందిస్తున్న ఉపాధ్యాయులు పొలవరపు హరికృష్ణ సేవలు పలువురికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయి. వివరాలలోనికి వెళితే పాయకరావుపేట మండలం వెంకటనగరం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా విదులు నిర్వహిస్తున్న పొలవరపు హరికృష్ణ మంగళవారం టీచర్సు డే పురస్కరించుకుని మండలంలో మంగవరం మధ్యాహ్నభోజన పథకంలో పనిచేస్తున్న నిరుపేదవృద్ధమహిళకు 25కిలోల బియ్యం వంటి నిత్యావసరసరుకులు కొంతనగదు అందచేసి తమ ఔదార్యం చాటారు. ఉపాధ్యాయ లోకానికే వన్నె తెచ్చేవిధంగా హరికృష్ణ నిరుపేద వృద్ధమహిళకు చేసిన సహాయం పట్ల అంతా అభినందిస్తున్నారు.

# పాల్తేరులో కొత్త పింఛన్ల లొల్లి

**సర్పంచ్ లేకుండా ఓ వైసిపి నాయకుని ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ చేసిన వైనం**

**-పింఛన్లు పంపిణీ చేసిన వాలంటీర్లకు కార్యదర్శి నోటీసులు**



పాయకరావుపేట, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

గ్రామసర్పంచ్‌ని పిలవకుండా ఓవైసిపి నాయకుని ఒత్తిడితో పింఛన్లు పంపిణీచేసిన వాలంటీర్లకు పాల్తేరు పంచాయితీ కార్యదర్శి నోటీసులు జారీచేసారు. పాయకరావుపేట మండలం పాల్తేరు గ్రామానికి ప్రభుత్వం కొత్తగా సుమారు 40 కొత్తపింఛన్లు మంజూరు చేసింది. మంజూరైన కొత్తపింఛన్ల సొమ్ము 1వతేదీన ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే మంజూరైన పింఛన్లకు సంభందించి కేవలం సగం పింఛన్లుకే సొమ్ము వచ్చిందని మిగిలిన పింఛన్లసొమ్ము 5వతేదీన వస్తుందని అధికారులు చెప్పారు. దీంతో సెప్టెంబర్ ఆరోతేదీన గ్రామంలో మంజూరైన పింఛన్లను అందరికీ ఇవ్వాలని ప్రభుత్వఅధికారులు,సర్పంచ్‌లు నిర్ణయించారు. అయితే ఈనెల 2వతేదీన వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా ఓవైసిపినాయకుడు సచివాలయం వన్ పరిధిలోని వాలంటీర్లపై ఒత్తిడితీసుకువచ్చి కొన్ని పింఛన్లను ఆయన ఆధ్వర్యంలో పంపిణీ చేసారు. సర్పంచ్ లేకుండా పింఛన్లు పంపిణీ చేయడంపై పలువురు అభ్యంతరం వ్యక్తంచేస్తున్నారు. ఇలాచేసిన వాలంటీర్లకు కార్యదర్శి నోటీసులు ఇచ్చారు. ఇదిలా ఉండగా ఈనెల 6వతేదీన కొత్తగా మంజూరైన పింఛన్లను సర్పంచ్ గొనేలకృష్ణ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందచేయనున్నారు.

# కశింకోట దేవరవీధి తోడపెద్దు అనారోగ్యంతో మృతి

**అచ్చుపోత అయిన వారం రోజులు తిరగకుండానే మృతి**

కశింకోట,సెప్టెంబరు 5, ప్రభాతవార్త



మండల కేంద్రమైన కశింకోటలో గల దేవరవీధిలో గల తోడపెద్దు మంగళవారం అనారోగ్యంతో మృతి చెందింది. ఈ తోడపెద్దును ఒంగోలునుంచి కొనుగోలు చేసి ఆగష్టు 26న అచ్చుపోత కార్యక్రమం నిర్వహించి 27న భారీగా శ్రీయశోదకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో భారీగా అన్న సమారాధన కార్యక్రమం కూడా నిర్వహించారు. చుట్టు ప్రక్కల తోడపెద్దుల గెడిలను కశింకోట తీసుకొచ్చి ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. కానీ వారం తిరక్కుండానే తోడపెద్దు మృతి చెందడం కశింకోట యాదవులలో విషాదం నెలకొంది తోడపెద్దుకు కాళ్లు పట్టడంతో స్థానిక పశువైద్యునితో వైద్యం చేయించినా ఫలితం లేకపోయిందని యాదవులు తెలిపారు. మృతి చెందిన తోడపెద్దును కశింకోట పురవీధులలో ఊరేగించి ఖననం చేసారు.

# మరో ఇరువురికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు



నక్కపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

సెప్టెంబర్ 5వతేదీన జరిగే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వంప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు నక్కపల్లి మండలంనకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులకు దక్కింది. నక్కపల్లి బాలురహైస్కూలులో పనిచేస్తున్న గణితం ఉపాధ్యాయులు కోరాడవనజ, మక్కవానిపాలెం, లక్ష్మీపురంలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న సత్యనారాయణలు ఈఅవార్డులకు ఎంపికయ్యారు. వీరిని పలువురు అభినందించారు.

# చోద్యం హెచ్ఎం జి.రత్నాజీకి ఉత్తమ పురస్కారం

గొలుగొండ సెప్టెంబర్5, ప్రభాతవార్త



మండలంలో చోద్యం హైస్కూలు ప్రధాన ఉపాధ్యాయులు జి రత్నాజీ ఉత్తమ ఉపాధ్యాయులు పురస్కారం జిల్లా కలెక్టర్ రవిపట్నం శెట్టి,ఎంపి భీశెట్టి సత్యవతి చేతులమీదగా అవార్డు అందుకున్నారు. పాఠశాలలో ఆమె అందించిన సేవలను గుర్తించిన విద్యాశాఖ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికచేసి మంగళవారం అనకాపల్లి కలెక్టర్ కార్యాలయంలో అవార్డు ప్రదానం చేసారు. పాఠశాలను అన్ని రంగాల్లో ప్రథమస్థానంలో నిలిపిన సందర్భంగా ఈ ఉత్తమ పురస్కారం అందుకున్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ,ఆటలు,విద్యతో పాటు పాఠశాలలో గార్డెనింగ్‌పై ప్రశంసలు అందుకున్నారు. తమ సేవలకు గుర్తింపు లభించడం పట్ల హర్షంవ్యక్తం చేసారు. అలాగే తమకు సహకరించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు,విద్యార్థులు హెచ్ఎంకు అభినందనలు తెలిపారు.

# బాల్యవివాహాలపై అవగాహన



నక్కపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

మండలంలోని దోసలపాడు అగ్రహారంగ్రామంలో ఒకబాలుడికి వివాహం జరుగుతుందన్న సమాచారం మేరకు ఆగ్రామానికి తాసిల్దార్ అంబేద్కర్, ఎండీఓ శ్రీనివాసరావు, ఐసిడిఎస్అధికారి, ఎంఈఓ నరేష్‌లుకలిసి వారి ఇంటికి వెళ్లారు. తల్లిదండ్రులతో మాట్లాడి తక్కువ వయస్సు ఉన్న అబ్బాయికి పెళ్లి చేయకూడదని కౌన్సిలింగ్ ఇచ్చారు.

# ఘనంగా షిరిడీ సాయిగణపతి విగ్రహ ప్రతిష్ట



నక్కపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

మండలంలోని జానకయ్యపేట గ్రామంలో అత్యంతవైభవంగా శ్రీకృష్ణుని ఆలయంలో పూజాకార్యక్రమాలు నడుమ శిరిడీగణపతి విగ్రహప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఈసంధర్భంగా చుట్టుప్రక్కల గ్రామాలనుంచి భక్తులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈప్రతిష్ట కార్యక్రమానికి టిడిపి రాష్ట్రమహిళా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే వంగలపూడిఅనిత, జనసేన పార్టీ రాష్ట్రకార్యదర్శి బోడపాటిశివదత్, మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మాజీ జెడ్పీటిసి కురందానూకరాజు, సింహాచలం తదితరులు స్వామివారిని దర్శించుకుని పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈసంధర్భంగా జరిగిన అన్నసమారాధన కార్యక్రమంలో భక్తులు పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు.

# అవంతి కళాశాలలో ఘనంగా గురుపూజోత్సవం



మాకవరపాలెం సెప్టెంబరు 5 ప్రభాతవార్త

విద్యార్థులలో క్రమశిక్షణ అంకితభావతం అలవరచి విద్యార్థుల విజయంతోపాటు దేశాభివృద్దిలో గురువు పాత్ర మహోన్నతమైనదని ఆంధ్రవిశ్వవిద్యాలయం మెకానిక్ ఇంజనీర్ విభాగం అచార్య అర్.మధుసూధనరావు అన్నారు. మేరకు మంగళవారం స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో డా; సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం పురస్కరిస్తుకొరని గురుపూజోత్సవం నిర్వహించారు. అవంతి ప్రిన్సిపాల్ సి.మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా విచ్చేసిన మదుసూధనరావుతో కలిసి సరేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘణంగా నివాళి అర్పించారు. ఈసందర్భంగా గురువు స్థానంలో ఉన్న అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మోహన్‌రావు మాట్లాడుతూ భారత రత్నం డాక్టర్ సర్వేపల్లి నేతరం అధ్యాపకులకు ఉపాధ్యాయులకు అధర్శంగా నిలుస్తారన్నారు. అదే విధంగా విద్యార్థుల్లో కృష్టి పట్టుదల ఉంటే ఏరంగంలో నైనా విజయ సాధించగలరన్నారు. అవంతిలో గురుపూజోత్సవం సందర్భంగా ఈఏడాది నుంచి ఉత్తమ ఉపాధ్యాయు ఎంపిక చేసి వారికి పోత్సహకంగా రూ,2వేలు పాటు ప్రశంసాపత్రం అందజేయడం జరుగుతుందన్నారు. ఈఏడాదికి ఉత్తమ ఉపాధ్యాయులుగా వి.రాజు(ఇసిఇ) కె.వరప్రసాద్(సిఎస్‌సి) జి.రాజశేఖర్(ఇఇఇ) నుంచి ఉత్తమ బహుమతులకు ఎంపికచేసి వారికి రెండువేలు నగదుతోపాటు ప్రశంసాపత్రం అందజేసారు. కార్యక్రమంలో అవంతి ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు పరిపాలనాధికారి డానియేల్‌రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

# అశాడేలో పోషణ అభియాన్‌పై అవగాహన

గొలుగొండ సెప్టెంబర్ 5,ప్రభాతవార్త



బాల్యంలో పిల్లలకు పుష్టికరమై అహరం అందించేలా ప్రతీ ఒక్క తల్లిదండ్రి జాగ్రత్తలు తీసుకోనేలా అశా సిబ్బంది అవగాహన కల్పించాలని స్థానిక పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ అశ్వని శైలజ సిబ్బందికి సూచించారు. అసుపత్రిలో ఏరాప్టు చేసిన అశాడే కార్యక్రమంలో పోషణా అభియాన్‌పై సిబ్బంది అవగాహన కల్పించారు. పిల్లలు ఏదుగుదల బాల్యం నుండి 16ఏళ్ళు వచ్చేవరకు సరైన పోషణ అందించాలన్నారు. అలాగే 16ఏళ్ళు దాటిని అనతరం నివాస ప్రాంతాల్లో అభ్యమయ్యే అహరాన్నే సమకూర్చి తగిన సూచనలు పాటించి అందిచాలన్నారు. గర్భినీలను ముందుగానే గుర్తించి వారి వివరాలు నమెదు చేసి కాన్పు సమయాన్ని తగిన ఏర్పాటు చేయాలని,కాన్పుకు అసుపత్రికి తీసుకోనే వెళ్ళాలన్నారు. ఇలా అరోగ్యకరమైన అంశాలను గ్రామాల్లో తెలియజేసి అశా వర్కర్లు తమవిధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. రక్తహీనతపై అవగాహన కల్పించి తగిన పౌష్టకహరం అందేలా చూడాలన్నారు. ప్రతీ నెల మెదటి మంగళవారం అశాడే కార్యక్రమంలో ఇలా అర్యోగ కరమైన సూత్రాలు పాటించేలా పలు అంశాలను తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ బిజెవి ప్రసాద్,స్థాప్‌నర్సు సుదాన్ బి,అశా వర్కర్లు,సిబ్బంది పాల్గోన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం



**12 మంది ఉపాధ్యాయులు.. సిఆర్పీకి సత్కారం**

రాజవొమ్మంగి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయంలో మంగళవారం యుటిఎప్ అధ్యక్షులు దాసరి పైడిమల్లి, కార్యదర్శి పొట్టబోయిన రమణ ఆద్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి రాజవొమ్మంగి యంపిపి గోము వెంకటలక్ష్మి, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు పూలమాలలను వేసారు. రాజవొమ్మంగి మండల ఉత్తమ ఉపాద్యాయులుగా సిహెచ్.చిట్టిబాబు, సిహెచ్.శ్రీనివాస్, సిహెచ్.నిహారిక, పి.వెంకటరమణ, ఎన్.రమాదేవి, ఉల్లి సత్యనారాయణ, కె.అర్జమ్మ, టి.సత్యనారాయణ, పి.వెంకటేశ్వర్లు, కె.అచ్చారావు, యం.రమణకుమారి, సువర్ణమణిలను యంఇఓ .2 సూరయ్యరెడ్డి పూలమాలలు వేసి శాలువాలను కప్పి మెమెంటోలు, ద్రువపత్రాలను అందించి సత్కరించారు. మండల ఉత్తమ సిఆర్పీగా చవల సతీష్‌ను కూడా సన్మానించారు. ఈకార్యక్రమంలో దాసరి పైడిమల్లి, పొట్టబోయిన రమణ, గౌరవ అద్యక్షులు సత్యవతి, అసోసియేట్ అద్యక్షులు సుబ్బారావు, లక్ష్మీప్రసన్న, జిల్లాకౌన్సిలర్లు మిరియాల రమేష్‌బాబు, బి.వెంకటలక్ష్మి, రాష్ట్రకౌన్సిలర్ ఉదయ్, కోశాధికారి కానెం శ్రీనివాస్, సిఆర్పీలు శ్రీనివాస్, మంగరాజు, విష్ణువర్ధన్, ఆదినారాయణరెడ్డి, సిబ్బంది సుజాత, ఉష, ఏసుబాబు, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

**బోర్నగూడెంలో...**

బోర్నగూడెం గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలో మంగళవారం ఉపాద్యాయ దినోత్సవం సందర్భంగా డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి హెచ్.ఎం ఎర్రాశాస్త్రి, ఉపాద్యాయులు పూలమాలలను వేసారు. ఈసందర్భంగా హెచ్.ఎం ఎర్రాశాస్త్రి, ఉద్యోగ విరమణ చేసి ప్రధానోపాద్యాయులు బల్ల రాజ్‌కుమార్, మఠం నాగభూషణంలను ఉపాద్యాయులు పూలమాలలను వేసి శాలువాలను కప్పి జ్ఞాపికలను అందించి సత్కరించారు. ఉపాద్యాయ వృత్తిలో 36 సం.పాటు ఎందరో విద్యార్థులకు బోధన చేసి రాజ్‌కుమార్, నాగభూషణం సేవలు ప్రశంసనీయమని దుంపా వరప్రసాద్, బొడారపు కృష్ణ అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్.వి కోటేశ్వరరావు, గంగన్నదొర, పాపారావు, పాండు, విజయబాబు, సతీష్, సత్యనారాయణ, శివ, బాలరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శాఖా గ్రంథాలయంలో సర్వేపల్లి జయంతి వేడుకలు



పాయకరావుపేట, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

పాయకరావుపేట పట్టణ శాఖాగ్రంథాలయంలో మంగళవారం డాక్టర్ సర్వేపల్లిరాధాకృష్ణన్ జయంతి వేడుకలు నిర్వహించారు. గ్రంధాలయ ఇంచార్జ్ వామాలలక్ష్మణరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విశ్రాంతిఉపాధ్యాయులు దాతరంజోగారావు, తేజోమూర్తుల వెంకటేశ్వరరావు సర్వేపల్లి చిత్రపటం వద్ద జ్యోతిప్రజ్వలన గావించి పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం సీతారామయ్య విశ్రాంతి లెక్చరర్ సర్వేపల్లిరాధాకృష్ణన్ సేవలపట్ల విపులంగా విశదీకరించారు. గురువులను గౌరవించే క్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయులు జోగారావుకు అంతా సన్మానం చేసారు. ఈకార్యక్రమంలో ఎఅచ్చుతరావు, ఎన్‌సీతారామమూర్తి, రత్నం, కాకారకృష్ణ, పేకేటిరాజారావు, గ్రంధాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజవొమ్మంగిలో చంద్రన్న ష్యూరిటీ .. భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమం

రాజవొమ్మంగి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలకేంద్రంలో మంగళవారం టిడిపి మండల అద్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అద్యక్షతన బాబుష్యూరిటీ..భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది, ఈకార్యక్రమానికి విచ్చేసిన రంపచోడవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి వంతల రాజేశ్వరి ఇంటింటికీ వెళ్ళి టిడిపి పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే కార్యక్రమాలను వివరించారు. నిరుద్యోగ బృతి రూ.3వేలు, రైతుకు రూ.20 వేలు, 18సం. నిండిని ప్రతీ మహిళలకు రూ.1,500లు, తల్లికి వందనం, దీపం పధకంలో మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని రాజేశ్వరి ఇంటింటా అవగాహన కల్పించారు. రాష్ట్రంలో సుపరిపాలన కావాలంటే చంద్రబాబు నాయుడు కావాలన్నారు. ఈకార్యక్రమంలో అరకు పార్లమెంట్ ఉపాద్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు, రాష్ట్ర మహిళా ఉపాద్యక్షురాలు గొర్లె సునీత, మండల ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్, ముప్పన సావిత్రి, ముప్పన మోహన్, రెడ్డి రమణ, కొప్పిలి శ్రీనివాస్‌రెడ్డి, లోతా లక్ష్మణరావు, కనిగిరి శ్రీనివాసమూర్తి, కోపూరి రత్నం, వెంకట్రావుచౌదరి, కోసూరి బాబూరావు, కాళ్ళకూరి సుందరం, నమ్మి అప్పారావు, కోటంశెట్టి సత్తిబాబు, చిన్నతల్లి, పెదిరెడ్ల సత్తిబాబు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# బోడపాటి శివదత్తుని సన్మానించిన జానకయ్యపేట గ్రామస్థులు

నక్కపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



మండలంలోని జానకయ్యపేట గ్రామంలో అత్యంతప్రతిష్టాత్మికంగా నిర్మించిన శిరిడీసాయిబాల వినాయక ఆలయప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన జనసేనపార్టీ రాష్ట్రకార్యదర్శి బోడపాటిశివదత్‌ను గ్రామస్థులు సత్కరించారు. ఈకార్యక్రమంలో మాజీజెడ్పీటిసి కురందాసు నూకరాజుతో పాటుగా సర్పంచ్ సింహాచలం, మామిడిబాబ్జి, జనసేన పార్టీ కార్యకర్తలు సత్కరించారు. వీరితోపాటు మాజీఎంపిపి దేవరసత్యనారాయణ, మనబాలతాతారావు, పాముగణేష్, అప్పలరాజు తదితరులు ఉన్నారు.

# మూడు గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం

**సమస్యలను పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే ధనలక్ష్మి**

రాజవొమ్మంగి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం బడదనాంపల్లి పంచాయతీ కిమ్మలగడ్డ, అమ్మిరేకుల, కొత్తవీధి గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఇంటింటికీ వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పధకాల లబ్ధి పత్రాలను ఇచ్చి వివరించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అప్పలరాజుపేట నుండి కొత్తవీధి గ్రామం వరకూ రహదారి సమస్యను తీర్చాలని మూడు గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేని కోరారు. కొత్తవీధి, అమ్మిరేకుల గ్రామాల్లో రెండు చేతిపంపులు కావాలన్నారు. కొండపోడు పట్టాలు, వీధి రోడ్లు కావాలని ఎమ్మెల్యేని అడగటంతో సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే అన్నారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా వాగులు దాటుకుని పార్టీ శ్రేణులుతో కలిసి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అమ్మిరేకుల గ్రామంలో ఎమ్మెల్యే ధనలక్ష్మిని మహిళలు శాలువా కప్పి సత్కరించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, మండల వైస్‌యంపిపి సప్పా సత్యచంద్రరాణి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, బడదనాంపల్లి యంపిటిసి సుంద్రు లోవలక్ష్మి, వెల్లం రాంబాబు, చిర్లం రాజు, కమిలి నాగేషు, సర్పంచులు ఆగూరి శుభలక్ష్మి, మిరియాల గణిలక్ష్మి, వైసిపి నేతలు చీడిపల్లి అప్పారావు, నాగులపల్లి కుశరాజు, అంకం రవికుమార్, కనిగిరి దుర్గాప్రసాద్, చింతలపూడి వెంకటరమణ, శింగిరెడ్డి రవి, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, డిప్యూటీ తహాశీల్దారు అల్లి సత్యనారాయణ, ఏఇ వీరభద్రరావు, విద్యుత్ ఏఇ చిన్నబాబు, ఆర్‌డబ్ల్యుయస్ ఏఇ నారాయణరావు, ఎస్‌బి హెడ్‌కానిస్టేబుల్ దుర్గారావు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. రాజవొమ్మంగి సిఐ బాజీలాల్, యస్.హెచ్.ఓ టి.గోపి నరేంద్రప్రసాద్ ఆద్వర్యంలో పోలీసులు బందోబస్తు విధులను నిర్వహించారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా పురస్కారాన్ని అందుకున్న పెంటన్నదొర

రాజవొమ్మంగి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలో మంగళవారం జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న చోడి పెంటన్నదొర జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి బాగ్యలక్ష్మి చేతులు మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం, ధ్రువపత్రాలను అందుకున్నారు. ఈకార్యక్రమంలో పాడేరు పిఓ అభిషేక్, పాడేరు యంపిపి రత్నకుమారి, డిఇఓ సలీంబాషా, పాల్గొన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా పురస్కారాన్ని అందుకున్న పెంటన్నదొరను అధికారులు, యుటిఎఫ్ నాయకులు అభినందనలు తెలిపారు. రాజవొమ్మంగి మండల యంఇఓ కె.తాతబ్బాయిదొర, యంఇఓ.2 సూరయ్యరెడ్డి, ప్రధానోపాద్యాయులు దినకర్, యుటిఎఫ్ అద్యక్షులు దాసరి పైడిమల్లి, ప్రధాన కార్యదర్శి పొట్టబోయిన రమణ, గౌరవ అద్యక్షులు యం.సత్యవతి, రాష్ట్ర కౌన్సిలర్ మఠం ఉదయ్, జిల్లాకౌన్సిలర్లు మిరియాల రమేష్‌బాబు, బి.వెంకటలక్ష్మి, అసోసియేట్ అద్యక్షులు సుబ్బారావు, లక్ష్మీప్రసన్న, కోశాధికారి కానెం శ్రీను, సిఆర్పీ డి.శ్రీనివాస్‌లు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునికి అభినందనలు తెలిపారు.

# కలప అక్రమ రవాణాపై ప్రజా సమాచారం అందించాలి



**ఉత్తరాంధ్ర స్కాడ్ డిఎఫ్ఓ సోమసుందరం**

గొలుగొండ సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

కలప అక్రమ రవాణాలను అడ్డకట్టు వేయాలంటే ప్రజా సహకారం తమ సిబ్బందికి అందిచాలని ఉత్తరాంధ్ర స్కాడ్ డిఎఫ్ఓ సోమసుందం అన్నారు. నర్సీపట్నం డివిజన్ కృష్ణాదేవిపేట అటవీ రేంజ్ కార్యాలయాన్ని స్కాడ్ డిఎఫ్ఓ మంగళవారం సందర్పించారు. అనతరం నల్గోండ, కోప్పుకొండ అటవీ స్లాంటేషన్లును అయన తనిఖీలు నిర్వహించారు. ఈరెండు ప్లాంటేషన్లుల్లో చెట్లును పరిశీలించారు. అనతరం మాట్లాడుతూ కలప అక్రమ రవాణాపై గట్టినిఘా ఏర్పాటు చేసామన్నారు. అయినప్పటికీ కలప కోంత మేర అడ్డదారుల్లో స్మగ్లర్లు తరలించే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అలాగే ఈ అక్రమ రవాణాను అడ్డుకోవాలంటే స్థానిక ప్రజలు తమ సిబ్బందికి సహరించాలని వారి సహకారం ఉంటే మరింత పతిష్టంగా అక్రమ రవాణాను అడ్డుకోగలమన్నారు. ఇప్పటికే పటు టీములను ఏర్పాటు చేసి నిఘా ఉంచి పలు కేసులు నమోదు చేస్తున్నామన్నారు. అటవీ శాఖ సిబ్బంది ఒక్కరే అడవులను కాపాడలేరని సామాజిక భాద్యతతో ప్రజలు ముంకు రావాలన్నారు. అయన వెంట స్కాడ్ రేంజర్ గంగరాజు,డిఅర్ఓ రాజేష్,సిబ్బంది పాల్గోన్నారు

# గురుస్థానానికే వన్నే తెచ్చిన మహనీయుడు సర్వేపల్లి

మాకవరపాలెం సెప్టెంబరు 5 ప్రభాతవార్త



గురుస్థానానికే మహోన్నత గుర్తింపు తెచ్చిన సర్వేపల్లి నేటితరం ఉపాధ్యాయులకు మార్గదర్శికంగా నిలుస్తారని మండల విధ్యాశాఖ అధికారి-2 మూర్తి అన్నారు. ఈమేరకు మంగళవారం స్థానిక ఎంఆర్‌సి కార్యాలయం సమీపంలో ఉన్న సర్వేపల్లి విగ్రహానికి కార్యాలయ సిబ్బందితో కలిసి పూలమాళలు వేసి ఘణనివాళి అర్పించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ భారతదేశ అత్యున్నతి పురస్కారమైన భారతరత్న వరించిన రాధాకృష్ణన్ నేటిరం గురువులుగా కొనసాగుతున్న ప్రతీ ఒక్కరికి దిక్కుసూచిగా నిలుస్తారన్నారు. కార్యక్రమంలో మండల విధ్యాశాఖ కార్యాలయం సిబ్బంది ఉపాద్యాయులు పాల్గోన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



కశింకోట,సెప్టెంబరు 5, ప్రభాతవార్త

మండలంలోని బయ్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. మందుగా మాజీ రాష్ట్రపతి శ్రీసర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రాధాకృష్ణన్ జీవిత చరిత్ర విద్యార్దులకు వివరించారు. విదార్ధులు ఉపాధాయులు అవతారం ఎత్తి ఉపాధ్యాయులను అనుకరించారు. ఉపాధ్యాయులకు పాఠాలు చెప్పారు. ఉపాధ్యాయులను మ్యూజిక్ ఛైర్,కర్చీ ఆటలు ఆడించారు. ఉపాధ్యాయలకు గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలలో ప్రధానోపాధ్యాయుడు జి.వి.రమణ,ఉపాధ్యాయులు ఎన్.నాగేశ్వరరావు ,సిఎచ్.జేసుదాసు, ఎస్,రమేష్, ఎ.సరోజిని,పుష్పలత, వెంకటలక్ష్మి,అప్పారావు, ఎ.ప్రసాద్,బి.రామునాయుడు,జి.రత్నకుమార్,నంబారు సత్యారావు,జి,కృష్ణమూర్తి,శ్రీనివాస్,డి.జాన్సీ తదితరులు పాల్గోన్నారు.

# తాళ్లపాలెం హైస్కూల్ ఉపాధ్యాయునికి జిల్లా ఉత్తమ అవార్డు

కశింకోట,సెప్టెంబరు 5, ప్రభాతవార్త



కశింకోట మండలంలోని తాళ్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న దివ్యాంగ ఉపాధ్యాయుడు కొర్రుపోలు వెంకటేశ్వరరావు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు జిల్లా కలక్టరు రవిపట్టాన్‌శెట్టి చేతుల మీదుగా అందుకున్నారు. వెంకటేశ్వరావును పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు బివి.సత్యవతి,జిల్లా విద్యాశాఖాధికారిణి వెంకటలక్ష్మమ్మ పాల్గోన్నారు.

# మండలంలో పర్యటించిన జెడ్పి సి-ఈఓ శ్రీరామమూర్తి

గొలుగొండ సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



మండలంలో జిల్లా పరిషత్ నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను సిఈఓ శ్రీరామమూర్తి మంగళవారం తనిఖీలు నిర్వహించారు. జిల్లా పరిషత్ నిధులతో చేపట్టిన అంగనవాడీ భవనాలు నిర్మాణం,మరామత్తు చేపట్టిన భవనాలను అయన సందర్శించి పరిశీంచారు. కసిమి,కోత్తఏల్లవరం పంచాయితీల్లో అంగనవాడీ భవనాలకు చేపట్టిన పనులన చూసారు. అలాగే చీడిగుమ్మలలో నిధులు మంజూరైనా ఇంకా భవనం నిర్మాణం చేపట్టే స్థలంను పరిశీలించారు. పుత్తడి గైరం పేటలో నాడు-నేడు నిదులతో నిర్మాణ పనులు జరుగుతున్న అంగనవాడీ భవనం పనులను పరిశీలించి నిధులు వినియోగంపై సబ్బందితో మాట్లాడారు. జిల్లా పరిషత్ నుండి మంజూరైన నిదులతో చేపట్టిన పనుల వివరాలు,జరిగిన పనులను ఏంతమేర బిల్లులు చెల్లింపు జరిగాయో అడిగారు. అయన వెంట ఎంపిడిఓ ఎస్ డేవిడ్‌రాజు,పిఅర్ జెయి అరుణకుమారి, అంగనవాడీ సూపర్‌వైజర్, సిబ్బంది పాల్గోన్నారు.

# రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసమే బాబు ఆలోచన

**-బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో గండి బాబ్జి**



విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసమే బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అని శాసన సభ మాజీ సభ్యులు తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జి గండి బాబ్జి అన్నారు. మంగళవారం నియోజకవర్గం 27వ వార్డు జానికిరామ స్ట్రీట్ సిమెంట్ రోడ్ల లో జరిగిన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా గండి బాబ్జి మాట్లాడుతూ ఈరాష్ట్ర ప్రజలను వైసీపీ పాలనలో పడుతున్న అవస్థలు చూసి చలించిపోయిన చంద్రబాబు నాయుడు ప్రజల శ్రేయస్సు కోరి బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం రూపకల్పన చేశారని అన్నారు. 2024తర్వాత ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా సమస్యలు పరిష్కరించి పథకాలు ప్రజలి అందించి వారి కళ్లల్లో ఆనందం చూడాలనే తపనతో చంద్రబాబు నాయుడు ఉన్నారని అన్నారు. ఈకార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జి, వార్డు అధ్యక్షులు అల్లూరి సత్యనారాయణరెడ్డి, వార్డు ప్రధాన కార్యదర్శి లక్ష్మీశివప్రసాద్, పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షుడు పి వి రమణారావు, 30వ వార్డు టీడీపీ అధ్యక్షుడు డొకర రమణ రజక సాధికారిక కమిటీ అధ్యక్షుడు పొలుమూరి గురునాధరావు, బి.ఏ. రెడ్డి పోలారావు సూరిబాబు, బొట్టా శంకర్ తాతాబాబు, కనకరావు, కోటి నాగభూషణం యేసు, గణేష్ , కాళ్ళ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# గురుభక్తిని విద్యార్థులు జీవితంలో మరువరాదు

**-ఎపిఎస్‌సిపిసిఆర్ సభ్యుడు సీతారాం**

జగదాంబ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



గురుభక్తిని జీవితంలో ఎన్నడూ మరువరాదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కు పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ గొండుసీతారామ్ పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఎంవిపి సెక్టార్ 9లోని లెబెన్స్‌హిల్ఫే ప్రత్యేక పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్న సీతారాం, జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంకేమ్ష శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జె.మాధవిలు జ్యోతి ప్రజ్వలన చేసి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పాఠశాలలో సేవలందిస్తున్న 14 మంది ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, పుష్పమాలలు, జ్ఞాపికలు అందచేసారు. ఈ సందర్భంగా డా.సీతారాం మాట్లాడుతూ తల్లి గర్భంలో నుండి ప్రపంచంలోకి అడుగిడినది మొదలు మరణించే వరకు మానవ జీవితం గురుపరంపంరలో కొనసాగుతుందన్న విషయాన్ని విద్యార్థులు ఎన్నడూ మరువరాదని సూచించారు. జీవితంలో గురువు అడుగుజాడలను అనుసరించడం అనేది ఎంతో ఉన్నతమైనదన్నారు. జిల్లా ప్రతిభావంతుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జె.మాధవి మాట్లాడుతూ సమాజంలో మంచి వ్యక్తులుగా ఎదుగుతున్న వారంతా గురువు ప్రభావకిరణాలతో అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి రమ లక్ష, బెన్‌షిల్ఫే చైర్మన్ ఎ.లక్ష్మణరావు, ప్రెసిడెంట్ సాయినాథరావు, ప్రధానకార్యదర్శి లక్ష్మి, సూర్య, డివిజిఆర్ రెడ్డి, ప్రిన్సిపాల్ సుధ తదితరులు పాల్గొన్నారు.

# గురువును పూజించేవారికి ఉజ్వల భవిష్యత్

**పిఆర్ఎస్ఐ చైర్మన్ ఎంకెవిఎల్ నరసింహం**



జగదాంబ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పిఆర్ఎస్ఐ) ద్వారకానగర్ కార్యాలయంలో విశాఖపట్నం చాప్టర్ చైర్మన్ ఎంకెవిఎల్ నరసింహం సారథ్యంలో గురుపూజ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిఆర్ఎస్ఐ జాతీయ స్థాయి ఉపాధ్యక్షులు యు.ఎస్.వర్మ హాజరయ్యారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరూ గురువులను పూజించాలని అన్నారు. ఎవరైతే గురువులను పూజిస్తారో వారికి ఉజ్వలమైన భవిష్యత్ ఉంటుందన్నారు. అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించగలిగే శక్తి ఒక గురువు వద్ద మాత్రమే ఉంటుందన్నారు. గురుపూజ దినోత్సవం పురస్కరించుకుని ఆచార్య డివిఆర్ మూర్తి, ఆచార్య ఎన్.సాంబశివరావు, తణుకు దివాకర్, ఎంవివి సత్యనారాయణలను సాంప్రదాయబద్ధంగా మంగళ వాయిద్యాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పిఆర్ఎస్ఐ విశాఖపట్నం చాప్టర్ కోశాధికారి ఎన్వీ నరసింహం, చాప్టర్ మెంబర్ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ కార్యవర్గ సభ్యులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సేవల విషయంలో రాజీలేదు

**-ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డా.కంచర్ల అచ్యుతరావు**

విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



విశాఖ నగరంలోని పేద ప్రజలకు తాను అందించే సేవలు విషయంలో ఎక్కడా రాజీ లేకుండా తన వంతు బాధ్యతగా సేవ చేస్తానని ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత సినీ నిర్మాత డాక్టర కంచర్ల అచ్యుతరావు అన్నారు. ఇటీవల విశాఖ నగర ప్రజలకు తాను చేస్తున్న సేవలను గుర్తించి ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీశర్చ్ సంస్థ వారు అచ్యుతరావుకు డాక్టరేట్ అందించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నే మంగళవారం తన కార్యాలయంలో ఆయనను విశాఖ తూర్పు నియోజకవర్గం చెందిన స్థానిక ప్రజలంతా మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అచ్యుతరావు మాట్లాడుతూ ప్రజాసేవ విషయంలో తాను ఎప్పుడూ వెనకడుగు వేసే ప్రసక్తే లేదని ప్రజా సమస్యలను పరిష్కరించి పేద ప్రజల కష్టాలు తీర్చేందుకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తానన్నారు. తన సేవలను గుర్తించి తనకు డాక్టరేట్ లభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా పేదలకు క్రీడాకారులకు కళాకారులకు తన వంతు బాధ్యతగా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. తన సేవలను గుర్తించి ఏదైనా పార్టీ టికెట్ ఇస్తే పార్టీ పరంగా పోటీ చేస్తానని లేకుంటే ఇండిపెండెంట్గా అయినా పోట ఈచేసి ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తానన్నారు ఇప్పటికే నియోజకవర్గంలో ని ప్రజలంతా తానను వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని కోరారని తెలిపారు. అతి త్వరలోనే తగు నిర్ణయం తీసుకొని పనిచేయనున్నట్లు ఆయన తెలిపారు.

# దేశ ప్రగతిలో అధ్యాపకులదే కీలక భూమిక

**-ఉపాధ్యా దినోత్సవంలో గీతం వైస్ ఛాన్సలర్**



విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

గడిచిన ఏడు దశాబ్దాల కాలంలో దేశం శాస్త్ర సాంకేతిక ఆర్థిక రంగాలలో పురోభివృద్ధిసాదించడం వెనుక సమర్థవంతమైన మానవ వనరులను దేశానికి అందించిన అధ్యాపకులే మూలకారణమని గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం పేర్కొన్నారు. ఉపాధ్యా దినోత్సవం సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మంగళవారం జరిగిన వేడుకలలో ఆయన పాల్గొని స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహం వద్ద నివాళు లర్పించిన అనంతరం ప్రసంగించారు బోధన పరిశోధన ఒకే నాణేనికి రెండు వైపుల వంటివని అధ్యాపకులు నిరంతర విద్యార్థిగా ఉన్నప్పడే ఉత్తమ బోధన పరిశోధన ఒకే నాణేనికి రెండు వైపుల వంటివని అద్యాపకులు నిరంతర విదా ్యర్థిగా ఉన్నప్పడే ఉత్తమ బోధన పరిశోధన సాధ్యపడుతాయన్నారు. చుట్టూ ఉన్న ప్రపంచాన్ని చదవడం కొత్త విజ్ఞానాన్ని ఆవిష్కరించ గలగడం ద్వారా విశ్వవిద్యాలయాలలోని అధ్యాపకులు తమ నైపుణ్యాలనున మెరుగుపరచుకోవచ్చునని సూచించారు. అధ్యాపకులు అందించే స్ఫూర్తి ఒక్కోసారి విద్యార్థులను ఉన్నత శిఖరాల వైపు ప్రయాణించేలా చేస్తుందన్నారు. అధ్యాపకుల మధ్య విజ్ఞాన వినిమయం చర్చ నూతన ఆవిష్కరణలకు దారితీస్తాయని పేర్కొన్నారు. గీతం ప్రొ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు అకడమిక్ అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ రాధిక , రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ గీతం లైబ్రేరియన్ డాక్టర శివప్రసాద్ పాండా తదితరులు ప్రసంగించారు. గీతం విద్యార్థులు అధ్యాపకులు పెద్దఎత్తున పాల్గొని డాక్టర సర్వేపల్లి రాధాకృష్ణన్ నివాళులు అర్పించారు.

# వందమంది ఆర్ట్‌ఆఫ్ లివింగ్ టీచర్లకు ఘనసన్మానం

జగదాంబ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



గురుపూజోత్సవంను పురస్కరించుకుని వందమంది ఆర్ట్‌ఆఫ్ లివింగ్ టీచర్లను నిరంజన్ మెడిటేషన్ సెంటర్ దొండపర్తిలో ఘనంగా సన్మానించారు. భారత నిధి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డబ్బీరుగోపికృష్ణ ఆధ్వర్యంలో రిగిన ఈ కార్యక్రమంలో ముందుగా రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో గోపికృష్ణ మాట్లాడుతూ స్వచ్ఛంద సేవలు అందిస్తున్న ఆర్ట్‌ఆఫ్ లివింగ్ ప్రతినిధులు, అనేక మందికి సుదర్శన క్రయను అందిస్తూ వారిలో జ్ఞానాన్ని ఆరోగ్యాన్ని పెంపొందింప చేయడంలో ముందంజలో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టీచర్ అరుణకుమారి మాట్లాడుతూ నిస్వార్థసేవలు అందిస్తున్న వీరిని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సన్మానించుకోవడం గొప్ప విశేషం అన్నారు. గురూజీ శ్రీశ్రీరవిశంకర్ ప్రపంచవ్యాప్తంగా సుమారు 50 కోట్ల మందికి సుదర్శన ప్రక్రియను ప్రోత్సహించి వారిలో మానసిక ధైర్యాన్ని పెంపొందింపచేసారన్నారు. ఈకార్యక్రమంలో రాధాకృష్ణ, కరకవలస ప్రభాకర్, కవిత, బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజేర్ సాహు, సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్‌మూర్తి పలువురు ప్రముఖులు పాల్గొని టీచర్లను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

# అన్నమాచార్య కీర్తనలతో పులకించిన పౌరగ్రంథాలయ ప్రాంగణం

**-గురజాడ మధుసూధనరావు గానమాధుర్యం**

జగదాంబ, సెప్టెంబర్ 5,ప్రభాతవార్త



పద కవితా పితామహుడు అన్నమయ్య విరచితమైన గీతాలతో ఆ ప్రాంగణం పులకించింది. ప్రముఖ వైద్యురాలు డాక్టర్ కాంభట్ల సాయికమల, కాంభట్ల లక్ష్మి, మాధవీలత సోదరీమణుల సంయుక్త నిర్వహణలో ద్వారకానగర్ పౌరగ్రంధాలయం కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన భక్తిసంగీత విభావరి ఆద్యంతం అలరించింది. తిరుమల తిరుపతి దేవస్థానంకు చెందిన ఆస్థాన గాయకుడే గురజాడ మధుసూధనరావు గానమాధుర్యంతో రెండు గంటల నిర్విరామ అన్నమాచార్య కీర్తనలతో ఉత్తేజపరిచారు. గాయనిమణి, ప్రముఖ వైద్యురాలు కాంభట్ల సాయికమల నాలుగు అన్నమాచార్య కీర్తనలతో తన ప్రాభవం చాటుకున్నారు. అదేవిధంగా మరొక విశ్రాంత వైద్యురాలు డాక్టర్ ప్రొ.కాంభట్లలక్ష్మి, పి.మాధవిలత కూడా అన్నమాచార్య పాటలతో అలరించారు. ముందుగా ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్‌మూర్తి హాజరైజ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాకారులను అభినందించారు. కళలకు పుట్టినిల్లు విశాఖ అని ,ఏ కార్యక్రమం అయినా విశాఖలో విజయవంతం అవుతుందని సన్‌మూర్తి పేర్కొన్నారు. ఈ సమావేశానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

# అలరించిన ట్రిపుల్‌బందీ కచేరి

జగదాంబ, సెప్టెంబర్ 5,ప్రభాతవార్త




మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో ఘనంగా జరుగుతున్న సంగీత, నృత్య, నాటక ఉత్సవాల్లో 4వ రోజు ముందుగా నేటి ముఖ్యఅతిధి కమిషనర్ ఇన్‌కంటాక్స్ ,గౌరవ అతిధి స్వప్న ఝా, అధ్యక్షులు ఎంఎస్ఎన్ రాజు, ట్రస్టీ, కార్యదర్శి డా.గమ్ములూరి రాంబాబు , పేటర్, ఫార్మర్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కంటాక్స్, పైడాకృష్ణప్రసాద్ జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. తర్వాత హిందుస్తానీ ట్రిపుల్‌బందీ కచేరిలో ముందుగా 'యామన్‌రాగం'లో తీన్‌తాల్‌లో ఆలాపన జోరహా మధ్యాలయ్ కీర్తనతో ప్రారంభించారు. ఒకవైపు గాత్రం, ఇంకో వైపు సితార్, మరోవైపు సంతూర్,ముగ్గురు కలిపిఒకేరాగంలో కచరి సాగుతూ ఒక ప్రవాహం లాగా వీణ ఇంపుగా సాగింది. రెండవ అంశం:రాగం బాగేశ్రీ:తాల్ ఝప్తాల్:ఆమెఘంగా గానం చేసారు. దేవర్గోరాయ? 3వ అంశం హేమంత్ రాగంలో సంతూర్‌పై తపస్‌బాల దృత్‌తీన్ తాల్‌లో అమోఘంగా వాయించేరు. 4వ అంశం తబల సోలోసాత్యజిట్‌కర్మాకర్ అత్యత అద్భుతంగావాయించి అందరి మన్నలు పొందేరు. రేపటి కార్యక్రమం శ్రీమతి గుమ్ములూరి శారదా సుబ్రహ్మణ్యం, గాత్ర కచేరిఉంటుందని , ప్రేక్షకులు వచ్చి ఆనందించాలని కోరారు.

# శ్రీకృష్ణష్టమి వేడుకల పాంప్లెంట్ విడుదల

అగనంపూడి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



శ్రీకృష్ణ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు పాంప్లెంటున్న విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీకృష్ణుని చెప్పిన భగవద్గీత సిద్ధాంతాల అనుసారం గ్రామ సంఘాలు భావితరాలకు ఆదర్శంగా నిలవాలని గ్రామాలలో చెడు మార్గాల్లో నడుస్తున్న యువతను మంచి మార్గంలో నడిచే విధంగా ప్రోత్సహించాలని పేదవారికి సాధ్యమైనంతవరకు సాయం చేసి ఆదుకోవాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 85వ వార్డు టిడిపి అధ్యక్షులు కర్రి దశేంద్ర ఈగల పోలినాయుడు, శ్రీకృష్ణ యువజన సేవా సంఘం సభ్యులు మొల్లి కోటి ముచ్చురాజు, కురందాసు దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

అగనంపూడి , సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



జీవీఎంసీ 85 వార్డు పినమడకజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు దినోత్సవం ఘనంగా జరిగింది సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి 85వ వార్డు ఇంచార్జి ఎల్లపు ప్రసాద్ పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఉమ్మడి రాష్ట్రాల ఆంధ్రప్రదేశ్ ఉత్తమ ఉపాధ్యాయులు బొండా అప్పారావుకి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. శంకర్రావు, అగనంపూడి లైన్స్ క్లబ్ మానవ వికాస వేదిక నిధులు స్థానిక పెద్దలు ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎగుమతులను వృద్ధికై అమెజాన్ కొత్త ప్రణాళికలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ఎగుమతిదారుల కోసం సరిహద్దు లాజిస్టిక్ లను సరళీకృతం చేయడానికి ఇండియాపోస్ట్‌తో అమోజన్ అవగాహన ఒప్పందదాన్ని కుదుర్చుకుంది. కస్టమర్ల విక్రేత ఆర్డర్‌లను వేగంగా డెలివరీ చేయడం కోసం ఇండియన్ రైల్వేస్ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తో భాగస్వామ్యంతో ఈకామర్స్ గా కంపెనీగా అవతరించిందని ఆమోజాన్ ఎస్ వి పి ఇండియా ఎమర్జింగ్ మార్కెట్స్ అమిత్ అగర్వాల్ అన్నారు. విక్రేతలకు సేవ చేసే అవకాశం దీని ద్వారా లభించింది అన్నారు. వ్యాపారాలన్నింటిలో 15మిలియన్ డాలర్ల మేర పెరుగుతున్న పెట్టుబడిని మేము ఇటీవల ప్రకటించామన్నారు. ఆమెజాన్ సంభవ్ సదస్సు నాల్గవ ఎడిషన్‌లో ఆయన విశేషాలను వెల్లడించారు ఆమెజాన్ సంభవ్ అనేది డిజిటల్ ఇండియా కోసం అనంతమైన అవకాశాలను ఆన్‌లాక్ చేయడానికి ఉత్తమ మార్గాలపై ఉత్తేజనరిచే చర్చల కోసం విధాన రూపకర్తలు, ప్రముఖ పరిశ్రమ నాయకులు స్టార్టప్‌లు , ఆమెజాన్ నాయకత్వాన్ని ఒకచోట చేర్చి ఆమెజాన్ హోస్ట్ చేసే వార్షిక ఆలోచనా నాయకత్వ సదస్సు అని చెప్పారు.

# పంచాయితీ స్థలంలో అక్రమ నిర్మాణంపై ఫిర్యాదు



కశింకోట,సెప్టెంబరు 5, ప్రభాతవార్త

మండలంలోని పరవాడపాలెం గ్రామంలో పంచియితీతికి ఎదురుగా ఉన్న స్థలంలో అక్రమ నిర్మాణం చేపట్టారని, అక్రమ నిర్మాణం తక్షణం ఆపాలని వార్డు సభ్యుడు పందిరి అప్పారావు జిల్లా కలక్టరు రవి పట్టాన్‌శెట్టికి స్పందనలో పిర్యాదు చేసామని తెలిపారు. అక్కడ మంచినీరు బోరును తొలగించి మరీ నిర్మాణం చేసడుతున్నారని పిర్యాదులో పేర్కొన్నారు.

# ప్రముఖ కేన్సర్ ఆసుపత్రికి 49మంది గీతం నర్సింగ్ విద్యార్థుల ఎంపిక

విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



దేశంలోని ప్రముఖ కేన్సర్ ఆసుపత్రులలో ఒకటైన న్యూఢిల్లీలోని రాజీవ్ గాంధీ ఇనిస్టిట్యూట్ , రీసెర్చి సెంటర్ లో నర్సింగ్ సేవలు అందించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ కు చెందిన 49మంది విద్యార్థులు ఎంపికయ్యారు వీరిలో 7గురు విద్యార్థులు ఆఫ్రికా మరియు సార్క్ దేశాలకు చెందిన వారు కావడం విశేషం కాగా గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ ఆవరణలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో జిమ్‌సర్ ప్రోవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి గీతాంజలి, రాజీవ్ గాంధీ కేన్సర్ ఇనిస్టిట్యూట్ నర్సింగ్ డైరెక్టర్ లెఫ్టినెంట్ కల్నల్ మధుమితధల్, ప్రత్యేక అధికారి బిశ్వజిత్ దాస్ పాల్గొని విద్యార్థులను అభినందించారు. గీతంలో నర్సింగ్ విద్యా అత్యున్నత ప్రమాణాలతో ఉందని ఈ కారణంగా భవిష్యత్తులో విద్యార్థులకు మరెన్ని అవకాశాలు కల్పిస్తామని వారు తెలిపారు కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నరి ంగ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర రత్నదాడి, గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ వంశీ కిరణ్ సోమయాజుల డిప్యూటీ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, సైనల్ పాల్గొన్నారు. గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ ద్వారా అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలను వివరించారు.

# హ్యూమన్ రైట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయులు దినోత్సవం వేడుకలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



హ్యూమన్ రైట్ ్స కౌని ్సల్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు మంగళవారం కె కోటపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగానే డా. సర్వేపల్లి రాధకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైన హ్యూన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి శ్యామ్‌ప్రసాద్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో గతంతో పోలిస్తే ఇప్పటికి సమూల మార్పులు వస్తున్నప్పటికి ఎక్కడో ఒకచోట వెనకడుగు కనబడుతూనే ఉందన్నారు. డాక్టర్ రామారావు ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. మాజీ ఎ ఎస్ రాజా కళాశాల ప్రిన్సిపాల్ శకుంతల జడ్పి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పద్మావతి లు మాట్లాడుతూ గురుపూజోత్సవం ఇంత ఘనంగా నిర్వహించడకోవడం సంతోషంగా ఉందన్నారు. మార్చిలో జరిగిన 10వ తరగతి పరీక్షల్లో 563 మంచి మార్కులతో పాస్ అయిన భార్గవికి గోల్డ్ మెడల్ తో పాటు కొంచం నగదును సత్కరించారు ఈకార్యక్రమంలో చిన్నారులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.

# ప్రతి వ్యక్తి విజయానికి గురువే మూలం జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి

**-ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు**

అనకాపల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



ప్రపంచంలోని ఏ ఒక్కరికి వ్యక్తి విజయం లోనైనా గురువే ప్రముఖంగా కనిపిస్తారని జిల్లా కలెక్టర్ రవిపట్టన శెట్టి తెలిపారు. మంగళవారం గుండాల వద్ద గల సచివాలయం సమావేశం మందిరంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా నిర్వహించిన గురుపూజోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా వచ్చారు. ఏ రంగంలోనైనా ఏ స్థాయిలోనైనా గురువుకు ప్రథమ స్థానం ఉంటుందన్నారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. జిల్లాలో టీచర్లు బాధ్యతగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. అయితే అందరూ ఆధునిక పరిజ్ఞానంతో అప్డేట్ అవ్వాలన్నారు. మారుతున్న ఆధునిక కాలంతోపాటు మనము సాంకేతికతను సొంతం చేసుకోవాలన్నారు. పార్లమెంట్ సభ్యులు డా. బి వి సత్యవతి మాట్లాడుతూ ఏ రంగంలోనైనా అందిరి మదిలో గురువుకు గౌరవ స్థానం ఉంటుందని చెప్పారు. గురుబ్రహ్మ గురు విష్ణుగురుదేవో మహేశ్వర: అని గురువును త్రిమూర్తులతో పోల్చారని చెప్పారు. సమాజం మూర్తిమత్వాన్ని తీర్చిదిద్దడం ఒక్క గురువు వల్లే సాధ్యమవుతుందన్నారు. మన దేశ రెండవ రాష్ట్ర పతి ఆంధ్ర విశ్వవిద్యాలయం కులపతిగా చేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజుని ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటున్నామన్నారు. అనంతరం జిల్లా లో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనా 63 మందిని సన్మానించి జ్ఞాపికలు పత్రాలు అందజేశారు. బాలబాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రధర్శనలు అందరినీ అలరించాయి. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ డిప్యూటీ డిఇఓ వివిధ పాఠశాల ల ఉపాధ్యయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అలెక్సా, స్మార్ట్‌హోం కాంబోపై రాయితీ

జగదాంబ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

అమెజాన్ స్మార్ట్‌హోమ్‌సేస్‌ను ప్రకటించింది. ఇక్కడ కస్టమర్‌లు అమెజాన్ ఈకో స్మార్ట్ స్పీకర్‌లను అద్భుతమైన అలెక్సా అనుకూల స్మార్ట్‌హోమ్ ఉత్పత్తులను అధు ్భతమైన తగ్గింపులతో పొందవచ్చు. వాయిస్ ఆదేశాల యొక్క సరళత అనుకూలమైన స్మార్ట్ గృహోపకరణాలను నియంత్రించడం చాలా సులభం చేస్తుంది. అలెక్సా టర్న్ ఆన్ ది గీజర్ ఆఫర్ 10 మినిట్స్',అలెక్స, బెడ్‌రూమ్ డిమ్ కరో' లేదా ఎసి ఆఫ్ కరో' అని అడిగితే చాలనిసంస్థ ప్రతినిధి చెప్పారు. స్మార్ట్‌హోం సమయంలో, కస్టమర్‌లు ఎకో స్మార్ట్ స్పీకర్‌లు, స్మార్ట్ కెమెరాలు మరిన్నింటితో స్మార్ట్ హోమ్ కాంబోలపై ప్రత్యేక డీల్‌లు ఆఫర్‌లతో హ్యాండ్స్-ఫ్రీ కంట్రోల్ యొక్క అధ్భుత అనుభవాన్ని ఇంటికి తీసుకురావచ్చు అన్నారు. అంతేకాకుడా, కస్టమర్‌లు విప్రో, ఫిలమ్స్, క్యూబో, హోం, మేట్, టిపి లింక్,రియల్ మీ, హావెల్స్, ఎంఐ వంటి అగ్రబ్రాండ్‌లో స్మార్ట్ హోమ్ ఉత్పత్తుల నుండి షాపింగ్ చేయవచ్చన్నారు. ఈ షాపింగ్ కార్యక్రమం ఈనెల7వ తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి 13వ తేదీ రాత్రి 11.59 నిమిషాల వరకు కొనసాగుతుందని చెప్పారు.

# స్పోర్ట్స్ సిరీస్ స్మార్ట్ టీవిలను ప్రవేశపెట్టిన ఓకీ

జగదాంబ, సెప్టెంబర్ 5,ప్రభాతవార్త

రానున్న 2023 స్పోర్ట్స్ సీజన్ డిమాండ్ పెరగడంతో (ఓకీ) దక్షిణ భారతదేశంలో 32 అంగుళాల స్పోర్ట్స్ సిరీస్‌స్మార్ట్ టివీలను మార్కెట్‌లోకి విడుదల చేసిందని ఓకీ వ్యస్థాపకుడు, ఎండి జితిన్‌మనంద్ తెలిపారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐసిసి ప్రపంచకప్-2023, ఆసియాకప్-2023 వంటి ఈవెంట్‌లను కలిగి ఉన్న రాబోయే స్పోర్ట్స్ సీజన్‌తో సంపూర్ణంగా సమయం ముగిసింది. ఈప్రయోగం ఓకీ కి ఒక ముఖ్యమైన ముందడుగు,తెలంగాణ, కేరళ, కర్నాటక, ఆంధ్రప్రదేశ్,తమిళనాడు వంటి రాష్ట్రాల్లో బలమైన స్థావరంతో,ఓకీ ఇప్పుడు టైర్2ను, టైర్3 నగరాల్లో మరిన్ని ఇళ్ళను చేరుకోవడంపై దృష్టిసారిస్తుందని ఓకీ వ్యవస్థాపకుడు మేనేజింగ్ డైరెక్టర్ జితిన్‌మనంద్ తెలిపారు. స్వదేశంలో క్రీడలు,కబడ్డీ,పుట్‌బాల్,ఐపిఎల్ వంటి వివిధ క్రీడల కోసం స్వదేశీ లీగ్ టోర్నమెంట్‌లు, పురుషులు, మహిళల కోసం ఇతర అంతర్జాతీయ క్రీడా ఈవెంట్‌లు, నాన్-క్రికెటింగ్ ఈవెంట్‌లుకూడీ వీక్షకుల సంఖ్యను పెంచాయని ఎండి జితిన్ తెలిపారు.

# ఐసీసీ పురుషుల క్రికెట్ ప్రపంచ కప్ భాగస్వామిగా థమ్స్‌ఆప్

అల్లిపురం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

థమ్స్ ఆప్ కోకా కోలా కంపెనీకి చెందిన ఐకానిక్ స్వదేశీ పానీయాల బ్రాండ్ ఇండియా మచా అనే ప్రచారం ద్వారా ఐసీసీ పురుషుల క్రికెట్ ప్రపంచ కప్‌తో అనుబంధం తదుపరి అధ్యాయాన్ని ఆవిష్కరించామని ఐసీసీ ప్రతినిధులు వెల్లడించారు. క్రికెట్ దిగ్గజాలు రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రా మహమ్మద్ సిరాజ్‌డైనమిక్ కెప్టెన్ రోహిత్ శర్మల చుట్టూ కేంద్రీకృతమై దాని ప్రత్యేక కథనంలో ఉందన్నారు. ఇంకా దీనికి వాయిస్ ఆఫ్ బిలీఫ గా బాలీవుడ్ కింగ్ షారుఖ్‌ఖాన్ జీవం పోశారన్నారు. కథనం భారతీయ క్రికెట్ అభిమానుల ప్రస్తుత భావోద్వేగాలను పరిశోధిస్తుందనిఇండియా గెలుస్తుందా అని ఆలోచించే మనస్సుతో ఇండియా గెలుస్తుంది అని తీవ్రంగా విశ్వసించే ఉద్వేగభరితమైన హృదయం ఈ భావోద్వేగాల గొడవ థమ్స్ ఆప్ ఐకానిక్ సి ్లట్ క్యాన్‌లో అద్భుతంగా పొందుపరచబడిందని తెలిపారు.

# వైఎస్సార్ పింఛన్లు పంపిణీ

నక్కపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



మండలంలోని పెదబోదిగళ్ళం సచివాలయపరిధిలో నూతనంగా మంజూరైన పింఛన్లును ఆగ్రామసర్పంచ్ మున్సి షాబేగం చేతులమీదుగా పంపిణీచేసారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇటువంటి పింఛన్లు ద్వారా ఎటువంటి ఆధారం లేనివారికి ఎంతో ఉపయోగపడుతుందని బేగం అన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
బుధవారం, 6 సెప్టెంబర్, 2023



# హవాలా ఆపరేటర్లుకు గాడ్ ఫాదర్ చంద్రబాబు : ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

దేశంలోని హవాలా ఆపరేటర్లు చంద్రబాబు గాడ్ ఫాధర్ అని ఆయన కనుసన్నల్లోనే వారు పనిచేస్తారని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. సోషల్ మీడియా వేదికగా మంగళవారం పలు అంశాలపై ఆయన స్పందించారు. హవాలా ఆపరేటర్లు ఎవరైనా డబ్బుతో దొరికితే వ్యవస్థల్లో తనకున్న పలుకుబడితో చంద్రబాబు విడిపిస్తాడని అన్నారు. షాపూర్జీపల్లోంజీ సంస్థ నుంచి 118కోట్లు కమిషన్ గా తీసికున్నట్టు ఐటీ శాఖ జారీ చేసిన నోటీసులో షెల్ కంపెనీల ప్రతినిధులుగా పేర్కొన్న పేర్లన్నీ హవాలా ఆపరేటర్లవేనని అన్నారు. కేంద్రం వద్ద ఐటి డిపార్టుమెంటు ఉంటే తను భయపడేది లేదని ఒక్క రోజులో స్టే తెచ్చేస్తా ఎన్ని నోటీసులిస్తారో ఇచ్చుకోండి అని బాబు గట్టిగా అరవాలను కుంటాడు అయితే అంతలోనే వార్నింగ్ లైట్ వెలిగి సైలెంట్ అయిపోతాడని అన్నారు. గోల చేస్తే ఇంకెన్ని అక్రమాలు బయటకు తీస్తారో అనే వణుకు బాబు నోటికి తాళం వేసిందని అన్నారు. అధికారం ఉంటే ప్రజలకు సేవచేసి మంచి పనులతో చరిత్రలో నాలుగు కాలాలు నిలిచిపోవచ్చని రాజకీయాల్లో ఉన్నవారు ఆశపడతారని అయితే చంద్రబాబు అండ్ కంపెనీ మాత్రం అధికారం ఉంటే యధేచ్ఛగా దోచుకోవచ్చని మాత్రమే ఆలోచిస్తుందని అన్నారు. అక్రమ సంపాదనను కాపాడుకోవాలంటే తప్పనిసరిగా పవర చేతిలో ఉండాలన్నది బాబు పాలసీ అని ఈ మేరకు బాబు ఆలోచన అంతా దీని చుట్టే తిరుగుతుందని అన్నారు. అన్నీ తానే మిగతా 11లో

సాంకేతిక కారణాలతోనే

# టీచర్ల వేతనాలు ఆలస్యం

## విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ



విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లోని టీచర్లకు జీతాలు ఇంకా వేయలేదని కొందరు విమర్శిస్తున్నారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అసహనం వ్యక్తం చేశారు. సాంకేతిక కారణాలతోనే జీతాలు ఆలస్యం అయ్యాయని 7లేదా 8వ తేదీల్లో టీచర్ల ఖాతాల్లో వేతనాలు జమ చేస్తామని మంత్రి బొత్స తెలిపారు. విశాఖ ఏయూ కన్వెన్షన్ హాల్ లో రాష్ట్ర లో రాష్ట్ర గురుపూజోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. వేడుకకు మంత్రి బొత్స సత్యనారాయణ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు మంత్రి పురస్కారాలు అందించారు. ఆయనతోపాటు మంత్రి గుడివాడ అమర్నాధ్, డిప్యూటీ సీఎం మిగతా 11లో

# ఘనంగా రాష్ట్ర స్థాయి గురుపూజోత్సవం






# గురువును మించిన దేవుడు లేరు

## ఏ స్థాయికి వెళ్లిన గురువుని మరవకూడదు -నేటి యువతే రేపటి దేశ భవిష్యత్తు






బీజేపీ అవతరించిన 34ఏళ్లకు

# 2014లో సంపూర్ణ మెజారిటీ

## 1091నుంచి కాంగ్రెస్ పార్టీకి ఒక్కసారి దక్కని మెజారిటీ



విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

మరో ఏడు నెలల్లో జరిగే 18వ లోక్‌సభ ఎన్నికలకు అన్ని రాజకీయపక్షాలు సిద్ధమౌతున్నాయి. ఈ సందర్భంలో రెండు ప్రధాన జాతాయ పక్షాలు కాంగ్రెస్ బీజేపీల బలాబలాల్లో గత నాలుగు దశాబ్ధాల్లో వచ్చిన మార్పులపై రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు భారతీయ జనతా పార్టీ 1980 లో అవతరించాక 1984 లో జరిగిన మొదటి ఎన్నికల్లో కేవలం రెండే సీట్లు గెలుచుకుంది. తర్వాత ఐదేళ్లకు జరిగిన 1989 పార్లమెంటు ఎన్నికల్లో ఈ పార్టీ బలం 85కు పెరిగింది ఏడాదిన్నరకే మిగతా 11లో

# టీచర్‌గా మారిన మేయరమ్మ




పెళ్లికి నో అన్న ప్రేయసి.....

# బ్లేడుతో దాడిచేసిన ప్రియుడు

## పోలీసులు అదుపులో నిందితుడు






భావితరాలకు మంచి భవిష్యత్తు

# భవిష్యత్తు ఇచ్చేవారు ఉపాధ్యాయులు

## ఈరోజు కూడా వారికి వేతన వెతలు... ఎదురుచూపులే మిగిలాయి... ట్విట్టర్ వేదికగా గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ఈ అరాచక ప్రభుత్వం ఉపాధ్యాయులకు వ్యతిరేకంగా చేపడుతున్న చర్యలకారణంగా గురుపూజోత్సవ ఉత్సాహం వారిలో లేకుండా పోయింది. నాడు-నేడు పనుల్లో ఎలాంటి పురోగతి లేకపోయినా వైకాపా నాయకులు చేస్తున్న తప్పులకు ఉపాధ్యాయులను బలి చేస్తున్నారని గంటా శ్రీనివాసరావు అన్నారు. గౌరవమైన వృత్తిలో ఉన్న ఉపాధ్యాయులతో మరుగుదొడ్ల ఫొటోలు తీయిస్తూ ఆ ఫొటోలు ఆన్‌లైన్ పెట్టలేదని... రాగిపిండి నిల్వ నమోదుమిగతా 10లో

విశాఖ పోలీస్ కమిషనర్‌గా

# రవిశంకర్ అయ్యనార్

## శాంతిభద్రతలు డీసీపీ-1గా కె.శ్రీనివాసరావు -స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌కు సిపి త్రివిక్రమ వర్మ -గ్రేహౌండ్స్‌కు డీసీపీ విద్యాసాగర్ నాయుడు బదిలీ



విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

విశాఖ నగరానికి కొత్త పోలీస్ బాస్‌ను ప్రభుత్వం నియమించింది. త్రివిక్రమ వర్మను స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌కు బదిలీ చేసి విశాఖ నగర పోలీస్ కమిషనర్‌గా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏడిజిగా ఉన్న రవిశంకర్ అయ్యన్నార్‌ను నియమించింది. రాష్ట్ర వ్యాప్తంగా 11 మంది ఐపిఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్.జవహర్ రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. అనంతపురం ఎస్పీగా ఉన్న కె. శ్రీనివాస్‌ను మిగతా 10లో

# జాబ్ క్యాలెండర్ ఎక్కడ.. సీఎం జగన్మోహన్‌రెడ్డి




## ప్రశ్నించిన ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు



# ఉపాధ్యాయుడే రేపటి తరానికి దిక్సూచి

## భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి




డోలిమోతతో ఆసుపత్రికి తరలించిన ఫలించని ఫలితం

# బలైపోయిన నిండుప్రాణం

విశాఖపట్నం కెజిహెచ్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి -ప్రభుత్వాల నిర్లక్ష్యమే బాలింత మృతికి కారణం -ప్రభుత్వంపై ధ్వజమెత్తిన అరకు పార్లమెంట్ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ వంపూరి గంగులయ్య




లంకవానిపాలెం అంగన్వాడీ కేంద్రంను

# సందర్శించిన దొరబాబు, అచ్చిబాబు

## లంకవానిపాలెం అంగన్వాడీ కేంద్రంలో బాలింతలు, గర్భవతులకు టి.హెచ్.ఆర్ పంపిణీ



విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

అంగన్వాడి కేంద్రంలో పోషకాహారాన్ని తనిఖీ చేసి బాలింతలు గర్భిణీలకు ఇంటికి సరుకులు, పంపిణీ కార్యక్రమం సర్పంచ్ దొరబాబు, కొరువాడ ఎంపిటీసీ అచ్చిబాబు లు దర్శించారు. అనకాపల్లి జిల్లా కె.కోటపాడు మండలం లంకవానిపాలెం గ్రామం అంగన్వాడీ కేంద్రంను సర్పంచ్ దొరబాబు సందర్శించి, పోషకాహారం ఏ విధంగా అందిస్తున్నారు. అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ఇచ్చిన మెను ఆధారంగా పోషకాహారం, టిహెచ్ఆర్ మిగతా 11లో

# ఎన్నిసార్లు ఇదేప్రశ్నవేస్తారు?

## మీడియాపై రోహిత్ అసహనం

**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్‌కు జట్టునుప్రకటించిన సెలక్షన్‌కమిటీ ఛీఫ్ అజిత్ అగార్కర్‌తోపాటు మీడియా మీట్‌లోపాల్గొన్న కెప్టెన్ రోహిత్‌శర్మ విలేకరులప్రశ్నలకు అసహనం వ్యక్తంచేసాడు. మెగా టోర్నీల్లో భారత ఆటతీరుపై విమర్శలు వస్తున్నాయి. వీటిపై మీ స్పందనేమిటి అని రోహిత్‌నుప్రశ్నించిన విలేకరిపై ఘాటుగా స్పందించాడు. ఈప్రశ్నలకు ఇప్పటికే చాలా సార్లు సమాధానం ఇచ్చానని, ఈతరహా ప్రశ్నలను ప్రోత్సహించనని, ఆసియాకప్‌కోసం బయలుదేరేముందు కూడా ఇదేప్రశ్నలువేసారని సమాధానం కూడా చెప్పానని అన్నాడు. బయట ఎవరు మాట్లాడుకున్నా మేం పట్టించుకోమని, టీమిండియాలోని ప్రతి ఆటగాడు ప్రొఫెషనల్ క్రికెటరేనని ఈ తరహా ప్రశ్నలు మళ్లీ అడగొద్దని, ఇలాంటి విషయాలపై స్పందించడంకూడా సరైంది కాదని, ప్రస్తుతం మా దృష్టి అంతా ఆటపైనే ఉంటుందని రోహిత్ అసహనం ప్రదర్శించాడు. వన్డే ఫార్మాట్ చాలా భిన్నంగా ఉంటుందని, సమయానికి అనుగుణంగా నిదానంగా దూకుడుగా ఆడాల్సి ఉంటుందని, ఈ వరల్డ్‌కప్‌లీగ్‌లో తొమ్మిది మ్యాచ్‌లు ఆడాలని, అవసరమైన మార్పులుచేర్పులతో ముందుకెళ్లాలన్నాడు. భారత్‌లాంటి దేశంలోప్రపంచకప్‌కోసం 15 మందిని ఎంపికచేయడం కఠినమైన సవాల్ అని రోహిత్ అన్నాడు.



# వన్డే ప్రపంచకప్‌కు టీమిండియా ఖరారు

## 15మందితో జట్టునుప్రకటించిన సెలక్షన్ కమిటీ



**న్యూఢిల్లీ:** భారత్ వేదికగా అక్టోబరు ఐదునుంచి జరిగే ప్రతిష్టాత్మక ఐసిసి వన్డేప్రపంచకప్ కోసం బిసిసిఐ భారత జట్టునుప్రకటించింది. చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ రోహిత్‌శర్మ కెప్టెన్‌గా 15 మందితో జట్టుని ఎంపికచేసింది. ఆసియాకప్‌తో రీఎంట్రీ ఇచ్చిన శ్రేయస్ అయ్యర్, కెఎల్‌రాహుల్‌లకు మళ్లీ ఛాన్స్ వచ్చింది. సీనియర్ స్టార్‌పేసర్ బుమ్రా పేస్‌దళం లీడర్‌గా కొనసాగుతాడు. వన్డేల్లో పెద్దగా రాణించలేకపోయినా సూర్యకుమార్‌యాదవ్‌ను కూడా ఎంపికచేసారు. శార్దూల్‌ఠాకూర్, హార్థిక్ పాండ్యను పేస్ ఆల్‌రౌండర్లుగా రవీంద్రజడేజా, అక్షర్ పటేల్‌కు స్పిన్ ఆల్‌రౌండర్లుగా ఛాన్స్ ఇచ్చారు. యుజ్వేంద్రచాహల్‌కుమరోసారి నిరాశేమిగిలంది. కుల్దీప్ యాదవ్‌ను స్పెషలిస్టు స్పిన్నర్‌గా తీసుకున్నారు. హైదరాబాద్ యువకుడు తిలక్‌వర్మ, ప్రసిద్‌కృష్ణతోపాటు వికెట్‌కీపర్ సంజూశాంసన్‌కు అవకాశాలు రాలేదు. విండీస్ పర్యటనలో తిలక్‌వర్మ రాణించి ఆసియాకప్‌లో చోటుసాధించాడు. అయితే వరల్డ్‌కప్ పరంగాచూస్తే సెలక్షన్ కమిటీ అనుభవానికి ఓటేసింది. ఆకారణంతోనే తిలక్‌ను కాదనిసూర్యకుమార్, రాహుల్ శ్రేయస్‌కు జట్టులోస్థానం ఇచ్చారు. ప్రసిద్‌కృష్ణ పరంగాచూస్తే అంతర్జాతీయ క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. అందులోనూ భారత్‌లో మ్యాచ్‌లు జరగనుండటంతో అదనపు పేసర్ అవసరంలేదని సెలక్షన్‌కమిటీ భావించింది. బుమ్రా, షమీ, సిరాజ్‌లరూపంలో స్పెషలిస్టు పేసర్లుజట్టులో ఉన్న సంగతి తెలిసిందే. సంజూశాంసన్‌కు అడపాదడపా ఛాన్స్‌లు వచ్చినా రాణించలేకపోయాడు. మరోవైపు ఛాన్స్‌లను ఇషాన్‌కిషన్ ఒడిసిపట్టుకున్నాడు. సెలక్షన్‌కమిటీ ఎంపికచేసిన జట్టులో కెప్టెన్‌గా రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, రవీంద్ర జడేజా, విరాట్‌కోహ్లీ, అక్షర్‌పటేల్, శ్రేయస్ అయ్యర్, శార్దూల్‌ఠాకూర్, ఇషాన్‌కిషన్, జస్‌ప్రీత్‌బుమ్రా, కెఎల్‌రాహుల్; మహ్మద్‌షమీ, వైస్‌కెప్టెన్‌గా హార్థిక్ పాండ్య, మహ్మద్‌సిరాజ్, సూర్యకుమార్‌యాదవ్, కుల్దీప్‌యాదవ్‌లు ఉన్నారు.

## దక్షిణాఫ్రికా వన్డే వరల్డ్‌కప్ జట్టు రెడీ

**జోహాన్స్‌బర్గ్:** భారత్ వేదికగా జరిగే వన్డే ప్రపంచకప్‌కోసం పాల్గొనే దేశాలు తమతమ జట్లను ప్రకటిస్తున్నాయి. భారత్ మంగళవారం తన జట్టునుప్రకటించగా దక్షిణాఫ్రికా కూడా ప్రపంచకప్ జట్టునుప్రకటించింది. తెంబా బవుమా కెప్టెన్సీలో 15 మందితోకూడిన జట్టును దక్షిణాఫ్రికా క్రికెట్‌బోర్డుప్రకటించింది. సీనియర్ బ్యాటర్లు క్వింటన్ డీకాక్, రిజాహెండ్రిక్స్, మార్‌క్రమ్, హెన్రిచ్‌క్లాసెన్, డేవిడ్ మిల్లర్, డస్సెన్‌లకు జట్టులో దక్కింది. కగిసో రబాడాపేస్ దళపతిగా వస్తున్నాడు. స్టార్ పేసర్లు అన్రిచ్‌నోకియా, లుంగి ఎంగిడిలను జట్టులోకి తీసారు. కేశవ్‌మహరాజ్, తబ్రెయిజ్‌షంసీలు స్పిన్ బాధ్యతలు తీసుకుంటున్నారు. జట్టుమొత్తంగాచూస్తే కెప్టెన్‌గా తెంబా బావుమా, క్వింటన్ డీకాక్, రీజా హెండ్రిక్స్, మార్కో జాన్సెన్, హెన్రిచ్ క్లాసెన్, సిసంద మగల, గెరాల్డ్ కోయెట్జీ, కేశవ్‌మహరాజ్, ఐడెన్ మార్‌క్రమ్, డస్సెన్; డేవిడ్ మిల్లర్, లుంగి ఎంగిడి, నోకియా కగిసో రబాడా, తబ్రెయిజ్‌షంసీలున్నారు. ఇదిలా ఉంటే ఓపెనర్ క్వింటన్ డీకాక్ కొన్నిరోజుల తర్వాత వన్డేక్రికెట్‌నుంచి దూరం అవుతాడు. వన్డేప్రపంచకప్ అనంతరం 50 ఓవర్ల ఫార్మాట్‌క్రికెట్‌నుంచి రిటైర్ అవుతున్నట్లుప్రకటించాడు. 2021లో హటాత్తుగా టెస్టుక్రికెట్‌కు రిటైర్మెంట్ ఇచ్చాడు. 30 ఏళ్ల డీకాక్ టి20ల్లో మాత్రమే కొనసాగుతున్నాడు. ఈ స్టార్ ఓపెనర్ ఇప్పటివరకూ 140 వన్డేలు ఆడి 44.85 సగటుతో 5966 పరుగులుచేసాడు. ఈ ఫార్మాట్‌లో 17 సెంచరీలు, 29 అర్థసెంచరీలుచేసాడు. ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా తన తొలిమ్యాచ్‌లో శ్రీలంకతో తలపడనుంది. ఈ మ్యాచ్ అక్టోబరు ఏడున ఢిల్లీలో జరుగుతుంది.

## టీమ్‌భారత్ అని జెర్సీలతో రావాలి: సెహ్వాగ్

**ముంబయి:** స్వదేశంలో జరిగే వన్డేవరల్డ్‌కప్‌పోటీలకు టీమిండియా ఆటగాళ్లు భారత్ అని రాసి ఉన్న జెర్సీలతో ఆడాలని మాజీఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్‌కోరాడు. ఆదిశగా ఆలోచనచేయాలని బిసిసిఐ కార్యదర్శి జైషాకు విజ్ఞప్తిచేసాడు. కేంద్రం ఇండియాపేరును ఆంగ్లంలో భారత్‌గా మార్చే యోచనలో ఉన్నట్లు ప్రచారంజోరుగా సాగుతున్న తరుణంలో సెహ్వాగ్ విజ్ఞప్తి ఆసక్తికరంగా మారింది. టీమిండియాకు బదులుగా భారత్‌పేరుతో ఉన్న జెర్సీలు ధరించాలని కోరడం కూడాక్రికెట్‌రంగంలో చర్చకు దారితీసింది. సెహ్వాగ్ తన ఎక్స్ బయోలో భారతీయుడిగా గర్విస్తున్నా అని మార్చుకున్నాడు. ఇదివరకు ఇండియన్‌గా గర్విస్తున్నా అని ఉండేది. నెదర్లాండ్స్ 1996 ప్రపంచకప్‌లో హాలండ్‌పేరుతో ఆడింది. 2003లో మేం ఆజట్టుతో ఆడినపుడు నెదర్లాండ్స్ పేరుతోనే ఆడారు. బ్రిటిష్‌వారు బర్మాపేరును పెడితే మైన్మార్‌గా మార్చుకున్నారు. చాలా దేశాలు తిరిగి అసలుపేరుకు మారాయి. వన్డేప్రపంచకప్‌లో మన ఆటగాళ్లు టీమిండియాకు బదులు టీమ్‌భారత్ అని ఉన్న జెర్సీలు ధరించాలని ఆదిశగా బిసిసిఐ ఆలోచన చేయాలనికోరాడు.

## భారత్ పాక్ మ్యాచ్ టికెట్ ధర రూ.57 లక్షలా!

**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్ మ్యాచ్‌లో భారత్ పాక్ మ్యాచ్‌కోసం భారీ ధరలో టికెట్లు అమ్ముడయ్యాయి. ఈ హైవోల్టేజి మ్యాచ్‌కోసం ఫ్యాన్స్ ఎంతోఉత్కంఠతో ఫ్యాన్స్ ఉన్నారు. అక్టోబరు 14న అహ్మదాబాద్ వేదికగా మ్యాచ్‌జరుగుతుంది. గత నెల 29, ఈనెల 3న అధికారికంగా టికెట్ల విక్రయాలునిర్వహిస్తే గంటలోపే సోల్డ్ ఔట్ బోర్డులు వచ్చాయి. సెకండరీ మార్కెట్‌లో టికెట్లకు మంచి డిమాండ్ వచ్చింది. సౌత్‌ప్రీమియమ్ వెస్ట్‌బే టికెట్‌రేటు రూ.19.5 లక్షలు కాగా అప్పర్ టైర్‌లోని రెండు టికెట్లు మాత్రమే మిగిలి ఉన్నట్లు స్పోర్ట్స్ టికెట్ల ఎక్స్ఛేంచి రీసేల్ వెబ్‌సైట్ వయాగోగో చూపించింది. అయితే ఒక్కో టికెట్‌ధర రూ.57 లక్షలుగా ఉన్నట్లు వెల్లడించింది. అలాగే టీమిండియా ఆడే మిగిలిన మ్యాచ్‌ల టికెట్‌ధరలు కూడా సెకండరీ మార్కెట్‌లోభారీగా ఉన్నాయి. రూ.41వేలనుంచి రూ.3 లక్షలవరకూ పెరిగాయి. భారత్ ఇంగ్లండ్ మ్యాచ్‌కురూ.2.3 లక్షలవరకూ టికెట్లు అమ్ముడుపోయాయి. భారత్ పాకిస్థాన్ మ్యాచ్ టికెట్లధర రూ.65 వేలనుంచి రూ.4.15 లక్షలవరకూ వయాగోగో వెబ్‌సైట్‌లోచూపిస్తోందని, పట్టపగలే దోపిడీచేస్తున్నారని విమర్శలు గుప్పించారు. ముందురోజు 15 లక్షలున్నట్లుచూసామని, ఇపుడు సోల్డ్ ఔట్ అని పెట్టారన్నారు. వయాగోగో వెబ్‌సైట్‌లో దాయాదిపోరుకు సంబంధించి టికెట్లు అందుబాటులో ఉన్నా ధరలుచూస్తే అందరికీ దిమ్మతిరిగింది.



## నేపాల్ క్రికెటర్లకు టీమిండియా మెడల్స్

**పల్లెకేలే:** ఆసియాకప్‌లోభాగంగా పసికూన నేపాల్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 10 వికెట్లతేడాతో ఘనవిజయం సాధించి సూపర్‌ఫోర్‌కు దూసుకెళ్లింది. టీమిండియాతో నేపాల్‌కు తొలి అంతర్జాతీయ మ్యాచ్ అయినా గట్టిపోటీనిచ్చింది. బౌలర్లు పెద్దగా ప్రభావంచూపించకపోయినా బ్యాటర్లు సత్తాచూపించారు. భారత బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొని 230 పరుగులుచేసారు. వర్షంవల్ల మ్యాచ్‌ను 23 ఓవర్లకు కుదించి భారత్ లక్ష్యాన్ని 145గా నిర్ణయించిన తర్వాత టీమిండియా 20.1 ఓవర్లలో వికెట్‌నష్టపోకుండా ఛేదించింది. అయితే మ్యాచ్ తర్వాత భారత ఆటగాళ్లునేపాల్‌ప్లేయర్ల డ్రెస్సింగ్‌రూమ్‌కి వెళ్లి వారిని ఆశ్చర్యపరిచారు. జట్టు ఆటగాళ్లతో కాసేపుముచ్చటించారు. టీమిండియా ప్లేయర్లతో నేపాల్ క్రికెటర్లు ఫోటోలు దిగారు. ఆతర్వాత విరాట్‌కోహ్లీ, హార్థిక్ పాండ్య, ప్రధానకోచ్ రాహుల్‌ద్రవిడ్ మ్యాచ్‌లో రాణించిన నేపాల్ ఆటగాళ్లకు మెడల్స్ ఇచ్చారు జట్టుస్కోరు 200 దాటడంలో కీలకపాత్రపోషించిన సోంపాల్‌కామిని హార్థిక్‌పాండ్య అభినందించి మెడల్ అందించాడు. లోయర్ ఆర్డర్ బ్యాటర్ అయిన సోంపాల్ 56 బంతుల్లో 48 పరుగులుచేసాడు. అర్థసెంచరీచేసిన ఆసిఫ్‌షేక్‌ను కోహ్లీ అభినందించి కొన్ని విలువైన సలహాలిచ్చాడు. ఈమెడల్స్, వారితో ముచ్చట్లకు సంబంధించిన విడియోను నేపాల్‌క్రికెట్ అసోసియేషన్‌సోషల్‌మీడియాలో విడుదలచేసింది.

## పెట్టుబడుల విత్‌డ్రా కోసం ఆర్‌బిఐ కొత్త షెడ్యూల్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** సావరిన్ గోల్డ్ బాండ్ పథకంలో ఇన్వెస్ట్‌మెంట్‌ను ముందుగానే ఉపసంహరించుకోవడానికి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా అనుమతించింది. ఎస్‌జిబి పథకాలు 8 సంవత్సరాలలో పరిపక్వం చెందుతాయి. అయితే 8 సంవత్సరాలు ముగిసేలోపు తమ పెట్టుబడిని ఉపసంహరించుకోవాలనుకునే పెట్టుబడిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు. అక్టోబరు 2017లో జారీచేయబడిన 3 సిరీస్ సావరిన్ గోల్డ్ బాండ్ స్కీమ్‌లలో పెట్టుబడులను అకాల రిడెంప్షన్ కోసం ఆర్‌బిఐ షెడ్యూల్ ప్రకటించింది. ఈ అవకాశం అక్టోబర్ 1, 2023 నుంచి మార్చి 31, 2024 వరకు అందుబాటులో ఉంటుంది. వ్యవధికి ముందు పెట్టుబడిని ఉపసంహరించుకోవడానికి అదే వ్యవధిలో దరఖాస్తును సమర్పించాలి. అయితే ఊహించని సెలవులు తదితరాల కారణంగా ఈ షెడ్యూల్‌లో మార్పులు ఉండవచ్చని ఆర్‌బిఐ కూడా స్పష్టం చేసింది. సిరీస్ 3 ఎస్‌జిబి అక్టోబరు 16, 2017న జారీ చేయబడింది. సెప్టెంబరు 16 నుంచి అక్టోబరు 6, 2023 వరకు అప్పీల్ చేయడానికి సమయం. సిరీస్ 4 సావరిన్ గోల్డ్ బాండ్ అక్టోబర్ 2017న జారీ చేయబడింది. అప్పీల్‌ను సమర్పించడానికి 23 సెప్టెంబర్ నుంచి 13 అక్టోబర్ వరకు సమయం.




సిరీస్ 5 సావరిన్ గోల్డ్ బాండ్ 30 అక్టోబర్ 2017న జారీచేయబడింది. దరఖాస్తు చేయడానికి 30 సెప్టెంబర్ నుంచి 20 అక్టోబర్ వరకు సమయం. పైన పేర్కొన్నది అప్పీలు సమర్పణ షెడ్యూల్. ఈ మూడు సిరీస్‌లలో సావరిన్ గోల్డ్ బాండ్ పెట్టుబడి ఉపసంహరణ గడువు అక్టోబరు 2023 నుంచి మార్చి 2024 వరకు ఉంటుంది. మీరు వ్యవధికి ముందు సావరిన్ గోల్డ్ అండ్ పెట్టుబడిని ఉపసంహరించుకోకపోతే, 2025-26లో అవి మెచ్యూర్ అయిన తర్వాత మీరు దాన్ని పొందవచ్చు. బంగారంపై పెట్టుబడి పెట్టాలనుకునే వారికి ఇది మంచి ప్లాన్. భౌతిక బంగారానికి బదులుగా, బాండ్ల రూపంలో పెట్టుబడి పెట్టవచ్చు.

## మూడోరోజూ లాభాలే..

**ముంబై, సెప్టెంబరు 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం కూడా లాభాల్లోనే ముగిసాయి. ఉదయం కాస్త ఊగిసలాట మధ్య ట్రేడింగ్ కొనసాగినప్పటికీ చివరికి లాభాలను నమోదు చేశాయి. చివరికి సెన్సెక్స్ 152.12 పాయింట్లు పెరిగి 65,780.26 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 44.90 పాయింట్లు పెరిగి 19,573.70 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.03 వద్ద నిలిచింది. సన్‌ఫార్మా, టైటాన్, ఐటిసి, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్, ఎల్‌అండ్‌టి, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, రిలయన్స్, కోటాక్ మహీంద్రా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అల్ట్రాటెక్ సిమెంట్స్, మారుతి సుజుకి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, విప్రో, ఎస్‌బిఐ, ఎన్‌టిపిసి, ఏసియన్‌పెయింట్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ప్రభుత్వ రంగ సంస్థలైన ఐఆర్‌ఎఫ్‌సి, ఎంఎంటిసి వంటి షేర్లు గత మూడు రోజుల్లో 50శాతానికిపైగా లాభ పడ్డాయి. మంగళవారం కూడా ఈ జోరు కొనసాగింది. ఐఆర్‌ఎఫ్‌సి 8.32శాతం లాభంతో రూ.72.25 వద్ద ముగిసింది. ఎంఎం టిసి 20శాతం పెరిగి రూ.63 వద్ద అప్పర్ సర్క్యూట్‌కి చేరింది. సైయెంట్, సైయెంట్ డిఎల్ఎం షేర్లు కూడా మంగళవారం పుంజుకున్నాయి. ఈ జంట షేర్లు 19శాతానికిపైగా పెరిగి జీవనకాల గరిష్టాలను నమోదుచేశాయి. రూ.700 కోట్ల సమీకరణకు కంపెనీ బోర్డు ఆమోదం తెలిపిందని జుపిటర్ వేగన్స్ వెల్లడించింది. సంస్థ షేరు మంగళవారం 5శాతం పెరిగి రూ.397.40 వద్ద నిలిచింది.




## లిస్టింగ్‌తో 'విష్ణు ప్రకాష్'కు భారీ రిటర్నులు

**ముంబై, సెప్టెంబరు 5:** ఇన్‌ఫ్రా కంపెనీ 'విష్ణు ప్రకాష్ ఆర్ పంగ్లియా లిమిటెడ్' షేర్లు మంగళవారం స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదయ్యాయి. ట్రేడింగ్ ఆరంభంలోనే షేర్లు అద్భుత ప్రదర్శన కనబర్చాయి. ఇష్యూ ధర రూ.99తో పోలిస్తే దాదాపు 67 శాతం లాభంతో నమోదు కావడం విశేషం. ఈ కంపెనీ ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, నిర్మాణం వంటి కార్యకలాపాల్లో నిమగ్నమై ఉంది. బిఎస్ఇలో ఈ స్టాక్ 64.94 శాతం లాభంతో 163.30 వద్ద, ఎన్ఎస్ఇలో 66.66 శాతం లాభంతో రూ.165 వద్ద లిస్టయింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.1,832.27 కోట్లుగా నమోదైంది. ఐపిఒలో కనీసం 150 షేర్లు కొనాలని నిబంధన విధించారు. ఒక్కొక్కరు కనీసం రూ.14,850 పెట్టుబడి పెట్టారు. దీంతో ఐపిఒలో షేర్లు పొందిన వారి పెట్టుబడి, లిస్టింగ్ ధర వద్ద రూ.24,495కు చేరింది. ఈ లెక్కన ఒక్కోలాట్‌పై ఇన్వెస్టర్లు రూ.9,645 లిస్టింగ్ లాభాన్ని ఆర్జించారు. తర్వాత ట్రేడింగ్‌లో ఈ కంపెనీ షేరు దిగొచ్చింది. అదే సమయంలో షేరు 51.11శాతం లాభంతో రూ.149.65 వద్ద ట్రేడయింది. విష్ణు ప్రకాష్ ఆర్ పంగ్లియా లిమిటెడ్‌కు 1986లో స్థాపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంతోపాటు స్వతంత్ర, ప్రైవేట్ సంస్థలకు చెందిన పలు ప్రాజెక్టులను ఈ కంపెనీ చేపడుతుంటుంది. నీటి సరఫరా, రైల్వే, రోడ్లు, నీటిపారుదల రంగంలో డిజైనింగ్, నిర్మాణం వంటి పనులు నిర్వహిస్తుంది.




## నెమ్మదించిన సేవల రంగం వృద్ధి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** ఈ యేడాది ఆగస్టులో భారత సేవల రంగ వృద్ధి కాస్త నెమ్మదించింది. అంతకుముందు జులైలో 62.3 పాయింట్లుగా నమోదైన తర్వాత గత నెలలో ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇండియా సర్వీసెస్ పిఎంఐ వ్యాపార కార్యకలాపాల సూచి 60.1 పాయింట్లకు పడిపోయిందని గణాంకాలు వెల్లడించాయి. మంగళవారం విడుదలైన డేటా ప్రకారం, ద్రవ్యోల్బణ ఒత్తిడి పెరిగినప్పటికీ మొత్తంగా ఈ రంగంలో పరిస్థితులు పటిష్టంగానే ఉన్నాయి. మెరుగైన విదేశీ డిమాండ్ కారణంగా ఎగుమతులు రికార్డు స్థాయిలో ఉన్నాయని ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇండియా ఓ ప్రకటనలో తెలిపింది. ఈ క్రమంలోనే పిఎంఐ సూచి వరుసగా 25వ నెలలోనూ 50 పాయింట్ల కంటే ఎగువన నమోదైంది. సాధారణంగా పిఎంఐ సూచి 50 పాయింట్లపైన నమోదైతే వృద్ధిగానూ, 50 పాయింట్ల దిగువన ఉంటే క్షీణతగానూ పరిగణిస్తారు. అంతర్జాతీయ డిమాండ్ పెరుగుదల అత్యుత్తమంగా ఉందని, ఇది సేవలరంగంలో ఉపాధి, ఔట్‌పుట్ విస్తరణకు దోహదపడిందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఎకనమిక్స్ అసోసియేట్ డైరెక్టర్ పొలియానా డి లిమా పేర్కొన్నారు.



## ఫ్లిప్‌కార్ట్ గ్రోత్‌పై వాల్‌మార్ట్ నజర్..

**ముంబై, సెప్టెంబరు 5:** దేశీయ ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ రాకెట్ వేగంతో వృద్ధిలో దూసుకుపోతుంది. దీన్ని గమనించిన యుఎస్ రిటైల్ దిగ్గజం వాల్‌మార్ట్, కంపెనీలో తమ వాటాని మరింత పెంచుకుంది. ఇందుకోసం పెద్ద మొత్తంలో చెల్లించినట్లు తెలుస్తోంది. ప్రధాన వ్యాపారం ఫ్లిప్‌కార్ట్ సహా మింత్రా, ఫోన్ పే కూడా భవిష్యత్తులో మంచి లాభాలను సమకూరుస్తాయని అంచనా. ఫ్లిప్‌కార్ట్‌లో మెజారిటీ వాటా ఉన్న వాల్‌మార్ట్ మరో అడుగు ముందుకు వేసింది. 3.5బిలియన్ డాలర్లను వెచ్చించి కంపెనీలో ఉన్న తనవాటాను 80.5శాతానికి పెంచుకుంది. ఇందుకు సంబంధించిన షేర్లను హెడ్జ్ ఫండ్ టైగర్ గ్లోబల్, యాక్సెల్ పార్టనర్స్ నుంచి కొనుగోలు చేసింది. ఈ మేరకు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ ఫైలింగ్‌లో డీల్ వివరాలను వాల్‌మార్ట్ వెల్లడించింది. గతనెలలో జరిగిన ఇన్వెస్టర్ కాల్‌లోనూ ఫ్లిప్‌కార్ట్ వృద్ధి పట్ల వాల్‌మార్ట్ హర్షం వ్యక్తం చేసింది. జూన్ త్రైమాసికంలో 26 శాతం వృద్ధి కనబరచినట్లు పేర్కొంది. ఇండియాలో ఫ్యాషన్, లైఫ్ స్టైల్ ఉత్పత్తులతో మింత్రా మార్కెట్ లీడర్‌గా కొనసాగుతోందని, 6 వేల కంటే ఎక్కువ బ్రాండ్ల యాక్సెస్ కలిగిఉన్నట్లు చెప్పింది. మరో అనుబంధ సంస్థ ఫోన్ పేలో కూడా బలమైన వృద్ధి ఉన్నట్లు వెల్లడించింది. వీటిలో వాటా కలిగి ఉండడం పట్ల వాల్‌మార్ట్ ఇసిఒ జుడిత్ మెక్ కెన్నా హర్షం వ్యక్తం చేశారు. వాల్‌మార్ట్ సిఎఫ్ఒ జాన్ డేవిడ్ రైనీ కూడా ఫ్లిప్‌కార్ట్ జిఎంవి పట్ల ప్రశంసలు కురిపించారు.

# వాణిజ్యం

## రక్షణ శాఖ ఆర్డర్‌తో జెన్ టెక్నాలజీస్ ర్యాలీ

**ముంబై, సెప్టెంబరు 5:** ఇటీవలి కాలంలో దేశ రక్షణపై కేంద్ర ప్రభుత్వం ఎక్కువగా దృష్టి సారించింది. దీంతో రక్షణ పరికరాలు, ఆయుధాలు, రక్షణ ఎలక్ట్రానిక్స్ వంటి సంబంధిత కంపెనీలకు వరుసగా అనేక ఆర్డర్లు వస్తున్నాయి. దీంతో ఆయా కంపెనీల షేర్లు భారీగా లాభపడుతున్నాయి. డ్రోన్ తయారీ సంస్థ జెన్ టెక్నాలజీస్ లిమిటెడ్‌కు మరోసారి రక్షణ మంత్రిత్వ శాఖ నుంచి ఆర్డర్ వచ్చింది. దీంతో మంగళవారం కంపెనీ షేర్ ధరలో విపరీతమైన పెరుగుదల కనిపించింది. వారం రెండో ట్రేడింగ్ రోజున స్టాక్ దాదాపు 3శాతం పెరుగుదలతో రూ.840కి చేరుకుంది. గత ఆగస్టు 17న షేరు ధర రూ.912.55కి చేరుకుని యేడాది గరిష్టానికి చేరింది. రక్షణ శాఖ జెన్ టెక్నాలజీస్ రూ.123.3 కోట్ల విలువైన ఆర్డర్‌ను పొందింది. ఒక నెల కాలంలో కంపెనీ పొందిన మూడో ఆర్డర్ ఇది. జూన్-సెప్టెంబర్ మధ్యకాలంలో కంపెనీ మొత్తంగా రూ.733 కోట్లు విలువైన ఆర్డర్లను పొందింది. ఇది జూన్ త్రైమాసికంలో ఆర్డర్ బుక్ రూ.542 కోట్ల కంటే ఎక్కువ. పన్నులు మినహాయిస్తే కంపెనీ ప్రస్తుత ఆర్డర్ బుక్ రూ.1,275 కోట్లుగా ఉంది. ఈ ఆర్డర్ బుక్‌లోని మొత్తం ఆర్డర్‌లలో ట్రైనింగ్ సిమ్యులేటర్‌లు సగం వరకు ఉండగా, మిగిలినవి కౌంటర్ డ్రోన్ సిస్టమ్‌లు, సర్వీసుల నుంచి వచ్చాయి. ఆగస్టు 31న కంపెనీ రక్షణ మంత్రిత్వ శాఖ నుంచి రూ.72.29 కోట్ల విలువైన ఆర్డర్ పొందగా, ఆగస్టు 12న కంపెనీకి రూ.65 కోట్ల విలువైన మరో ఆర్డర్ వచ్చింది. జూన్‌లో జెన్ టెక్నాలజీస్ ఎండి అశోక్ అట్లూరి మాట్లాడుతూ, 2024 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆర్డర్ బుక్ 20 శాతం పెరుగుదల ఉండొచ్చని అంచనా వేస్తున్నట్లు తెలిపారు.




## మైక్రోసాఫ్ట్ వర్డ్‌ప్యాడ్ మాయం..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** భవిష్యత్తులో రాబోయే ఓఎస్ అప్‌డేట్‌లో మైక్రోసాఫ్ట్ వర్డ్‌ప్యాడ్ తొలగించనున్నారు. ఈ మేరకు మైక్రోసాఫ్ట్ అధికారికంగా తన సపోర్ట్ పేజీలో పేర్కొంది. రిచ్‌టెక్స్ట్ డాక్యుమెంట్స్ వాడాలకునే వారు ఇకపై మైక్రోసాఫ్ట్ వర్డ్ వినియోగించుకోవాలని సూచించింది. సాధారణ టెక్స్ట్ కోసం నోట్‌ప్యాడ్ వినియోగించుకోవాలని అందులో పేర్కొంది. వర్డ్‌ప్యాడ్‌ను తొలుత 1995లో విడుదల చేసిన విండోస్ 95లో మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చింది. అప్పటి నుంచి ఉచితంగా అందుబాటులో ఉంటోంది. చివరిసారిగా విండోస్ 7లో వర్డ్‌ప్యాడ్ యుఐలో మార్పులు చేశారు. ఆ తర్వాతి నుంచి మైక్రోసాఫ్ట్ పూర్తిగా మైక్రోసాఫ్ట్ వర్డ్‌పైనే దృష్టిసారించింది. ఇప్పుడు ఏకంగా విండోస్ 12 నుంచి దాన్ని పూర్తిగా తొలగించాలని మైక్రోసాఫ్ట్ నిర్ణయించింది. భవిష్యత్తులో ఎలాంటి అప్‌డేట్స్ ఉండవని స్పష్టం చేసింది. అదే సమయంలో నోట్‌ప్యాడ్‌లో ఆటో సేవ్, ఆటో రీస్టోర్ సదుపాయాలను మైక్రోసాఫ్ట్ తీసుకురానుంది. అయితే సాధారణ టెక్స్ట్ రాసుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. ఒకవేళ ఏదైనా డాక్యుమెంట్‌ను రూపొందించాలంటే మాత్రం మైక్రోసాఫ్ట్ వర్డ్‌కు మళ్లాల్సిందే.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.